# డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్

**(D.El.Ed.)**

## ద్వితీయ సంవత్సరం

## పేపరు – 8

# విలువల విద్య – జీవన నైపుణ్యాలు

# పాఠ్యపుస్తక అభివృద్ధి మండలి

**కె. సంధ్యారాణి, ఐ.పి.ఓ.ఎస్**
కమీషనర్
పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

**శ్రీమతి ఎమ్.వి. రాజ్యలక్ష్మి**
సంచాలకులు, రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి

**డా॥ ఎస్.కె. జిలానీభాష**
ప్రొఫసర్, టీచర్ ఎడ్యుకేషన్ విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

**డా॥ కె. పాండురంగ స్వామి**
ప్రొఫెసర్, టీచర్ ఎడ్యుకేషన్ విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

## సహకారం - సమన్వయం

**డా॥ ఎస్.డి.వి. రమణ**
కో-ఆర్డినేటర్ కర్రికులం&పాఠ్యపుస్తక విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి

**డా॥ ఎ.మ్. జయశ్రీ**
సీనియర్ లెక్చరర్
జిల్లా విద్యా శిక్షణ సంస్థ, దూబచర్ల
పశ్చిమ గోదావరి జిల్లా
ఆంధ్రప్రదేశ్, అమరావతి

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, అమరావతి**

చట్టాలను గౌరవించండి
హక్కులను పొందండి

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

# రచయితలు

**శ్రీ కె. దశపతిరావు**
లెక్చరర్ (రిటైర్డ్)
ఐ.ఎ.ఎస్.ఇ. నెల్లూరు

**డా. ఎ.ఎమ్. జయశ్రీ**
సీనియర్ లెక్చరర్
జిల్లా విద్యా శిక్షణ సంస్థ, దూబచర్ల, పశ్చిమగోదావరి జిల్లా

# సంపాదకులు

**డా. కె. పాండురంగస్వామి**
ప్రొఫెసర్
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

# ముందుమాట

నాగరిక సమాజాన్ని సృష్టించాలంటే విద్యావంతులైన పౌరులు అవసరం. శిశువును ప్రయోజకుడైన పౌరునిగా తీర్చిదిద్దాలంటే ఒక గురుప్రదమైన మార్గనిర్దేశకుడు అవసరం. అతడు జ్ఞాన సంపన్నుడైయుండడమే కాకుండా ఆదర్శప్రాయునిగానూ, బహుముఖ ప్రజ్ఞాశీలిగానూ, సృజనశీలిగానూ, తాత్వికునిగానూ భవిష్యత్ దార్శనికునిగానూ ఉండాలి. కాలం ప్రాచీనమైనా, నవీనమైనా భారతీయ సమాజం ఎప్పుడూ ఉపాధ్యాయుడిని ఘనమైన వ్యక్తిగా గౌరవిస్తూ తమ సంతతి సంక్షేమంకోసం అతడి నుండి ఎంతో ఆశిస్తుంది. సమాజంలో అతడూ ఒక సభ్యుడే అయినప్పటికి అతడి మాటలు చేతలు అన్నీ ఆదర్శనీయంగా ఉండాలని భావిస్తుంది. ఇలాంటి మహోన్నతమైన అధ్యాపనాన్ని వృత్తిగా స్వీకరించాలని నిర్ణయించుకున్న వ్యక్తిని ఉత్తముడైన ఉపాధ్యాయునిగా రూపుదిద్దడానికి సర్వోన్నతమైన విద్యాక్షేత్రం కావాలి.

ఒక సగటు వ్యక్తిని ఉపాధ్యాయునిగా తీర్చిదిద్దాలంటే అకుంఠిత దీక్షాతత్పరత కలిగిన మహోపాధ్యాయులు కావాలి. అందుకే పాఠశాల విద్యలో ఉపాధ్యాయవిద్య అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తింపుపొదింది. ఉపాధ్యాయుని ద్వారా సామాజికాభ్యున్నతిని ఆశిస్తున్నప్పుడు ఉపాధ్యాయుడిని రూపొందించే సందర్భంలో అత్యంత జాగరూకత ఆవశ్యకం. ఉపాధ్యాయ విద్యార్థికి కేవలం విషయజ్ఞానం అందించడం, బోధనా పరిజ్ఞానం పెంపొందించడం మాత్రమే సరిపోదు. విద్యార్థుల ద్వారా భవిష్యత్తును వీక్షించగల శక్తియుక్తులను నేర్పాలి. సజీవమూ నిత్యచైతన్యశీలమూ అయిన విద్యార్థులలో జ్ఞానకాంక్షను పెంపొందింపజేసే మెళకువలను అభ్యసింపజేసే నైపుణ్యాలను అవగతం చేయించాలి. మానవీయత గుబాళించే ఆత్మీయతా ప్రవర్తనను అనువర్తింపజేయాలి. భారతీయ విద్యాతత్వాన్ని, విద్యయొక్క పరమావధిని అర్థం చేసుకుని వ్యవహరించడాన్ని ఆకళింపు చేయించాలి.

ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయునిగా రూపొందడమంటే బహుముఖ ప్రజ్ఞాపాటవాలను పుణికిపుచ్చుకోవడం అన్నమాట. అంటే ఉపాధ్యాయుడు చక్కని కథకుడుగా, గాయకుడుగా, నటుడుగా, చిత్రకారుడుగా, క్రీడాకారుడుగా, వైద్యునిగా, ఆధునిక సాంకేతిక నిపుణుడుగా వ్యవహరించగలగాలి. ఇలా బహుళ అంశాలలో ప్రవేశము, ప్రావీణ్యము కలిగి ఉండాలి. వీటిని సాధింపజేయాలి అంటే ఉపాధ్యాయుడు విద్య ఆయా అంశాలన్నింటినీ మమేకం చేసుకున్నదై ఉండాలి. ఉపాధ్యాయలపై రూపొందిన జాతీయ విద్యాప్రణాళిక చట్రం – 2009 ఉపాధ్యాయుడు విద్యార్థుల సాంఘిక, సాంస్కృతిక నేపథ్యాలను సంపూర్ణంగా అవగాహనచేసుకొని వారి వికాసానికి కృషిచేయాలని ఇందుకోసం సమాచార సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక కళలు సంస్కృతులను బోధనా ప్రణాళికతో మమేకం

చేసుకోవాలి. ఆ సందర్భంలో ఉపాధ్యాయుడు మననశీల అభ్యాసకుడు (Reflective Practitioner) గా ఉండాలని సూచించింది. కాబట్టి ఉపాధ్యాయ విద్యలో బాలలను వారి బాల్యాన్ని అర్థంచేసుకోవడం, నేర్చుకోవడం ఎలాగో నేర్పే పద్ధతులలో ప్రావీణ్యం పొందడం అత్యంత ఆవశ్యకం. సమకాలీన అంశాలను మేళవించుకుంటూ తన బోధనను సుసంపన్నం చేసుకోవడం. ఎంతో కీలకం. కాబట్టి ఉపాధ్యాయ శిక్షణ దశలోనే ఆయా అంశాలలో ఉపాధ్యాయ / విద్యార్థులకు సంపూర్ణ శిక్షణనివ్వాలి. వ్యవస్థకు యోగ్యమైన ఉపాధ్యాయుని అందించడంలో శిక్షణ సంస్థలే పూర్తిబాధ్యత వహించాలి. ఏ చిన్నపాటి అలసత్వం జరిగినా అది పటిష్టమైన శిక్షణ ద్వారానే పరమోన్నతమైన ఉపాధ్యాయులను రూపొందించగలం. నూతనంగా రూపొందించిన ఈ పాఠ్యపుస్తకాలు జ్ఞాననిర్మాణాత్మక అభ్యసన సిద్ధాంతాలు, పరస్పరాశ్రిత విద్యాతత్వం, సమ్మిళితబోధనా విధానాలు మొదలయిన నవీన భావనలతో నిర్మితమైనాయి. వీటన్నింటిని అర్థంచేసుకొని తమ ఆదర్శవంతమైన బోధనల ద్వారా అత్యంత ప్రజ్ఞాపాటవాలు కలిగిన ఉపాధ్యాయులను తీర్చిదిద్దడంలో అధ్యాపకులందరూ విశేషంగా కృషిచేస్తారనీ, ఉపాధ్యాయ విద్యార్థులు కూడా బోధనా సిద్ధాంతాలను విద్యయొక్క పరమావధిని అర్థంచేసుకొని విద్యా లక్ష్యాలను సాధించేందుకు తమ జీవిత అనుభవాలను అన్వయించుకుంటూ ఆదర్శ ఉపాధ్యాయులుగా రూపొందుతారని ఆశిస్తూ...

**సంచాలకులు**
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ
అమరావతి, ఆంధ్రప్రదేశ్

# అధ్యాపకులకు సూచనలు....

ఉపాధ్యాయ విద్య పై రూపొందిన జాతీయ విద్య చట్రం – 2009 ఉపాధ్యాయ విద్య ప్రాధాన్యతను వివరిస్తూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులను రూపొందిస్తున్న దశలోనే అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని సూచించింది. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయులు ద్వారానే బాలల బాల్యానికి భరోసా ఇవ్వగలమని అలాంటి వారిని తయారుచేయడంలో ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు నూతన దృక్పథంతో పనిచేయాలని తెలిపింది. అందులోని మౌలిక సూత్రాలను ఆధారంగా చేసుకుని ఈ పాఠ్యపుస్తకాలు రూపొందాయి. వీటిని అర్థవంతంగా ఉపయోగించడంలో అధ్యాపకులు కొన్ని మెళకువలు అనుసరించాలి.

- ఉపాధ్యాయ విద్య – జాతీయ విద్యా చట్రం – 2009 ని క్షుణ్ణంగా చదవాలి.
- ఆయా అంశాలకు చెంది విద్యాప్రణాళికలో పేర్కొన్న కీలక భావనలను వాటి తాత్వికతను అర్థంచేసుకోవాలి. (ఇందుకోసం సిలబస్‌లో పేర్కొన్న ముందుమాటలను పరిశీలించండి).
- జాతీయ విద్యా ప్రణాళిక చట్రం–2005లోని మౌలిక అంశాలయిన – జ్ఞాన నిర్మాణ విద్యా తత్వం – నిర్మాణాత్మక అభ్యసన సన్నివేశాల కల్పన మొదలైన భావనలను అర్థంచేసుకుని వాటిని ఉపాద్యాయ విద్యకు మిళితంచేసి బోధన జరపాలి.
- ఆంధ్రప్రదేశ్ విద్యాప్రణాళికా పత్రం – 2010లో పేర్కొన్న 'పరస్పరాశ్రిత విద్యావిధానం' భావనను అధ్యాపకులు తమ తరగతిగది బోధనకు అన్వయించాలి.
- విద్యాహక్కుచట్టం – 2005 సూచించిన మార్గదర్శకాలను ఉపాధ్యాయవిద్యకు గల సంబంధాన్ని గుర్తించి బోధన జరపాలి.
- పాఠశాలలోని భావనల బోధనతోపాటుగా ఆయా సందర్భాలలో సూచించిన రచనలను తప్పనిసరిగా ఉపాధ్యాయుడు విద్యార్థులతో చదివించి చర్చించాలి.
- బోధనాంశాలకు అవసరమైన అనుబంధ అంశాలను చదివించి ఆయా విద్యావేత్తల దార్శనికతలు పేర్కొన్న విద్య తాత్వికతను పరమావధిని ఉపాధ్యాయ విద్యార్థులు గుర్తించేలా కృషిచేయాలి.
- పాఠశాల విద్య ద్వారా అమలవుతున్న విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకాలు క్షుణ్ణంగా పరిశీలించి బోధనా శాస్త్రానికి పాఠ్యపుస్తకంకు గల సంబంధాన్ని ఆవిష్కరింపజేయాలో ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలి.

- ఉపాధ్యాయ విద్యలోని ప్రతి బోధనాంశానికి తనదైన 'ఆత్మ' వుంటుంది. అధ్యాపకులు మూలసూత్రాలను పరిశీలించి విశ్లేషించుకోగలిగినపుడే దానిని గుర్తించగలరు. కాబట్టి అయా అంశాలకు చెందిన ఇతర రచనలు తప్పనిసరిగా చదవాలి. వాటిని ఉటంకిస్తూ ఉపాధ్యాయ విద్యార్థులను 'నిత్య అభ్యాసకులుగా' మారేందుకు శిక్షణనివ్వాలి.
- ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల స్వభావం, కుటుంబ నేపథ్యం, సామాజిక సందర్భం మొదలైనవన్నీ పరిగణనలోకి తీసుకొంటూ పాఠశాలను విశ్లేషించాలి.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | విలువలు - నైతికత - అర్థం మరియు ప్రాముఖ్యత | 1-19 |
| 2. | ఏ విలువలు ఎందుకు ? | 20-38 |
| 3. | భారతరాజ్యాంగం - మానవహక్కులు - విద్య మరియు బాలల హక్కులు | 39-67 |
| 4. | జీవన నైపుణ్యాలు | 68-89 |
| 5. | విలువల విద్య - పాఠశాల | 90-105 |
| 6. | విలువల విద్య మరియు జీవన నైపుణ్యాలు | 106-124 |
| 7. | 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు జీవన నైపుణ్యాలు మరియు విలువల విద్య - విషయ ప్రణాళిక | 125-145 |

**అధ్యాయం-1**

# విలువలు - నైతికత - అర్థం మరియు ప్రాముఖ్యత

**1.1.** **విలువలు విద్యప్రాముఖ్యత**

**1.2.** **నీతి, నైతికతకు మధ్య గల తేడా**

**1.3.** **నైతికత అవసరం**

**1.4.** **నైతికాభివృద్ధి**

**1.5.** **నైతికత ప్రకార్యత ప్రక్రియలు**

**1.6.** **నైతికాభివృద్ధి సిద్ధాంతాలు**

**లక్ష్యాలు :**

1.1 విలువలతో కూడిన విద్య యొక్క ప్రాముఖ్యతను గ్రహించి అందించడంలో గల అవసరాన్ని గ్రహిస్తారు.

1.2. నీతి, నైతికతకు మధ్య గల తేడాను అవగాహన చేసుకుంటారు.

1.3 నైతికాభివృద్ధి ఎలా జరుగుతుందో, దీనిని ప్రభావితం చేసే వ్యవస్థల గురించి తెలుసుకుంటారు.

1.4 ఏయే ప్రక్రియలద్వారా నైతికతను పెంపొందించుకో గలరో అవగాహన చేసుకుంటారు.

1.5 వివిధ నైతికాభివృద్ధి సిద్ధాంతాలు గురించి అవగాహన పెంపొందించుకుంటారు.

## విలువల విద్య - పరిచయం :

విద్య మనిషిని 'మనీషి'గా మార్చాలి. మనిషిలో మానవత్వపు విలువలు వెలికితీయాలి. సమాజహితైషిగా, సంపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దాలి. విచక్షణతో సొంత నిర్ణయాలు తీసుకునేలా చేయాలి. ఏది మంచి? ఏది చెడు? అనే విచక్షణతో అంతరాత్మ ప్రబోధం ప్రకారం ప్రవర్తించగలిగేలా చేయాలి. చదువుతో పాటు సంస్కారం రావాలి. అందుకే పెద్దలు "సంస్కార అభావేన సాక్షరో రాక్షసే భావవేత్"

అన్నారు. సంస్కారము లేని అక్షరాస్యుడు రాక్షసునితో సమానము. అంటే విలువలు, నైతికత లేని వ్యక్తి తన చదువు వల్ల, తెలివితేటల వల్ల ప్రజలకు ఉపయోగపడడు. సమాజాన్ని పీడించే వ్యక్తిగా తయారవుతాడు.

మార్కులు, ర్యాంకులే కాకుండా మంచి మానవతా విలువలు నేర్పవలసిన అవసరం ఉన్నది. విద్య వ్యక్తి ఉపాధికి ఉపయోగపడాలి. ఆ ఉపాధిని ఒక సేవగా చేయగలిగే మనస్తత్వాన్ని, వ్యక్తిత్వాన్ని ఇవ్వాలి.

ఒక సమాజం యొక్క అభివృద్ధికి బాగా ఎక్కువగా తోడ్పడేవి ఆ సమాజంలోని వ్యక్తుల విలువలే. మంచి మనుషులే సమాజానికి గొప్ప ఆస్థి. ఒక వ్యక్తిని ఇంజనీరుగా, డాక్టరుగా, అధికారిగా తయారుచేసే ముందు అతనిని ఒక మంచి మనిషిగా తయారుచేయాలి. అప్పుడు తప్పకుండా అతడు మంచి ఇంజనీరు, మంచి డాక్టరు అవుతాడు. ప్రజా సేవకుడవుతాడు.

సమాజంలో విలవలు లోపిస్తే ఆ ససమాజపతనం ఎంతో దూరంలో లేదనేది తెలుసుకోవాలి. విలువలు లోపించిన దేశం అన్నిరంగాలలో అంటే ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక రంగాలన్నింటిలో వెనుకబడిపోతుంది.

కాబట్టి చిన్ననాటి నుండి ఈ విలువల పునాదిని నిర్మించుకుంటూ పోవాలి.

అబ్రహాం లింకన్ అమెరికా అధ్యక్షుడు. అమెరికా చరిత్రను మలుపు తిప్పిన వ్యక్తి. తన బిడ్డను బడిలో చేర్పిస్తూ ఆ బిడ్డ ఎలా తయారు కావాలని, ఎలాంటి విలువలు పెంపొందించాలని కోరుకున్నాడో ఒక లేఖలో పేర్కొన్నాడు. అబ్రహాం లింకన్ తన కుమారుడు చదువబోతున్న పాఠశాల ఉపాధ్యాయులకు వ్రాసిన ఈ క్రింది లేఖను చదవండి.

అయ్యలారా!

నా బిడ్డను మీ బడిలో చేర్పిస్తున్నాను.

ఈ క్రింది లక్షణాలను పెంపొందిస్తారని ఆశిస్తున్నాను.

ఈ లోకంలో అందరూ న్యాయబద్ధులు, సచ్ఛీలురూ కాదనే వాస్తవాన్ని చెప్పండి.

ప్రతి అయోగ్యుడిలో ఒక కథానాయకుడు ఉంటాడని తెలపండి. రాజకీయ నాయకులలో స్వార్థపరులతో పాటు అంకితభావం కలవారు ఉన్నారని తెలపండి.

దగా కోరులలో పాటు ధీరోదాత్తులూ ఉంటారని తెలపండి.

శత్రువులతో పాటు నిజమైన మిత్రులూ ఉంటారని బోధించండి.

ఉచితంగా లభించే వంద రూపాయలకంటె కష్టపడి సంపాదించే ఒక్క రూపాయి విలువైనదని చెప్పండి.

ఓటమిని తట్టుకోవడం, గెలుపును ఆస్వాదించడం నేర్పండి.

నాబిడ్డను అసూయా ద్వేషలకు దూరంగా ఉంచి ప్రశాంతతలోని ఆనందాన్ని ఆస్వాదించడం నేర్పండి.

బలహీనులను వేధించి, ఆనందించకూడదని, ఇతరులను మోసగించడం కంటె తాను ఓడిపోండం గౌరవ ప్రదమని చెప్పండి. పుస్తకాలలోని అద్భుతాలను వివరించి ప్రకృతి రహస్యాలను ఛేదించే అవకాశం ఇవ్వండి. అందరూ చెప్పేదివిని, ఆ మాటల్లోని వాస్తవసారాన్ని మాత్రమే గ్రహించాలని చెప్పండి.

కన్నీళ్ళు అవమానం కాదని, విషాదంలోను నవ్వగలిగే సామర్థ్యాన్ని పెంచుకొని, అపరిమిత సుఖాలకు దూరంగా ఉండాలని చెప్పండి. లోకుల కేకలకు చెవులొగ్గక, నమ్మిన సత్యం కోసం నిలిచి పోరాడాలని ప్రబోధించండి.

తప్పుని తప్పని చెప్పగలిగే సాహసాహసాన్ని ధైర్యంగా వ్యవహరించడానికి కావలసిన సహనాన్ని పెంపొందించండి.

1. పై లేఖ గురించి మీ అభిప్రాయమేమిటి ?

2. లింకన్ కోరినట్లుగా బిడ్డను తయారు చేయడానికి మనం ఎలా ప్రయత్నం చేయాలి?

విలువలు గురించి కొందరు మహనీయుల భావనలు చూడండి.

### విన్‌స్టన్ చర్చిల్ :

విశ్వవిద్యాలయం యొక్క మొదటి బాధ్యత విజ్ఞతను (Wisdom) బోధించడం, వ్యాపారాన్ని కాదు. శీలాన్ని పెంపొందించడం, సాంకేతికాలను కాదు.

### నెపోలియన్ చక్రవర్తి :

నాకు గొప్ప తల్లుల నివ్వండి. నేను గొప్పజాతినిస్తాను.

### ఎ.పి.ఎ. అబ్దుల్‌కలామ్ :

ఈ ప్రపంచంలో ప్రతి ఒక్క మనిషీ మానవ చరిత్రలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించగలడని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రహించాలి. మానవ చరిత్రలో నా అనుభవం ఒక

చిన్న బిందువు వంటిది మాత్రమే కావచ్చుగాక! కాని ఆ బిందువుకు కూడ తనదైన ఒక వ్యక్తిత్వం, ప్రకాశం ఉంటాయని నా అనుభవం ద్వారా నేర్చుకున్నాను. అదే ఉపాధ్యాయుని జీవితమే అయితే మరెన్నో దీపాల్ని వెలిగించేటంత ప్రకాశముంటుంది దానికి.

పెద్దవాళ్ళ ఒకమాట చెబుతుంటారు "నీలో నిజాయితీ ఉందా? తక్కిందేదీ ముఖ్యంకాదు; అలాగే నీలో నిజాయితీ కొరవడిందా? తక్కినదేదీ పనిచేయదు" దీనిలో చాలా కీలకమైన సందేశం దాగి ఉంది.

"విలువలతో కూడిన బోధనతో ప్రాధమిక పాఠశాలలో, కళాశాలల్లో, నాకు పాఠాలు చెప్పిన నా గురువుల నన్ను కాలంకన్నా, కొన్ని దశాబ్దాలు ముందుకు తీసుకుపోయారు".

"అవి సామాజికంగానీ, రాజకీయంగానీ, అన్ని వ్యవస్థలకూ మనుషుల మంచితనమే ప్రాతిపదిక. ఏ జాతీ కూడా కేవలం ఆదేశపు చట్టాలవల్ల మాత్రమే మంచిదనిపించుకోదు. ఆ దేశపు మనుషుల గొప్పదనం వల్ల, మంచితనం వల్ల మాత్రమే ఆదేశం గొప్పదవుతుంది, మంచిదవుతుంది."

- పై సూక్తులను చదివిన తరువాత మీకేమనిపిస్తున్నది?
- మనం ఉపాధ్యాయులుగా ఎలా మనలను మార్చుకోవాలి?

ఈనాడు దేశంలో అనేకమైన మనస్సును కలచివేసే దారుణమైన సంఘటనలు దృష్టికొస్తున్నాయి. పత్రికల్లో కూడా చూస్తున్నాము. ప్రేరణదాయికమైన సంఘటనలూ ఉన్నాయి.

- పెద్ద పెద్ద చదువులు చదివి ఉన్నతస్థాయిల్లో ఉన్నవారు అవినీతికి పాల్పడుతున్న సంఘటనలు.
- విద్యార్థులు పరీక్షలలో చూచివ్రాతలు వ్రాసి పరీక్షలలో ర్యాంకులు తెచ్చుకుంటున్న సంఘటనలు.
- లంచాలు తీసుకుని ఉద్యోగాలు ఇస్తున్న సంఘటనలు.
- ఉపాధ్యాయులు విద్యార్థులపై లైంగిక దాడులు చేస్తున్న సంఘటనలు.
- యువత క్రమశిక్షణ లేకుడా విచ్చల విడిగా తిరుగుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న సంఘటనలు.
- కార్యాలయాల్లో లంచం ఇవ్వకుండా పని జరగని పరిస్థితులు.
- కుటుంబాలలో కలతల వల్ల విడాకులు పెరుగుతున్న పరిస్థితులు.

పై సంఘటనలకు పూర్తిగా భిన్నమైన సందర్భాలలో కూడ చూస్తున్నాము.

- వేల రూపాయలున్న పర్సును తన ఆటోలో పోగొట్టుకున్న వ్యక్తి ఏమీ ఆశించకుండా తిరిగి అప్పగించిన ఒక సాధారణ ఆటో డ్రైవర్.
- తన కార్యాలయంలో మిగిలిన వారు అవినీతికి పాల్పడుతున్నా నిజాయితీగా జీవితాంతం ఉద్యోగం చేసే ఉద్యోగులు.
- ఏవిధమైన కాపీలకు పాల్పడకుండా నిజాయితీగా పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు.
- చాలా కష్టపడి నిజాయితీగా పరీక్షలు రాసి ఉద్యోగాలు సంపాదించుకుంటున్న మరెంతోమందిని చూస్తున్నాం.
- పై అధికారులు గమనించినా, గమనించకున్నా అత్యద్భుతంగా పిల్లలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులెందరో.

పై సంఘటనలై మీ ప్రతిస్పందన ఏమిటి?

మీరు ఏవిధమైన వ్యక్తులుగా మీ జీవితాన్ని జీవించాలనుకుంటున్నారు?

మీవద్ద చదువుకుంటున్న విద్యార్థులను ఎలాంటివారుగా తయారు చేయాలని మీరు అనుకుంటున్నారు?

మంచివారు, విలవలు గల వారి సంఖ్య పెంచుతూ పోతే సమాజంలో వాతావారణం మారుతుంది. మనం చేయవలసిన పని ఒక గీతను చిన్నది చేయాలంటే ప్రక్కన పెద్దగీత గీయడమే.

**ఈ క్రింది సంఘటనలను గమనించండి.**

1. కేరళ, కర్నాటక సరిహద్దు ప్రాంతాల్లో గ్రామాలలోని పిల్లలు బడికి వెళ్ళాలన్నా, పెద్దలు మరో ఊరికి పనిమీద వెళ్ళాలన్నా పడవలు, పుట్టిల సహాయంతోనే నదిని దాటి అవతల ఒడ్డుకు వెళ్ళాలి. కర్నాటక రాష్ట్రానికి చెందిన మెకానికల్ ఇంజనీరు గిరీష్ భరద్వాజ్ కొయ్య చెక్కలు, ఇనుప బద్దెలు, గట్టి తాళ్ళను మాత్రమే ఉపయోగించి నదిని దాటటానికి వీలుగా అతి తక్కువ ఖర్చుతో వేలాడే వంతెనను కట్టారు. ఈ వేలాడే వంతెనలను కట్టడానికి అయ్యే ఖర్చు మామూలు వంతెలను కట్టడానికి అయ్యే ఖర్చులో పదోవంతు మాత్రమే. ఇలా ఇప్పటికి 80 పైగా వంతెనలను నిర్మించారు.

ఇంకో సంఘటన గమనించండి.

2. కాలీచెన్ ఉపనది హెూషియార్‌పూర్ (పంజాబ్ రాష్ట్రం)లో పుట్టి 160 కి.మీ. దూరం పాటు 6 పట్టణాలు మరెన్నో గ్రామలను దాటుకుంటూ తీరం వెంబడి ఉన్న ఈ ఊళ్ళలోని చెత్త,

పరిశ్రమల వ్యర్థాలతో ఈ నది పూడిపోయి ఎండిపోయింది. అది చూసి సీ చేవాల్ బాబా తమ నిరంకారీ సమాజంలోని సభ్యులను, నదీతీరగ్రామాలలో పిల్లలను కూడగట్టారు. వాళ్ళతో కలిసి 160 కి.మీ. పొడవునా నదిలోని చెత్తను స్వయంగా తన చేతులతో శుభ్రం చేసి, నదికి రెండు ప్రక్కలా మొక్కలను నాటారు. తీరగ్రామాలలో మట్టి దిబ్బలను చదును చేసి, రోడ్లు నిర్మించి, రస్తేవాలే బాబా అని ప్రసిద్ధికెక్కారు.

మరో సంఘటన గమనించండి :

3.1999 సం॥లో అర్థరాత్రివేళ జాతీయ రహదారిపై సుబ్రతోదాస్ వెళుతున్న కారు చీకటిలో ఒక చెట్టును ఢీకొంది. ఆయనతో పాటు ఉన్నవారు తీవ్రంగా గాయపడి సమయానికి వైద్యసహాయం అందక బాధపడ్డారు. తను పడ్డ కష్టం మరెవరూ పడకూడదశ్రీనుకున్న సుబ్రతోదాస్ ఒక స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. 'అంబులెన్స్' సేవలను ఉచితంగా అందజేయడం మొదలు పెట్టారు. దీన్ని గుజరాత్ ప్రభుత్వం గుర్తించి "గుజరాత్ వైద్య సేవల చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఆ తర్వాత దేశంలోని 26 రాష్ట్రాలలో అత్యవసర వైద్యసేవల కోసం దూరవాణి సంఖ్య 108ని ఈయనే ఏర్పాటు చేశారు.

పై ముగ్గురిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి 2017వ సంవత్సరంలో 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందజేసి గౌరవించింది. కాని వారెవరూ పురస్కారాల కోసం ఈ కార్యక్రమాలు చేయలేదు.పురస్కారాల కోసం దరఖాస్తు చేయలేదు.

1. ఈ సంఘటనలపై మీ అభిప్రాయమేమిటి?

2. వారు ఆయా కార్యక్రమాలు చేయడానికి ప్రేరేపణ ఏమిటి?

3. అలా చేయడం వల్ల వారి వ్యక్తిగతంలో కలిగిన లాభమేమిటి?

4. మనం కూడ మన జీవితంలో ప్రజలకు ఉపయోగపడే ఏదైనా కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా చేయగలమా?

5. మన విద్యార్థులలో ఈ విధమైన సంసిద్ధతను నిర్మాణం చేయగలమా?

పై సంఘటనలు, వ్యక్తులు మనకు ఏమి తెలియజేస్తున్నాయి. సమాజం యొక్క, దేశంయొక్క ప్రగతికి మంచిని చేసే వ్యక్తులు అవసరం. చాలా ఎక్కువమంది అవసరం. ప్రతి ఇంటికి అవసరం. ప్రతి గ్రామానికి అవసరం. ప్రతి మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి ఇంకెంతో అవసరం.

ఒక దేశం యొక్క అభివృద్ధి ఆదేశంలోని కొద్దిమంది నాయకుల వల్లనే సాధ్యం కాదు. ఆ

దేశంలోని సాధారణ వ్యక్తి ఎలా ఆలోచిస్తాడో, ప్రవర్తిస్తాడో దానిపై ఆధారపడి ఉంటుంది.

ప్రతి వ్యక్తిని సమర్థునిగా, సద్గుణాలు కలిగిన వారిగా, తనకోసం కాకుండా, పదిమందికోసం జీవించే వారుగా తయారు చేయడమే విద్యాలక్ష్యం.

"విద్య యొక్క లక్ష్యము శీల నిర్మాణమే". – మహాత్మగాంధీ.

'శీలాన్ని నిర్మించే, మనోబలాన్ని పెంచే మేథస్సును వికసింపజేసే, వ్యక్తి తనకాళ్ళపై తాను నిలబడ గలిగేలా చేసే విద్య మనకు కావాలి". – వివేకానంద.

ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ ఇలా అన్నారు.

"ప్రజలు కేవలం శిక్షింపబడతామనే భయం వల్లగాని, మెప్పు పొందాలనే కారణంగా గాని మంచిగా వుంటే అది నిజంగా విచారించాల్సిన విషయమే".

మహాత్మగాంధీ స్వాతంత్ర్యం తరువాత పాలకులకు ఈ క్రింది సందేశం ఇచ్చినారు.

"నేను నీకు ఒక తాయిత్తును ఇస్తాను. నీకు ఎప్పుడైనా సందేహం కలిగితే, నీలో ఎప్పుడైనా స్వార్థం ప్రవేశిస్తే ఈ పరీక్షను ఉపయోగించు.

నీవు చూచిన ఎవరైనా అతిబీద, బలహీనుడైన వ్యక్తి యొక్క ముఖాన్ని తలచుకో, నీవు తలపెట్టే పని అతనికి ఏమైనా ఉపయోగపడుతుందో లేదో ప్రశ్నించుకో. దీనివల్ల అతడేమైనా ప్రయోజనం పొందుతాడా? అతని జీవితాన్ని భవిష్యత్తును మెరుగుపరుస్తుందా? ఇంకో మాటలో చెప్పాలంటే ఆకలితో ఉన్నవారికి, ఆధ్యాత్మిక ఆకలి గొన్నవారికి స్వరాన్నివ్వడానికి తోడ్పడుతుందా? అప్పుడు నీ సందేహాల నుండి నీవు విముక్తి పొందుతావు".

## విలువలు – సమాజం – అభివృద్ధి

ఒక సామాజం ఆమోదించిన, అంగీకరించిన ఆదర్శాలు, నియమాలు, ప్రవర్తనలే విలువలు. సమాజం ఆమోదించిన ఆదర్శాలు ఆ సమాజలోని వ్యక్తులు అలవరుచుకొనేలా ఆ సమాజం ప్రయత్నిస్తుంది. ఆ సమాజం ఆశించిన విధంగా ఆయా వ్యక్తులు తీర్చిదిద్దబడినప్పుడు, ఆ విలువలను తన జీవితంలో భాగంగా చేసికొనప్పుడు అవి ఆ సమాజ ప్రగతికి తోడ్పడతాయి. ఒక దేశం యొక్క అన్ని రకాల ప్రగతి ఆ దేశ విలువల వ్యవస్థపై ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. అంటే ఆ దేశ సాంఘిక, ఆర్థిక, రాజకీయ వికాసాలన్నీ ఆదేశ విలువలపై ఆధారపడి ఉంటుంది. ఆ దేశ ప్రజలలో ఉండే నిజాయితీ, కష్టపడేతత్వము, ఆదేశం యెడల ప్రేమ, తన తోటి వారికి సేవ చేసే గుణం, దేశ ప్రజలమధ్య ఉండే ప్రేమ ఆత్మీయతలు ఆ దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయి. ఈ గుణాలను ఆ దేశ

ప్రజలు ఎంతగా అలవరచుకొని ఆచరిస్తారో అంతగా ఆదేశం అభివృద్ధి చెందుతుంది. ప్రపంచంలో బాగా అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర మనకు అదే తెలియజేస్తుంది.

తన ముందు తరాలకు ఆ సమాజ విలువలను అందించడానికి ఉపయోగపడేదే విద్యావ్యవస్థ. ఆవిలువలను పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయి వరకు అమలు చేస్తుంది. ఎంత నిబద్ధతతో, చిత్తశుద్ధితో ఆ విలవలను అమలు చేస్తారో అంతే మోతాదులో ఫలితాలు వస్తాయి. మన మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ గారన్నట్లు – ఈ దేశం నుండి అవినీతిని పారద్రోలే శక్తి విద్యార్థుల తల్లిదండ్రులకు, వారి ఉపాధ్యాయులకే ఉంది. వారు నిర్ణయించుకుంటే తమ పిల్లలను నిజాయితీపరులుగా సమర్థులుగా తయారు చేయవచ్చు.

## విద్యావంతులు పెరుగుతున్నారు – అవినీతి పెరుతున్నది.

భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మన విద్యావ్యవస్థ విస్తరించింది. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు పెరిగాయి. విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఇంజనీర్లు, డాక్టరు కూడా పెరిగారు.

గణాంకాలు, సర్వేలు ఏమి చెబుతున్నాయి. ప్రపంచంలోని ఎక్కువ అవినీతి గల దేశాలలో మనదేశం వున్నది. దీని అర్థం ఏమిటి? మనం తెలివితేటలను పెంచుతున్నామే కాని, నీతిని పెంచటం లేదు. విద్యావంతుడు సమాజ సేవకుడు కావాలి. సమాజ కంటకుడు కాదు.

కాబోయే ఉపాధ్యాయులుగా ఈ బాధ్యత మనపై లేదా? ఉంటే ఏమి చేయాలి. ఆలోచించండి. మార్కులూ, ర్యాంక్‌లతో పాటు విలువలను పెంచాలంటే ఏమి చేయాలి.

### అవినీతి – అభివృద్ధి :

అవినీతి తగ్గితే అభివృద్ధి దానంతట అదే జరుగుతుంది. మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఒక సందర్భంలో ఇలా అన్నారు. "మన ప్రభుత్వాలు ఖర్చుపెడుతున్న ప్రతి వందరూపాయలలో పదిహేను రూపాయలు మాత్రమే లబ్దిదారులకు చేరుతున్నాయి". అదే ఆలోచించండి. వంద రూపాయలకు వందరూపాయలు లబ్దిదారులకు చేరాయనుకోండి ఎంత అభివృద్ధి జరుగుతుంది. ఈ డబ్బు చేతులు మారే క్రమంలో ఉన్నవారందరూ విద్యావంతులే కదా! వారు రాజకీయ నాయకులు కావచ్చు, అధికారులు కావచ్చు, ఇంజనీర్లు కావచ్చు, గుత్తేదారులు కావచ్చు.

ఒక ఉదాహరణ చూద్దాం.

నెల్లూరులోని శ్రీ టంగుటూరి ప్రకాశం స్మారక అత్యున్నత విద్యాఅధ్యయన సంస్థ (ప్రభుత్వ

విద్యా కళాశాల) ప్రధాన భవనం షుమారు 100 సంవత్సరాల క్రితం నిర్మించబడింది. ఇప్పటికీ ఉపయోగంలో ఉంది.

అనేక గ్రామాలలో నిర్మించబడుతున్న ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు నిర్మించబడిన పది, పదిహేను సంవత్సరాలకే పెచ్చులు ఊడడం, పగుళ్ళు ఇవ్వడం జరుగుతున్నది. తరువాత ఏం జరుగుతున్నది.

మళ్ళీ భవనం మంజూరు – మళ్ళీ నిర్మాణం, మళ్ళీ పగుళ్ళు.

ఇలా ఒక వంద సంవత్సరాలలో కనీసం నాలుగు సార్లయినా ఈ భవనం నిర్మాణమౌతుంది. ఎంత డబ్బు వృధా? ఎంత అసౌకర్యం? ప్రజల డబ్బు అక్రమ సంపాదనా పరుల జేబుల్లోకి పోతున్నది.

మనం మన పాఠశాల ద్వారా ఈ దేశానికి కొంతమందినైనా మంచి విలువలు గల రాజకీయ నాయకులను, అధికారులను, ఇంజనీర్లను, డాక్టర్లను, ఉపాధ్యాయులను ఇవ్వగలమా? ఉపాధ్యాయులుగా మన బాధ్యతల గురించి ఆలోచించండి. మన చేతులలో గల ఈ గొప్ప పనిని బాగాచేద్దాం. దేశాన్ని కొంతమేరకైనా మారుద్దాం!

రోడ్లు, భవనాలు, ప్రాజెక్టులు, నిర్మించే ముందు మంచి మనుషులను నిర్మిద్దాం! ప్రాజెక్టుల నిర్మాణం కంటె మనుషుల నిర్మాణం చాలా ముఖ్యం. మంచి మనుషులను నిర్మిస్తే మంచి ప్రాజెక్టులు, మంచి భవనాలు, మంచి రోడ్లు వాటంతటఅవే నిర్మాణమౌతాయి.

నిర్మాణాల ఈ యుగంలో మంచి మనుషుల నిర్మాణాన్ని మరచిపోవద్దు.

ఈ సందర్భంలో ప్రఖ్యాత అమెరికా కవి ఎమర్సన్ కవితను గుర్తు చేసుకుందాం.

"దేశాన్ని నిర్మించేది బంగారం కాదు, మనుషులే, ధృఢమైన, ఘనులైన ప్రజలు.

సత్యం కోసం, గౌరవం కోసం నిలబడేవారు, బాధలను అనుభవించడానికి సిద్ధపడేవారు, ఇతరులు నిద్రిస్తున్నప్పుడు తాము మేల్కొనేవారు, ఇతరులు పారిపోతున్నప్పుడు తాము నిలబడి పోరాడేవారు, వారే ఆ జాతి పునాదిని బలంగా నిర్మిస్తారు. ఆ జాతిని ఆకాశమంత ఎత్తు ఎత్తుతారు".

ఒక సందర్భంలో మావోసేటుంగ్ ఇలా అన్నారు – "భౌతిక సంపదలో విప్లవానికి ముందు నైతిక విప్లవం జరుగుతుంది. ఒక దేశ ప్రజలు సోమరిపోతులై, తన యెడల, దేశం యెడల బాధ్యతలేని వారైతే, ఆదేశం పతనమౌతుంది."

కాబట్టి విద్యలో విలువలుండాలి. విలువలు లేని విద్య సువాసన లేని పూవు లాంటిది. ఉ

ప్పులేని కూరలాంటిది.

విద్యార్థులకు ఎలాంటి విలువలు బోధించాలి అనే అంవంపై ఎందుకు బోధించాలి అనే అంశంపై స్వతంత్ర భారతదేశంలోని అనేక విద్యా కమీషన్లు చర్చించాయి. విశ్వవిద్యాలయ కమీషన్ (1948–49), మాధ్యమిక విద్యా కమీషన్ (1952–53), కొఠారి కమీషన్ (1964–66), నూతన విద్యావిధానం (1986), జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం –2000, 2005. వీటితోపాటు శ్రీ ప్రకాష్ కమిటి, ఎస్.బి.చవాన్ కమిటి, వివిధ సందర్భాలలో విలువల విద్యపై వెలువడిన సుప్రీంకోర్టు తీర్పులు విలువల విద్య అంశాలను స్పృశిస్తున్నాయి.

### విశ్వవిద్యాలయ కమీషన్ (1948–49) :

విద్యార్థులకు వివిధ మతాల గురించిన అవగాహన అవసరం. అన్ని మతాలలోని మౌలిక సూత్రాల తత్వాన్ని బోధించాలి. వివిధ మతాల ప్రవక్తల జీవితాలను బోధించాలి, వివిధ మతాల తులనాత్మక అధ్యయనం అవసరం. విద్యార్థులకు మౌనాన్ని, ధ్యానాన్ని అలవరచాలి.

### మాధ్యమిక విద్యాకమీషన్ (1952–53) :

విద్యార్థుల శీలాన్ని, వ్యక్తిత్వాన్ని నిర్మించాలి. విద్యార్థి యొక్క పూర్తి శక్తి, సామర్థ్యాలు, వ్యక్తీకరించబడాలి. సమాజ ప్రగతి తోడ్పడేలా చూడాలి. నైతిక బోధనకు సమగ్ర పద్ధతిని అనుసరించాలి.

### కొఠారి కమీషన్ (1964–66) :

సాంఘిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలను బోధించడం ద్వారా శీల నిర్మాణానికి ప్రయత్నం చేయాలి. వారంలో 2 లేక 3 పీరియడ్లు నైతిక బోధనకు కేటాయించాలి.

### నూతన విద్యావిధానం 1986 :

సమాజంలో అసహిష్ణుత, హింస, మూఢాచారాలను పోగొట్టడానికి సాంఘిక, సంస్కృతిక, శాస్త్రీయ విలువలను బోధించాలి. తన జాతి సాంస్కృతిక వారసత్వానికి గర్వపడే విధంగా విలువలను భావితరాలకు బోధించాలని భావించాయి.

### జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం (2000) :

పాఠ్య ప్రణాళికలో అంతర్భాగంగా బోధించాలని ప్రతిపాదించారు. సమాజంలో ఐకమత్యాన్ని, సమైక్యతను పెంపొందించడానికి విద్యార్థులకు ఎలాంటి విలువలను బోధించాలి అనే అంశంచాలా ప్రముఖమైనది. దేశ కాలాలకు అనుగుణంగా, వారి స్థాయి కనుగుణంగా, వారి భావి జీవితాన్ని

సుసంపన్నం చేసేదిగా, వారిని ఒక మంచి వ్యక్తిగా, కుటుంబంలో మంచి సభ్యునిగా, తోటి సమాజంలో సర్దుబాటు చేసుకొని సమర్థవంతంగా వ్యవహరించ గలిగే వ్యక్తిగా, మంచి పౌరునిగా రూపొందించగలిగే విలువలు ప్రాథమిక దశ నుంచే బోధించబడాలి. దీనిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమాజం, మీడియా యొక్క పాత్ర కూడా ఉంటుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైనది.

## THE DIFFERENCE BETWEEN MORALS AND ETHICS AND VALUES (నీతి, నైతికత, విలువలకు మధ్యగత తేడా)

మంచి చెడుకు సంబంధించిన అంశాలను నిర్ణయించే నీతిశాస్త్ర సంబంధమైన నీతి సంబంధ అంశాలు, విలువల సంబంధించిన అంశాలు 1. ప్రవర్తనాంశాలు, 2. నీతి సంబంధిత అంశాలు.

నీతిశాస్త్ర సంబంధిత అంశాలు బాహ్యబంధంగా వ్యక్తిపై అపాదించబడిన వ్యక్తి అనుసరించవలసిన అంశాలకు సంబంధించినవి. ఉదా:- తాను పనిచేసే ప్రదేశానికి సంబంధించిన, వృత్తి సంబంధమైన, మత సంబంధమైన అంశాలు.

నైతికాంశలు : మంచి చెడులకు సంబంధించి వ్యక్తి నిర్ణయించుకొని, ఆచరించే అంశాలు.

| నైతికత | నీతి |
|---|---|
| 1. ఒక ప్రత్యేక సమూహాము లేదా సంస్కృతి లేదా వృత్తి సంబంధంగా అచరించ వలసిన,పాటించ వలసినవి నియమాలు ఉదా: ఉపాధ్యాయుడు న్యాయవాది, వైద్యుడు. | 1. మంచి చెడుకు సంబంధించిన వ్యక్తి ఆచరించవలసిన నియమాలు, వ్యక్తిగత ప్రవర్తనకు సంబంధించినవి. అలవాట్లు మొ॥వి. |
| 2. ఒక సాంఘిక వ్యవస్థ లేదా వ్యక్తి , సలహాలు ద్వారా ప్రతిపాదించ బడినవి.అంటే సలహాలు / వృత్తి నిపుణులు | 2. ఇవి వ్యక్తి యొక్క అంతర్గతమైన అంశాలు |
| 3. ఇవి బయటి వారిచే తయారు చేయబడి ఇవ్వబడేది. | 3. ఇవి వ్యక్తే రూపొందించుకుంటాడు. |
| 4. వీటిని సమాజము లేదా సమూహాము , వ్యక్తి నిపుణులు రూపిందిస్తారు. | 4. నైతిక నియమావళిని వ్యక్తే రూపిందించుకుంటాడు |

5. వీటిని సమాజం లేదా సమూహం నిర్వచిస్తుంది.సమయము, సందర్భాను సారంగా మార్పు చేసే అవకాశం ఉంది.

5. వ్యక్తి తానే రూపొందించు కుంటాడు. తన నైతిక ప్రవర్తనను తానే మార్పు చేసుకోవచ్చు.

6. గ్రీకు పదం ఈ ధాస్ అంటే ఉదా: శీలము నుండి వచ్చింది

7.నైతిక ప్రవర్తనావళి,వృత్తి , న్యాయ చట్టపరమైన అంశాలపై ఆధారపడి సమయాన్ని , కాలాన్ని బట్టి మారుతాయి.

7. నైతిక నియమావళి సాంస్కృతిక నియమాలపై ఆధారపడి ఉ ంటుంది.

**మనకు నైతికత ఎందుకు అవసరం :**

తాను ఒక సంస్థలో, సమూహంలో సభ్యునిగా ఎలాంటి నియమాలను పాటించాలో ఆ నియమమే ప్రవర్తనా నియమావళి. ఈ ప్రవర్తనా నియమావళి ఆ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది. ఆ సంస్థ లక్ష్యాల కనుగుణంగా ఆ సంస్థతో నిర్ణయాలు చేయబడతాయి. ఆ నిర్ణయాలు సంస్థ లక్ష్యాలకుగుణంగా ఉండాలి. ఆ నిర్ణయాలు చేయడానికి ప్రవర్తనా నియమాలు తెలియడం అవసరం.

ఒక సంస్థలోని సభ్యులు ఆ సంస్థ ప్రవర్తనా నియమాలను బాగా అనుసరిస్తే ఆ సంస్థకు మంచి పేరు వస్తుంది. ఆ సంస్థ మంచి నిర్ణయాలు తీసుకుంటుంది. ఆ సంస్థ లక్ష్యాలను చేరుకోగలుగుతుంది. అంటే ఆ సంస్థ లక్ష్యాలను సాధించడానికి ప్రధాన ఆధారం ఆ సంస్థలో పనిచేసే సభ్యులే. కాబట్టి ఆ సంస్థలో సభ్యులు ఎంతగా ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉంటే, అనుసరిస్తే ఆ సంస్థ అంత బాగా అభివృద్ధి చెందుతుంది, మంచి పేరు వస్తుంది. లక్ష్యాలను సాధిస్తుంది. అది వ్యాపారం కావచ్చు, వృత్తి కావచ్చు, ఇంకేదైనా సంస్థ కావచ్చు. ఆ సంస్థలో యాజమాన్యమే ఆ సంస్థ ప్రవర్తనా నియమావళిని రూపొందిస్తుంది. ఆసంస్థ ప్రవర్తనావళిని పాటించని వ్యక్తులను ఆ సంస్థ ఆమోదించదు. ఆ సంస్థలోని సభ్యులు ఆ సంస్థ ప్రవర్తనావళిని అనుసరించినట్లయితే సంఘ ప్రమాణాలు, గౌరవ ప్రతిష్ఠలు కూడా కాపాడబడతాయి.

ఒక సంస్థ తన సంస్థ లక్ష్యాలను సాధించగల, ప్రమాణాలను, నియమాలను అనుసరించి సంస్థ గౌరవ ప్రతిష్ఠలను పెంపొందించే వారినే ఎంపిక చేస్తుంది. వారికి తగిన శిక్షణ నిస్తుంది. ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ, వారి ప్రగతికి తోడ్పడుతూ సరైన వారిగా భావించిన వారికి

పదోన్నతులు కల్పిస్తుంది.

ఇదే ప్రవర్తనా నియమావళి ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది.

ప్రవర్తనా నియమావళిని తప్పక అనుసరించాలి. ఎందుకంటా?

1. సంస్థలోని సభ్యులందరూ పరస్పర సహకారంతో, సమన్వయముతో కలిసి పనిచేయాలంటే, సంస్థలో క్రమశిక్షణ ఉండాలంటే ప్రవర్తనా నియమవాళిని అనుసరించడం ముఖ్యం. ఇది సంస్థ యొక్క నమ్మకాన్ని, జవాబుదారీతనాన్ని, పరస్పర గౌరవాన్ని పెంచుతుంది.

2.ప్రజలకు జవాబుదారీగా ఉండడానికి ప్రవర్తనా నియమావళిని అనుసరించాలి.

3.ప్రజలయొక్క సమర్ధన, సహకారం పొందాలంటే సభ్యులు ప్రవర్తనా నియమావళిని అనుసరించడం ముఖ్యం.

### ఈ క్రింది కొన్ని ప్రవర్తనా నియమాలు.

1. నిజాయితీ 2. వస్తునిష్టత / విషయ.... 3. నియమపాలన 4. శ్రద్ధ వహించడం, 5. స్వచ్ఛత, 6. గోప్యతను పాటించడం, 7. తన తోటి ఉద్యోగస్తుల యెడల గౌరవం, 8. సామాజిక బాధ్యత, 9. పక్షపాతం లేకపోవుట, 9. సమర్ధత.

### నైతికతను అభివృద్ధి చేయుట (Ethical Development) :

ఒక సంస్థ తన సంస్థలో పనిచేయు సిబ్బంది యొక్క ప్రవర్తనా నియమావళిని అభివృద్ధి చేయుటకు అనేక విధాల ప్రయ్నతం చేస్తుంది. దానికి చేయు ప్రయత్నాలు

1. సిబ్బంది నియామకం, 2. సిబ్బంది యొక్క శిక్షణ, 3. వృత్యంతర శిక్షణ, 4. నియమావళిని బాగా అనుసరించి సంస్థ కోసం పనిచేసే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వడం, 5. వారికి పదోన్నతులు కల్పించుట, 6. సామూహిక కార్యక్రమ నిర్వహణ, వివిధ సమ్మేళనాలు, 7. వారికి సెమినార్లు, ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేయుట.

మనం వ్యక్తిగతంగా నైతికతను ఎలా అభివృద్ధి చేసుకోవాలి ?

1. మన పని ప్రదేశంలో ఆచరించాల్సిన నైతిక నియమావళి ఏమిటో తెలుసుకోవాలి.

2. ఆ నియమావళికి అనుగుణంగా అభివృద్ధికి ప్రయత్నించాలి.

3. ఆ భావనలు, నియమాలను వ్రాసుకోవాలి.

4. ఆ భావములకనుగుణమైన కొన్ని ఆచరణీయ పద్ధతులను, సూత్రాలను రూపొందించుకోవాలి.

5. ఆచరించేటప్పుడు వచ్చే అనుభవాలను గమనించి సవరించుకోవాలి.

6. నీ దైనటువంటి విధానాన్ని తయారుచేసుకొని విజయపథం వైపు ప్రయాణించాలి.

నైతికతను ఆచరణలోకి తెచ్చుట.

సంస్థ లేక సమాజం యొక్క లక్ష్యాలకు సూత్రాలకు అనుగుణంగా ప్రవర్తించడం లేక పనిచేయడమే నైతికత. అంటే నిజాయితీ, గౌరవం, సమానత్వం మొదలగు అంశాలను ఆచరించడం.

ఆ సంస్థ ఉద్యోగులు తన వృత్తి ప్రదేశానికి తగిన బట్టలు ధరించడం, ఆమోదయోగ్యమైన భాషను వుపయోగించడం, తగిన ఔన్నత్యాన్ని ప్రదర్శించడం, జవాబుదారీతనం, ఉన్నత నైతిక ప్రవర్తన, నిజాయితీ, వైవిధ్యాన్ని గౌరవించుట, అవతలి వ్యక్తుల, సమూహాల హక్కులను గౌరవించి ప్రతివ్యక్తి తన పనికి బాధ్యత వహించాలి.

## మనం పనిచేసే ప్రదేశంలో ఆచరించాల్సిన నైతిక నియమాలు

1. ఎల్లప్పుడూ అత్యుత్తమ స్థితి కోసం ప్రయత్నించు.

2. నమ్మకస్తునిగా ఉండు

3. మర్యాదగా, గౌరవప్రదంగా ప్రవర్తించు

4. నిజాయితీగా ఉండు

5. పారదర్శకతతో ఉండు

6. సమర్థునిగా ఉండు, నిరంతరం నిన్ను నీవు అభివృద్ధి చేసుకుంటూ ఉండు.

7. ఉన్నత నైతిక ప్రమాణాలు కలిగి ఉండు

8. అవసరమైన గోపనీయతను పాటించు.

9. మంచి నైతిక ప్రవర్తన, ఉన్నత వ్యక్తిత్వం కలిగి ఉండు

10. తోటి వారికి ఆదర్శంగా ఉండు.

నైతికత ఎలా పెంపొందుతుంది ?

నైతికత పెంపొందడం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా చెప్పాలంటే అనువంశికత పరిసరాలు.

పరిసరాలు అంటే చిన్నతనం నుండి పెరిగిన విధానం, కుటుంబ ప్రభావం, స్నేహితుల ప్రభావం, పాఠశాల ప్రభావం, ప్రచార ప్రసార మాధ్యమాలు, మత సంబంధమైన నమ్మకాలు, అతని జీవిత దృక్పథం మొదలైనవన్నీ.

నైతిక వికాస సిద్ధాంతాలు :

నైతిక వికాస సిద్ధాంతాలను అనేక రకాలుగా వర్గీకరించవచ్చు.

1. తాత్త్విక సిద్ధాంతాలు (Philosophical Theories)

2. మత సంబంధ సిద్ధాంతాలు (Religion Theories)

3. ఆధ్యాత్మిక సిద్ధాంతాలు (Spiritual Theories)

4. మనోవైజ్ఞానిక సిద్ధాంతాలు (Psychological Theories)

5. సామాజిక సిద్ధాంతాలు (Socialigical Theories)

6. సాంస్కృతిక సిద్ధాంతాలు (Cultural Theories)

7. రాజనీతి సిద్ధాంతాలు (Political Theories)

8. ఆర్థిక సిద్ధాంతాలు (Economic Theories)

9. వ్యవస్థా సిద్ధాంతాలు (Organisational Theories)

10. బోధనా సిద్ధాంతాలు (Pedogogical Theories)

1. తాత్త్విక సిద్ధాంతాలు ప్రధానంగా నైతికత యొక్క స్వభావము ఏమిటి, వాటిని ఎందుకు అనుసరించాలి.

ఏది మంచి ఏది చెడు మొదలగు అంశాలను చర్చిస్తాయి.

భారతీయ తత్వశాస్త్రము మోక్షసాధనే మానవ జీవిత లక్ష్యమని, దీనిని భక్తిమార్గము, జ్ఞానమార్గము, కర్మమార్గము, రాజయోగముల ద్వారా సాధించవచ్చని సూచిస్తుంది. మానవజీవితంలో 4 దశలుంటాయని అవి బ్రహ్మచర్యము, గృహస్థాశ్రమము, వానప్రస్థము, సన్యాసము.

సమగ్రవ్యక్తిత్వాన్ని పంచకోశాత్మకమైనవిగా ఉపనిషత్తులు ప్రతిపాదించాయి. అన్నమయ కోశము, ప్రాణమయ కోశము, మనోమయ కోశము, విజ్ఞానమయ కోశము మరియు ఆనందమయ కోశము.

**మత, ఆధ్యాత్మిక సిద్ధాంతాలు :**

ప్రతి మతము తనదైన నైతిక సూత్రాలను, పద్ధతులను ప్రతిపాదిస్తుంది.

మనోవైజ్ఞానిక సిద్దాంతాలలో ముఖ్యమైనవి :

1. పియాజె నైతిక వికాస సిద్ధాంతాలు, 2. కోల్‌బర్గ్ నైతిక వికాస సిద్దాంతి.

1.పియాజె ప్రకారం ప్రాథమిక స్థాయిలో విభిన్న నైతిక పరిస్థితులకు లోనవుతాడు. ఈ దశలో తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుడు, పెద్దలు పరిపూర్ణులని, వారు చెప్పిన దానిని ప్రశ్నించకుండా అనుసరించాలని భావిస్తాడు.

రెండవ దశయైన స్వయం ప్రతిపత్తితో కూడిన నైతికత దశలో తన విచక్షణను ఉపయోగించి నైతిక సూత్రాలలోని మంచి చెడ్డలను వివేచన చేసి అభిప్రాయమును ఏర్పాటు చేసుకొని ఆచరించడానికి ప్రయత్నిస్తాడు.

2.కోల్‌బర్గ్ నైతిక వికాసాన్ని 3 దశలుగా వర్గీకరించినాడు.

**అ) పూర్ణ సంప్రదాయ దశ :**

ఈ దశలో పెద్దలు శిక్షిస్తారనో, వాళ్ళ మెప్పుకోసం తాను ప్రవర్తనా సూత్రాలను, నైతిక సూత్రాలను అనుసరిస్తాడు.

**ఆ) సంప్రదాయ దశ :**

ఈ దశలో సమాజం వాడుకలోని సూత్రాలను అనుసరిస్తాడు. తన చుట్టూ ఉండేవారిచేత మంచి బాలుడు అనిపుంచుకోవాలని భావిస్తాడు. పెద్దల యెడ గౌరవాన్ని, వారి ఆధిపత్యాన్ని అంగీకరిస్తాడు.

**ఇ)ఉత్తర సాంప్రదాయ దశ :**

ఈ దశలో సమాయం సజావుగా నడవడానికి ప్రతివ్యక్తి కొన్ని నియమ నిబంధనలను పాటించవలసిన అవసరం ఉందని, చట్టాలను, నియమాలను గౌరవించి పాటించాలని గ్రహిస్తాడు.

4. సామాజిక సిద్ధాంతాలు వ్యక్తిని సమాజంలో సరియైన వ్యక్తిగా సాంఘికీకరణ చేయడం గురించి ప్రతిపాదించినారు.

5. సాంస్కృతిక సిద్ధాంతాలు, ఆ సమాజం యొక్క సంస్కృతిని భావితరాలకు అందించడమే

ప్రధానంగా భావిస్తారు.

6. రాజకీయ సిద్ధాంతాలు వ్యక్తిలో మంచి పౌరసత్వ లక్షణాలను, ప్రజాస్వామ్య భావనలను, నాయకత్వ లక్షణాలను భావితరాలకు అందించడాన్ని ముఖ్య ఉద్దేశంగా భావించినారు.

7. ఆర్థిక సిద్ధాంతాలు :- ముఖ్యంగా కార్ల్‌మార్క్స్ ఆర్థిక అంశాలే వ్యక్తి జీవితాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తాయని, ఆ దిశలో వ్యక్తి ప్రవర్తనను రూపొందించాలని భావించారు.

8. సంస్థాగత సిద్దాంతాలు, ఆయా సంస్థల యొక్క లక్ష్యాల కనుగుణంగా వ్యక్తి ప్రవర్తనను తీర్చిదిద్దడంపై సూత్రాలను, సిద్ధాంతాలను ప్రతిపాదించారు.

9. బోధనా సిద్ధాంతాలు విద్యార్థి యొక్క చొరవను, స్వాతంత్ర్యాన్ని పెంపొందిస్తూ స్వతంత్రంగా ఎదగడానికి అవకాశమివ్వాలని ప్రతిపాదిస్తాయి.

ఈ సిద్దాంతాలన్నీ భిన్నంగా కనిపించినప్పటికీ ఒకదానితో ఒకటి సన్నిహిత సంబంధం కలిగి ఉంటాయి.

**ముఖ్యాంశాలు :**

1. విలువల విద్య నేటి సామాజిక ఆవశ్యకత. వ్యక్తికి చదువుతో పాటు సంస్కారం అవసరం. తెలివితేటలతో పాటు నైతికత అవసరం. అబ్రహాం లింకన్ తన కుమారుని సమర్థునిగా చేయాలని కోరినాడు, ప్రపంచంలోని మహాత్ములందరూ విద్యలో విలువల ప్రాముఖ్యతను నొక్కి చెప్పినారు.

2. ఈనాడు దేశంలో అనేక సన్నివేశాలు కన్పిస్తున్నాయి. విలువలు లేని అవినీతితో కూడిన అరాజకత్వం- విలువలతో, నిబద్ధతతో కూడిన వ్యక్తులు, విలువలు గల వ్యక్తులను పెంచడమే మన ముఖ్య లక్ష్యం. దేశ సేవకు అంకితమైన అనేకమందికి పద్మ అవార్డులు వచ్చాయి. వారి ప్రేరణదాయకమైన సంఘటనలు.

3. సమాజము యొక్క ప్రగతికి అభివృద్ధికి విలువలు ఎంతో అవసరం. దేశ ప్రజలలో నీతి నిజాయితీ పెంచితే అభివృద్ధి దానంతటదే జరుగుతుంది.

4. భారతదేశంలో ఒక విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నాడము. ఇక్కడ విద్యావంతులూ పెరుతున్నారు. అవినీతి పెరుగుతున్నది. మన విద్య తన లక్ష్యాలను నెరవేర్చలేకపోతున్నది. అవినీతి ఉన్న సమాజంలో అభివృద్ధి జరగదు. దేశాన్ని నిర్మించేది వ్యక్తులే, ప్రాజెక్టులు కాదు.

5. వివిధ విద్యాకమీషన్లు విలువల విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పినాయి. విశ్వవిద్యాలయ కమీషన్, మాధ్యమిక విద్యాకమీషన్, కొఠారి కమీషన్, నూతన విద్యావిధానము, జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం 2005 కూడ విలువల ఆవశ్యకతను నొక్కి చెప్పినాయి.

6. నీతి, నైతికతలకు తేడా ఉంది. నీతి అనేది సామూహిక నియమావళికి సంబంధించినది. నైతికత అనేది వ్యక్తిగతమైనది.

7. ఒక సంస్థలోని సభ్యులుగా సంస్థ ప్రవర్తనా నియమావళిని అనుసరించడం వల్ల ఆ సంస్థకు మంచి పేరు వస్తుంది. ఆ సంస్థ బాగా అభివృద్ధి చెందుతుంది. తన లక్ష్యాలను నెరవేర్చగలుగుతుంది. నిజాయితీ, వస్తునిష్టత, నిజాయితీ, సమగ్రత.

8. ఒక సంస్థ సిబ్బంది నియామకము, సిబ్బంది శిక్షణ, నియమావళి అనుకరించేలా చేయాలి. సరైన వారికి పదోన్నతి కల్పించడం, నైతికతను అభివృద్ధి చేస్తుంది.

9. నైతికతను ఆచరణలోనికి తీసుకుని వచ్చుటకు ఒక సంస్థలోని సభ్యులందరూ ఆ సంస్థ లక్ష్యాలకనుగుణంగా ప్రవర్తించాలి.

10. మనం పనిచేసే ప్రదేశాలలో నమ్మకస్తునిగా ఉండడం, మర్యాద గౌరవంగా ప్రవర్తించడం, నిజాయితీగా ఉండడం అవసరం.

11. అనువంశికత, పరిసరాలు అనేవి నైతికతను ప్రభావితం చేస్తాయి.

12.పియాజె సంజ్ఞాత్మకత, కోల్‌బర్గ్ నైతిక వికాస సిద్ధాంతాలు నైతిక వికాస క్రమాన్ని వివరిస్తాయి.

## వ్యాసరూప ప్రశ్నలు

1. పాఠశాల దశలో విలువ విద్యను బోధించవలసిన అవసరమేమిటి?

2. దేశ ప్రగతికి – విలువలకు గల సంబంధాన్ని తెలపండి.

3. భారతదేశం విద్యావంతులు పెరిగారు, అవినీతి కూడా పెరిగింది – వివరించండి.

4. మన దేశంతో పాటు ప్రగతి పథం ప్రారంభించిన కొన్ని దేశాలు మనకంటె ముందుకు వెళ్ళాయి. ఎందుకు?

5. విలువల విద్య గురించి వివిధ విద్యాకమీషన్లు ఏమన్నాయి?

6. మనకు నైతికత అవసరం. ఎందుకు?

7. నైతికతను ఎలా అభివృద్ధి చేయగలం?

8. నైతికతను ఆచరణలోనికి ఎలా తేగలం ?

9. మనం పనిచేసే ప్రదేశంలో నైతికతను ఎలా అభివృద్ధి చేయగలం.

10. కోల్‌బర్గ్ నైతిక వికాసదశలను వివరించండి.

11. భారతదేశ విలువ సమస్యను ఎదుర్కొంటున్నది. దీనిని ఎలా పరిష్కరిస్తాము.

**లఘు ప్రశ్నలు :**

1. సమాజ సేవ ద్వారా పద్మశ్రీ అవర్డు పొందిన వారిని ఒకరిని గూర్చి తెల్పండి.
2. నీతికి, నైతికతకు గల తేడాలను వివరించండి.
3. పియాజె సంజ్ఞాతకత – నైతిక వికాసానికి గల సంబంధం వివరించండి.
4. విలువలు గురించి రాధాకృష్ణన్ కమీషన్ ఏమన్నది?
5. కొఠారి కమీషన్ విలువల బోధన గురించిన అభిప్రాయం ఏమిటి ?
6. డా. ఎపిజె అబ్దుల్ కలామ్ విలువలను పెంపొందించడం గురించి ఏమన్నారు?
7. మనం వ్యక్తిగతంగా నైతికతను ఎలా అభివృద్ధి చేసుకోవచ్చు?

# అధ్యాయం-2

# ఏ విలువలు ఎందుకు ?

**2.1 వ్యక్తి యొకక  మతాన్ని , గౌరవాన్ని పెంచడానికి ఉపయోగపడే మౌలిక విలువలు**

**2.2 వ్యక్తిత్వ వికాసం – విశ్వజనీన విలువలు**

**2.3 ప్రజాస్వామ్య, ఇతర రాజ్యాంగ విలువలు**

**2.4 ఇతరులతో వారిలో ప్రకృతితో సామరస్య భావనలతో మెలగడం**

**2.5 కలసి జీవించడం గూర్చి నేర్చుకోవడం**

**3.6 సౌందర్యాత్మక విలువలు**

**3.7 విమర్శనాత్మక మరియు సీజనాత్మక ఆలోచనా విలువలు**

**3.9 శాంతి కొరకు విద్య**

**3.10 జీవన విలువల విద్య**

**లక్ష్యాలు**

1. ఛాత్రోపాధ్యాయులు వ్యక్తి యొక్క గౌరవాన్ని ఔన్నత్వాన్ని పెంపొందించే సకల విలువల గురించి అవగాహన చేసుకుంటారు.

2. వ్యక్తిత్వ వికాసం కకొరకు ఉపయోగపడే సార్వజనీక విలువల గురించి అవగాహన చేసుకుంటారు.

3. ప్రజాస్వామ్య విలువల, రాజ్యాంగ విలువలు ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటారు.

4. ఇతరులతో మరియు ప్రకృతితో సామరస్య భావనతో మెలిగే స్వభావనాఇ్ను పెంపొందించుకుంటారు.

5. విభిన్న జాతులు, మతాలు , తెగలు, భాషలతో కలసి జీవించవలసిన అవసరాన్ని కలిసి

జీవించడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.

6. ప్రపంచ శాంతికి, సమాజ ప్రగతికి శాంతి విద్య యొక్క అవసరాన్ని గురించి అవసరమైన నైపుణ్యాలు గురించి తెలుసుకుంటాకంటారు.

7. జీవన నైపుణ్యాల భావనల గురించిన మౌలిక అవగాహన గురించి తెలుసుకుంటారు.

ఏ విలువలు ఎందుకు

అధ్యాయం : 2

వ్యక్తులలో సరియైన విలువలను పెంపొందించాలి. ఏ విలువలు పెంపొందించాలి. అనేది ముఖ్యం. విలువలను ఎందుకు పెంపొందించాలి. అనే అంశంపై ముందే కొంత చర్చించారు. మరికొంత చర్చిద్దాం.

విలువలు ఎందుకు పెంపొందించాలి.

వ్యక్తి యొక్క వ్యక్తిత్వం పైనే సమాజ వ్యక్తిత్వం ఆధారపడి ఉన్నది. వ్యఇక్త శీల సంపన్నుడైతే సమాజం శీల సంపన్నంగా ఉంటుంది. వ్యక్లుఉ క్రమశిక్షణ ఉంటే సమాజం క్రమశిక్షణ ఉంటుంది. వ్యక్తిని నమస్కరిస్తే సమాజాన్ని నమస్కరించినట్లే వ్యక్తి వ్యక్తిత్వానికి ప్రధాన ఆధారం అతనిలో విలువలే గుణగణాలే అన్నిరకాల అభివీద్ధిలకి విలువలే ఆధారం.

ఉదా: దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆ దేశ ప్రజలు కష్టపడేతత్వం, క్రమశిక్షణ. నిజాయితీ అవసరం. అప్పుడు ఉత్పత్తి పెరుగుతుంది. అవినీతి తగ్గుతూ, సేవలలో నాణ్యత పెరుగుతుంది.

దేశ రాజకీయ వ్యవస మెరుగుపడడానికి రాజకీయ నాయకులలో నిజాయితీ, దేశ భక్తి, క్రమశిక్షణ ఉంటే వారు పనిచేసే వ్యవస్థలన్నీ బాగా ఉంటాయి. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి పార్లమెంట్ ప్రభుత్వం వరకు ఈ సందర్భంగా డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ మాటలను గుర్తుంచుకొని భారత రాజ్యాంగం ఎంత గొప్పదైనప్పటికి దానిని ఆచరణలోనికి తీసుకొని వచ్చే వ్యక్తుల వ్యక్తిత్వంపైనే ఫలితం ఆధారపడి ఉంటుంది.

వ్యక్తుల పని తీరుపైనే వ్యవవస్థ పనితీరు ఉంటుంది, వ్యక్తులు సరైన వారైతే వ్యవస్థలోని లోపాలకు గూడా సరిచేసుకోగలుగుతారు.

దేశ సామాజిక వ్యవవస్థ బాగుపడడానికి సమాజంలో ఒకరిపై ఒకరికి నమ్మకం, క్రమశిక్షణ, సమానత,సౌభ్రాతృత్వం అవసరం. అప్పుడే ఆ సమాజం బాగుగంటుంది.సరిగ్గా సుసపన్నంగా ఉంటుంది.

జాతి సాభౌమత్వాన్ని నిలబెట్టడానికి , గౌరవాన్ని నిలబెట్టుట , దేశ స్వాతంత్ర్యం కొరకు కాపాడడం

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి గొప&్పవారంతా విలువలకు ప్రతిబింబాలే. సత్యం, అహింస ద్వారా గాంధీజీ పోరాడినాడు. ధైర్య సాహసాలకు ప్రతి రూపం సుబాష్ చంద్రబోస్ త్యాగ సామసాలకు ప్రతిరూపం భగత్‌సింగ్ రాగురు సుఖదేవ్ మొదలైనవారు. విప్లవము త్యాగపోరాటాలకు ప్రతీక లాల్‌బాల్‌పాల్ సరి హద్దుల్లో తమ జవానులను పణంగా పెట్టి హిమాలయాల్లో మైనస్ డిగ్రీల చలిలో మన సైనికులు పారాడుతున్నారు.వాళ్ళను ఎల్లలప్పుడు తలచుకుంటూ మన జవాలను రూపొందించుకోవాలి.

విలువలు కోసం సత్యం కోసం దేనినైన వదిలిపెట్టవచ్చు. దేని కోసం విలువలను, సత్యాన్ని త్యాగం చేయరాదు. విలువలే జీవితానికి శోభ . గౌరవం ఆదారం, ఇవే వ్యక్తికి ఔనత్వ స్థాయి విలువలు లేని వ్యక్తి జీవం లేని శవంతో సమానం.

స్రీలను గౌరవించడానికి తగిన విలువలుకు పెంపొందించాలి. ఒక సమాజం యొక్క గొప్పతతాన్ని ఆ సమాజం స్త్రీలను ఎలా గౌరవిస్తుంది అనే దానిని బట్టి తెలుసుకోవచ్చు.

దేశంలో ప్రపంచంలో శాంతి సహకార భావనకు విలువలు అవసరం.

తన దేశ సంస్కృతి సంప్రదాయాలలో కొనసాగించడానికి

ప్రపంచం యొక్క భవిష్యత్తుకు

ఈ సందర్భంగా కొందరు ప్రముఖులు అభిప్రాయాలు తెలుసుకుందాం

" ఈనాడు భారతదేశంతో సహా ప్రపంచం మొత్తంలోనే ఉన్న సమస్య ఏమిటంటే విద్య అంటే నైతిక ఆధ్యాత్మిక విలువలను పొంపొందించం కాకుండా కేవలం మేధస్సును పెంపొందిండంగా భావించబడడమే.

"విద్య సంపూర్ణమైనదిగా ఉండాలి అంటే మానవుని 5 ప్రధానాంశాలుగా పరిగణించాలి. అవి శారీరక, ప్రాణిక,మానసిక,భౌద్ధిక,ఆధ్యాత్మిక వికాసాలు"

" మనకు భావాలను జీర్ణం చేసుకుని జీవితాన్ని నిర్మించే మనిషిని నిర్మించే శీలాన్ని

నిర్మించే విద్య కావాలి. నీవు 5 భావాలను జీర్ణం చేసుకొని , వాలిని జీవితంలో శీలంలో భాగంగా చేసుకుంటూ ఒక గ్రంథాలయం మొత్తాన్ని కంఠస్థం చేసుకొన్న వ్యక్తి కంటే గొప్ప విద్యావంతుడివి". – స్వామి వివేకానంద.

"సమాజాన్ని కలిపి ఉంచే ప్రాచీన విలువలు అధృశ్యమైపోతున్నాయి. వాటి స్థానంలో ఆచరించవలసిన కార్యక్రమం లేదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న పరిస్థితులు పెరుగుతున్నట్లు తెలుస్తున్నది. సమ్మెలు , అరాచకత్వము ప్రభుత్వ ఆస్తులను నష్టపరచడం, ప్రజాజీవితంలో అవినీతి, తమ కలహాలు మొదలైనవన్నీ దీనిలో భాగమే " – కొఠారి కమీషన్

ఈ రోజు ప్రపంచంలో విలువల సమస్య ఉన్నది అది 4 స్థాయిలలో ఉంది.

వ్యఇక్తగత స్థాయి

సమాజ స్థాయి

భౌద్ధిక స్థాయి

సాంస్కృతిక స్థాయి

**వ్యక్తిగత స్థాయిలో**

* వ్యక్తిగత విజయాలు, స్వావర్ధంతో కూడిన వ్యక్తిత్వం
* ఎంత ఎక్వు అనుభవిస్తే అంత గొప్ప జీవితం అనే భావన
* భౌతిక విలువలకు ప్రాముఖ్యత ఇవ్వడం
* నైతిక విలువలు, ఇతర విలువలుపై చిన్న చూపు
* హక్కుల గురించి ఎక్కువగా ఆరాటం, బాధ్యతలపై
* ద్వంద్వ ప్రమాణాలు నిర్లక్ష్యం.

**సమాజస్థాయిలో**

* కులము , సమూహాలు మొదలైనన పరిమిత సమూహాల భావన
* సమూహముల భావన లోపించుట. తన వ్యక్తిగత విజయాన్నే తన సమూహా విజయంగా భావించడం

✳ బీదరికం, న్యాయు, కులము , స్త్రీ పురుషుల సమానత్వ సమస్యలపై సరైన దృష్టి లేకుండుట.

**మేధాపరమైన స్థాయిలో**

✳ సంకుచితమైన సమాజ పరమైన సమూహాలకు పరిమితమైపోవడం, రచయితలు, విద్యావేత్తలు, ఇతర మేధావులు.

✳ ప్రతిక్రియకు అనుకరణాత్మక, విమర్శనాత్మక స్థాయికి మేధవులు ఆలోచించకపోవడం

✳ సంకుచితమైన సమూహాలకే పరిమితమై ఆలోచించుట

✳ ప్రతిష్టాత్మాక సంస్థల డిగ్రీలు, బహుమానాలు, గుర్తింపులు కోసం ఎగబడుట తన వ్యక్తిత్వానికి విలువలకు తిలోదవాలిచ్చుట.

**సాంస్కృతిక స్థాయిలో**

✳ సాంఘీక ఆర్థిక పరిస్థితులుకు లోబడి పావ్చాత్య అలవాట్లు, వేషధారణ, అభినందనించే ప్రకృతి వినోదములను అనుకరించుట.

✳ భారతీయుల యెడల, భారతీయ సంస్కృతి యెడల ద్వి విధాత్మకమైన, గందరగోళంతో కూడిన వైఖరి.

✳ సహనం మన సంస్కృతి యొక్క ప్రధాన లక్షణం గతంలోని మంచిని నిలుపుకుంటూ, కొత్తవాటిని స్వీకరించే వైవిధ్యంలో ఏకత్వం' దీనికి భిన్నంగా ప్రవర్తించడం.

**ఎలా ఉండాలి – సాంస్కృతిక స్థాయి**

✳ ధర్మము అనేది వ్యక్తిగత, కుటుంబసంబంధమైన సాంగిక , రాజకీయ, పరిపాలనా వ్యవహారాలన్నింటికి సంబంధం చిన్నదనే భావన కలిగి ఉండడం.

✳ మనలో సాంస్కృతిక వైవిధ్యలున్నటికి మనది “వసుధైవ కుటుంబక” భావన

కొన్ని మౌళిక విలువలు

మౌలిక విలువలంటే వ్యక్తి యొక్క ప్రవర్తనకు , భార్యలకు మార్గదర్శక సూత్రాలుగా ఉండేవి. ఇవి మన ప్రవర్తన నిర్ధేశిస్తాయి. ఈ వ్యక్తిగత మౌళిక విలువలకనుగుణంగా మన జీవితాన్ని రూపొందించుకుంటూ జీవితానికి సంతృప్తి,సార్ధకత కలుగుతాయి.

కేంద్రీయ మాధ్యమిక విద్యా బోర్డు పాఠశాలలో విలువల విద్య కోసం ఈ క్రింది మౌలిక

విలువలు ప్రతిపాదించినది.

1.సకారాత్మకంగా ఆలోచించు :

ఇది తనను తాను అర్థం చేసుకోవడానికి జీవితాన్ని సరియైన పద్ధతిలో జీవించడానికి తోడ్పడుతుంది. సకారాత్మకంగా ఆలోచించే వ్యక్తి ప్రతి పనిలో ఒక మంచిని,, ప్రతి సమస్యలో ఒక అంవాన్ని , ప్రతి వ్యక్తిలోని మంచిన చూడగలుగుతాడు. మంచిని బోద గలిగే మంచిగా ఆలోచించ గలిగే ఈ సామర్థ్యమ్ అతనిని మంచిగా నడిపిస్తుంది.విజయపథం వైపు ప్రయాణించేలా చేస్తుంది.సగం నీళ్ళున్న గ్లాసును చూపినపుడు ఇద్దరు వ్యక్తులు ఇలా చెప్పినారు. ఒక వ్యక్తి అందులో సగం నీళు ృన్నాయి అని అన్నాడు. ఇంకొ వ్యక్తి సగం ఖాళిగా ఉందన్నాడు ఇది అతని ఆలోచనా సరళికి తార్కాణం.

2. దయతో ఉండు హాని చుయకు :

దీని వల్ల ప్రేమ,స్నేహము,దయ పెంపొందుతాయి. సమాజంలో హింస,అసహనాలకు దూరం చేయగలుగుతాయి. బుద్ధిని జీవితంలో యేసుక్రీస్తు జీవితంలో ఉదాహరణలు గోచరిస్తాయి. కీసా గౌతమి అనే స్త్రీకి లేకలేక ఒక మగ బిడ్డ జన్మిస్తాడు. కొద్ది కాలం తరువాత ఆ బిడ్డ మరణిస్తాడు. ఆ దుఖాన్ని తట్టుకోలేక ఆ చనిపోయిన బిడ్డను తీసుకుని అతననని బ్రతికించవలసినదిగా వైద్యుల వద్దకు కనిపించిన వారందరి వద్దకు వెళ్ళింది. కాని వారంతా ఆమెను పరిహసించినారు.

ఎవరో ఒకరు ఆ బిడ్డను బుద్దిని వద్దకు తీసుకుని వెళ్ళమని సలహా ఇచ్చారు. ఆమె బిడ్డను బుద్ధుని వద్దకు వెళ్ళింది. తన బిడ్డను బ్రతికించమంది. బుద్ధుడు అలాగేనన్నాడు. అయితే ఒక చిన్న సలహా ఇచ్చాడు. ఆ గ్రామంలోలోని ఏదైనా ఇంటికి వెళ్ళి కొంచెం ఆవాలు తెమ్మన్నాడు. అయితే ఇంత వరకు ఎవరు ఆ ఇంటిలో మరణించి ఉండరాదు అని చెప్పాడు.

ఆమె సంతోషంతో ఊరిలోని ప్రతి ఇంటికి తిరిగింది కాని ఏ ఇంటిలోనూ ఆమెకు ఆవాలు దొరకలేదు. చివరకు ఉట్టి చేతులతో బుద్దుని వద్దకు వచ్చింది. బుద్దుడు అడిగినాడు తెచ్చినావా! అని ఆమె లేదు అని చెప్పింది. ఆమె క్రమంగా తన దుఖాన్ని మరచి బౌద్ధ సాన్యాసిగా మారింది.

యేసుక్రీస్తు జీవితంలో కూడా ఇలాంటి సంఘటన కనిపిస్తుంది. ఒకసారి కొందరు వ్యక్తులు యేసుక్రీస్తు వద్దకు ఒక స్త్రీని తీసుకుని వస్తారు. వారు ఆమె వ్యభిరించిందని ఆమె తప్పుకు తగిన శిక్ష విధించవలసినదిగా కోరినారు. ఆనాటి చట్టాల ప్రకారం ఆమెను రాళ్లతో కొట్టాలి. యేసుక్రీస్తు వారితో ఇలా అన్నారు ఏ పాపము చేయనివారు మొదటి రాయి వేయండి అన్నారు. వారందరూ అకకడి నుండి వెళ్లిపోయారు. యేసుక్రీస్తు ఆమెకు అక్కడినుండి వెల్ళవలసినదిగా ఇకనుండి ఏ

పాపము చేయకుండా ఉండవలసినదిగా కోరినాడు.

తనలోని అందరిక శాంతిని కనుక్కోవడం

తనకు కావలిసిన వాంతి, శక్తి అన్ని తనలోనే ఉంటాయి. తనలో వాంతిని అనుభూతి చెందని వ్యక్తి ప్రపంచంలో వాంతి బొడవేడు,శాంతిని అనుభూతి చెందలేడు. అందుకే తనకు తాను తెలుసుకుంటే ప్రపంచాన్నంతటినీ తెలుసుకున్నట్లే అన్నారు. ఎందకంటే తనలో ఉన్న చైతన్యమే ఈ ప్రపంచంలోని చాచర జీవులలో ఉన్నది. తాను ఇతరులకు అపకారం చేస్తున్నాడు. అంటే తనకు తాను అపకారం చేసుకుంటున్నట్లే.

ఇతరులను ఇబ్బందులకు, భాధలకు గురి చేసే వ్యక్తి తాను ఖచ్ఛితంగా ఇబ్బందులుకు గురవుతాడు. మానసిక,శారీరక,అశాంతికి గురవుతాడు.

నాకు కావలిసిన శాంతి , శక్తి నీలేనే ఉన్నతి తగిన ప్రయత్నం, సాధన ద్వారా నీవు దానిని అనుభూతి చెందాలి. అందుకే యెనెస్కో వారి డెలార్స్ నివేదికలో అభ్యసనము అంటే తనలోని నిధిని కనుక్కోవడమే అన్నారు.

దేవుని రాజ్యము నీలోనే ఉన్నది. అన్నారు. ఈ విశ్వంలోని చైతన్యశక్తి యొక్క ఒక అంశ నీవు అన్నారు. నీవు ఆత్మ స్వరూపునివి. చావు పుట్టుకలకు అతీతమైన వానికి కాట్టి మన శక్తిని శాంతిని మనలో కనుగొనడంలో అనుభూతి చెందడంలోనే మన భవిష్యత్తు ఉంది.

కలిసి జీవించడం నేర్చుకోవడం

పంచుకోవడం,సహకరించుకోవడం , పరస్పరం సహాయం చేసుకోవడం ఒకరిపై ఇకరు నమ్మకాన్ని ఏర్పరచుకోవడంచ జట్టుపని మొదలైన గుణాలను పెంపొందించాలి. పరస్పరం సంఘీభావాలు జట్లలో పని చేయడం పోటీని తగ్గించి, జట్టుగా పనిచేయడంలో గల ఆనందాన్ని పెంచుతుంది.

యునెస్కోవారి డెలార్ నివేదికలో ప్రతిపాదించిన మానవ హక్కులు , ప్రజాస్వామ్య సూత్రాలు అంతర సాంస్కృతిక అవగాహన, గౌరవాలు సమాజంలో ఉన్నత స్థానములో వాంతి వ్యక్తి సమాజంకు వాంతి సౌభ్రాతత్వంతో జీవించడానికి అవసరమైన మానవ సంబంధాలకు సంబంధించిన విలువలు పెంచడం కలసి జీవించడం నేర్చుకోవడానికి పై అంశాలు ఈ నివేధికలు ప్రతిపాదించబడ్డాయి.

వ్యక్తికకి, వ్యక్తికి మధ్య తేడాలుంటాయి. సంఘర్షణలుంటాయి.వాటిని చర్చల ద్వారా , సంవాదాలు, సంభాషణల ద్వారా పరస్పర అవగాహణ ద్వారా వాటిని నివారించుకోవచ్చు.

మానవత గొప్పతనాన్ని గౌరవించాలి. ఇది మానవ హక్కులు, న్యాయం అనే భావనపై ఆధారపడింది. నీ హక్కుల యొడల నీకు ఎంత గౌరవ భావన ఉందో అదే విధంగా ఇతరుల హక్కులకు కూడా అదే విధంగా ఇతరుల హక్కులకు గేడా గౌరవించగలగాలి.అలాగే విభిన్న సంస్థలను మతాలను వ్యక్తులకు గౌరవించడం.

ప్రతి వ్యక్తి సమాజంలోని ఇతర వ్యక్తుల నుండి సంస్థల నుండి సమాజం నుండి గౌరవాన్ని పొందే హక్కు ఉంది. మనం గౌరవాన్ని ఇతరుల నుండి ఆశిస్తున్నామో ఆ గౌరవాన్ని ఇతరులకు ఇవ్వాలి.

భారత రాజ్యాంగంలో సమాజంలోని అందరు వ్యక్తులకు వారి కుల మత వర్గ, లింగ బేధాలతో సంబంధం వేకుంగా అందరికి వారిని ఇవ్వవలసిన గౌరవాన్ని ఇవ్వాలని ప్రతిపాదించబడింది. దీనిని మనం నిత్య జీవితంలో ఆచరణలోనికి తీసుకుని రావలిసిన అవసరం ఉన్నది.

ప్రతి వ్యక్తి దైవ స్వరూపుడే. అతన్ని గౌరవించి సేవించడం భగవంతుని సేవించడంతో సమానం. మానవునిలో దేవుని చూడడమే నిజమైన దైవారాధన. మానవ సేవయే మాధవసేవ.

నీ అంతరాత్మ సాక్షిగా జీవించు

నిజాయితీ,శీలము , సమయ నిర్వహణ మొదలైనవి తనతో తన సంఘర్షణలను నివారించుకోవడానికి, సమాజంలో సత్సంబంధాలు చాలా ముఖ్యం.

దీనర్థం మనకు మనం ఆత్మావలోకనం చేసుకోవడం, చిత్తశుద్ధితో ఉండడం అంటే ఇతరులతో సంబంధం లేకుండా ఉండడం,వారిని పట్టించుకోకుండా ఉండడం కాదు. యోగ ధ్యానము దీనికి బాగా ఉపకరిస్తాయి. అంతరిక ఆనందం కలుగుతుంది. బయటి ప్రతర్తనకు మనసులోని ఆలోచనలకు మధ్య తేడా తగ్గిపోతుంది. అలాంటివారినే మనం మహాత్ములంటాము. దీనినే మనం మనసా , వాచా,కర్మణా అంటాము. మనసులో ఉండేది, బయటకి చెప్పేదొకటి, తాను చేసేది మరొకటిగా ఉ ఒడే వ్యకి దురాత్ముడు. దురాత్ముడెప్పుడూ మానసిక ఆనందాన్ని పొందలేడు. సమాజంపై మంచి ప్రభావాన్ని కలిగించేవాడు. ఇతరులతో సత్సంబంధాలు పెంపొందించుకోలేడు.

విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించుకోవడం

ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా కాకుండా విమర్శనాత్మకంగా, తర్కబద్ధంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం. ప్రజాస్వామ్యంలో ఇది అత్యంత ప్రధానమైన విషయం. మనం ఎవరితో

ఎలా ప్రవర్తించాలి, ఏ పనికి ఎంత ప్రాధాన్యత నివ్వాలి, కుటుంబ సభ్యులతో ఎలా మెలగాలి. మన ఓటు హక్కులను ఎలా వినియోగించుకోవాలి మొదలైన ఎన్నో సంర్ధాలలో మన విచక్షణ ఆలోచనను ఉపయోగించి సరైన నిర్ణయాలతో ముందుకు వెళ్ళాలి.సంఘర్షణలను అహింసాయుతంగా నివారించుకోవాలి.

విలువల విద్యలో ఇది ఒక ముఖ్య సూత్రాలు సంఘర్షణ నివారణకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకోవాలి. చక్కగా వినడం, విద్య వ్యక్తిత్వము సృజనాత్మక పరిష్కారాలు, ప్రయత్నాలు చాలా ముఖ్యం.

సమస్యను అర్ధంచేసుకోవడం,సమస్యలోతుగా అధ్యయనం చేయడం ఓపికగా ఎండడం సమయం తీసుకోవడం, బలాత్కారానికి బెదిరింపులకు పాల్పడకుండుట, వ్యక్తిపై కాకుండా సమస్యపై కేంద్రీకరించుట, సమస్య పరిష్కారినికి మార్గదర్శక సూత్రాలను తయారు చేసుకోవలెను. సంవాదానికి చర్చలకు అవకాశం అట్టిపెట్టుకుని నిర్ణయాత్మకంగా వ్యవహరించుట కొన్ని సోపానాలు , సూత్రాలు.

సమాజంలో శాంతిని నెలకోల్పుట : సాంఘీక వాస్తవాలకు, ప్రజల సమస్యలు తెలుసుకొనేలా యులకులకు అవకాశం కల్పించి వారి బాధ్యతలకు విధులను గుర్తింపజేయాలి.

విశ్వం యొక్క మంచిని గురించి ఆలోచించాలి.

ఈ విశ్వం యొక్క మంచిలోనే మనందరి మంచి ఇమిడి ఉంది ఉన్నదనే విషయం తెలియజెప్పాలి. వైశ్విక దృష్టితో ఆలోచించి స్ధానికంగా ఆలోచించు అనేది గొప్పసూత్రం.

మరికొందరు ఇంకా ఎన్నో మౌలిక విలువలు సూచించారు

నమ్మకము,నిజాయితీ, స్నేహ భావనలు

ఇతరుల మంచిని కోరుట

సార్వత్రిక విలువలు

మనకు కనిపించు ప్రపంచంలో వైవిద్యలున్నది. విభిన్న సంప్రదాయాలు,జాతులు,వేష భాషలు,జీవన విధానాలు ఉన్నాయి. ఇంతటి వైవిద్యంలో ఒక ఏకత్వం ఇమిఇ ఉన్నది. భారతదేశము ఒక చిన్న ప్రపంచం. ప్రపంచంలో దాదాపు చాలా మతాలు భారతదేశంలో ఉన్నయి ఇప్పుడే కాదు అనాది కాలంగా ఉన్నాయి. విభిన్న శితోష్ణస్థితులు, ఆరాధనా విధానాలు , విభిన్న భాషలు, వేష ధారణలు ఈ వైవిధ్యాల వెనుక దాగి ఉన్న ఏకత్వమే భారత దేశ విశేషత. వివిధ తలో ఏకతే భారతీయ విశేషత.

రిచర్డ్ టి కిన్నియర్ జెర్రి ఎల్. కెర్నిస్ థెరిసి ఎమ్.డాథెరిచ్స్ అనే విద్యా వేత్తలు ప్రపంచంలోని ముఖ్యమైన మతాలు, లౌకిక సంస్థలు ఐక్యరాజ్యసమితి మొదలగు వాటిని అధ్యయనం చేసి కొన్ని సార్వజనీన విలువలను ప్రతిపాదించారు.

1. మానవాతీతమైన ఒక గొప్ప ఉన్నతమైన శక్తి ఉన్నది. అనే భావన

అ) మనకు కనిపించే ఈ దృక్ప్రపంచానికి అతీతమైన శక్తి ఉన్నదనే భావన

ఆ) సత్యం కోసం అన్వేషణ

ఇ) న్యాంయ కోసం అన్వేషణ

2. వినయంతో కూడిన ఆత్మ గౌరవము,స్వీయ క్రమవిక్షణ,వ్యఇక్తగత బాధ్యతను అంగీకరించుట.

* తన యెడల తనకు గౌరవము తగు జాగ్రత్త

* తన గురించి తాను గొప్పలు,అతి శయోక్తులు చెప్పుకోకుండా ఉండుట. వినయం కలిగి ఉండుట, దురాశ ఇతర రకాలైన స్వార్ధపరత్వము లేకుండుట.

* తన ఆత్మసాక్షిగా వ్యవహరించుట తన ప్రవర్తనకు తాను భాధ్యత వహించుట

3. ఇతరుల యొడల గౌరవము,ఆదర భావము

* అన్నిజాతుల, ప్రజల మధ్య గల అంతస్సంబంధాన్ని గుర్తించుట

* మానవ జాతికి సేవ చేయుట, వ్యక్తులకు సహాయకారిగా ఉండుట

* ఇతరుల యెడలస్నేహభావము,గౌరవము,దయ,సహనం, క్షమాభావాన్ని కలిగి ఉండుట.

* ఇతరులకు బాధ కలిగించకుండుట అంటే హత్యలు చేయకుండుట, నిందించకుండుట, దొంగతనం,మోసం చేయకుండుట,అబద్ధాలు ఆడకుండుట)

4. ఇతర జీవుల యెడల ఆదరాభావాలు పర్యావరణ పరిరక్షణ

వినితో అనేక మంది సార్వత్రిక విలువలను ప్రతిపాదించారు.

**జీవితం యెడల గౌరవం :** శారారకంగా ఆరోగ్యాన్ని కలిగి ఉండడం

**సత్యం యెడల గౌరవం :** నిజాయితీ కలిగి ఉండడం మోసం , దొంగతనం లేకుండుట

* ఇతరుల మంచిని కోరుకోవడం
* సమానత్వము సోదరభావం
* స్వేచ్ఛ, ఆత్మ గౌరవము, స్నేహతత్వము
* ప్రపంచ శాంతిని కోరుకోవడం, కృషి చేయడం
* మనశ్శాంతి,ఆత్మ సంతృప్తి
* భవిష్యతరాల మచంఇని కోరుకోవడం

మౌళిక విలువలు, సార్వత్రిక విలువలు పూర్తిగా భిన్నమైనవి కావు. ఇవి ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయి.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు

భారతదేశం 1950 జనవరి 26 తేది నుండి ప్రజాస్వామ్య గనతంత్రరాజ్యాంగా అవతరించింది. రాజ్యాంగ పీఠికయిన మన రాజ్యాంగ విలువల గురించి చెప్పబడింది.

ఏదైనా ప్రజాస్వామ్య రాజ్యాలలో ఈ క్రింది మౌలిక ప్రజాస్వామ్య విలువలు ఇవ్వబడినాయి.

ప్రతిపాదనకి జీవించే హక్కు ఉంది.

స్వేచ్ఛ : స్వేచ్ఛ అంటే తన నమ్మకాలకు కలిగి ఉండే హక్కుకు, తన మిత్రులను ఎంచుకోగలరు. తన భావమును , అభిప్రాయాలు వ్యక్తికరించు హక్కు , సమూహాలు కలుసుకునేందుకు, చట్టబద్ధంగా ఉద్యోగం చేసే హక్కు.

సంతోషంగా ఉండగలగడం : ఇతరుల హక్కులకు భంగం కలగని విధంగా తాను ఆనందంగా సంతోషంగా ఉండవచ్చు.

న్యాయం : దేశంలో అందరు సమానంగా చూడబడతారు. ఎవరు ప్రత్యేకంగా అదనపు ప్రయోజనాన్ని పొందడం.

అందరి ప్రయోజనం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజలు కూడ కలసి కట్టుగా అందరికోసం కృషి చేయాలి.

సమానత్వం : వారి కులము, మతాలు,జాతి,లింగభేదములకతీతంగా సమానంగా చూడబడాలి.

* పౌరులందరికి రాజకీయ,ఆర్థిక సాంఘీక సమానత్వం ఉంటుంది.

* ప్రభుత్వం, ప్రజలు సత్యానికి కట్టుబడి ఉండాలి.
* ప్రజలు వారి భాషలను ఆచార పద్ధతులను, మతాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుంది.

ప్రజాసారబౌమత్వం : ప్రభుత్వానికి శక్తి ప్రజలు నుండి ఇవ్వబడుతుంది.

దేశభక్తి : ఆ దేశం యొడల ఆ దేశ ప్రజాస్వామ్య మౌలిక విలువల యొడల నిబద్ధత అంకిత భావం ఉండాలి.

భారత రాజ్యాంగ విలువలు

భారత రాజ్యాంగ విలువలులో ప్రజాస్వామ్య విలవలు అంతర్నిహితంగా ఇమిడి ఉంటాయి. అవి

* న్యాయం
* స్వేచ్ఛ
* సమానత్వం
* సౌభ్రాతృత్వం
* సామ్యవాదం
* లౌకికవాదము
* సామాజిక న్యాయం

పై విలువలు మనం కాపాడుకోవలిసిన అవసరం ఉన్నది మన రాజకీమ పార్టీలు పార్లమెంటులో , రాష్ట్ర విధాన సభలు, కోర్టు అధికారాలు, పత్రికలు, స్వచ్ఛంద సంస్థలు. ట్రాప్యునియన్లు, రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ప్రధానపాత్ర పోషించాలి.

1. సమానత్వపు హక్కు

2. స్వేచ్ఛ హక్కు

3. దోపిడిని నిరోధించే హక్కు

4. మత స్వాతంత్రపు హక్కు

5. సాంస్కృతిక విద్యా హక్కు

6. రాజ్యాంగ పరిహార హక్కు

దీనితో పాటు రాజ్యాంగానికి ,దేవానికి దిక్సూచిగా ఉండే ఆ దేశ ఆదేశ సూత్రాలు ఉన్నాయి. హక్కులతో ప్రతి పౌరునికి కొన్ని బాధ్యతలు నిర్ధేసిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచారు.

**భారత రాజ్యాంగం**

ప్రాధమిక విధులు

ఎ) జాతీయ జెండాను, జాతీయ గీతాన్ని గౌరవించడం.

బి) స్వాతంత్ర్యం కోసం జరిగిన జాతీయ పోరాటానికి ప్రేరణ ఇచ్చిన ఆదర్శాలను అనుకరించి అభినందించారు.

సి) భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమైక్యతను, సమగ్రతను సంరక్షించి బలోపేతం చేయాలి.

డి) దేశాన్ని సంరక్షించాలి. పిలుపునిచ్చినప్పుడు జాతీయ సేవలందించాలి.

ఇ) మాతము, భాష ప్రాంతము వర్గ వైవిధ్యములకు అతీతంగా భారత ప్రజలలో సమాన సోదర భావాన్ని సర్వస్తత్తాక భావన పెంపొందించాలి.

ఎఫ్) మన సమిష్టి సంస్కృతి కి సంబంధించి సుసపన్నమైన సంస్కృతిని సంరిక్షించాలి.

జి) అడవులు,సరస్సులు , నదులు ,జంతు సంపదలతో కూడిన సహజ పర్యావరణాన్ని సంరక్షించి, అభివృద్ధి చేయాలి. జీవ జాతుల యెడల దయ కలిగి ఉండాలి.

హెచ్) శాస్త్రీ దృక్పదాన్ని , మానవత్వాన్ని ,అన్వేషణా భారాన్ని సంస్కరణను అభివృద్ధి చేయాలి.

ఐ) ప్రజా సంపదను సంరక్షించాలి. హింసను విడనాడాలి.

జె) వ్యక్తిగత సామూహిక క్యాలలో అత్యంత ప్రగతిని సాధించడానికి కృషి చేయాలి. దీనివల్ల దేశం ఉన్నత కృషి , సాధన దిశగా మోగుతోంది.

సమన్వయంతో జీవించడం, కలిసి జీవించడం.

యునెస్కో తన డెలార్ నివేదికలు విద్యలో నాలుగు స్తంభాలున్నాయని సూచించింది.

జీవితాంత విద్య 4 స్తంభాలపై ఆధారపడింది.

1. తెలుసుకోవడానికి నేర్చుకోవడం

2. చేయడానికి నేర్చుకోవడం

3. కలసి జీవించడానికి నేర్చుకోవడం

4. మంచి వ్యక్తిత్వం కోసం నేర్చుకోవడం

విస్తృత జ్ఞానాన్ని పొందుతూనే కొన్ని సబ్జెక్ట్‌లలో లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అంటే మనం ఎలా నేర్చుకోవాలో నేర్చుకోవాలి.

మనం కేవలం వృత్తి పరమైన నైపుణ్యాలనే కాక విభిన్న సన్నివేశాలలో ఎలా మెలగాలో బృందాలతో ఎలా పనిచేయాలో నేర్చుకోవాలి. వీటిని అనాలోచిత పద్ధతులలో వివిధ స్థానిక జాతీయ సన్నివేశాలలో నియత పద్ధతులలో వివిధ స్థానిక జాతీయ సిన్నివేశాలు నియత అనియత విధానాలలో ముందుకు వెళ్ళడం నేర్చుకోవాలి.

వివిధ రకాలు ప్రజలను అర్ధం చేసుకోవాలి. ఒకరి పై ఒకరు ఆధారపడి ఉన్నాయని అర్ధం చేసుకోవాలి. కలసి ప్రాజెక్టులు నిర్వహించాలి. సంఘర్షణలకు నివారించడం నేర్చుకోవాలి. వైవిధ్యాన్ని గౌరవించడం,విలువ నివ్వడం నేర్చుకోవాలి. పరస్పర అవగాహన శాంతియుత సహజీవనం యొక్క వలస పెంపొందించుకోవాలి.

దీనితో పాటు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగలిగే వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి. ఈ సందర్భంగా అతని వారీరక, మానసిక సౌందర్యాత్మక సామార్ధ్యాలను కూడా పెంపొందించుకోవాలి.

దురదృష్టవశాత్తు నియత విద్యలు కేవలం జ్ఞాన సముపార్జనకే ప్రాముఖ్యం ఇవ్వబడుతున్నది. మిగిలిన విలువలకు ఉపేక్షించబడుతున్నాయి.

వ్యక్తులు, ప్రజలు పరస్పరం కలసి జీవితాంతం నేర్చుకోవడం వలన శాంతి, మానవ హక్కులు, ప్రజాస్వామ్యం నిరంతరం అభివృద్ధి లక్ష్యాలు సాధింపబడతాయి. ఇవి ఒక దానితో ఒకటి సంబంధం కలవి.

మానవాళిని,పర్యావరణాన్ని ప్రేమించడం అభివృద్ధి చేయడం.

వ్యక్తుల పరస్పర సమన్వయంతో, పర్యావరణంతో సమన్వయంతో జీవించడంపై యొక్క ప్రాముఖ్యతపై చైతన్యాన్ని కలిగించాలి.

వ్యక్తుల మధ్య అవగాహన, ఆమోదంతో సమనం పెంపొందించుకోవడానికి వ్యక్తుల మధ్య

కమ్యునికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి.

వ్యక్తులకు ఇచ్చికోవడం నేర్పాలి.

* జాతిమత, వర్గ, సంస్కృతికి అతీతంగా మానవాళి సమైక్యంగా ఉండాలనే చైతన్యాన్ని కలిగించాలి.

* వీటిని ధ్యానం, దృశ్యకరణ, అంతరవలోకనము, మనో విశ్లేషణ మొదలైన వాటి ద్వారా నేర్పాలి.

ఉపన్యాసాలను పరిమితంగా వాడుతూ , బృంద చర్చలు,క్షేత్రపర్యటనలు,రోల్ ప్లే లోతైన పరిశోధన, క్షేత్ర పర్యటనలు ,అధ్యయనాలు, ఉపేక్షిత వాడల్లో స్వచ్ఛంద సేవ, ఇంటర్నెట్, ప్రసార మాధ్యములు జీవులు అంతర్జాతీయ సమ్మేళనాలు బోధననను బోధించాలి.

# శాంతి విద్య

శాంతి అనేది మనతో ప్రారంభం కావాలి. ప్రవాంతంగా చిత్తశుద్ధితో మనను మనం అవలోకనం చేసుకుంటే శాంతి యొక్క అర్థం, దాని సృజనాత్మక మార్గాలను అర్థం చేసుకోగలము .దీని వల్ల ఇతరులతో అవగాహన, స్నేహము,సహకారము పెంపొందుతాయి. " జేవియర్ పేరేజ్ డి క్యులర్,ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సెప్టెంబర్ 1986)

మన దగ్గర లేనిది ఇతరులకు ఇవ్వడమే తనలో ప్రశాంతత లేనిదే ఇతరులతో ప్రశాంతతంగా శాంతియుతంగా ఉండలేడు. చాలా మందికి ఇతరులతో సత్యం బంధాలుండవు ఎందుకంటే వారితో వారికి సత్యం బంధాలు లేవు. కొందరు కొంచెం వత్తిడికే గందరగోళంపడడము, చెమటలు పట్టడము,హింసాత్మకంగా ప్రవర్తించడం చేస్తారు. దీనికి భిన్నంగా మనం మనలో చూసుకోవడం చూసుకుంటూ, భావాలు సమన్వయం చేసుకుంటూ, మన ప్రేరణలు , మాటలు చేతల మధ్య సమన్వయం చేసుకుంటూ పరిస్థితులకు భిన్నంగా ఉంటాయి. మనం మనలో శాంతిని అనుభూతి చెందాలంటే మన ఆలోచనలు, భావనలు , కోరికలు,లక్ష్యాలు స్వచ్ఛంగా ఉండాలి.

ప్రపంచంలో ఇన్ని వైవిధ్యాల మధ్యమనం ప్రశాంతంగా ఉండాలంటే తగిన ప్రయత్నాలు సాధన , కృషి అవసరం

**బోధనావ్యూహాలు**

అంతరవలోకనం, భావాతీత ప్రక్రియయైన ద్యానము, మనో విశ్లేషణ,తోటి వారితో స్నేహపూర్వక సకారాత్మక సంబంధాలు అవసరం

విభిన్న పాఠ్యప్రణాళికా అధ్యయనాలు

భాష

* శాంతిపై వ్యాసాలు వ్రాయుట

* వివిధ సంస్కృతిల మధ్య గల సంబంధాల అధ్యయనం

* వార్తా లేఖలు లఘుపత్రాలు పరస్పర మార్పిడి.

* సాంఘీక శాస్త్రం ( చరిత్ర,అర్ధశాస్త్రం,రాజనీతి శాస్త్రం)

* వివిధ దేశాల మధ్య గల సంఘర్షణల గురించిన సిమ్యులేషన్ కీత్యాలు

* అంర్జాతీయ సంబంధాలపై బృందచర్చలు

* సమాజ సేవా కార్యక్రమాలు

**విజ్ఞానశాస్త్రాలు**

* శాస్త్రవేత్తల సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే వారి నైతిక ప్రవర్తన ఎలా ఉండాలో చర్చించాలి.

* పరస్పర చర్చలు

**కళలు**

* హింస , శాంతి అంటే వాళ్ళ భావాలేమిటి, విద్యార్ధులతో వ్యక్తపరచాలి.

* శాంతి గురించి పోస్టర్లు, స్లైడ్లఉ ప్రచారసామగ్రి తయారు చేయించాలి.

సౌందర్యాత్మక విలువలు

అందాన్ని గుర్తించిన అధ్యయనమ్ సౌందర్యాత్మకత. ఇది ప్రకృతి,కళలు,సాహిత్యం మొదలగు వాని యొక్క సౌందర్యాన్ని అధ్యయనం చేస్తుంది.సౌంర్యాత్మక మృదయాన్ని స్పందింపచేస్తుంది. వ్యక్తులు మానవీయతను పెంపొందిస్తుంది.

ఒక వ్యక్తి సౌందర్యాన్ని ఆస్వాదించడం అనేది, అతను పెరిగిన తీరు సంస్కారాలపై ఆధారపడి ఉంటుంది. పాశ్చాత్యులు గ్రీకు రోమన్లు శిల్పాలు సంగీతమును ఆస్వాదిస్తారు. కాని పాశ్చ్య దేశాల అభిరుచులు భిన్నంగా ఉంటాయి. మనం వస్తువులను కొనేటప్పుడు కేవలం వాటి ఉపయోగాన్ని మాత్రవేమ్ కాక దాని కళాత్మకతకు కూడ ప్రాముఖ్యతనిస్తాయి. అలాగే ప్రకృతి

సౌందర్యాన్ని,సంగీతాన్ని,శిల్పాన్ని, చిత్ర లేఖనా, పాటలు పద్యాలు కూడా ఆస్వాదిస్తారు.

పిల్లలలో చిన్నతనం నుండే సౌందర్యాత్మకత విలువలను పెంపొందించాయి. వాళ్ళకు పూర్వ ప్రాథమిక దశ నుండే మంచి సంగీతాన్ని ప్రకీతి సన్నివేశాలకు, అందమైన వస్తువులను ఆస్వాదించగలిగేలా చేయాలి. వారికి మట్టితో బొమ్మలు చేయడం,పెయింటింగ్ వేయడం మొదలైన వాటిని నేర్పాలి. మ్యూజియాలు,గ్యాలరీల సందర్శించే అవకాశం కల్పించారు. మంచి అందమైన పుస్తకాలు, రంగురంగుల వస్తువులు వారికి ఇవ్వాలి.

అలాగే పాటలు పాడడానికి, ఇతర కలాత్మక కార్యక్రమాలు చేయడానికి వారికి అవకాశం ఇవ్వాలి.

**సృజనాత్మక  విమర్శనాత్మక విలువలు**

ఏదైనా కొత్త ఆలోచన, కొత్త వస్తువు తయారు చేయటకు సృజనాత్మకత పిల్లవానిలో సీజనాత్మకత ఉంటుంది. దానిని మనం పెంచి పోషించాలి. అదే విధముగా విమర్శనాత్మకత కూడా ఉంటుంది.

వారిలో సృజనాత్మకతను పెంచడానికి వ్యక్తిగత స్వేచ్ఛ పిల్లలకు వారికి నచ్చిన పని చేయడానికి స్వేచ్ఛ ఇవ్వాలి, వారు తప్పు చేస్తే ఎగతాళి చేయరాదు.

వారిపైన నమ్మకం ఉంచాలి

✳ వారి వ్యక్తిత్వాన్ని గౌరవించాలి.

✳ వారు ఏ చిన్న పని చేసినా మెరుగుదల కనిపించినా ప్రశంశించాలి.

✳ వారి ఆసక్తిని పరిశీలించి తగిన ప్రోత్సాహాన్ని అందించాలి.

**విమర్శన్మాక విలువలు**

✳ వారికి ఆసక్తి గల అంశాలు పరిశీలించాలి

✳ చదివిన అంశాలపై చర్చించాలి. దానిని విశ్లేషించమని కోరాలి.

✳ ఎందుకు ఎలా మొదలైన ప్రశ్నలకు అవకాశం ఇవ్వాలి.

✳ వారి ప్రశ్నలకు విసుక్కోకుండా సమాధానం చెప్పాలి.

✳ వారి ప్రశ్నలకు వారే సమాధానం వెతుక్కోవడానికి ప్రోత్సహించాలి.

జీవన నైపుణ్యాలు

నిత్య జీవితంలో అవసరాలకు సవాళ్ళను ఎదుర్కోవడానికి అవసరమైన సామర్థ్యాలే జీవన నైపుణ్యాలు. జీవన నైపుణ్యాలు మానసికంగా, ఆరోగ్యంగా ఉండడానికి కావలిసిన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయి. ఇవి జీవితంలో ఎదురయ్యే సంఘటనలను ఎదుర్కోవడానికి యువతలో తగినంత మానసిక సామర్థ్యాన్ని కలుగజేస్తాయి.

జీవన నైపుణ్యాల వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. స్వీయ అవగాహన

2. ఆత్మగౌరవం

3. సరైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం

4. వివిధ రకాల వస్తువులతో పరస్పరం వ్యవహరించే నైపుణ్యం

5. సమస్యాపరిష్కార నైపుణ్యం

6. సంభాషణ నైపుణ్యం

7. సహానుభూతి నైపుణ్యం

8. ఉద్వేగాలను అదిగమించే నైపుణ్యం

9. సమవయస్కులు ఒత్తిళ్ళకు సరైనరీతిలో స్పందించడం

10. సంప్రదింపు నైపుణ్యం

వీటి గురించి వివరంగా తరువాత అధ్యాయయంలో తెలుసుకుంటారు.

**వ్యాసరూప ప్రశ్నలు**

1. మనం విలువలు పెంపొందించుకోవలిసిన అవసరం ఏమిటి?

2. విలువల సమస్య ఏ యే స్థాయిలలో ఉన్నది, వివరించండి?

3. మౌలిక విలువల గురించి వివరించండి

4. సార్వజనీన విలువల గురించి వివరించండి.

5. భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక విధుల గురించి వివరించండి?

6. కలసి జీవించడం గురించి యునెస్కో నివేదిక ఏమి చెప్పింది.

7. శాంతి విద్య అంటే ఏమిటి? శాంతి విద్యను విద్యార్థులకు ఎలా బోధించగలం?

లఘుప్రశ్నలు

1. ప్రజాస్వామ్య విలువలు ఏవి? వివరించండి?

2. రాజ్యాంగము పని వివరించండి

3. భారత రాజ్యాంగం పేర్కొన్న ప్రాథమిక హక్కులను తెలపండి

4. సౌందర్యాత్మక విలువలు అంటే ఏమిటి?

5. సృజనాత్మక విలువలు పిల్లలలో ఎలా పెంపొందించగలం?

6. విమర్శనాత్మక విలువలను విద్యార్థులలో ఎలా పెంపొందించవచ్చు.

# అధ్యాయం-3

# భారతరాజ్యాంగం - మానవహక్కులు - విద్య మరియు బాలల హక్కులు

**పాఠ్యాంశ నిర్మాణం (Structure)**

3.2 : లక్ష్యాలు

3.1 : Introduction

3.3 :మానవ హక్కులు

3.3.1 : మానవ హక్కుల వివరణ

3.3.2 : మానవ హక్కుల ఆవశ్యకత

3.4 : భారతదేశములో మానవహక్కులు

3.4.1 : ముఖ్యమైన మానవ హక్కులు

3.4.2 : విశ్వజనీన మానవ హక్కుల ప్రకటనలో పేర్కోన్న హక్కులు

3.4.3 : భారత రాజ్యాంగప్రవేశిక

3.4.4 : మానవ హక్కుల జాతీయ కమిషన్ ఏర్పాటు

3.4.5 : మానవ హక్కుల న్యాయస్థానాలు

3.4.6 : మానవ హక్కుల సంఘం కూర్పు

3.4.7 : మానవ హక్కుల సంఘం - విధులు

3.4.8 : మానవ హక్కుల సంఘం పనితీరు

3.5 : భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు

3.5.2 : భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు

3.5.1 : హక్కులు అంటే ఏమిటి?

3.5.3 : ప్రాథమిక హక్కులు

3.6 : బాలల హక్కులు (Introduction)

3.6.1 : బాలల హక్కులు – అవి ఏవి

3.6.2 : పిల్లల్లో హక్కులు పెంపొందించడాన్ని గల మార్గాలు

3.7 : మానవ హక్కులు

3.7.1 : మానవ హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయుని పాత్ర

3.7.2 : బాలల హక్కులు పెంపొందించుటలో పాఠశాల యాజమాన్య సంఘం పాత్ర

3.7.3 : బాలల హక్కులు పెంపొందించుటలో పాఠశాల పాత్ర

3.8 : ముగింపు/సారాంశం

3.9 : మూల్యాంకనం

3.10 : సంప్రదింపు గ్రంథాలు

## 3.1 ఉపోద్ఘాతం (Introduction)

మానవ హక్కులు చరిత్ర అణచివేతల చరిత్ర అంత పాతది. వ్యవస్థీకృత మానవ అణచివేత అయిన బానిసత్వానికి వ్యతిరేకంగా బానిసలు చేసిన తిరుగుబాట్లలో మానవ హక్కుల ప్రస్తావన మనకు కనిపిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సమాజంలో వచ్చిన తొలి విభజనలకు వ్యతిరేకంగా వచ్చిన చెదురు మదురు తిరుగుబాట్లలో మానవ హక్కుల ప్రస్తావనలు మనకు వినిపిస్తాయి. అయితే ఈ మానవ హక్కుల వేదనలు, చప్పుళ్లు భావన రూపంలో, వ్యవస్థిత సిద్ధాంతరూపంలో ఆధునిక ఐరోపా రాజకీయ చరిత్ర" నుండి ఆవిర్భవించాయి.

మానవ హక్కుల తొలి ప్రకటనగా "మాగ్నాకార్టా" (Magna Carta) ను పేర్కొంటారు. 1215వ సంవత్సరంలో బ్రిటన్ రాజుకు, భూస్వామ్య వర్గాలకు మధ్య జరిగ్గన ఒప్పంద ఫలితంగా ఆవిర్భావంలోకి వచ్చింది. ఇలా వ్యవస్థిత రూపంలోకి వచ్చిన హక్కుల భావన అనేక చారిత్రక స్థితుల గుండా పయనించి విశ్వమానవ హక్కుల ప్రకటనగా మన ముందుకు వచ్చింది.

15,16వ శతాబ్ధంలో వచ్చిన రాజకీయ, ఆర్థిక మార్పుల ఫలితంగా మనుషుల ఆలోచనల్లో

శాస్త్రీయత పెరిగి, పౌరత్వము, ప్రజాస్వామ్యము, హక్కులభావనలు ప్రారంభం అయ్యాయి.

1688లో సంభవించిన "రక్తరహిత" విప్లవం పార్లమెంట్ ఆధికారాన్ని ప్రతిష్టిస్తూ ప్రకటించిన "Bill of Rights" మానవ హక్కుల వ్యవస్థీకరణలో ప్రధాన ఘట్టం.

1776 జూలై 4న విజయవంతమైన ఆమెరికా విప్లవం, ఆమెరికా స్వాతంత్ర్య ప్రకటన వ్యక్తి హక్కుల విస్తృతిలో మరో మైలురాయి.

1789 నాటిఫ్రెంచి విప్లవం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం (Liberty, Equality and Fraternity) అన్న మూడు మౌళిక హక్కుల్ని మనకు అందించింది.

1917 లో విజయ వంతమైన రష్యా విప్లవం (బోల్షివిక్ విప్లవం) అణచివేయబడిన, పీడితుల, శ్రామికుల హక్కుల ప్రకటనకు ఒక భూమికగా పని చేసింది.

1939 – 45 మధ్య కాలంలో జరిగిన రెండవప్రపంచయుద్ధం "ఇజాల" పేరుతో మనుషులని ఊచకోత కోయడం ఆపివేయాలనే తపన ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి మానవ హక్కుల చైతన్యాన్ని రగిల్చింది. రెండవ ప్రపంచ యుద్ధానికి చరమగీతం పాడుతూ ఆవిర్భవించిన ఐఖ్యరాజ్య సమితిలో సకల మానవ మేథ, విప్లవాలు అందించిన మానవీయ విలువల్ని, హక్కులని క్రోడీకరించి 1948, డిసెంబర్ 10న విశ్వమానవ హక్కుల ప్రకటనని ఆమోదించింది. అందుకే " డిసెంబర్ 10 మానవ హక్కులదినం" గా పాటించబడుతున్నది.

మానవ హక్కుల దినం – డిసెంబర్ – 10

విశ్వ మానవ హక్కు ప్రకటన 30 ప్రకరణలను కల్గి ఉన్నది.

### 3.2 లక్ష్యాలు:

1. ఛాత్రోపాధ్యాయులు మానవ హక్కులు మరియు బాలల హక్కుల గురించి అవగాహన పొందుతారు.
2. హక్కులు వాటి ప్రాముఖ్యత గురించి వివరిస్తారు.
3. బాలల హక్కులు మరియు మానవ హక్కుల పరిరక్షణలో రాజ్యాంగం పాత్రను తెలుసుకుంటారు.
4. మానవ హక్కులను కల్పించడంలో గల అంతర్యాన్ని అర్థం చేసుకుంటారు.

5. మానవ హక్కులపై ప్రముఖులిచ్చిన నిర్వచనాలను, సందేశాలను వివరణాత్మకంగా తెలుసుకుంటారు.

6. ప్రాథమిక హక్కులు – వాటి ఉపయోగాలను తెలుసుకుంటారు.

7. ప్రాథమిక హక్కులను పరిరక్షించడంలో న్యాయస్థానాలు మరియు రాజ్యాంగం పాత్రను తెలుసుకుంటారు.

8. ప్రాథమిక హక్కుల విద్యను పాఠశాలలో ప్రవేశ పెట్టడానికి గల కారణాలను తెలుసుకుంటారు.

9. హక్కులకు సంబంధించిన జ్ఞానాన్ని అందించడంలో పాఠశాల, ఉపాధ్యాయుల పాత్రలను తెలుసుకుంటారు.

## 3.3 మానవ హక్కులు

### నిర్వచనం:

- హక్కు చట్టం మొక్క శిశువు

  (Right is the child of law) – బెంథామ్.

- ప్రకృతి నుండి మనిషికి ఉండే అనుకూల స్వేచ్ఛ మానవ హక్కు – అమర్త్యసేన్.
- వ్యక్తి సామాజికంగా సర్వతో ముఖాభివృద్ధిని సాధించడాన్ని తప్పని సరిగా అవసరమయ్యే సరిస్థితులే హక్కులు – బొసాంక
- సమాజ శ్రేయస్సుకు వ్యక్తుల చేత కోరబడిన, ప్రభుత్వం చేత కోరబడిన, గుర్తించబడిన అధికారమే హక్కు – టి. హెచ్. గ్రీన్
- నేనెవరినైనా బానిసగా ఉండటాన్ని గానీ, లేదా యజమానిగా ఉండటాన్ని గాని కోరుకోను. – అబ్రహంలింకన్.
- ఏ ప్రజాస్వామిక స్వేచ్ఛా సమాజంలో అయితే వ్యక్తులందరూ సమాన అవకాశాలతో సుహృద్భావ వాతావరణంలో ఆనందంగా కలిసి జీవించగల్గుతారో అదే నేనెదురు చూస్తున్న ఆదర్శం. – నెల్సన్ మండేలా

### 3.3.1. మానవ హక్కుల వివరణ:

- మానవ జీవనానికి అవసరమైన కనీస హక్కులను మానవ హక్కులు అంటారు.

- మానవ హక్కులు ఏదేశంలోనైతే ప్రజలందరికీ సంపూర్ణంగా లభిస్తాయో ఆ దేశంలో మానవాభివృద్ధి ఉన్నతంగా ఉంటుంది.
- మానవ హక్కులు పరిరక్షించడం అనేది ప్రపంచ దేశాల చట్టబద్ధమైన బాధ్యత ఇందుకు సంబంధించిన అనేక అంతర్జాతీయ ఒడంబడికలు ఉన్నాయి.
- 1948 డిసెంబర్ 10 వ తేదిన ఆమోదించిన " ఐఖ్యరాజ్యసమితి" మానవ హక్కుల ప్రకటన, 1966లో ఆమోదించిన పౌర రాజకీయ హక్కుల అంతర్జాతీయ ఒడంబడిక వాటిల్లో ముఖ్యాతి ముఖ్యమైనది.

### 3.3.2. మానవ హక్కుల ఆవశ్యకత:

మానవ సమాజాల్లో ప్రతీ మనిషి పుట్టుకతోనే లభించిన స్వేచ్ఛను అనుభవించగలగడమే మానవ హక్కులతో జీవించడం అని చెప్పవచ్చు. అదే సందర్భంలో ప్రతీ ఒక్కరూ ఇతరులకు ఇబ్బంది నష్టం కల్గించకుండా జీవించవలసిన అవసరం ఉంది. దీనిని పర్యవేక్షించడాన్కి మనం రాజ్యవ్యవస్థను, చట్ట వ్యవస్థను రూపొందించుకున్నాం. వీటి ఉద్దేశ్యం మనం ఆ రాజ్యంలో ఆ వ్యవస్థలో ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛాయుత జీవితాన్ని ప్రసాదిస్తూ వారి స్వేచ్ఛవల్ల ఇతరులకు ఇబ్బంది నష్టం కల్గించకుండా పర్యవేక్షించడమే.

ప్రపంచ చరిత్రలో కొన్ని కాలాల్లోకొన్ని రాజ్యాల్లో ప్రజల స్వేచ్ఛాయుత జీవనానికి ఆటంకాలేర్పడ్డాయి. ప్రజలకు స్వేచ్ఛ లేకుండా కొన్ని ప్రభుత్వాలు రాజ్యం చేశాయి. స్వేచ్ఛలేని దుర్భర జీవితాన్ని అనుభవిచంచిన సామాన్య ప్రజలు ఆయా ప్రభూత్వాలపై తిరుగుబాటు చేశారు. వాటి పర్యావసానం వల్ల రాజ్యం నుండి ప్రజలకు స్వేచ్ఛలభించింది. ఈ స్వేచ్ఛను ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో ఆధారపడి పొందడం కాకుండా చట్టబద్దంగా, న్యాయబద్దంగా పొందే సదుపాయాలు కల్పించడం జరిగింది.

## 3.4 భారతదేశములో మానవహక్కులు

- ప్రాధమిక హక్కులకు ఆదేశిక సూత్రాలకు రాజ్యాంగంలో చోటు లభించడంతో పాటు, అనేక సదుపాయాలలో మానవ హక్కుల స్ఫూర్తి కనిపిస్తుంది.
- ముఖ్యంగా అణగారిన బడుగు వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు, వారి హక్కుల రక్షణకు రాజ్యాంగం హామి ఇస్తున్న సదుపాయాలలో ఈ స్ఫూర్తి కనిపిస్తుంది.

- షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల జాతీయ కమీషన్ ఏర్పాటు చేయాలని 338 ఆర్టికల్ స్పష్టం చేస్తుంది.

**మానవ హక్కుల లోగో**

### 3.4.1 ముఖ్యమైన మానవ హక్కులు

1. జీవంచే హక్కు
2. స్వేచ్ఛగా వ్యవహరించే హక్కు
3. భావ ప్రకటనా స్వేచ్ఛ, విశ్వాస స్వేచ్ఛ
4. సంఘాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు, సభలను సమావేశాలను నిర్వహించే హక్కులు
5. ఆస్తి హక్కు
6. ఇతర ఆర్థిక, సామాజిక హక్కులు

### 3.4.2 విశ్వజనీన మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న హక్కులు:

1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ " మానవ హక్కుల" ప్రకటనను వెలువరించింది. ఈ ప్రకటన 30 ప్రకరణలను కలిగి ఉంది. 1వ ప్రకరణ నుండి 20వ ప్రకరణము వరకు ఉదారవాదతత్వం ప్రతిపాదించిన హక్కులను ప్రతిఫలిస్తే 21 నుండి 30వ ప్రకరణము వరకు ఉన్న హక్కులను సామ్యవాదతత్వం ప్రతిపాదించిన హక్కులను ప్రతిఫలిస్తాయి.

### 3.4.3 భారత రాజ్యాంగ ప్రవేశిక:

భారత రాజ్యాంగ ప్రవేశిక భారతదేశాన్ని " సర్వసత్తాక (Sovereign), సామ్యవాద (Scoialist), లౌకిక (Secular), ప్రజాస్వామ్య (Democratic), గణతంత్ర (Republic)రాజ్యాంగా ఉంటుందని పేర్కొంది. దేశంలోని పౌరులందరికి సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయాన్ని ఆలోచన, వ్యక్తీకరణ నమ్మకాల స్వేచ్ఛని అవకాశాల్లో హోదాల్లో సమానత్వాన్ని మరియు పౌరులందరి మధ్య

సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడం తన లక్ష్యం అని ప్రకటించింది. ఈ లక్ష్యసాధన దిశగా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల్ని (Fundamental Rights) పొందుపరచడం జరిగింది.

### 3.4.4 మానవ హక్కుల జాతీయకమిషన్ ఏర్పాటు:

- పౌరుల మానవ హక్కుల పరిరక్షణ పట్ల భారత ప్రభుత్వం ఎంతో ఆసక్తి చూపిస్తుంది. దీనిలో భాగంగానే జాతీయ మానవహక్కుల కమిషన్‌ను (NHRC) ఏర్పాటు చేసింది.
- 1993 అక్టోబర్‌లో (NHRC) ఏర్పడింది. ఇందుకోసం 1993 సెప్టెంబర్‌లో మానవ హక్కుల ఆర్డినెన్సును జారీ చేయడం జరిగింది. ఆ తరువాత అది "మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993గా" మారింది.
- NHRC పూర్తిగా స్వయంప్రతిపత్తిగల సంస్థ. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వారిని (NHRC) కి చైర్మన్‌గా నియమిస్తారు. మరో నలుగురు సభ్యులు కూడా ఇందులో ఉంటారు.
- మానవ హక్కుల చట్టం 1993 సెక్షన్ 2(డి) మానవ హక్కులను ఇలా నిర్వచించింది.

  "రాజ్యాంగం అంతర్జాతీయ ఒడంబడికలు హామీ ఇస్తున్న వ్యక్తి జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, పరువూ మర్యాదలకు సంబంధించిన హక్కులను మానవ హక్కులుగా పరిగణించాలి. భారతదేశంలో వీటిని కోర్టులు అమలు పరుస్తాయి".
- అంతర్జాతీయ ఒడంబడికలంటే " అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కుల ఒడంబడిక", 1966 డిసెంబర్ 16న ఐక్యరాజ్య సమితి "అంతర్జాతీయ ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక హక్కుల ఒప్పందాన్ని ఆమోదించింది.
- NHRC తో పాటు రాష్ట్రస్థాయిలో మానవ హక్కులు కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి చట్టంలో తగు ప్రొవిజన్లు ఉన్నాయి. అంతేకాదు, జిల్లా స్థాయిలో మానవ హక్కుల న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని మానవ హక్కుల చట్టం 1993 నిర్దేశిస్తున్నది.
- దేశ జనాభలో సగం మంది మహిళలే ఉన్నారు. ఈ వాస్తవాన్ని గురించి మహిళా కమిషన్ చట్టం 1990 కింద జాతీయ మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.
- ఆదే విధంగా మైనారిటీ కమిషన్, షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డు తెగల కమిషన్ ఏర్పాడ్డాయి.

ఈ కమిషన్లు సహకార స్ఫూర్తితో పని చేస్తాయి.

ఈ మూడు కమీషన్ల ఛైర్మన్లు NHRC లో ఎక్స్ ఆఫీషియా సభ్యులుగా వ్యవహరిస్తారు.

* NHRC ఛైర్మన్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. ప్రధాని నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు మేరకు ఈ నియామకం జరుగుతుంది. ఈ కమిటిలో లోక్‌సభ స్పీకర్, హోంమంత్రి లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సభ్యులుగా ఉంటారు.

* సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వారే NHRC ఛైర్మన్ పదవికి అర్హులు. మానవ హక్కుల అంశంలో నిపుణులైన వారు, అనుభవజ్ఞులైన వారిని ఇద్దరిని కమిషన్ సభ్యులుగా నియమిస్తారు. మిగిలిన ఇద్దరిని సభ్యులుగా నియమిస్తారు. మిగిలిన ఇద్దరు సభ్యులలో ఒకరు తప్పనిసరిగా హైకోర్టు నాయమూర్తి అయి ఉండాలి. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసినా లేదా పనిచేస్తున్న వ్యక్తిని నాల్గవ సభ్యునిగా నియమించాలి.

* CRPC (Criminal Procedure code) 1908 క్రింద సివిల్‌కోర్టుకు గల ఆధికారాలన్ని ఈ కమిషన్‌కి ఉంటాయి. కోర్టు విచారణలో ఉన్న ఏదైనా కేసులో మానవహక్కుల ఉల్లంఘన జరిగినట్లు కమిషన్ భావిస్తే ఆ కోర్టు అనుమతితో ఆ కేసు విచారణలో కమిషన్ జోక్యం చేసుకోవచ్చు.

*ఏ జైలునైనా సందర్శించి, తనిఖిలు జరిపే అధికారం కమీషన్‌కు ఉంది. లేదా పరిస్థితిని అంచనా వేయడానికి ఎవరినైనా పంపించే అధికారం కూడా ఉంది. అయితే ఈ క్రింది సందర్భాలకు సంభందించిన కేసులను మాత్రం ఇది స్వీకరించదు.

1. ఫిర్యాదు చేయడానికి సంవత్సరం ముందు జరిగినవి.

2. కోర్టు విచారణలో ఉన్న అంశాలకు సంబందించిన ఫిర్యాదులు.

3. గుర్తు తెలియని వారు, ఆకాశారామన్నలు, దొంగ పేర్లతో చేసే ఫిర్యాదులు, అస్పష్టమైన ఫిర్యాదులు.

4. తుంటరి తనంతో చేసే వాస్తవంలేని ఫిర్యాదులు.

5. కమిషన్ పరిధిలోకి రాని అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు.

6. అధికారుల నియామకం, వినియోగదారులకు సేవలకు సంబంధించిన అంశాలు.

* కమీషన్‌కు ఫిర్యాదు చేయడం చాలా తేలిక. ఫిర్యాదులు పరిపూర్ణంగా ఉండాలి. అవి

హిందీ, ఆంగ్లం లేదా రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో నిర్ధేశించిన ఏ భాషలోనైనా ఉండవచ్చు.

✳ ఫిర్యాదులు చేసినందుకు ఎలాంటి ఫీజూ వసూలు చేయరు. కమిషన్ అవసరమని భావించినపుడు అడిగే సమాచారంలో ఫిర్యాదు దారుడు అఫిడవిట్లు (ప్రమాణపత్రం) సమర్పించాలి.

✳టెలిగ్రామ్ రూపంలోనూ, ఫ్యాక్స్ రూపంలోను వచ్చే ఫిర్యాదులను విచారణకు స్వీకరించే విచక్షణాధికారాలు కమిషన్‌కు ఉన్నాయి.

✳ NHRC ప్రాధాన్యం ఇప్పుడు రోజురోజుకూ పెరుగుతున్నది. మైనారిటీ కమిషన్, మహిళా కమిషన్, ఎస్.సి, ఎస్.టి. కమిషన్‌ల ఛైర్మన్‌లు ఎక్స్ ఆఫీషియా సభ్యులుగా వ్యవహరిస్తున్నందున ఇది వాటి మధ్య అను సంధాన వేదికగా కూడా ఉపయోగపడుతున్నది.

సైనికులపై వచ్చే మానవహక్కుల ఉల్లంఘన ఫిర్యాదులపై విచారణకు ఈ దిగువ మార్గదర్శకాలను పాటిస్తుంది.

1. తనకు తానుగా గానీ లేదా పిటిషన్ రూపంలో వచ్చిన ఫిర్యాదును పురస్కరించుకుని గానీ కేంద్ర ప్రభుత్వం నుంచి నివేదిక కోరుతుంది.

2. ఈ నివేదిక అందిన తరువాత దానిని పరిశీలించి, ఫిర్యాదులో సరైన విషయం లేదనుకుంటే దానిని పక్కన పడేస్తుంది.

3. ఈ సిఫారసులపై తీసుకున్న చర్యలేమిటో మూడునెలల్లోగా లేదా కమిషన్ విధించిన గడువులోగా కేంద్రం కమిషన్‌కు నివేదిక సమర్పించాలి.

4. కేంద్ర ప్రభుత్వానికి తాను చేసిన సిఫారసులు, వాటిపై ప్రభుత్వం తీసుక్ను చర్యలను వివరిస్తూ ఒక నివేదికను కమిషన్ ప్రచురించాలి.

### 3.4.5 మానవ హక్కుల న్యాయస్థానాలు:

• మానవ హక్కుల ఉల్లంఘన పర్యవసానంగా ఉత్పన్నమైన నేరాల సత్వర విచారణకు ప్రత్యేకంగా మానవ హక్కుల న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలని మానవహక్కుల చట్టం 1993 నిర్దేశిస్తున్నది.

• ఈ కోర్టుకు కేసులు విచారణలో సహకరించడం కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను లేదా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను రాష్ట్రప్రభుత్వం ఓ నోటిఫికేషన్ ద్వారా నియమించాలి.

### 3.4.6 మానవ హక్కుల సంఘం – కూర్పు

✳ ఈ సంఘంలో ఒక అధ్యక్షుడు, నలుగురు ఇతర సభ్యులు ఉంటారు. పదవీ విరమణ చేసిన భారత ప్రధాన న్యాయమూర్తిని సంఘానికి అధ్యక్షుడిగా నియమిస్తారు.

✳ పదవిలో ఉన్న లేదా పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఒకరు, పదవిలో ఉన్న లేదా పదవీ విరమణ చేసిన హైకొర్టు ప్రధాన న్యాయమూర్తి ఒకరు, మానవ హక్కులకు సంబంధించి విజ్ఞానం లేదా మంచి అనుభవం కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులు ఇతర సభ్యులుగా ఉంటారు.

✳ ఈ పూర్తికాలిక సభ్యులతో పాటు ఈ సంఘంలో మరో ముగ్గురు పదవి రిత్యా ఎక్స్ అఫీషియా సభ్యులుగా కూడా ఉంటారు. జాతీయ అల్పసంఖ్యాక వర్గాల కమిషన్, జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల కమీషన్ జాతీయ మహిళా సంఘం అధ్యక్షులు ఈ సంఘంలో ఎక్స్ అఫీషియా సభ్యులుగా ఉంటారు.

✳ జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు, సభ్యులు గల ఆరుగురు సభ్యులు కమిటీకి ప్రధాన మంత్రి నాయకత్వం వహించగా, లోక్ సభ స్పీకర్, రాజ్య సభ ఉపాధ్యక్షుడు, పార్లమెంటు ఉభయ సభల ప్రతిపక్ష నాయకులు, కేంద్ర హోంమంత్రి సభ్యులుగా ఉంటారు.

✳ భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన మీదట మాత్రమే పదవిలో ఉన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తిని లేదా పదవిలో ఉన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఈ సంఘంలో నియమించవచ్చు.

✳ జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు, సభ్యులు 5సం॥ కాలం లేదా వారికి 70 సంవత్సరాలు వయస్సు ఏది ముందయితే ఆ కాలం వరకు పదవిలో ఉంటారు.

✳ ఈ నియామకానికి లోబడి వారిని మరోసారి నియమించవచ్చు. వీరి పదవీకాలం ముగిసిన తరువాత కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏ రకమైన ఉద్యోగానికీ అధ్యక్షుడు మరియు సభ్యులు అర్హులుకారు.

✳ క్రింద పేర్కోన్న పరిస్థితులలో రాష్ట్రపతి ఈ సంఘ అధ్యక్షునిగానీ, సభ్యులను గానీ పదవి నుండి తొలగించవచ్చు.

1. ఆయన దివాళా తీసాడని నిర్ణయించడం లేదా....

2. తన కార్యాలకు విధులకు వెలుపల ఏదయినా వేతనం పొందే పని అయినా, ఉద్యోగం చేయడం లేదా....

3. మానసిక లేదా శారీరక వైకల్యం కారణంగా పదవిలో కొనసాగడానికి ఆయన అనర్హుడుగా ఉండడం లేదా.

4.ఆయన మానసిక స్థిరత్వం లేకపోవడం, ఏదయినా న్యాయస్థానం అతనిని ఆ విధంగా ప్రకటించడం లేదా.

5. ఏదయినా నేరం చేసినందుకు గాను ఆయనపై నేర విచారణ జరిగి, శిక్ష విధించడం...

### 3.4.7 మానవ హక్కుల సంఘం - విధులు:

జాతీయ మానవ హక్కుల సంఘం విధులు క్రింది విధంగా ఉన్నాయి.

1 ఏదయినా మానవ హక్కుల ఉల్లంఘనను లేదా అలాంటి ఉల్లంఘనను నివారించడంలో ప్రభుత్వోద్యోగి నిర్లక్ష్యాన్ని స్వయం ప్రేరితంగా గానీ, తనకు కూడా ఎవరైనా ఫిర్యాదు చేసిన మీదట గానీ విచారించడం.

2. న్యాయస్థానం ముందు అపరిష్కృతంగా ఉన్న మానవ హక్కులను ఉల్లంఘించడం జరిగిందనే ఆరోపణలో సంబంధం ఉన్న ఏదయినా కార్య విధానంలో జోక్యం చేసుకోవడం.

3. జైళ్లలోనూ, నిర్భంధ స్థలాలలోనూ ఉన్న వారి జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికి తగిన సిపార్సులు చేయడానికి ఆయాస్థలాలను సందర్శించడం.

4. మానవ హక్కుల పరిరక్షణ నిమిత్తం రాజ్యాంగపరమైన ఇతర న్యాయబద్ధమైన రక్షణలను సమీక్షించి వాటిని ప్రభాన్వితంగా అమలు చేయడానికి తగిన చర్యలను సిఫార్సులు చేయడం.

5. ఉగ్రవాద చర్యలతో సహా మానవ హక్కులకు భంగకరమైన కారణాలను సమీక్షించి, పరిష్కార చర్యలను సిఫార్సు చేయడం.

6. మానవ హక్కులకు సంబంధించిన పుస్తకాలను, ఇతర అంతర్జాతీయ పత్రాలను అధ్యయనం చేయడంతో పాటు వాటిని పటిష్టంగా అమలు చేయడానికి సిఫార్సులు చేయడం.

7. మానవ హక్కుల రంగంలో పరిశోధనను చేపట్టడం, ప్రోత్సహించడం.

8. ప్రజలలో మానవ హక్కుల సాహిత్యాన్ని వ్యాపింపజేయడం. మానవ హక్కుల పరిరక్షణ

కోసం అందుబాటులో ఉన్న రక్షణల గురించి చైతన్యాన్ని పెంపొందించడం.

9. మానవ హక్కుల రంగంలో కృషి చేస్తున్న ప్రభుత్వేతర సంస్థల కృషిని ప్రోత్సాహించడం.

10. మానవ హక్కులను పెంపొందిచడం కోసం అవసరమని తాను భావించిన ఇతర విధులను కూడా చేపట్టడం.

### 3.4.8 మానవ హక్కుల సంఘం పనితీరు:

* తన కార్యవిధానాన్ని క్రమబద్ధం చేసుకొనే అధికారం మానవ హక్కుల సంఘానికి ఉంటుంది. ఈ సంఘానికి సివిల్ న్యాయస్థానానికి ఉండే అధికారాలన్నీ ఉంటాయి.
* ఈ సంఘం ప్రోసీడింగ్స్‌కు న్యాయపరమైన స్వభావం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఏదయినా సమాచారాన్ని లేదా నివేదికను ఇది కోరవచ్చు.
* మానవ హక్కుల ఉల్లంఘనకు సంభందించిన ఫిర్యాదుల గురించి దర్యాప్తు చేయడానికి తగిన దర్యాప్తు సిబ్బంది ఈ సంఘానికి ఉంటుంది. అంతేకాకుండ దర్యాప్తు నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి లేదా ఏదయినా అధికారిని లేదా దర్యాప్తు ఏజెన్సినీ వినియోగించుకునే అధికారం కూడా దీనికి ఉంటుంది.
* మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ప్రాధమిక సమాచారం సంపాదించడానికి ప్రభుత్వేతర సంస్థలతో ఏదైనా సహకారం కూడా పెంపొందించుకోగలదు.
* విచారణ పూర్తయిన మీదట ఈ సంఘం క్రింది చర్యలలో దేన్నయిన చేపట్టవచ్చు

1. నేరస్థుడైన ప్రభుత్వోద్యోగి మీద నేర విచారణ సాగించమని లేదా మరేదైనా చర్య ప్రారంభించమని సంబంధిత ప్రభుత్వానికి లేదా అధికారికి సిఫార్సు చేయవచ్చు.
2. బాధితుడికి తక్షణం తాత్కాలిక సహాయం అందించమని సంబంధిత ప్రభుత్వానికి లేదా అధికారికి సిఫార్సు చేయవచ్చు.
3. అవసరమైన ఆదేశాలు, ఉత్తర్వులు, సూచనల ద్వారా సుప్రీంకోర్టును లేదా సంబంధిత హైకోర్టును ఆశ్రయించవచ్చు.

* సైనికులపై వచ్చే మానవ హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులపై విచారణకు ప్రభుత్వం ఈ దిగువ మార్గదర్శకాలను పాటిస్తుంది.

1. తనకు తానుగా గానీ లేదా పిటిషన్ రూపంలో వచ్చిన ఫిర్యాదును పురస్కరించుకుని గానీ కేంద్ర ప్రభుత్వం నుంచి నివేదిక కోరుతుంది.

2. ఈ నివేదిక అందిన తరువాత దానిని పరిశీలించి ఫిర్యాదులో వాస్తవము లేదు అనుకుంటే దానిని పక్కన పడేస్తుంది, లేదా తన సిఫారసులను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తుంది.

3. ఈ సిఫారసులపై తీసుకున్న చర్యలేమిటో మూడు నెలల్లోగా లేదా కమిషన్ విధించిన గడువులోగా కేంద్రం కమిషన్‌కు నివేదించాలి.

## 3.5 భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు:

### 3.5.1 హక్కులు అంటే ఏమిటి?

వ్యక్తుల హేతుబద్ధ కోరికలు హక్కులు అవుతాయి. ఈ కోరికలకు చట్టం నుండి రక్షణ ఉంటుంది. మనందరికీ ఇతరుల కంటే తక్కువగా చూడబడకుండా సంతోషంగా జీవించాలని ఉంటుంది. అదే విధంగా ఇతరులు తమ హక్కులను అనుభవించనిచ్చే బాధ్యత మన మీద ఉంటుంది.

ఇతరుల హక్కులను గౌరవించి, రక్షించే బాధ్యతతో పాటు మనకూ హక్కులు లభిస్తాయి. సమాన హక్కులు అన్న భావన నిరంతరం మారుతూ వస్తోంది. అన్ని కాలాల్లో అందరూ సమానంగా చూడబడలేదని మనం ఇంతకుముందు చూశాం. నల్లజాతీయులను బానిసలు చేసి అమ్మారు. మహిళలకు ఆస్తిహక్కు ఇవ్వకపోవటం వంటివి కొన్ని

ఉదాహరణలు.

### 3.5.2 భారత రాజ్యాంగంలోప్రాథమిక హక్కులు:

• భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ప్రాథమిక హక్కులను పేర్కొన్నారు.

• అణచివేతకు పాల్పడే ప్రభుత్వాల నుండి ప్రజలకు ఈ హక్కులు రక్షణను ఇస్తాయి.

• ఈ హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

• ఈ హక్కులు ఎంత ముఖ్యమైనవంటే, హక్కులు ఉల్లంఘింపబడినపుడు ఏ వ్యక్తి అయినా న్యాయం కోసం క్రింది న్యాయస్థానాలకు వెళ్లకుండా......

➔ హైకోర్టును

➔ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని గాని... నేరుగా ఆశ్రయించవచ్చు.

రాజ్యాంగ హక్కులను కాపాడటానికి, అమలు అయ్యేలా చూడటానికి ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసే అధికారాన్ని "రిట్" అంటారు. ఇది న్యాయస్థానాలకు స్వతహాగా లభించే హక్కు ఏదైనా ప్రాథమిక హక్కు ఉల్లంఘింపబడినపుడు న్యాయస్థానం తనంతట తాను ("సుమోటో") విచారణ చేపట్టవచ్చు ఆదేశాలు జారీ చేయవచ్చు.

### 3.5.3 ప్రాథమిక హక్కులు:

రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను 3వ భాగంలో ఆర్టికల్ 12 నుండి 35 వరకు పొందుపరచారు.

అవి:

1. స్వాతంత్రపు హక్కు
2. సమానత్వపు హక్కు
3. మత స్వాతంత్రపు హక్కు
4. పీడనాన్ని నిరోధించే హక్కు
5. సాంస్కృతిక, విద్యా విషయక హక్కు
6. రాజ్యాంగ పరిహారపు హక్కు

**1. స్వాతంత్రపు హక్కు: (Right to Freedom) (Article 19-22)**

రాజ్యాంగ నిర్మాతలు ముఖ్యమని భావించిన కొన్ని వ్యక్తిగత హక్కులకు భారత రాజ్యాంగం హామీ ఇస్తోంది.

**వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛ:**

దీని వల్ల వ్యక్తులకు ప్రజా కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. సమావేశాలు, ప్రచురణలు, నాటకాలు, చిత్రలేఖనం వంటి వివిధ రూపాల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు. అయితే ఈ రకమైన హక్కు పరిమితం చేయవచ్చు. ఉదాహరణకు ప్రజాహితం, మార్యాద, నైతికతల దృష్ట్యా సినిమాలు సెన్సారు బోర్డు ద్వారా సమీక్షింపబడతాయి.

- వాక్ స్వాతంత్రాన్ని నియంత్రించే అనేక చట్టాలు ఉన్నాయి.
- వాక్ స్వాతంత్ర్యం ఉన్నప్పటికీ ఏమాత్రం ఆలోచించకుండా మాట్లాడటానికి లేదు మన

వాక్ స్వాతంత్ర్యం ఇతరులను దూషించేదిగా, అనైతికమైనదిగా, చట్ట విరుద్ధమైనదిగా ఉండకూడదు.

- ఇతరులను రెచ్చగొట్టకుండా ప్రభుత్వం పై తిరుగుబాటును ప్రేరేపించకుండా ప్రజలను నిషేదించే చట్టాలు ఉన్నాయి.

**2. ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు:**

- శాంతి భద్రతల దృష్ట్యా దేశ సార్వభౌమకత, సమగ్రతల దృష్ట్యా ఈ హక్కుపై ప్రభుత్వం కొన్ని పరిమితులను విధించవచ్చు.

- తమ హక్కుల గురించి మాట్లాడుకోవటానికి, తమ సమస్యలు లేదా వ్యాపారం గురించి చర్చించుకోవటానికి, లేదా తమ ఆలోచనలు, దృక్పధాలు పంచుకోవటం వంటి అనేక కారణాలతో సమావేశమయ్యే హక్కు ప్రజలకు ఉంది. శాంతియుతంగా ప్రదర్శనలు, బహిరంగ సభలు, ఊరేగింపులు నిర్వహించటానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. అయితే ఈ హక్కుపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఉదాహరణకు ఏ సమావేశం అయిన శాంతియుతంగా ఉండాలి. ఎటువంటి ఆయుధాలు ఉపయోగించకూడదు, ప్రదర్శించకూడదు, అదే విధంగా ఏదైనా నిరసన, ఊరేగింపు నిర్వహించేటప్పుడు పాలనా విభాగం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి.

**3. సంఘాలుగా, సభలుగా ఏర్పడే హక్కు:**

శాంతి భద్రతలు, నైతికత, దేశ సార్వభౌమకత సమగ్రతల దృష్ట్యా ఈ హక్కుపై ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించవచ్చు.

ప్రజలు – సాంస్కృతిక సంఘాలుగా, వ్యాపార సంఘాలుగా, కార్మిక సంఘాలుగా ఏర్పడవచ్చు. ఉదాహరణకు అనేక కర్మాగారాలలో కార్మిక సంఘాల గురించి మీరు విని ఉంటారు. ఈ సంఘాలు కార్మికుల సమస్యల గురించి చర్చించటానికి సమావేశాలు నిర్వహిస్తాయి. కర్మాగార యజయానుల ముందు తమ కోరికలను ఉంచుతాయి. ఈ విధంగా కార్మిక సంఘం కార్మికుల హక్కులను కాపాడుతుంది.

### 4. స్వేచ్ఛగా సంచరించే హక్కు:

భారత దేశంలో ఎవరైనా, ఎక్కడికైనా వెళ్ళవచ్చు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ హక్కుపై కొన్ని పరిమితులు విధించవచ్చు. ఉదాహరణనకు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టటానికి ప్రయాణాలపై పరిమితులు విధించవచ్చు.

### 5. భారతదేశంలో ఎక్కడైనా నివసించటానికి, స్థిరపడటానికి హక్కు:

సాధారణ ప్రజానీక ప్రయోజనాల దృష్ట్యా లేదా షెడ్యూల్డ్ తెగల దృష్ట్యా ఈ హక్కుపై ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించవచ్చు. ఆదివాసి , గిరిజన ప్రజలు దోపిడికి, బల ప్రయోగానికి గురికాకుండా రక్షించటానికి కొన్ని పరిమితులు విధించారు.

### 6. ఏ వృత్తి అయినా ఉపాధి, వాణిజ్యం, వ్యాపారమైనా చేపట్టే హక్కు:

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ హక్కులపై ప్రభుత్వం పరిమితులు విధించవచ్చు. ఉ దాహరణకు: అనైతికమైన ప్రమాదకరమైన వ్యాపారం చేపట్టే హక్కు వ్యక్తులకు లేదు. అదే విధంగా ఏదైనా వృత్తి, లేదా వ్యాపారం చేపట్టటానికి వృత్తిపర, సాంకేతిక అర్హతలను సిఫారసు చేయవచ్చు.

వీటిపై కొన్ని పరిమితులను విధిస్తుంది. భారతదేశం స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, సమగ్రతల దృష్ట్యా ఈ ఆరు స్వేచ్ఛలపై ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించవచ్చు శాంతి భద్రతలు. నైతికతల దృష్ట్యా కూడా ప్రభుత్వం కొన్ని పరిమితులను విధించవచ్చు . అత్యవసర స్థితి ప్రకటించినప్పుడు ఈ ఆరు స్వేచ్ఛలకు ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించవచ్చు.

### 7. జీవించే హక్కు:

రాజ్యాంగం జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛలకు హమీ ఇస్తోంది. దీనిక్రింద ఈ దిగువ పేర్కోన్నవి ఉంటాయి.

- జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులో భాగంగా నేరానికి శిక్ష విషయంలో రక్షణకు హామి ఇస్తోంది. దీని అర్థం దేశంలో ఆ సమయానికి అమలులో ఉన్న చట్టం సూచించిన శిక్షకు మించి శిక్ష వేయటానికి లేదు.
- జీవించే హక్కు చట్టం ద్వారా తప్పించి ఏ వ్యక్తి జీవితానికి, వ్యక్తీగత స్వేచ్ఛకో భంగం కలిగించకూడదు. దీని అర్థం ఒక వ్యక్తి నేరం చేసినప్పుడు మాత్రమే అతడి జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు పరిమితం చేయబడతాయి. అయితే జీవించే హక్కు కింద మరణించే

హక్కు లేదు. కాబట్టి ఆత్మహత్య చేసుకోవటం, లేదా అందుకు ప్రయత్నించుట నేరం అవుతాయి.

- 2002లో జీవించే హక్కులో విద్యా హక్కు కుడా భాగమైంది. దీని ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సు పిల్లలకు ప్రభుత్వం ఉచిత, నిర్బంధ విద్యను కల్పించాలి. దీని ప్రకారం అవసరమయ్యే పాఠశాలలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, తమ పిల్లలు క్రమం తప్పకుండా బడికి హాజరు అయ్యేలా చూసే బాధ్యత తల్లిదండ్రులది. భవిషత్తులో తమ అవకాశాలు మెరుగు పరుచుకోవడానికి సమాజానికి సృజనాత్మకంగా దోహద పడటానికి పిల్లలందరికీ చదువు కునే అవకాశం, తమ చుట్టు ఉండే ప్రపంచం గురించి తెలుసుకునే అవకాశం, తమ భావ వ్యక్తీకరణకు కావలసిన నైపుణ్యాలను సమకుర్చుకునే అవకాశం ఉండాలని ప్రజలు భావించడం వల్ల ఈ హక్కును జోడించారు.
- సాధారణ పరిస్థితులలో అరెస్టయిన వ్యక్తి హక్కులను జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులలో పేర్కొన్నారు.

**2. సమానత్వపు హక్కు (Right to Equality) (Article 14-18)**

భారత రాజ్యాంగం సమానత్వనికి హక్కు ఇస్తుంది.

• చట్ట రక్షణలో సమానత్వం:

ప్రభుత్వం " ఏవ్యక్తి తో చట్టం ముందు సమానత్వాన్ని చట్టాల రక్షణలలో సమానత్వాన్ని తిరస్కరించకూడదు అని రాజ్యాంగం పేర్కొంటుంది. దీని అర్థం చట్టాలు అందరికి, ఆవ్యక్తి ఆదాయం, హోదా, నేపధ్యం వంటి వాటితో సంబంధం లేకుండా వర్తిస్తాయి. దీనిని "సమన్యాయ పాలన" అంటారు. సమానత్వపు హక్కు పౌరులందరికీ – వాళ్ళు సామాన్య పౌరులు కావచ్చు, మంత్రి కావచ్చు, ప్రభుత్వ అధికారి కావచ్చు చిన్న రైతు కావచ్చు, చట్ట రక్షణ సమానంగా లభిస్తుంది. అందరూ ఒకే చట్టం క్రింద ఉన్నారు. దీని అర్థం భారతీయ పౌరులను వారి కులం, వర్ణం, లింగ, మతం, హోదా, జన్మస్థలం వంటి వాటి ఆధారంగా ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకూడదు. వివక్షత చూపకూడదు.

ఆధునిక రాజ్యాంలో ప్రభుత్వం కార్య నిర్వాహక విభాగానికి విస్తృత అధికారాలు ఉన్నాయి.అనేక విధులతో పాటు నియమ నిబంధనలను అమలు చేసే భాద్యత దీనికి ఉంది. ఈ అధికారాన్ని వినియోగించుకోవటంలో వివక్షత చూపకుండా సమానత్వ అధికరణం చూస్తుంది.

### 2. సామాజిక సమానత్వం:

ఈ అధికరణం ప్రత్యేకత ఏమిటంటే మతం, జాతి, కులం, లింగ ఆధారంగా ప్రభుత్వం ఏ రూపంలోనూ వివక్షత చూపకుండా హామి ఇస్తుంది. ఈ హక్కులు ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ప్రయోజనం జరిగేలా కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు ప్రభుత్వం చేయటం మొదటిది. రెండవది షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రజలు, సామాజికంగా విద్యాపరంగా వెనకబడిన తరగతుల ప్రగతికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయవచ్చు.

మహిళలు, పిల్లలకోసం చేసిన ప్రత్యేక ఏర్పాట్లు ప్రజలందరి, దీర్ఘకాల ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి సామాజిక సంప్రదాయాలు, మొత్తంగా దేశ నేపధ్యాన్ని ఇది పరిగణలోకి తీసుకుంటుంది. అంటే రాజ్యాంగం వివక్షతను తోలగించడానికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో, విద్యా సంస్థలలో రిజర్వేషన్ అవకాశం కల్పిస్తోంది. ఏమేరకు రిజర్వేషన్ కల్పిస్తారన్నది పౌరులకు, సాధారణ ప్రజలకు, ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమవుతుంది. ఉదాహరణకు వైద్య కళాశాలల విద్యార్థులలో కొంత శాతం వెనకబడిన తరగతులు /షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలతో నింపాలి.

### 3. అవకాశాలలో సమానత్వం:

ప్రభుత్వంలో నియమకాలకు, లేదా ఉపాదికి సంబందించిన విషయాలలో పౌరులందరికీ రాజ్యాంగం సమాన అవకాశానికి హామీ ఇస్తోంది. కేవలం మతం, జాతి, లింగ, వారసత్వం జన్మస్థానం, నివాసస్థానం కారణంగా ప్రభుత్వం ఉద్యోగానికి అనర్హులు కాకూడదు, వివక్షతకు గురి కాకూడదు.

అయితే దీనికి కూడా ఒక ప్రత్యేక మినహాయింపు ఉంది. ప్రభుత్వ ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం లేదని భావించే వెనుకబడిన పౌరులకు అనుకూలంగా కొన్ని ఉద్యోగాలను ప్రభుత్వం రిజర్వు చేయవచ్చు. అంటే సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికీ, సాధికారీకరణకు ప్రభుత్వం ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం లేని వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు కొన్ని ఉద్యోగాలను రిజర్వు చేయవచ్చు.

### 4. అస్పృశ్యత నిషేదం:

ఏ రూపంలోనైనా అంటరానితనాన్ని రాజ్యాంగం నిర్ద్వందంగా రద్దు పరిచింది. అంతే కాకుండా ఎవరైనా అస్పృశ్యతను పాటిస్తే అది నేరం అవుతుంది. అందుకు పాల్పడినవాళ్లు చట్టరీత్యా శిక్షార్హులు. వాళ్ళకి జైలు శిక్ష కూడా పడవచ్చు. ఒక వ్యక్తిని ఒక ప్రార్థనా స్థలంలోకి

ప్రవేశించనివ్వకపోయినా, చెరువు, బావి నుండి నీళ్ళు తీసుకోనివ్వకపోయినా ఆవ్యక్తులకు పౌరహక్కుల రక్షణ చట్టం శిక్షను పేర్కొంది.

**• 5. బిరుదుల రద్దు:**

రాచరిక వర్గాన్ని ,బూర్జువాలను ఇష్టమొచ్చినట్లు, అసమానంగా విభజించడాన్ని తొలగిస్తూ భారత ప్రభుత్వం ఎటువంటి బిరుదులు ఇవ్వకుండా రాజ్యాంగం నిషేధం విధించింది. రావ్ బహద్దూర్, ఖాన్ బహద్దూర్ పేర్లతో భారతదేశంలో ఒక రాచరిక వర్గాన్ని బ్రిటిష్ ప్రభుత్వం తయారు చేసింది. ఈ బిరుదులను సైతం రాజ్యాంగం నిషేధించింది. భారతదేశ పౌరులు ఇతర దేశాల బిరుదులను తీసుకోకూడదు. అయితే భారతదేశ పౌరులు సైనిక, పౌర పతకాలు పొందవచ్చు. భారతరత్న, పరమవీరచక్ర, పద్మవిభూషణ్ వంటి పతకాలు పొందినవాళ్ళు వాటిని బిరుదుగా ఉపయోగించుకోకూడదు కాబట్టి ఇవి రాజ్యాంగ నిషేధ పరిధిలోకి రావు.

### 3. మత స్వాతంత్ర్యపు హక్కు (Right to Freedom of Religion) (Article 25-28 )

పౌరులందరూ తమ అంతరాత్మను అనుసరించి ఏ మతాన్ని అయినా అవలంబించే హక్కు కలిగి ఉన్నారు. వ్యక్తిగా తమ మత ఆచారాలను పాటించకుండా ఏ వ్యక్తినీ నిషేధించలేరు. ఈ హక్కు ప్రకారం ఒక వ్యక్తి తన మతాన్ని మార్చుకోవాలని నిర్ణయించుకోవచ్చు. భారతదేశంలో లౌకికవాద స్ఫూర్తిని ఈ హక్కు కాపాడుతుంది.

ఉదాహరణకు: మతం పేరుతో ఏ వ్యక్తి శిశుహత్యా నేరానికి పాల్పడలేరు. అదే విధంగా మతపర స్వేచ్ఛ అంటూ ఎవరూ “సతీ సహగమనాన్ని” ప్రోత్సహించటానికి లేదు.

రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వానికి ఏ మతమూ లేదు ఇంతకు ముందు పేర్కొన్నట్లు అది అన్ని మతాలను సమానంగా చూడాలి. భారతదేశం లౌకిక దేశం అని రాజ్యాంగ పీఠికలో పేర్కొన్నారు.

### 4. పీడనాన్ని నిరోధించే హక్కు (Right Against Exploitation) (Article 23-24 )

ఈ హక్కు కింద అన్ని రకాల “బలవంతపు చాకిరీలు నిషేదింపబడ్డాయి”

చరిత్ర అధ్యాయాలలో ప్రజలతోటి బలవంతంగా ఎటువంటి వేతనం లేకుండా కొంత మంది “వెట్టిపని” చేయించేవారని చదివారు. ప్రస్తుతం ఒక భూస్వామి లేదా గుత్తేదారు వేతనం

లేకుండా, లేదా చాలా తక్కువ వేతనానికి బలవంతంగా ఎవరితోనైనా పని చేయిస్తూ ఉంటే అది దోపిడికి గురి కాకుండా ఉండే ప్రాథమిక హక్కుకి ఉల్లంఘన అవుతుంది.

**• కర్మాగారాలలో బాలలను పనిలో పెట్టుకోవడం నిషేదం:**

"14 సం॥లోపు బాలలను కర్మాగారాలు, గనులు, ఇతర ప్రమాదకరమైన పనులలో పెట్టుకోవడం నిషేదం" అని రాజ్యాంగం పేర్కొంటోంది. దీనికి అనుగుణంగా అగ్గిపెట్టెలు, టపాకాయలు, బీడీలు, తివాచీల తయారీ, ముద్రణ, అద్దకం వంటి పనులలో పిల్లలను పనిలో పెట్టుకోవటాన్ని నిషేదిస్తూ చట్టాలు చేశారు.

**5. సాంస్కృతిక, విద్యా విషయక హక్కు (Cultural and Educational Rights) (Article 29-30 )**

" భాషా పరమైన, మత పరమైన అల్ప సంఖ్యాక వర్గాలకు తాము ఎంచుకున్న విద్యా సంబంధ సంస్థలు స్థాపించి, నిర్వహించే హక్కు ఉంది" అని రాజ్యాంగం పేర్కోటోంది. అల్ప సంఖ్యాక వర్గాలకు సాధారణంగా మతపరం, భాషాపరం అని అనుకుంటూ ఉంటారు. ఎక్కడ నివసిస్తున్నారు అన్నదాని బట్టి అల్పసంఖ్యాకులా కాదా అన్నది ఆధారపడి ఉంటుంది.

ఉదాహరణకు: ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాట్లాడే ప్రజలు అధిక సంఖ్యాకులు. కాని పశ్చిమబెంగాల్‌లో వాళ్లు అల్ప సంఖ్యాకులౌతారు. అదే విధంగా పంజాబులో సిక్కు మతస్తులు అధిక సంఖ్యలో ఉన్నారు. కాని ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, హర్యానా వంటి రాష్ట్రాలలో అల్పా సంఖ్యాకులుగా ఉంటారు. తమ సంస్కృతిని, భాషను కాపాడుకోవటానికి సంస్థలను ఏర్పాటు చేసి, నిర్వహించే స్వేచ్ఛ వీళ్ళకి ఉంటుంది.

ఉదాహరణ: పాఠశాలలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డుకు అనుసంధానం అయిన, బోర్డు నియమాలను పాటిస్తే ఇతర ఎయిడెడ్ ప్రైవేటు పాఠశాలల మాదిరిగానే అది కూడా ప్రభుత్వ నిధులను పొందవచ్చు.

**6. రాజ్యాంగ పరిహారపు హక్కు (Right to Constitutional Remedies) (Article 32 )**

తమ హక్కులు ఉల్లంఘింపబడినప్పుడు సమాజంలోని పేద, బలహీన వర్గాల ప్రజలు చాలా సందర్భాలలో న్యాయస్థానానికి కూడా వెళ్లలేని స్థితిలో ఉంటారు. ఈ హక్కులు అందరికీ ఉ ండేలా చేయటానికి ప్రజా ప్రయోజన దావా (ఇంగ్లీషులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ క్లుప్తంగా 'పిల్') వేయటానికి ప్రజలను కోర్టులు ప్రోత్సాహించాయి.

ఒక ప్రజాబృందం హక్కులకు భంగం కలిగినప్పుడు అందులో ప్రతి ఒక్కరు వేరువేరుగా దావా వేయాల్సిన అవసరం లేదు. ఏవ్యక్తి అయినా (సంస్థ అయినా) ఈ ప్రజల తరుపు ప్రభుత్వంపై దావా వేయవచ్చు. అందుకే ఇటువంటి దావాలను ప్రజా ప్రయోజన దావా అంటారు. ప్రస్తుతం ఇది ఇంకా విస్తృతమయ్యే పర్యావరణ అంశాలు, ప్రభుత్వాల పారదర్శకత, కారాగారవాసులను చూస్తున్న తీరు వంటివి ప్రజా ప్రయోజన దావా క్రింద చేపడుతున్నారు.

**ప్రాథమిక హక్కుల పరిధి:**

రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఎప్పటికప్పుడు సవరిస్తూ వచ్చారు. అంతేకాకుండా విద్యా హక్కు వంటి కొత్త హక్కులను వాటికి చేర్చారు. పార్లమెంటు ద్వారా హక్కులను సవరించవచ్చు లేదా ఇక హక్కు అర్థాన్ని విస్తృతపరుస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పులు ఇవ్వవచ్చు.

ఉదాహరణకు: ఆహారానికి హక్కును విస్తృతపరిచి జీవించే హక్కు నేపథ్యంలోకి చేర్చారు.

**ఇతర సంస్థలు, హక్కులు:**

ప్రజాస్వామ్యం మాదిరిగానే హక్కులు కూడా ప్రపంచవ్యాప్తంగా అనేకమంది దృష్టిని ఆకర్షించాయి. ఈ హక్కుల మూలాలు ఇంగ్లాండ్‌లోని మాగ్నా కార్టాలోనూ, ఫ్రెంచి విప్లవంలోనే ఉన్నాయి. పురుషుల, పౌరుల హక్కులను ఇక్కడ ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి తోమ్మిది దేశాల బృందంతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. 30 అధికరనాలతో ఈ సంఘం మానవ హక్కుల ముసాయిదా ప్రతిని ఈయారు చేసింది. 1948 ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశం దీనిని ఆమెదించటంతో విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటనగా మారింది. ఈ ప్రకటనపై సంతకం చేసిన ఐక్కరాజ్యసమితి సభ్యదేశాలన్ని ఈ హక్కులను కాపాడతాయి.

2002 వ సంవత్సరంలో భారత రాజ్యాంగ 86వ సవరణ ద్వారా ఆర్టికల్ 21ఎ లో భారతదేశంలోని 6–14 సం॥రాల వయస్సు గల బాల బాలికలందరికీ ఉచిత విద్య అందించాలని నిర్ణయించారు. దీని ఫలితమే ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (**RTE**) – 2009

ప్రారంభంలో భారత రాజ్యాంగంలో ‘7’ ప్రాథమిక హక్కులు ఉండేవి. ఆ తర్వాత 1978వ సంవత్సరంలో భారత రాజ్యాంగ 44వ సవరణ ద్వారా ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుండి తోలగించారు ప్రస్తుతం ఆస్తిహక్కు ఒక న్యాయబద్ధమైన హక్కు మాత్రమే.

### 3.6. బాలల హక్కులు: (ఉపోద్ఘాతం)

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉండి పిల్లల్లో మానసిక వికాసాన్ని , వివేచనా శక్తిని పెంపొందింపజేయాలి. ప్రపంచ గమనంలో పిల్లల యొక్క ప్రమేయాన్ని మెరుగుపరచాలి. బాలలే మన భావి భారత పౌరులు. జాతి నిర్మాతలు, వీరిపైనే దేశ సమగ్రత, అఖండిత, అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. పిల్లల అభివృద్ధి మనం ఇచ్చే నాణ్యమైన సర్వతోముఖాభివృద్ధికి అవసరమైర విద్య మీదనే ఆధారపడి ఉంటుంది.

### 3.6.1. బాలల హక్కులు – అవి ఏవి :

పిల్లలను బడిలో, ఇంటిలో ఏరకంగా చూస్తున్నాం. పిల్లలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాం అనే దాని మీద వారి అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. పిల్లల హక్కులను గౌరవించడం, అమలు పరచడం ద్వారా ఉపాధ్యాయులు పిల్లల్ని దేశానికి ఉపయోగపడే మంచి మానవ వనరులుగా రూపొందించవచ్చు.

“పిల్లల హక్కులను స్థూలంగా 4 ప్రధాన హక్కులుగా చూడవచ్చు .ఒక్కో ప్రధాన హక్కులో ఉపహక్కులుంటాయి.”

1. **అభివృద్ధి చెందే హక్కు:**

పిల్లల హక్కులను స్థూలంగా 4 ప్రధాన హక్కులుగా చూడవచ్చు ఒక్కో ప్రధాన హక్కులో ఉపహక్కులుంటాయి.

దీనిలో విద్యను పొందే హక్కు, తల్లిదండ్రుల చేత వేరు చేయకుండా ఉండడం, తల్లిదండ్రుల నుండి తగు శ్రద్ధ మార్గదర్శకత్వాన్ని పొందే హక్కు, బాలల శారీరక, మానసిక, సాంఘిక, సాంస్కృతిక, నైతికంగా అభివృద్ధి చెందే హక్కును కల్గి ఉన్నారు.

అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి. పిల్లలకు వారు పొందే హక్కుల పట్ల అవగాహన కల్గించాలి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్ని రకాలైన కృత్యాలు. అభ్యసన అనుభావాలను స్వేచ్ఛాయుత వాతావరణంలో కల్పించాలి.

2. **జీవించే హక్కు:**

దీనిలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండే హక్కు, పోషకాహారం పొందే హక్కు, పరిశుభ్రమైన తాగునీటి హక్కు, ఆడుకునే హక్కు, విశ్రాంతి పొందే హక్కు, సమాన ఆరోగ్య అవకాశాలనుపొందే

హక్కు, శారీరక, ఆర్థిక దోపిడీ నుండి విముక్తి పొందే హక్కు కల్గిఉన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో పిల్లలు జీవించాలి. అందరికీ సమానమైన అవకాశాలు కల్పించి వారు బాగుగా జీవించేటట్లు చెయ్యాలి.

3. **భాగస్వామ్య హక్కు:**

దీనిలో ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే హక్కు, మనిషిగా గుర్తింపు పొందే హక్కు, గౌరవాన్ని పొందే హక్కు, ప్రశంసలు పొందే హక్కు, భావ వ్యక్తీకరణ హక్కు, అభిప్రాయాల్ని వ్యక్తపరిచే హక్కు, సమాచారం పొందే హక్కు, స్వేచ్ఛగా ఆలోచించే హక్కు, ప్రేమ ,స్నేహాన్ని కల్గి ఉండే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, వివక్షతల నుండి విముక్తి పొందేహక్కు.

నేర్చుకోవడంలో పిల్లలు పాల్గొన్నపుడే వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించినప్పుడే వారు స్వేచ్ఛగా పాల్గొని జ్ఞాన నిర్మాణం చేసుకుంటూ అభివృద్ధి చెందుతారు.

4. **రక్షణ పొందే హక్కు:**

పిల్లలుశారీరక, ఆర్థిక దోపిడీకి గురికాకుండా రక్షణపొందే హక్కు, లైంగిక వేధింపుల నుండి విముక్తి పొందే హక్కు, తల్లి దండ్రుల సంరక్షణలో ఉండే హక్కు, ప్రేమ ఆప్యాయతలను పొందే హక్కు, సామాజిక భద్రత పొందే హక్కు, అవమానం నుండి రక్షణ పొందే హక్కు, హింస, వేధింపుల నుండి రక్షణ పొందే హక్కు.

లింగ వివక్ష, కుల వివక్ష, మత వివక్ష, ప్రాంత వివక్ష, దోపిడీ, దౌర్జన్యం, హింస వంటి వాటి నుండి రక్షణ పొందే హక్కులు బాలలు కల్గి ఉన్నారు.

### 3.6.2. పిల్లల్లో హక్కులు పెంపొందించడానికి గల మార్గాలు:

**భయరహిత వాతావరణం - వ్యక్తీకరణ స్వేచ్ఛ అమలు:**

- పిల్లలతో చర్చించి నియమాలు రూపొందించడం.
- పిల్లల్లో మంచి ప్రవర్తన, సానుకూల దృక్పథంపై దృష్టిపెట్టడం, ప్రశంసించటం.
- పిల్లల నుండి ఆశించే ఫలితాలను, ప్రవర్తనలను గురించి వారితో సంప్రదించడం.
- ఒకరి ప్రగతిని మరొకరితో పోల్చకపోవడం.
- పిల్లలు ప్రతిస్పందించడానికి అవకాశం ఇవ్వడం.

• విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులతో చర్చించడం, సాధ్యమైనంత వరకు పిల్లల మంచిని, వారు చేయగల్గే వాటి గురించి చెప్పడం.

• పిల్లలతో చర్చించి సమయానికి తగిన వ్యూహాలను అమలు చేయడం.

**పిల్లల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం - ప్రాముఖ్యత:**

ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవం ఏ వ్యక్తికైనా తాను అనుకున్న గమ్యాన్ని చేరుస్తాయి. బడి వాతావరణం,ఉపాధ్యాయుల ప్రవర్తన, బోధన వీటిని పెంపొందించే విధంగా ఉండాలి. స్వాభావికంగా ప్రతీ మనిషి ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం కల్గి ఉంటారు. ఇవి వ్యక్తులను ఉన్నత శిఖరాలకు తీసుకువెళతాయి.

లక్ష్యాన్ని నిర్ధారించినపుడు పిల్లల స్థితిని అర్థం చేసుకోవాలి లక్ష్య సాధనలో సహకరించాలి.

**భయరహిత దండనలేని వాతావరణం, వ్యక్తీకరణ స్వేచ్ఛ అమలు - బాధ్యతలు:**

భయరహిత వాతావరణం, వ్యక్తీకరణ స్వేచ్ఛకు సంబంధించి పాఠశాలల్లో, సమాజంలో కరపత్రాలు, పోస్టర్స్ నినాదాలు రాయడం, ప్రజాప్రతినిధులతో మీడియాలో మాట్లాడించడం ద్వారా అవగాహన కల్పించాలి. పిల్లలు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడాన్కి చైల్డ్‌సెల్స్, హెల్ప్‌లైన్స్, టోల్‌ఫ్రీ నంబర్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

## 3.7 మానవహక్కులు, బాలల హక్కులు సంరక్షించడంలో పాఠశాల మరియు ఉపాధ్యాయుల పాత్ర

❖ అవసరమయ్యే పరిస్థితులే హక్కులు - బొసాంకే

❖ సమాజ శ్రేయస్సుకు వ్యక్తుల చేత కోరబడిన, ప్రభుత్వం చేత కొరబడిన, ప్రభుత్వం చేత గుర్తింపబడిన అధికారమే హక్కు - టి. హెచ్.గ్రేస్

❖ నేనెవరినైనా బానిసగా ఉండటిన్ని గాని, లేదా యజమానిగా ఉండటాన్ని గాని కోరుకోను. - అబ్రహం లింకన్

❖ ఏ ప్రజాస్వామిక స్వేచ్ఛా సమాజంలో అయితే వ్యక్తులందరూ సమాన అవకాశాలలో సుహృద్భావ వాతావరణంలో ఆనందంగా కలసి జీవించగలుగుతారో అదే నేనెదురు చూస్తున్న ఆదర్శం. - **నెల్సన్ మండేలా.**

### 3.7.1. మానవహక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయుని పాత్ర:

❖ మానవ హక్కుల పట్ల అవగాహన ఉన్న ఉపాధ్యాయులు మానవ హక్కులను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించగలరు.

❖ ప్రతీ ఉపాధ్యాయుడు ముందుగా తనను తాను గౌరవించుకుంటూ ఇతరులను గౌరవిస్తూ ఉండాలి. తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తిస్తూ ఇతరుల బాధ్యతలో వీలైనంతవరకూ సహకరిస్తూ అందరితో స్నేహంగా మెలగాలి.

❖ ఉపాధ్యాయుడి ఎదుటివారి నుండి ఏ విధమైన గౌరవ మర్యాదలు ఆశిస్తున్నాడో తను కూడా ఎదుటి వారికి అటువంటి గౌరవ మర్యాదలే అందించాలి.

❖ తమకు ఎటువంటి హక్కులు కల్పించాలనే ఆశిస్తారో, ఎదుటి వారికి అటువంటి హక్కులే ఉండాలనీ ప్రతీ ఉపాధ్యాయుడు భావించ గలిగితే, ఆచరించగలిగితే అతను మానవ హక్కుల పరిరక్షణలో తన వంతు పాత్ర పోషస్తున్నట్లు చెప్పవచ్చు.

❖ మానవ హక్కుల పట్ల తనకు తెలిసిన విషయాలను విద్యార్థులకూ, వారి తల్లిదండ్రులకు కూడా తెలియజేసి వారు కూడా ఇదే విధంగా వ్యవహరించాలనే, మానవ హక్కులను పాటించాలనీ చెబుతే ఉండాలి.

❖ చిన్ననాటి నుంచే బాలలకు మానవ హక్కులపట్ల అవగాహన కలిగిస్తే వారు పెద్దవాళ్ళు అయిన తరువాత తమ స్థాయిల్లో మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయ గలుగుతారు.

❖ మానవ హక్కులను పాటించడంలో పేద, ధనిక, కుల మతాలు, ప్రాంతాలు తదితర తేడాలేవి అడ్డురాకూడదని విద్యార్థులకూ ప్రతీ ఉపాధ్యాయుడు తెలియజేయాలి...

**సి.పి.యం.సి. (CPMC) Corporal Punishment Monitoring CellG**

➔ శారీరక దండన, బాలలపై లైంగిక దాడి, మానసిక వేధింపులు, వివక్షత లాంటి ఫిర్యాదులను జాప్యం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలి.

➔ శారీరక దండన లైంగిక దాడులు, వేధింపులు నిరోధించడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం **(CPMC)** లో ఒక పర్యవేక్షణ విభాగం ఏర్పాటు చేయాలి.

➔ **(CPMC)** ఇలాంటి సంఘటనలకు చేసిన సిఫార్సులను 48 గంటల్లోగా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయాలి.

**3.7.2 : బాలల హక్కులు పెంపొందించుటలో పాఠశాల యాజమాన్య సంఘం పాత్ర :**

➔ విద్యాహక్కు చట్టం ప్రకారం పిల్లలు తమ హక్కులు అనుభవించడానికి సహకరించాలి.

➔ ప్రతీ పిల్లవాడు పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తూ తమ సామర్థ్యాలను పూర్తి స్తాయిలో వినియోగంలోకి తెచ్చుకోవడాన్కి ప్రోత్సహించాలి.

➔ ఎటువంటి శారీరక, మానసిక దండనలను అనుమతించకూడదు. ఇందుకు గాను పాఠశాలల్లో సి.పి.ఎం.సిలను, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, డాక్టరు, న్యాయవాదితో ఏర్పాటు చేయాలి.

➔ విద్యార్థులు తమ ఫిర్యాదులు నిర్భయంగా అందజేయుటకు తగు వాతావరణాన్ని కల్పించాలి.

➔ తరచుగా (School management Committee) లు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలి.

**3.7.3 బాలల హక్కులు పెంపొందించుటలో పాఠశాల పాత్ర :**

➔ ప్రతీ పాఠశాలలో శారీరక, మానసిక వివక్ష వంటి వేదింపుల నిరోధానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలి.

➔ విద్యార్థులు తమకు కల్గిన ఇబ్బందులను నిర్భయంగా వ్యక్తపరచడానికి ప్రతి తరగతిగదిలో ఒక ఫిర్యాదు పెట్టెను ఏర్పాటు చేయాలి.

➔ అన్ని రకాల భయాలు, దురభిమానాలు, వివక్షతకు తావులేని వాతావరణం నెలకొల్పడానికి సిబ్బంది కృషి చేయాలి.

➔ పిల్లలకు అవసరమైన కౌన్సిలింగ్ సౌకర్యం కల్పిస్తూ బాలమిత్ర వాతావరణం గల పాఠశాలగా తయారు చేయాలి.

➔ బాలలకు సంబంధించిన హక్కులు, విద్యాహక్కులపై స్ఫూర్తిని కల్గించడానికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను, అవగాహన సదస్సులను ఉపాధ్యాయులకు ఏర్పాటు చేయాలి.

➔ ప్రతీ పాఠశాలలో శారీరక దండన, మానసిక వేదింపులు, వివక్షలపై వార్షిక సామాజిక తనిఖీని నిర్వహించాలి.

ఈ నివేదికలు బహిర్గతం చేయాలి. ప్రతి పాఠశాలలో మా మాఠశాలలో ఎలాంటి శారీరక,

మానసిక, వివక్షలు లేని స్నేహ పూర్వ వాతావరణం ఉంది” అనే బోర్డును ప్రదర్శించాలి.

**3.8 సారాంశం :**

హక్కులు అనగా వ్యక్తికి లభించే స్వేచ్ఛ. వ్యక్తి వికాసానికి ఎదుగుదలకు స్వేచ్ఛను, అవకాశాలను హక్కులని అనవచ్చు. హక్కులను పౌరహక్కులని, ప్రజాస్వామ్య హక్కులని, మానవ హక్కులని రకరకాలుగా పిలవడం జరుగుతుంది.

పౌరహక్కులనేవి వ్యక్తులకు చట్టం హామీ ఇచ్చిన హక్కులు, ప్రజాస్వామ్య హక్కులు ప్రజా ఉద్యమాల ఆకాంక్షలను ప్రతిఫలించేవి. మనిషికి ప్రకృతి పరంగా ఉండే స్వేచ్ఛ మానవ హక్కులు.

హక్కులపై ప్రముఖుల నిర్వచనాలను పరిశీలించినట్లైతే వ్యక్తి సామాజికంగా సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికి తప్పనిసరిగా అవసరమయ్యే పరిస్థితులే హక్కులని తెలుస్తుంది.

భారత రాజ్యాంగంలోని 14,15,16 మరియు 17 వ ప్రకరణలు సమానత్వపు హక్కుల వివిధ కోణాలలోను తెలుపుతాయి.

యునెస్కో (UNESCO)1978లో మానవ హక్కుల బోధనపై అంతర్జాతీయ సమావేశాన్ని వియన్నాలో ఏర్పాటు చేసి మానవ హక్కుల బోధనాభ్యసన కృత్యాలపై చర్చించాయి. హక్కుల పరిరక్షణకై హక్కుల విద్యను వివిధ స్థాయిలలో ప్రవేశపెట్టాలని WHO (World Heallth Organisation) సూచించింది.

బాలల హక్కుల ఒడంబడికలో ఐక్యరాజ్యసమితి (UNO) ఆమోదించిన 54 ప్రకరణాలు ఉన్నాయి. వీటి ప్రకారం 18 సం॥ల లోపు వయసున్న పిల్లలందరూ బాలలే.

**3.9. మూల్యాంకనం :**

వ్యాసరప ప్రశ్నలు:

1. మానవ హక్కుల నిర్వచనం మరియు ఆవశ్యకతను వివరింపుము.

2. మానవ మక్కులకు వివిధ విద్యావేత్తలు ఇచ్చిన నిర్వచనాలను రాయండి.

3. బాలల హక్కులు అంటే ఏమిటి? వాటిని వివరించండి.

4. బాలల హక్కులను పెంపొందించడంలో పాఠశాల మరియు సమాజ పాత్రను వివరించండి.

5. భారతదేశంలో మానవహక్కుల పాత్ర వివరించండి.

6. సమాజంలో విలువలను పెంపొందించటానికి భారత రాజ్యాంగం రూపొందించిన హక్కులను గురించి వ్రాయండి.

7. రాజ్యాంగంచే రూపొందింపబడిన మానవహక్కులను గురించి సోదాహరణముగా వివరించండి.

8. మానవహక్క్లు పరిరక్షణలో న్యాయస్థానాలు మరియు చట్టాల యొక్క పాత్రలు ఏమిటి?

9. మానవహక్కుల పరిరక్షణలతో ఉపాధ్యాయుని పాత్ర తెలపండి.

**సంక్షిప్త సమాధాన ప్రశ్నలు:**

1. మానవ హక్కులను వివరించండి.

2, బాలల హక్కులను వివరించండి.

3. బాలల హక్కులు, మానవహక్కులను పెంపొదించడంలో పాఠశాల పాత్ర, సమాజం యొక్క పాత్ర వివరించండి

4. భారత రాజ్యాంగంలోని మానవ హక్కులను గురించి రాయండి.

5. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను గురించి రాయండి.

6. మానవ హక్కుల సంఘం, పనితీరు, విధులు వ్రాయండి.

7. పిల్లల్లో హక్కులు పెంపొందించటానికి గల మార్గాలు రాయండి.

8. విశ్వ మానవహక్కుల ప్రకటనలో ప్రధాన హక్కులను పేర్కొనండి.

**లఘు సమాధాన ప్రశ్నలు:**

1. బాలల హక్కులు ఎన్ని? అవి ఏవి?

2. హక్కు అనగానేమి నిర్వచించండి.

3. ఆదేశిక సూత్రాలు అంటే ఏమిటి?

4. బాలల హక్కులు పెంపొందించడంలో పాఠశాల యాజమాన్య సంఘం పాత్ర ఏమిటి?

5. **(CPMC)** ని విస్తరించండి.

6. నెల్సన్ మండేలా మానవహక్కులపై ఇచ్చిన నిర్వచనం రాయండి.

7. పీడనాన్ని నిరోధించే హక్కు గురించి రాయండి.

8. మానవ హక్కుల చారిత్రక నేపథ్యం గురించి వ్రాయండి.

9. రాజ్యాంగం అనగానేమి?

10. అనగానేమి? ఎప్పుడు ఏర్పడింది?

11. మానవ హక్కుల సంఘం పనితీరు గురించి రాయండి.

**3.10 సంప్రదింపు గ్రంథాలు :**


1. Democracy and Education : Dewey John

2. Man, Education & Values : Reddy V.N.L

3. Human right Modules : NCTE

4. భారత రాజ్యాంగం ప్రకరణలు – 9వ తరగతి (పౌరశాస్త్ర–౦౦)

5. The Presection of Human rights Act 1993 as ameded by the Protec tion of Human Rights , (Amedment) Act, 2006 (మానవ హక్కులు)

6. Education and Human Rights Education Volume 1 and Volume 2.

# అధ్యాయం-4

# జీవన నైపుణ్యాలు

**లక్ష్యాలు :-**

1. ప్రస్తుత సమాజంలో జీవననైపుణ్యాలు ఆవశ్యకతను తెలుసుకుంటారు.
2. మానవ జీవితంలో జీవననైపుణ్యాల ప్రాధాన్యతను గుర్తిస్తారు.
3. నైపుణ్యాలను సాఫ్ట్, వృత్తిపరమైన, జీవననైపుణ్యాలుగా వర్గీకరిస్తారు.
4. వివిధ నైపుణ్యాలను సోదాహరణంగా వివరిస్తారు.
5. పాఠశాలలో జీవన నైపుణ్యాల విద్య బోధన యొక్క ఆవశ్యకతను తెలుసుకుంటారు.
6. జీవననైపుణ్యాలను సాధన చేయుట ద్వారా సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకుంటారు.
7. మానవ జీవితంలో జీవన నైపుణ్యాల ప్రాముఖ్యత మరియు అవసరాన్ని గ్రహిస్తారు.
8. జీవన నైపుణ్యాల విద్యలో సమాజం, ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల పాత్రను తెలుసుకుంటారు.

**అధ్యాయం - 4 :- జీవననైపుణ్యాలు : -**

4.1 : జీవననైపుణ్యాలు

4.1.0 : (ఉపోద్ఘాతం)Introduction

4.1.1 : నైపుణ్యాలు - అర్థం

4.1.2 : మౌలిక జీవన నైపుణ్యాలు

4.2 : మానవ జీవన నైపుణ్యాల ప్రాముఖ్యత.

4.2.1 : Introduction (పరిచయం)

4.2.2 : నైపుణ్యాల ప్రాముఖ్యత

4.3: పాఠశాలలో జీవన నైపుణ్యాల విద్య

4.3.1: పాఠశాల–పిల్లల్లో " జీవన నైపుణ్యాలు పెంపొందించుటలో ఉపాధ్యాయుల పాత్ర.

4.3.2: పిల్లల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడంలో పాఠశాల పాత్ర.

4.3.3 : పాఠశాల విద్యార్థుల్లో జీవననైపుణ్యాలు పెంపొందించుటకు సాధనా వ్యూహాలు.

4.3.4 : జీవన నైపుణ్యాల మూల్యాంకనం.

4.3.5 : విద్యార్థులలో జీవననైపుణ్యాలు పెంపొందించుడానికి నిర్వహించే కృత్యాలు.

4.3.6 : పిల్లల్లో జీవననైపుణ్యాలను పెంపొందించడానికి కార్యక్రమాల నిర్వహణ.

4.3.7 : పాఠశాలలో జీవననైపుణ్యాల ఉపయోగాలు.

4.4 : ముగింపు / సారాంశం

4.5 : మూల్యాంకనం.

4.6 : సంప్రదింపు గ్రంథాలు

4.1.0 : Introduction (ఉపోద్ఘాతం)

ప్రపంచం మొత్తం గుణాత్మకమైన జీవితాన్ని పెంపొందించే దిశగా పయనిస్తున్నది. ప్రపంచంలో వచ్చే అభివృద్ధికి సమాన వేగంతో విద్యార్థులలో ఎన్నో నైపుణ్యాలను పెంపొందించాలి.మానవుల శక్తి సామర్థ్యాలు ఆవిష్కారమవడానికి సానుకూలం చేస్తూ వాటిని పెంచి పోషించాలి.ఇందులో విద్యకు ప్రత్యేకమైన పాత్ర ఉన్నది.ఈ దిశలో "జీవననైపుణ్యాల విద్య" విద్యార్థులకెంతో తోడ్పడుతుంది.

"WHO [World Health Organisation] 2000 వ సంవత్సరంలో జీవన నైపుణ్యాల కొరకు విద్యనందించాలని ప్రత్యేకంగా చెప్పింది. విద్యకు జీవన నైపుణ్యాలను జోడించడం పట్ల ఉన్న శ్రద్ధనంతటిని "జ్ఞానానికి ,ఉద్వేగానికి, క్రియకు" సంధానం చేయడం.

"ప్రపంచ ఆరోగ్య సంస్థ "ఆరోగ్య దృక్పథంతో పాఠశాల విద్యార్థులకు జీవననైపుణ్యాల విద్యను అద్భుతంగా ప్రతిపాదించింది.

ప్రపంచ ఆరోగ్యం సంస్థ జీవన నైపుణ్యాల విద్యను నూతనంగా ప్రవేశపెట్టినపుడు దీనిని "మానసిక సామర్థ్యంగా "అభివర్ణించింది. మానసిక సామర్థ్యం అంటే " వ్యక్తి ఇతరులతో మెలిగేటపుడు వారి పట్ల,వారి సంస్కృతి పట్ల ఆరోగ్యంకరంగా ప్రవర్తించే మానసిక స్థితిలో ఉండటం".

"వ్యక్తులలో ఉండే సానుకూల దృక్పధం మరియు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనే సామర్ధ్యాలే – జీవననైపుణ్యాలు" "WHO [World Health Organisation]

నైపుణ్యాలను 3 విధములుగా పేర్కొంటారు. అవి :-

1. సాఫ్ట్ స్కిల్స్.
2. వృతి పరమైన నైపుణ్యాలు మరియు
3. జీవననైపుణ్యాలు.

ప్రస్తుత సమాజంలో ప్రతివ్యక్తి జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ఉన్న ఆవశ్యకతను గుర్తించి జీవన నైపుణ్యాలను పాఠ్యాంశాలలో చేర్చడం జరిగింది.

## జీవన నైపుణ్యాలు

### 4.1 :- జీవన నైపుణ్యాలు

నిత్యజీవతంలోని అవసరాలను సవాళ్ళను ఎదుర్కోనడానికి అవసరమైన సామర్ధ్యాలే " జీవన నైపుణ్యాలు"

జీవన నైపుణ్యాలు మానసికంగా,ఆరోగ్యంగా ఉండటానికి కావలసిన సామర్ధ్యాలను పెంపొందించుకోవడానికి

ఉపయోగపడతాయి. ఇవి జీవితంలో ఎదురయ్యే సంఘటనలను ఎదుర్కొనడానికి యువతలో తగినంత సామర్ధ్యాన్ని కలుగజేస్తాయి.

### 4.1.1 :- నైపుణ్యం - అర్ధం

" నైపుణ్యం" అనే పదాన్ని అనేక విధాలుగా నిర్వచించడమైంది. సాధారణంగా నైపుణ్యాన్ని యాంత్రిక నైపుణ్యం, సాంకేతిక నైపుణ్యంగా నేటి సమాజంలో వాడడం జరుగుతుంది.

ఉదా :- గృహోపకరణాలను లేదా మోటార్ బైక్‌ను బాగుచేయడం లేదా తయారు చేయడంలాంటివి.

నైపుణ్యం అనే భావనను విద్యలో చాలా కాలంగా ,చాలా విశాలమైన భావంతో వాడటం జరుగుతుంది.దాదాపు అన్ని ప్రణాళికలలో జ్ఞానం, అవగాహన ,వైఖరి సంబధిత లక్ష్యాలతో పాటు నైపుణ్యసంబంధిత లక్ష్యాలను కూడా పేర్కొనడం జరిగింది.

**విద్యారంగంలో నైపుణ్య రకాలు :-**

విద్యారంగంలో నైపుణ్యాలను అనేక రకాలుగా విభజించారు.

అవి :

1. యాంత్రిక నైపుణ్యాలు
2. భావ నైపుణ్యాలు
3. భాషా నైపుణ్యాలు
4. శాస్త్రీయ నైపుణ్యాలు
5. గణిత నైపుణ్యాలు
6. ప్రయోగ నైపుణ్యాలు
7. జీవన నైపుణ్యాలు
8. ప్రాధమిక నైపుణ్యాలు
9. వ్యక్తిగత నైపుణ్యాలు

నైపుణ్యాలనే వాటిని వ్యక్తులు విద్యద్వారా , జీవన విధానం ద్వారా పొందిన సామర్ధ్యాలుగా నిర్వచించవచ్చు

ఉదా :- నడవడం అనేది సహజంగా ఏర్పడే నైపుణ్యం.

"నిజ జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను , క్లిష్టసమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించుకొనే యోగ్యమైన, క్షేమకరమైన సామర్ధ్యాలను వ్యక్తులలో కలిగించడంమే జీవననైపుణ్యాలు (UNO)

**నైపుణ్యాభివృద్ధి :-**

నైపుణ్యాభివృద్ధి అనేది సామాజికీకరణలో భాగం. ఇది జీవిత కాలం జరిగే ప్రక్రియ. నైపుణ్యాభివృద్ధి వ్యక్తులు తాము తీసుకొనే నిర్ణయాలపై నమ్మకం కలిగేటట్లు చుస్తుంది. కొన్ని నైపుణ్యాలు, చాలా సాధారణంగా వాటంతటవే పరిసరాలద్వారా అభివృద్ధి చెందుతాయి. మరికొన్ని నైపుణ్యాలు అభ్యసన ద్వారా అభివృద్ధి చెందుతాయి.

విద్యార్ధులకు నైపుణ్యాభవృద్ధి కలుగజేయడంలో "పాఠశాల విద్య"ముఖ్య పాత్ర వహిస్తుంది. ఎందుకంటే పాఠశాలలో విద్యార్ధులకు, రకరకాల అనుభావాల ద్వారా అభ్యసన చేయడానికీ, సాధన చేయడానికీ ఆస్కారముంట్నుంది.

### 4.1.2 :- మౌలిక జీవన నైపుణ్యాలు

నిత్యజీవితంలో చాలా సందర్భాలలో ఎదురయ్యే ప్రమాదకర పరిస్థిలను ఎదుర్కోవడానికి ఉపయేగపడే మానసిక సామర్ధ్యాలతో కూడిన జీవన నైపుణ్యాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవన నైపుణ్యాలకు ఇచ్చిన నిర్వచనం ఆధారంగా క్రింది తెలిపినవాటిని మౌలిక జీవన నైపుణ్యాలుగా గుర్తించడమైనది.

అవి :-

1. స్వీయ అవగాహన , ఆత్మగౌరవం.
2. నిశితంగా ఆలోచించడం.
3. సరైన నిర్ణయం తీసుకొనే నైపుణ్యం
4. సమస్యా పరిష్కార నైపుణ్యం
5. వివిధ రకాల వ్యక్తులతో పరస్పరంగా వ్యవహరించే నైపుణ్యం
6. సంభాషణా నైపుణ్యం
7. సహానుభూతి నైపుణ్యం
8. ఉద్వేగాలను అధిగమించే నైపుణ్యం
9. సమవయస్కుల ఒత్తిళ్ళకు సరైన రీతిలో స్పందించడం.
10. సంప్రదింపు నైపుణ్యం

### 1. స్వీయ అవగాహన, ఆత్మగౌరవం :-

స్వీయ అవగాహన :- మనుషులంతా ఒకేవిధంగా ఉండరు. ప్రతి వ్యక్తి ఒక ప్రత్యేక వ్యక్తి. తనను తాను అర్ధం చేసుకోవాలి. ఉద్రేగాలకు లోనుకాకుండా అందుబాటులో ఉన్న వనరులను వినియాగించుకొని, ఆత్మ సంయమనంతో ప్రవర్తించాలి. జీవిత లక్ష్యన్ని ఏర్పరచుకోవాలి. ఇష్టాయిష్టాలను అంచనా వేసుకోవాలి. తనలోని మంచి, చెడు లక్షణాలను గుర్తించాలి. తనలో ఆచరణ లోపం ఎక్కడుందో తెలుసుకోవాలి. తనలోని సామర్ధ్యాలను బలహీనతా లక్షణాలను గుర్తించాలి, గుర్తించిన వాటిని పట్టిక రూపంలో రాసుకుని , సామర్ధ్యాలను పెంపొందించుకోవాలి. బలహీనతలను తగ్గించుకొనే ప్రయత్నం చేయాలి.

**ఆత్మ గౌరవం :-** ఒక వ్యక్తి మనిషిగా తనను తాను గౌరవించుకోవడం, ఈ సువిశాల సమాజంలో తన స్థానం ఏమిటోతెలుసుకొని ఉండటం చాలా అవసరం.

"ఒక వ్యక్తి సామర్థ్యం, ప్రాముఖ్యత కొలమానమే ఆ వ్యక్తి ఆత్మ గౌరవం."

ఒక వ్యక్తి తన స్థాయిని సరిగ్గా అంచనా వేసుకోగలిగితే అవి అతని ఆత్మ గౌరవ భావాన్ని పెంపొందించవచ్చు. ఆత్మ గౌరవానికి మూర్తిమత్వంలో ఒక ప్రధాన పాత్ర ఉంది.

బాల్యదశ నుంచి వారి భావాలను గౌరవించడం, ఆలోచనలకు విలువ ఇవ్వడం,సామర్థ్యాలను గుర్తించడం ద్వారా పిల్లలో ఆత్మగౌరవం బలపడుతుంది.

**ఆత్మ గౌరవం కలవారి లక్షణాలు :-**

√ చక్కటి అభ్యాసకులు

√ ఆరోగ్యంకరమైన పెరుగుదల, అభివృద్ధిని కనబరుస్తారు.

√ సంతృప్తికర సంబంధాలు ఏర్పరచుకుంటారు.

√ మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారు.

√ ఎక్కువ నమ్మకం,తపన కలిగి ఉంటారు.

**ఆత్మ గౌరవం తక్కువ గలవారి లక్షణాలు :-**

✶ తోటివారి ప్రభావానికి లోనవుతారు.

✶ ఇతురులతో తక్కువగా స్పందిస్తారు.

✶ ఒంటరితనాన్ని కోరుకుంటారు.

✶ వ్యక్తిగత జీవితాన్ని నియంత్రించుకోలేమని అనుకుంటారు.

✶ స్వయంగా తక్కువని, నిర్ణయం తీసుకోలేమని అనుకుంటారు.

**ఆత్మ గౌరవాన్ని ప్రభావితం చేసే కారకాలు :-**

జీవితంలో చిన్నతనం నుంచి ఆత్మభావన, ఆత్మగౌరవం అభివృద్ధి మొదలవుతుంది. అవి క్రింద తెలిపిన విషయాలను పరిశీలించే తీరుపై ఏర్పడతాయి.

మన ప్రవర్తన - పరిస్థితులను ఎదుర్కోనే తీరు,మన విజయాలు, తప్పిదాలు. ఇతరులు మనకిచ్చే ప్రాధాన్యం - మన పట్ల వారు ప్రవర్తించే తీరు (తల్లిదండ్రులు, ఉపాధ్యాలు, సమాజం)

క్రింది వాటి వల్ల ఆత్మగౌరవాన్ని, నమ్మకాన్ని పెంచుకోవచ్చు.

విజయగాథ (జీవితానికి విజయాన్ని మించింది ఏమీలేదు).

ఇతరులు మనకిచ్చే గౌరవం, ప్రాధాన్యత,అంగీకారం మొదలగునవి.

కొన్ని బోధనా పద్ధతులు (బృందం వారి చర్చలు, సదస్సులు మొ॥).

**2. నిశితంగా ఆలోచించడం :-**

**" సమాచారాన్ని , అనుభవాలను ఒక లక్ష్యంతో విశ్లేషించే సామర్థ్యమే నిశతంగా ఆలోచించడం".**

తమ ప్రవర్తనను, వైఖరులను ప్రభావితం చేసే అంశాలను గుర్తించడానికి, అంచనా వేయడానికి ఈ నైపుణ్యం సహాయపడుతుంది.

తమ లక్ష్యాలను, ప్రాధాన్యతలను, విలువలను కౌమారులు నిర్ణయించుకొనేది ఈ దశలోనే. ఈ నిర్ణయాలు జీవిత విధానంపైన ప్రభావం చూపుతాయి.

జీవితం పట్ల సరైన వైఖరులు ఏర్పరచుకొనుటకు, బాధ్యాతాయుతమైన ప్రవర్తనను పెంపొందించుకొనుటకు ఈ నైపుణ్యం సహాయపడుతుంది.

"ప్రజ్ఞ, కఠోర శ్రమతో పాటు నిశితాలోచన విజయానికి సోపానాలు అవుతాయి".

**3. సరైన నిర్ణయం తీసుకొనే నైపుణ్యం :-**

" ఒక ప్రత్యేక పరిస్థితిలో అందుబాటులో ఉన్న అవకాశాలనూ, పరిష్కారమార్గాలనూ అంచనా వేసి నిర్ణయం తీసుకొనే నైపుణ్యమే సరైన నిర్ణయం తీసుకొనే నైపుణ్యం"

ఎవరేమనుకొంటారోనని సంకోచింపకుండా అందరినీ గుడ్డిగా అనుకరించకుండా, విషయాలను అర్థం చేసుకొనే నైపుణ్యం పెంపొందించుకోవాలి.

స్వతంత్రంగా ఆలోచించి ఇతరలకు ఇబ్బంది కలగకుండా, ఒక సమన్వయ దృష్టితో స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలి.

**4. సమస్యా పరిష్కార నైపుణ్యం :-**

" జీవితంలో ఎదురయ్యే సమస్యలను నిర్మాణాత్మంగా విశ్లేషించి విశదీకరించే సామర్థ్యమే సమస్యా పరిష్కార నైపుణ్యం".

సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలంటే ముందుగా సమస్యను విడమరిచి, కారణాలేవో తెలుసుకొని ఆ తర్వాత ఆచరణాత్మక పరిష్కారం ఎంపిక చేసి అమలు చేస్తే సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యం పెరుగుతుంది.

సమస్యనుంచి తప్పించుకోవడం, పారిపోవడం, నిస్పృహచెందడం వికాసానికి అవరోధాలు కావచ్చు.

**సమస్యను పరిష్కరించే పద్ధతులు :-**

సమస్యను గుర్తించాలి.

సమస్యను నిర్వచించాలి.

సమస్యను విశ్లేషించాలి.

ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి.

ప్రత్యామ్నాయ ఫలితాలను అంచనా వేయాలి.

సరైన ప్రత్యామ్నాయాన్ని ఎంపిక చేయాలి.

ప్రతి సమస్యకూ పరిష్కారముంటుంది.

ప్రతి సమస్య కొంతకాలం వరకే పరిమితం.

సమస్య రాగనే తీవ్రంగా ఆలోంచించి సంఘర్షణకు గురికాకుండా ఎదుర్కోవాలి.

**5.వివిధ రకాల వ్యక్తులతో పరస్పరంగా వ్యవహరించే నైపుణ్యం :-**

అందరి అభిప్రాయాలను శ్రద్ధగా విని మృదువుగా మాట్లాడేతత్యం పెంపొందించుకోవాలి.ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకొని చక్కగా వ్యవహరించాలి.

"భాషా", సమాచారం, సంభాషణలు, మానవ సంబంధాలకు వారిధి,వీటి సక్రమ వినియోగమే వివిధ రకాల వ్యక్తుతో వ్యవహరించే నైపుణ్యం.

**6. సంభాషణా నైపుణ్యం :-**

తమ సంస్కృతికి, తమ పరిస్థితులకు తగిన విధంగా మాటల్లోనూ, చేతుల్లోనూ తన భావాలను వ్యక్తపరిచే సామర్థ్యమే

"సంభాషణా నైపుణ్యం"

ఇతరుల భావాలను,ఆలోచనలను,వైఖరులను శ్రద్ధగా వినడం, స్పందించడం, అవసరమైన చోట వివరణ ఇవ్వడం,తమ భావాలను ఆలోచనలను, వైఖరులనూ శ్రద్ధగా వినడం, స్పందించడం, అవసరమైన చోట వివరణ ఇవ్వడం, తమ భావాలను, ఆలోచనలను, సమర్ధవంతగా వ్యక్తపరచగలగడం ఈ నైపుణ్యం క్రిందికి వస్తాయి.ఏ సందర్భంలో ఎవరితో ఎలా మాట్లాడాలో క్రమంగా అలవాటు చేసుకోవాలి.ఈ నైపుణ్యాన్ని అలవరచుకోవడం వల్ల సమాజంలోని రకరకాలు వ్యక్తులతో చక్కగా వ్యవహరించువచచ్చు.

**7. సహానభూతి నైపుణ్యం [Empathy]:-**

ఇతరుల కష్టసుఖాలను వారి దృష్టితో ఆలోచించి అర్ధం చేసుకొని, తనవిగా భావించి స్పందించే మానవతను " సహనుభూతి" అంటారు.

ఇతరుల కష్టసుఖాలను వినాలి. అర్ధం చేసుకోవాలి. సేవా దృక్పథం అలవరచుకోవాలి.

ఇతరులను అభినందించే తత్వం అభివృద్ధి చేసుకోవాలి.

సహాయం అవసరమున్న వ్యక్తుల పట్ల అనుకూల ప్రవర్తనను పెంపొందించుకోడానికి, కష్టాల్లో ఉన్నవారినీ, అవసరాల్లో ఉన్నవారినీ చూసి నవ్వకుండా ఉండడానికీ సహాయపడే మనస్తత్వాన్ని అలవరచుకోవడానికీ " సహనుభూతి నైపుణ్యం" దోహదం చేస్తుంది.

**8.ఉద్వేగాలను అధిగమించే నైపుణ్యం(Copying with emotions)**

మనిషి ఉద్వేగాలకు అతీతుడు కాదు. మనలో కలిగే ఉద్వేగాలను, ఇతరులు కనబరిచే ఉద్వేగాలను గుర్తించగలిగి ఆ ఉద్వేగాల వల్ల మనిషి ప్రవర్తనలో జరిగే మార్పులను గుర్తించగలిగి ఆ ఉద్వేగాల వల్ల మనిషి ప్రవర్తనలో జరిగే మార్పులను గురించి తెలుసుకొని స్పందించడమే ఉద్వేగాలను తట్టుకోవడం.

భయం, కోపం,ఆందోళన, దుఃఖం మొదలయిన ఉద్వేగాలకు తీవ్రస్థాయిలో లోనైనపుడు సరైన రీతిలో స్పందించకపోతే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది. కాబట్టి ఉద్వేగాలను అధిగమించే నేర్పు, వాటిని సమర్ధవంతంగా అదుపులో ఉంచుకొనే నైపుణ్యం అలవరచుకోవాల్సిన అవసరం ఉంది.ఉద్వేగాలకు లోనైనపుడు ఆవేశానికి లోనుకాకుండా వాటికి కారణాలను పరిశీలించి అధిగమించే ప్రయత్నం చేయాలి.

అవాంఛనీయ ఉద్వేగాలను అధిగమించటానికి ఆటపాటలు మంచి మార్గం.కాబట్టి సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనాలి.

తల్లిదండ్రులతో సత్సంబంధాలు కల్గి ఉండాలి,అంతేకాక యెగసాధన, వ్యాయామం, ధ్యానం, ప్రార్ధన మొదలగు కార్యక్రమాలను క్రమంతప్పకుండా ఆచరించడం వల్ల ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవచ్చు.

**9.సమవయుస్కుల ఒత్తిళ్ళకు సరైన రీతిలో స్పందించడం :-**

కౌమార దశలోనివారు తోటివారికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. వారి ప్రాబల్యానికి తొందరగా ఆకర్షితులవుతారు. ఒకే రకమైన ఒత్తిడి ఉండడం వల్ల వీరిలో తోటివారి నుంచి రక్షణ పొందుగలమని తామంతా ఒక్కటే అను భావన ఉంటుంది.

బాలబాలికలు సమవయుస్కులతో ఎక్కువ సమయం గడుపుతారు.ఆత్మగౌరవాన్ని పెంపొందించుకుంటారు.

స్వయం విధ్వంసక తత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిచే చెడు ప్రవర్తనను గుర్తించగలగాలి.

మంచి పనులు చేస్తున్నప్పుడు ఎవరైనా ఆటంకపరిచినపుడు తాను స్థిరంగా ఉండి సమవయస్కుల ఒత్తిడికి లోనుకాకుండా ఉండే నైపుణ్యాన్ని అలవరచుకోవాలి.

**10.సంప్రదింపు నైపుణ్యం (Negotion skill):-**

క్లిష్టమైన సమస్యల వలయంలో చిక్కుకొనప్పుడు ఆవేశానికి లోనుకాకుండా, ఒతిళ్ళు, బలప్రయోగాలకు తల ఒగ్గకుండా,ప్రవర్తనను ప్రభావితం చేయడానికి శక్తియుక్తులను ఉపయోగించి పరిస్థితులను దారికి తెచ్చుకొనే నైపుణ్యం ఇది.దీనివల్ల సమస్యను పరిష్కరించవచ్చు క్లిష్టతను తగ్గించవచ్చు.

కోపం రాకుండా, బెదిరించకుండా, దురుసుగా ప్రవర్తించకుండా, బలప్రయోగం లేకుండా, సావధానంగా సంప్రదించడం చాలా మంచిది.

విద్య, శక్తి, ప్రోత్సాహం, అనుభవం,జ్ఞానం అనే వ్యక్తిగత కారకాల పైన, పెరిగిన వాతావరణం,సంస్కృతి, సాంప్రదాయాలు ,సామాజిక ఆర్ధికస్థితి మొదలయిన బాహ్యకారకాలపైన సంప్రదింపు నైపుణం ఆధారపడి

ఉంటుంది.

**4.2 మానవ జీవితంలో నైపుణ్యం ప్రాముఖ్యత.**

**4.2.1: ఉపోద్ఘాతం :-**

జీవితం నిరంతరం ప్రవహిస్తూ ముందుకు సాగిపోతున్న నది వంటిది. ఇది స్థిరంగా ఉండదు. అదే విధంగా జీవించే మానవునికి కూడా తన చుట్టు ప్రక్కల ఉన్న వస్తువులతో,మనుష్యులతో, నిత్యము ఒకే రకంగా మెలగడం సంభవించదు.

మానవునికి ఎన్నో శక్తి సామర్థ్యాలున్నాయి. ప్రకృతిలో ఉన్న వనరులను అమితంగా వాడితే తరిగిపోతాయోకాని మానవ వనరులను వినియగించిన కొద్దీ సుసంపన్నమౌతాయి. అయితే మనిషి తీసుకొనవలసిన జాగ్రత్త ఏమిటంటే వాటిని అవసరమైన చోట, అవసరమైన రీతిలో వినియోగించడం.

మానవుని మనోప్రక్రియలో మూడు అంశాలుంటాయి. అవి

(1) సంజ్ఞానాత్మక

(2) అనుభూతి

(3) క్రియా సంకల్పము

ఈ మానసిక ప్రక్రియలో సంజ్ఞానాత్మక ఆధిక్యతతో ఉంటే ఆ మానసిక స్థితిని " సంజ్ఞానాత్మక స్థితి" అంటాము.

అనుభూతి ఆధిక్యత లో ఉంటే " అనుభూతి పూర్వక స్థితి" అంటాము.

క్రియా సంకల్పము ఆధిక్యతతో ఉంటే " క్రియా సంకల్పనస్థితి" అంటాము.

సంజ్ఞానాత్మక కార్యక్రములలో సమర్ధవంతునిగా, అనుభూతులలో సంపన్నంగా, క్రియా సంకల్ప కార్యక్రమాలలో నైపుణ్యతతో ఉండటం సాధ్యపడుతుంది.

మానవుని సంజ్ఞాన జీవితము, సన్నివేశాలను ప్రత్యక్షంగా గ్రహించటంతో ఆరంభమౌతుంది. ప్రత్యక్షంగా గ్రహించినవి కలసి సంబంధములోఒక భావనగా రూపొంది జ్ఞాన అంశాలుగా మారతాయి.

ఒక వేళ మనిషి ఈ ఆలోచనతో సంతృప్తి పడనట్లయితే అతడు మరింత తరచిచూస్తూ మరికొన్ని ఆలోచనలతో ముందుకొస్తాడు. ఈ ఆలోచనలనే "సృజనాత్మక ఆలోచనలు" అంటారు.

జీవితంలో సవాళ్ళను ఎదుర్కొవాలంటే విశాలభావాలతో ఉండాలి.

అప్పుడు జ్ఞానసంబంధ ప్రయత్నాలను, వాటి ప్రతిఫలాలను నిరాపేక్షతో అంచనా వేయడంలో మంచి సమర్ధత అలవడుతుంది.

**2. అనుభూతి :-**

మనిషి అనుభూతికి సంబంధించిన అంశాలలో అతని అనుభూతులు, ఉద్వేగాలు,వైఖరులు, ఇష్టాలు,విలువలుంటాయి.

అనుభూతి స్తబ్ధంగా ఉంటుంది. అది సంజ్ఞానాత్మక స్థితి నుండి ఉద్భవిస్తుంది.

మానసిక చలనాత్మక రంగంగా అంటే ఒక క్రియగా అది ఉత్పన్నమవుతుంది.

వ్యక్తిగతమైన సంతోషాన్ని, బాధను అనుభవించటమే అనుభూతి.

బాహ్యసన్నివేశము ఏ అనుభూతిని కలిగిస్తుందో దానిని నిర్వహించటానికి మార్చటానికి జీవికి ఉండే ఒక సాధారణ వైఖరి ఈ అనుభూతి పొందిన అనుభూతి అర్ధం కేవలం సంతోషప్రదము లేదా బాధాకరము.

వ్యక్తి సంక్షేమాన్ని ప్రభావితం చేసే సన్నివేశాలకు సంబంధించిన ప్రతి స్పందనలే ఉద్వేగాలు.

సంజ్ఞాన అనుభూతి అంశాలను మానవుడు తనకు ఎదురైన సన్నివేశాన్ని బట్టి సమన్వయం చేసుకోవలసిన అవసరం ఉంది. మనిషి ఆ ఉద్వేగాల్లోనే కొట్టుకుపోతుంటే అతని సాంఘిక ప్రవర్తన జీవికి ఉండవలసినట్లుండదు.ప్రవర్తన తగినట్లు లేకుంటే దానిని మార్చుకోవాలని,వదులుకోవాలని అనుకుంటాడు. ఈ మానసిక ప్రక్రియే "మానసిక చలనాత్మక క్రియ".

చివరికి ఏమి కావాలి, ఎలా జరగాలి అన్న వాటిని భావించకుండా ఏక్రియా సంకల్పమూ జరుగుదు. మానవచలనాత్మక క్రియలో సంకల్పమూ జరుగదు. మానవచలనాత్మక క్రియలో యిమిడివున్న సంజ్ఞాన అంశమిది.

"సంజ్ఞానము" గాఢంగా ఉంటే అనుబూతి, క్రియా సంకల్పము మెరుగవుతాయి.

"అనుభూతి" గాఢంగా ఉంటే సంజ్ఞానము,క్రియా సంకల్పము మెరుగవుతాయి.

"క్రియా సంకల్పం"గాఢంగా ఉంటే సంజ్ఞానము, అనుభతి మెరుగవుతాయి.

బౌద్ధిక విశ్లేషణం అతిగా చేస్తే అనుభూతులు తక్కువగా ఉంటాయి. వ్యవహార దక్షత అల్పంగా ఉంటుంది.

భావకులకు సాధారణంగా గొప్ప ఆలోచనా పటిమ ఉండదు. ఆచరణాత్మకంగానూ ఉండరు. గొప్ప పనులు చేసే వారు అనుభూతులకు లొంగరు. ఆలోచనల్లో జాగ్రత్తపడరు. ఆలోచన, అనుభూతి,క్రియలు సమతుల్యంగా ఉన్నప్పుడే సమగ్ర, సమన్విత మూర్తిమత్వ వికాసం జరుగుతుంది.

**3.క్రియా సంకల్పము :-**

నాడీ మండల కండర సమన్వయంలో ఉండేవి మనోచలనాత్మక కార్యక్రమాలు, వాటి మధ్య ఎంత సమన్వయముంటే క్రియ అంత పటిమతో, వేగంగా అప్రయత్నంగా జరుగుతుంది.

ఏక్రియలయినా రకరకాలుగా భిన్నమైన క్లిష్టతలతో కూడి ఉంటాయి. ఏ క్రియనయినా పదేపదే చేస్తే ఆ వ్యక్తి అందులో నిష్ణాతుడవుతాడు.

ఆచరణతెచ్చే అవగాహనతో నిపుణతతో మళ్ళీ మళ్ళీ ఆ పనిని చేయడంతో అదొక నైపుణ్యమవుతుంది.

**4.2.2 :- మానవ జీవితంలో " నైపుణ్యం" ప్రాముఖ్యత :-**

విద్య యిప్పటి వరకూ సాంకేతిక, వృతి నైపుణ్యాల అవసరాల నిమిత్తమయింది.

మనిషి మేధాశక్తి వినియోగానికి తోడ్పడుతూ వచ్చింది. జీవన నైపుణ్యాల విద్య ఆ పరిధిని విస్తృతం చేస్తూ హృదయ స్పందనలకు, క్రియలకు కూడా ప్రాధాన్యతనిస్తూ మొత్తం మానవ వనరులన్నింటివినియోగానికి దారితీస్తున్నది. పిల్లలను వారి జీవితాలకు సన్నద్ధం చేస్తుంది.

9. వీరి ఉద్వేగాలు అమితసున్నితంగా ఉంటాయి. సౌందర్యము పట్ల సున్నితంగా స్పందిస్తారు." సౌందర్యానుభవాలతో" కదలిపోతారు.

10. కట్టుబాట్లకు లొంగి ఉండరు, అల్పమైన విషయాల పట్ల ఆసక్తి చూపరు. భిన్నంగా ఉండటానికి భయపడరు.

11. పలు విషయాల పట్ల అమిత కుతూహలాన్ని చూపుతారు. ప్రశ్నించే వైఖరి తిరస్కారదృష్టితో గాక గ్రహించాలనే దృష్టితో ఉంటుంది.

12. వీరిలో అసంతృప్తి నిర్మాణాత్మకంగా ఉంటుంది. దేనినైన మరింత బాగా తయారు చేమటానికి ఉవ్విళ్ళూరుతుంటారు. అందువలన సమస్యను సృష్టించుకొనే దృష్టి ఉన్నట్లు అనిపిస్తారు.

13. విమర్శలకు, తీర్పులకు లొంగక వాటిని మించిన ఆశావాదులుగా ఉంటారు.

14. పట్టినపట్టు విడవకుండా చేయగల శక్తి ఉంటుంది.

15. వారు ఊహల్లో స్థిరంగా ఉండకుండా రకరకాల ఊహాపోహలు చేస్తూ మానసికమైన ఆటలతో,ఆలోచింపలేని ఆలోచనలు,తగని ఆలోచనలు చేస్తుంటారు.

ఉన్నత విద్యా సమాచారాన్ని సేకరించుకోవడంపైనే ప్రాధాన్యతను ఉంచి, డిగ్రీలు పొందేందుకే ఉన్నట్లున్నదంటారు కొందరు. నిజజీవిత సన్నివేశాలను ఎదుర్కొవడానికి అవసరమైన నైపుణ్యాలను, సామర్థ్యాలను పెంపొందించడంలేదని అంటున్నారు.

ఈ సందర్భంలో జీవన నైపుణ్యాల విద్య ప్రధాన పాత్ర వహిస్తుంది.

జీవితంలో సంక్లిష్టమైన పరిస్థితుల్లో విద్యార్థులకు అవపరమైన సామర్థ్యాలను పెంపొందించటానికి,మానసిక ఆరోగ్యాన్ని కాపాడడానికి యీ జీవన నైపుణ్యాలును ఈ క్రింది విదంగా సహాయపడతాయి.

1. "సృజనశీలురు" వారి దృష్టి ఫలవంతమయ్యే వరకు ఆరాటంతో ఉంటారు. ప్రపంచాన్ని మరింత ఉన్నతంగా సౌందర్యవంతంగా చేయడానికి వారిలోని ఈ అసంతృప్తి, ఆరాటాలు స్వల్పకాలంలోనే కనుగొనేటట్లు చేస్తాయి.

2. వివేకవంతమైన మనుస్సు,హృదయం, ఆత్మలు ఉండటంతో వారి దృష్టికి నవీనత గోచరిస్తుంది.

3. వీరికి అంతఃస్ఫురణ ఉంటుంది,ఆ సంజ్ఞలను,సంకేతాలను,తాము చేస్తున్న పనిలో వినియోగించుకొంటారు.

4. ఎన్నో విషయాలపట్ల అమితకుతూహలాన్ని కనపరుస్తారు. ప్రతి దానిని గురించి కూడా ఆసక్తి కనబరుస్తారు.

5. ధారాళంగా ఎన్నో భావాలను, సమస్యలకు, ప్రశ్నలకు పరిష్కారాలను ఉత్పన్నం చేస్తారు. అవి ఎక్కువ భాగం ప్రత్యేకంగా ఉంటుయి. నిస్సంకోచంగా వారి అభిప్రాయాలను వెలిబుచ్చుతారు. పట్టుదలతో, ఒక భావంపై గాని, ఒక ప్రాజెక్టులో గానీ ఎంత మాత్రము అలుపెరగక కృషి చేస్తారు.

6. ఎంత కష్టతరమైన పనినైనా సాహసంతో చేపడతారు.

7. వీరు బుద్ధిజీవులు, ఊహాశక్తి కలవారు, భావాలను సునాయాసంగా మారుస్తారు. పొడిగిస్తారు,మెరుగులు దిద్దుతారు. ఉన్నతభావాన్ని పూర్తిగా మార్చేస్తారు.

8. మరెవరికీ చతురంగా కనాపించని సన్నివేశాలలో చతురతను ప్రదర్శిస్తారు.

### 4.3 పాఠశాలలో జీవననైపుణ్యాల విద్య.

నేటి పరిస్థితులలో పాఠశాల విద్యను పూర్తిగా సంస్కరించాల్సిన అవసరం ఏర్పడింది. ఇందుకోసం పాఠశాల విద్యలో "జీవననైపుణ్యాల విద్యను" ఒక ముఖ్యమయిన విషయంగా ప్రవేశపెట్టవలసిన అవసరం ఏర్పడింది. గతంలో నుండి కూడా జీవననైపుణ్యాల విద్యను పాఠశాలలలో అమలుజరుగుతున్నప్పటికీ ఇది నామ మాత్రంగానే మిగిలింది. పరీక్షలు, మార్కులు,ర్యాంకుల ప్రపంచంలో జీవన నైపుణ్యాల విద్యను ముఖ్యమైన విషయంగా గుర్తించడం లేదు. వీటికి కేటాయించిన పిరియడ్లను పరీక్షలకు సిద్ధం చేయడానికీ ఉపయోగిచుకుంటున్నారు.

పిల్లలు తమతోటివారితో తమ బాల్యాన్ని ఆటలు, పాటలు, చర్చలు, ముచ్చట్లతో ఆనందంగా గడిపే పిల్లలు ర్యాంకులు, పరీక్షల వలన తమతోటివారిని పోటీదారులుగా చూసే దుస్థితి నెలకొన్నది. వీటిని అధగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవన నైపుణాల విద్యను ఒక ముఖ్యమైన సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

దీని కోసం జీవన నైపుణ్యాలను "1వ తరగతి" నుండి " 10వ తరగతి" వరకు పిల్లలకు బోధించుటకు పాఠ్యప్రణాళికను రూపొందించారు.

ఈ పాఠ్య ప్రణాళికలో జీవన నైపుణ్యాల ఆవశ్యకత, జీవన నైపుణ్యాల సాధనావ్యూహాలు,తరగతి వారీగా పాఠ్యప్రణాకలు వంటి విషయాలు పొందుపరిచారు.

#### 4.3.1. పాఠశాల పిల్లల్లో జీవననైపుణ్యాలు పెంపొందించుటలో ఉపాధ్యాల పాత్ర :-

ఉపాధ్యాయులు జాతి నిర్మాణానికి మూలస్థంభాలాంటివారు. కనుక జీవన నైపుణ్యాల అభివృద్ధి గురించి ఉపాధ్యాయుల పాత్ర అత్యవశ్యకము కనుక జీవన నైపుణ్యాల పెంపుదలలో ఉ పాధ్యాయులకు ఒక సానుకూల దృక్పధం ఉండాలి. ఉపాధ్యాయులు తమ సాంప్రదాయ బోధనావిధానాల స్థానంలో పిల్లలు స్వేచ్ఛగా పాల్గోనేలా,ప్రశ్నించేలా,ఆలోచించేలా,జట్లలో నిర్ణయాలపై తీసుకునేలా,సమస్యను సరిష్కరించేలా,తీసుకున్న నిర్ణయాలపై సమర్ధించి మాట్లడేలా పిల్లల్ని తయారు చేయాలి.

పిల్లలు పరిస్థితులను, సమస్యలను విశ్లేషించి నిర్ణయాలు తీసుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. ఉపాద్యాయులు ఆదర్శంగా ఉండాలి. ఇందుకోసం ఉపాధ్యాయులు పిల్లలతో మంచి సంబంధాలు కలిగి ఉండడం, సమయపాలన, వ్యక్తిగత క్రమశిక్షణ పాటించడం, కలిసి పని చేయడం, ఒకరినొకరు గౌరవించుకోవడం, మంచి ప్రవర్తన వైఖరులు, సానుకూల దృక్పధాలు కలిగి ఆదర్శంగా జీవించడం మొదలగు వాటి ద్వారా పిల్లలకు మార్గదర్శకులు కావాలి. పిల్లలో జీవననైపుణ్యాలను

బలవంతంగా రుద్దడం, పాటించమని ఒత్తిడి చేయడం వంటివి చేయకుండా పిల్లలు వాటి గురించి ఆలోచించేలా చర్చించి నిర్ణయాలు తీసుకొనేలా, నేర్చుకున్న జీవననైపుణ్యాలను ఆచరించేలా చేయాలి.

### 4.3.2. పిల్లల్లో జీవననైపుణ్యాలు పెంపొందించడంలో పాఠశాల పాత్ర :-

"పాఠశాలలు" జీవననైపుణ్యాలు పెంపొందించడానికి కేంద్రంగా ఉండాలి. ఇందుకోసం జీవననైపుణ్యాలు పెంపొందిచడానికి అనువైన కార్యక్రమాలు పాఠశాలలో అమలు జరగాలి. పాఠశాలలో విద్యా కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు నిర్వహించబడాలి. పాఠశాలలో జరిగే కార్యక్రమాలలో సమాజ సభ్యులు భాగస్వాములు కావాలి. విద్యార్థుల ప్రగతిని పాఠశాలలో జరిగే సమావేశాలలో చర్చించాలి.

### 4.3.3:పాఠశాల విద్యార్థుల్లో జీవననైపుణ్యాలు పెంపొందించుటకు సాధనా వ్యూహాలు

జీవన నైపుణ్యాలు బోధిస్తేరావు. వాటిని సందర్భోచితంగా గ్రహించాలని అనుభవజ్ఞులు, విద్యావేత్తలు చెబుతుంటారు.

సాధ్యమైనన్ని ప్రత్యామ్నాయాలను కనుగొనడం. అందులో సమస్యకున్న ప్రాధాన్యతను బట్టి వ్యక్తిగత విలువలను బట్టి వాటిలో అన్నింటి కంటె బాగున్న దానిని ఎంచుకోవడం.

సమస్యను పరిష్కరించడంలో విభిన్నంగా ఆలోచించడం.

Eg : తోటి విద్యార్థులతో విహారయాత్రకు పంపడానికి యిష్టపడని బాలిక తల్లిదండ్రులను ఒప్పించడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తారు.

**పరస్పర సంబంధాలు పెంచే కార్యక్రమాలు.**

Eg : మంచి మానవ సంబంధాలు ఏ మార్గల్లో ఏర్పరుచుకోగలరో అడగటం.

**సానుకూల వైఖరిని వ్యక్తం చేయగలిగే మార్గాలను అడగటం.**

Eg : తన శక్తులను, బలహీనతలను అంగీకరించినందువలన కలిగే ప్రయోజనాలు గూర్చి చెప్పమనడం.

సహానుభూతి కార్యక్రమాలు:

**స్వీయ అవగాహన కార్యక్రమలను పిల్లలతో చేయించుటం.**

Eg : గుడ్డి వారిని కలుసుకున్నప్పుడు మనమే యే బాధ్యతలను చేపట్టాలని పిల్లలను అడగటం. దాని ద్వారా పిల్లల యొక్క అనుభూతులు గూర్చి ప్రశ్నించడం.

ఒత్తిడిలో ఉన్నప్పుడు సానుకూలంగా ఆలోచించమనడం.

**4.3.4 . జీవననైపుణ్యాల మూల్యాంకనం :-**

పిల్లలను వివిధ పాఠ్య విషయాలలో మూల్యాంకనం చేసినట్లే జీవననైపుణ్యాల సాధన గురించి కూడా మూల్యాంనం చేయాలి. జీవననైపుణ్యాల కింద నిర్దేశించిన సామర్థ్యాలలో ఒక్కొక్క సామర్థ్యానికి 10 మార్కులు చొప్పున మొత్తం 50 మార్కులు కేటాయించాలి.వీటికి రాత పరీక్ష ఉ ండడం, పరిశీలనలు, పోర్ట్‌ఫోలియోలు,అనెక్‌డోట్లు వంటి సాధనాల ద్వారా నిరంతరంగా సమగ్రంగామూల్యాంకనం చేయాలి.పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనావేసి సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాగంగా మార్కుల ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వల్సి ఉంటుంది.ప్రధానంగా పిల్లలు వీటిని అలవర్చుకోవడంలోగాని, అమలుపర్చడంలోగాని, ఆచరించడంలో గాని సంతృప్తికరంగా ఉందా ? సాధారణంగా ఉందా? లేక నామమాత్రంగా ఉందా? అనే రీతిలో గణాత్మకమైన వ్యాఖ్యల ద్వార పిల్లల ప్రగతిని గుర్తించాల్సి

ఉంటుంది.

**4.3.5 . విద్యార్థులలో జీవననైపుణ్యాలు పెంపొందించడాన్కి నిర్వహించే కృత్యాలు :-**

**పాత్రాభినయం:-**

పాత్రాభినయం అనే కృత్యం సహజంగా నిర్వహిచే చిన్న నాటిక. ఇది నిత్యజీవితంలో జరిగే అనేక సంఘటనలను ముందుంచుతుంది.దీనిలో పాల్గొనేవారు ఇతరులను అనుకరిస్తారు. జట్టుకు ఒక సంఘటనను ఇస్తే వారు అందులో ఉన్న పాత్రలను పోషిస్తారు.ఈ పాత్రపోషణలో విద్యార్థులంతా తాము నిత్యజీవితంలో ఎదుర్కోబోయే సంఘటనలను ముందుగానే అభినయంచి చూపిస్తారు. ఇది క్లిష్టమైన పరిస్థితులలో తమని తాము రక్షించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను అన్వయించుకోవడానికి కావాల్సిన అనుభవాలను అందిస్తుంది.దీనికి స్క్రిప్ట్ ఉండదు.

**కృత్య నిర్వహణ :-**

తరగతి వారీగా చిన్న సమూహాలుగా నిర్విహించాలి.

విద్యార్థులను ఎంపిక చేసుకొని ఆ కృత్యంలో చురుకుగా పాల్గొనేలా చేయాలి.

సన్నివేశాన్ని పరిచయం చేయడం.ఆ పాత్రాభినయం ఉద్దేశ్యం పాత్రాభినయ అంశాలను తెలియజేయడం, సన్నివేశంలో నటించే వారిని పరిచయం చేయడం వంటి పనులు వారికి అప్పగించాలి.

పాత్రాభినయాన్ని అందరికీ కనిపించే స్థలంలో చేయాలి.

సన్నివేశాన్ని, పాత్రను అభినయించిన తరువాత ప్రేక్షకులందర్ని వారివారి అభిప్రాయాలను చెప్పమని కోరాలి. ఉపాధ్యాయుడు గాని, నిపుణుడు గానీ ఈ అంశంలోని జీవన నైపుణ్యాలను అన్వయ దృష్టి కోణం నుంచి సమీక్షించాలి.

Eg : పొగత్రాగడం, మద్యం సేవించడం లాంటి వాటిని పాత్రాభినయ కృత్యాల క్రింద చేయవచ్చు.

**సామూహిక చర్చ :-**

ఈ విద్యా ప్రక్రియలో విద్యార్థులు అందరు పరస్పర చర్చలలో పాల్గోనడం ద్వారా అనుభవపూరక అభ్యసనం చేస్తారు. ఈ కృత్యం ఎక్కువ మంది విద్యార్థులు సంక్లిష్టమైన విషయాలపై కూడా చర్చించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఒకరు ప్రతిపాదించిన విషయాన్ని మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ చర్చలో సమస్యను సమగ్రంగాను,తీవ్రంగాను పరిశీలిస్తారు. సమూహంలోని వ్యక్తుల మధ్య చర్చ జరుగుతుంది. ప్రేక్షక పాత్ర వహిస్తున్న వారిలో కూడా తీవ్రమైన ఆలోచనా శక్తిని రేకెత్తిస్తుంది.

**ప్రత్యక్ష భాగస్వామ్యం :-**

పాఠశాల కార్యక్రమాలలో పిల్లల్ని ప్రత్యక్ష భాగస్వామ్యులుగా చేయాలి. దీనివలన పిల్లల్లో నిర్వహణా సామర్థ్యం,ఆలోచనా రీతి, సృజనాత్మకత శక్తులు పెంపొందుతాయి.

**4.3.6. పిల్లల్లో జీవననైపుణ్యాలను పెంపొందించడానికి కార్యక్రమాల నిర్వహణ :-**

జాతీయ ప్రణాళిక చట్టం 2005 శాంతి విద్యను, జీవననైపుణ్యాల విద్యను,విలువల విద్యను విషయబోధనలో అంతర్భాగంగా చేయాలని సూచించింది. పిల్లల్లో ప్రత్యక్ష భాగస్వామ్యం కలిగించడం ద్వారా జీవననైపుణ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులలో ఈ క్రింది భావనలు పెంపొందించడానికి కృత్యాలు నిర్విహించాలి.

కలిసి ఉండడం వలన ఆనందం కలుగుతుందని గ్రహింపజేయడం.

**కృత్యం :-** భాగస్వామ్య క్రీడల ద్వారా విజయాన్ని సాధించుట.

గ్రూప్ రీడింగు ద్వారా సందేహాల నివృత్తి.

ఒకరికి ఒకరు సహాయం చేసుకోవడం మొదలైనవి.

పంచుకోవడంలో ఆనందాన్ని గుర్తించడం.

**కృత్యం :-** సహపంక్తి భోజనాలు, సమూహ భోజనాలు,వస్తువులను పంచుకొనుట.

చిరునవ్వుతో పలుకరించడం,ఆతరుల గొప్పదనాన్ని అభినందించడం.

**కృత్యం :-**సానుకూల దృక్పధంతో ఉండడం వలన కలిగే ప్రయోజనాలు,క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం.

మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించడం.

**కృత్యం :-**గోష్ఠి, సంవాదం, చర్చలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించడం.

లక్ష్యాన్ని కలిగి ఉండడం.

**కృత్యం :-**విద్యార్ధులకు లక్ష్యాలపట్ల అవగాహన కలగడానికి గొప్పవ్యక్తుల బాల్య జీవితాలను పరిచయం చేయడం (కథల ద్యారా,చిత్రాల ద్వారా) మానవ సంబంధాలు- జీవించడం ఒక కళ

**కృత్యం :-**ఆనందంగా జీవించడానికి అనుసరించవలసిన మార్గాలు మరియు సానుకూల దృక్పధాన్ని ప్రేరేపించడానికి ఉత్తేజపూరితమైన కథలు, సంఘటనలు (నిజజీవిత) తెలియజెప్పడం.ఆలోచనా నైపుణ్యాలను పెంచుకోవడం.

**కృత్యం :-**విభిన్న పరిస్థితులలో ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవడానికి ఊహాజనిత సమస్యలను సృష్టించి విద్యార్థుల నుండి పరిష్కారాలను రాబట్టి వాటి చర్చకు తావు ఇవ్వాలి.

**స్వీయ అవగాహన :-**

**కృత్యం :-**విధ్యార్ధులలో స్వీయ అవగాహనను కల్గించడానికి వారిలోని బలాలను, బలహీనతలను గుర్తించేలా ప్రోత్సహించాలి. వారి బలహీనతలను అధిగమించడానికి చేయవలసిన కృషిని తెలియచెప్పాలి.

**భావోద్వేగ నైపుణ్యాలు :-**

**కృత్యం :-**ఒత్తిడిని అధిగమించడానికి అనుసరించవలసిన మార్గాలు,క్రీడలు,వ్యాయామం, ధ్యానం మొదలైన మార్గాల గురించి బోధించాలి

వైరుధ్యాత్మకాలైన పరిష్కారాలకు చక్కగా ఉపయోగపడే ఆసక్తిదాయకమైన కృత్యం -- "గోష్టిసంవాదన".

**4.3.7 :- పాఠశాలలో జీవననైపుణ్యాల ఉపయోగాలు :-**

నిత్య జీవన సరళకి కావాల్సిన మెళుకువలు, పద్ధతులు, ప్రక్రియలు నేర్చుకొంటారు.

జీవితంలో ఒడిదుడుకులను ధైర్యంగా సాహసంగా ఎదుర్కోగల సామర్థ్యాన్ని పెంపొందించుకొంటారు.

మన హక్కులను మనం పరిరక్షించుకొంటూ వ్యక్తిత్వాన్ని వదులుకోకుండా ఇతరులతో మెళుకువలను నేర్చుకోవడం.

స్పర్ధలన్నీ అనారోగ్యానికి కారణం.అయితే ఈ జీవన నైపుణ్యాల విద్యవల్ల వాటికి దూరంగా ఉండగలిగే సామర్థ్యం ఆరోగ్యన్ని రక్షించుకోగల్గుతారు.

జీవన నైపుణ్యాల విద్య వల్ల సమగ్ర పరివర్తన ఏర్పడడం తద్వారా అవసరానికి అనుగుణంగా పరిస్థితులను ఎరుర్కోవడం జరుగుతుంది.

దీనివలన వ్యక్తి తనపై తాను సరైన అవగాహన ఏర్పరచుకొంటాడు. ఇతరులు మనపట్ల ఏ విధమైన వైఖరులతో ఉన్నారో చక్కగా అర్థం చేసుకోగలడు.

వీటి ద్వారా వ్యక్తికి తనపట్ల తనకు నమ్మకం, ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం, తనవ్యక్తిత్వం పట్ల పూర్తి అవగాహన ఏర్పడుతుంది.

జీవన నైపుణ్యాలను పెంపొందించుకొనే కార్యక్రమాలలో స్వయంగా పాల్గొనడం వల్ల మంచి చైతన్యం ఏర్పడుతుంది.

ఎన్నో పద్ధతులను,మెళుకువలను వ్యక్తిగతంగా, సమూహంగా సరైన పద్ధతిలో నేర్చుకొంటారు.

జీవన నైపుణ్యాల విద్యవల్ల సరైన నైపుణ్యాలు కలిగి సమాజంలో సత్సంబంధాలను ఏర్పరచుకోగలరు.

ముఖ్యంగా ఈ నైపుణ్యాలను కిశోర వయస్సు వారిలో సరైన సమయంలో ఏర్పడి,వారు బాధ్యాతాయుత భావి నాగరికులుగా తయారవుతారు. జీవితాన్ని సమర్ధతతో ఎదుర్కోనే సామర్ధ్యాన్ని పెంపొందించుకొంటారు.

**గోష్ఠి సంవాదం :-**

**సమస్యాసాధన :-**

**4.4. ముగింపు/సారాంశం :-**

నిత్యజీవితంలో అవసరాలను సవాళ్లను ఎదుర్కొనడానికి అవసరమైన సామర్థ్యాలుగా జీవిన నైపుణ్యాలను నిర్వచించారు.

నైపుణ్యం అనే పదం అనేక విధాలుగా నిర్వచింపబడుతున్నది."వ్యక్తులలో ఉండే సానుకూల దృక్పథం మరియు క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాలను" జీవననైపుణ్యాలు అని WHO [World Health Organisation] పేర్కొంది.

జీవననైపుణ్యాలు వ్యక్తిగతంగానూ, సమాజపరంగానూ, ఎంతో ఉపయోగపడతాయి. జీవన నైపుణ్యాలను 3 విధాలుగా పేర్కొంటారు.

సాఫ్ట్‌స్కిల్స్.

వృతిపరమైన జీవన నైపుణ్యాలు మరియు

జీవననైపుణ్యాలు.

ప్రస్తుత సమాజంలో ప్రతీ వ్యక్తి జీవననైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ఉన్న ఆవశ్యకతను గుర్తించి జీవననైపుణ్యాలను పాఠ్యాంశాలలో చేర్చడం జరిగింది.

**4.5. మూల్యాంకనం :-**

1.విద్యార్థులలో జీవననైపుణ్యాలను పెంపొందించుటకు ఏఏ కృత్యాలను నీవు నిర్వహిస్తావు?

2.ప్రత్యాక్ష భాగస్వామ్యం అను భావనను పెంపొందించడానికి ఏఏ కార్యక్రమాలు నిర్వహించాలి?

3.విద్యారంగంలో 'నైపుణ్య రకాలు' గూర్చి క్లుప్తంగా రాయండి?

4.మానవ జీవితంలో 'నైపుణ్యాల' ప్రాముఖ్యత గురించి వివరించండి?

**4.6. సంప్రదింపు గ్రంధాలు :-**


Human Values : A.N. Tripathy.

Life skills modula : UNICEF [2006]

Value Education and Human Right Education :

Prof. S.P. Ruhela.

Prof. Raj Kumar Naik.

Value Education : Yogesh Kumar Singh

Ruchika Nath.

సహపాఠ్యాంశాలు పాఠ్యప్రణాళిక । రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

జీవన నైపుణ్యాల విద్య । డా॥ జి. అరుణామోహన్

డా॥ కె.జయశ్రీ.

# అధ్యాయం-5

# విలువల విద్య - పాఠశాల

**5.1. విద్యార్థులలో సరైన విలువలను పెంపొందించడంలో పాఠశాల పాత్ర**

**5.2. విలువల వ్యవస్థను విద్యార్థులలో పెంపొందింపజేయడానికి ఉపాధ్యాయుడు ఎలా ఆదర్శంగా ఉండాలి?**

**5.3. పాఠశాలలో విలువలను అలవరచే కార్యక్రమాల, కృత్యాల స్వభావం.**

**లక్ష్యాలు :**

1. విద్యార్థులలో సరైన విలువలను పెంపొందింపజేయడంలో పాఠశాల పాత్రను అవగాహన చేసుకుంటారు.

2. విద్యార్థులలో విలువలు పెంపొందించేయాలంటే ఉపాధ్యాయుడు ఆదర్శంగా ఉంటే తప్ప మరో మార్గం లేదనే విషయాన్ని అవగాహన చేసుకుంటారు.

3. మాటల కన్నా ఆచరణ ప్రధానమనే విషయాన్ని గ్రహిస్తారు.

4. పాఠశాలలో విలువలను అలవరచే కార్యక్రమాల గూర్చి, కృత్యాల స్వభావాన్ని గూర్చి చక్కగా అవగాహన చేసుకుంటారు.

**అధ్యాయం - 5 :**

పాఠశాల వాతావరణం, పాఠశాలలో నిర్వహించబడే కార్యక్రమాలు, కార్యక్రమాలను నిర్వహించే విధానము, పాఠ్య ప్రణాళికను, లక్ష్యాలను ఆచరణలోకి తెస్తుంది. పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు ఎంతవరకు గొప్పగా వున్నప్పటికి వాటిని సరిగ్గా అమలు చేయనట్లయితే ఫలితాలు రావు. పాఠ్య పుస్తకాలు మనం బోధించే విషయ పరిజ్ఞానంతో వాటిలో విలువలు ఇమిడి ఉంటాయి. మనం బోధించే పాఠ్యాంశముల యందలి విషయము, బోధించే విధానము, వాడే భాష, ప్రశ్నలు, తదితరములన్నీ విలువలను అందిస్తాయి. అన్ని సహపాఠ్య కార్యక్రమములు విలువలు పెంపొందించడానికి చాలా ఉపయోగపడతాయి. అవి తరగతి గదిలో ఎలా సమర్థవంతంగా నిర్వహింపబడతాయి అనే దానిపైనే ఫలితాలు ఆధారపడి ఉంటాయి. చెప్పాలంటే పాఠశాల జీవితంలోని

అన్ని అంశాలు విద్యార్థులను ప్రభావితం చేస్తాయి.

**పాఠశాల నాయకత్వం :**

పాఠశాల నాయకత్వంలో పాత్రధారి ప్రధానోపాధ్యాయుడే. ప్రదానోపాధ్యాయుడు తన సహచర ఉపాధ్యాయ బృందంతో పాఠశాల వనరులను సమర్ధవంతంగా ఉపయోగిస్తూ పాఠశాల కార్యక్రమాలను నిర్వహించే తీరే ఫలితాలను నిర్ణయిస్తుంది.

**ప్రధానోపాధ్యాయుని సరైన నాయకత్వం – ఆదర్శ జీవితం :**

ప్రధానోపాధ్యాయుడు పాఠశాల లక్ష్యాలు, విద్యా లక్ష్యాలు, ఆదర్శాలకు సజీవ ఉదాహరణగా ఉండాలి. మంచి నాయకుడుగా ఉండాలి. నాయకుడంటే పెద్ద పెద్ద డిగ్రీలు ఉండటం మాత్రమే కాదు. ఎక్కువ సంత్సరాల సేవాకాలం ఉండటం కూడా కాదు. సరైన నడవడి కలిగి ఉండటం, సరిగ్గా నడిపించడం. తాను బాధ్యత వహించడం. తోటివారికి అవకాశాలు కల్పించి ప్రోత్సహించడం. బాధ్యతలను అప్పగించడం, తగిన స్వేచ్ఛ నివ్వడం. మంచి నాయకత్వ లక్షణాలు గల ప్రధానోపాధ్యాయుడు తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తల్లిదండ్రులకు సమాజానికి ప్రేరణదాతగా ఉంటాడు. వారందరిలోను మంచి విలువలను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాడు.

ప్రధానోపాధ్యాయుడు పాఠశాలకు సంబంధించిన నిర్ణయములు తీసుకోవడంలో, కార్యక్రమాల నిర్వహణలో సరియైన వ్యక్తులకు, సరైన బాధ్యతలు అప్పగించడంలో, ప్రోత్సహించడంలో ప్రధాన సూత్రధారి.

**ఈ క్రింది సంఘటనను గమనించండి.**

పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయుల మధ్య అభిప్రాయ బేదాలు, ఘర్షణలు ఉన్నట్లుగా గమనించారు. కొంత ఆందోళన పడ్డాడు. ప్రధానోపాధ్యాయుడు సమావేశం ఏర్పాటు చేశాడు. పాఠశాల సాధారణ అంశాలు, పరిపాలన సంబంధాల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించినారు. ఆ తరువాత క్రింది విషయం గురించి తమ అభిప్రాయాలను తెలియజేయవలసినదిగా కోరారు.

'పరస్పర సత్సంబందాలు అంటే ఏమిటి' – ఈ విషయమై అందరు మాట్లాడగలరు అన్నారు. అందరు ఉపాధ్యాయులకు అవకాశం కల్పించారు. ఎవరు కూడ అసందర్భంగా మాట్లాడకుండా నియంత్రించారు. కొంతమంది ఉపాధ్యాయులు మాట్లాడడానికి ఇష్టపడలేదు. ప్రధానోపాధ్యాయులు బలవంతం చేయలేదు. పరస్పర సత్సంబంధాలు అనేవి మానవ మనుగడకు చాలా అవసరమని సత్సంబంధాలు లేకపోతే మానవ జీవితం చాలా యాంత్రికమై పోతుందని చాలామంది తమ అభిప్రాయాలను తెలిపారు.

ఆ తరువాత ప్రధానోపాధ్యాయులు ఇంకో విషయంపై చర్చించవలసిందిగా కోరారు. 'మన పాఠశాలలో మనం ఒకరితో ఒకరు ఎలా ఉంటే బాగుంటుంది?' – ఈ విషయంపై చాలామంది ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన మధ్య హృదయపూర్వక సహకార పూర్వకమైన, మంచి సంబంధాలు ఉంటే బాగుంటుందని, బోధన బోధనేతర సిబ్బంది మధ్య, యాజమాన్య ఉపాధ్యాయుల మధ్య, ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయుల మధ్య, ఉపాధ్యాయ విద్యార్థుల మధ్య సత్సంబంధాలు ఉంటే బాగుంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు తన ముగింపలో మనకు అన్ని స్థాయిలలో సత్సంబంధాలు అవసరమైనదన్నారు.

దీనితోపాటు మనం ఎప్పుడూ మనతో మనం మరియు ఇతరులతో సమన్వయంగా ఉండాలన్నారు. చక్కటి చర్చలో పాల్గొని మంచి అభిప్రాయములు వ్యక్తం చేసినందుకు అందరికి ధన్యవాదములు తెలిపారు.

**మంచి నాయకత్వ లక్షణానికి దోహదపడే కొన్ని ముఖ్యాంశాలు :**

1. తాను చేయదలచుకున్న పనికి సంబంధించిన స్పష్టత.
2. తనచే ఆశించిన విలువలకు తాను ప్రతిరూపంగా ఉండాలి. ముఖ్యమైన, కీలకమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పరస్పరం చర్చించుకొని ఒక నిర్ణయానికి రావాలి.
3. నమ్మకం, గౌరవం, ఆత్మీయతతో కూడిన వాతావరణాన్ని నిర్మాణం చేయాలి. తోటి సహచరులను, విద్యార్థులను గౌరవంతో చూడాలి.
4. వ్యక్తిగత, సామూహిక కృత్యాలకు అవసరమైన సంస్థాగత సహకారాన్ని అందించాలి.
5. పాఠశాల తన లక్ష్యాలను సాధించడానికి కావలసిన విశ్వాసాన్ని నమ్మకాన్ని అందించాలి.

**పాఠశాల విధానాలు, అనుసరించవలసిన విధులు :**

పాఠశాల వాతావరణం పాఠశాల ప్రణాళికకు ప్రతిరూపంగా ఉండాలి. పాఠశాల సిద్ధాంతం, నియమాలు, విధానాలు, పరస్పర సంబంధాలు, పని విధానాలు, ఆశించే అంశాలు అన్నీ విలువలకు, లక్ష్యాలకు ఆధారంగానే రూపొందుతాయి.

**పాఠశాల దైనందిన కార్యక్రమం :**

పాఠశాల విలువలు పాఠశాల దైనందిన కార్యక్రమాలలో ప్రతిబింబించాలి. పాఠశాల నియమాలలో, నియమావళిలో, తరగతి గదిలోని పాఠ్యకార్యక్రమాలలో, తరగతి గది బయటి విధానాలు, పద్ధతులు, సంబంధాలలో కూడ ఈ విలువలు ప్రతిబింబించాలి.

వీటిలో మొట్టమొదటి అంశం ఏమిటంటే పాఠశాల భవనము శుభ్రంగా, భద్రంగా ఉండాలి. అది చాలా తళుకు బెళుకులతో ఉండకపోవచ్చు కాని శుభ్రంగా, భద్రంగా ఉండాలి. పాఠశాల పరిసరాలు, శుభ్రంగా, భద్రతతో ఉంటే అవి సిబ్బందికి, విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తాయి. వారి లక్ష్యాలవైపుకు వెళ్ళే ఉత్సాహాన్ని కలిగిస్తాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

పాఠశాలలోని విధానాలన్నీ పరస్పర చర్చల ద్వారా రూపొందించుకుంటే ఆశించిన ఫలితాన్నిస్తాయి. అందరూ మనస్ఫూర్తిగా పాల్గొంటారు.

పాఠశాల క్రమశిక్షణ, విలువల విద్యలో భాగం. క్రమశిక్షణ అనేది కేవలం పైనుంచి బలవంతంగా రుద్దేది మాత్రమే కాదు. నియమనిబంధనలను విధించేది మాత్రమే కాదు. మొదట్లో విద్యార్థికి అలా అనిపించవచ్చు. మొదట్లో యాంత్రికంగా దానిని అనుసరించినప్పటికి, క్రమంగా ఆ క్రమశిక్షణలోని మూల సూత్రాలను, వాటిని అనుసరించడం వల్ల తనతో పాటు మిగిలిన అందరికీ ఎలాంటి మేలు కలుగుతుందో వివరించాలి. చర్చలద్వారా, వ్యక్తిగతంగా వివరించడం ద్వారా ఆలోచింపజేయడం ద్వారా వివిధ రకాల కృత్యాల ద్వారా విద్యార్థికి అవగాహన చేసుకునే అవకాశం కల్పించాలి.

క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను అవమానించడం, క్రూరత్వంతో కూడిన శిక్షలు విధించడం, అమానవీయ శిక్షలు విధించడం చేయరాదు. శారీరకంగా గాని, మానసికంగా గాని విద్యార్థిని హింసించరాదు. అతనిని కించపరచి, అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉండరాదు.

క్రమశిక్షణను విద్యార్థులు అలవరచుకోవడానికి తాము చేపట్టే చర్యలు సహాయకారిగా ఉండాలి. క్రమశిక్షణను అలవరచుకోవడానికి దోహదకారిగా ఉండాలి. అతనికేదైనా శిక్ష విధించినప్పటికి అది అతనికి క్రమశిక్షణను అలవరచుకోవడానికి ప్రేరణను ఇచ్చేదిగా ఉండాలి. శారీరక శిక్షలు ఏమాత్రం అనుసరణీయం కాదు. చిన్న తప్పుకు లేదా లోపానికి అతిపెద్ద శిక్షలు వేసి విద్యార్థులను హింసించడం సరైన పద్ధతి కాదు.

ఈమధ్య కాలంలో ఉపాధ్యాయులు కొట్టడం ద్వారా కంటికి దెబ్బలు తగలడం, చెవులు వినికిడి కోల్పోవడం, ముక్కు నుండి నెత్తురు కారడం, చేతులు విరగడం, గాయాలవడం మొ॥లగు అనేక సంఘటలు మనం వార్తాపత్రికలలో, ఇతర ప్రసార మాధ్యమాలలో చూస్తున్నాము. ఇలాంటి వాటికి ఏమాత్రం అవకాశం ఇవ్వని పద్ధతిలో పాఠశాల, ఉపాధ్యాయులు ప్రవర్తించాలి.

ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల కన్వెన్షన్ (2000, 2004) శారీరక శిక్షలను నిషేధిస్తూ తీర్మానించింది. పిల్లలపై హింసాత్మకమైన, **అవమానకరమైన శిక్షలను నిషేధించడమంటే పిల్లలను**

**క్రమశిక్షణా రాహిత్యంగా వుంచమనికాదు. వారిలో క్రమశిక్షణతో కూడిన మంచి ప్రవర్తనను పెంపొందించడానికి తోడ్పడడము.**

**తరగతి గది క్రమశిక్షణ – నిర్వహణ :**

తరగతిగది క్రమశిక్షణ అంటే ఏదో మాయలు, మంత్రాలు చేయడం కాదు. విద్యార్థులతో ఉద్దేశ్యపూర్వకమైన, ఆలోచనా పూర్వకంగా ప్రవర్తించడం. విద్యార్థులు తాము ఇతరులతో ఎలా మాట్లాడాలో, ప్రవర్తించాలో అనేది ప్రత్యక్షంగా తరగతి గదిలో ఉపాధ్యాయులు చేసి చూపించడం, ఆచరించడం. అది కృత్రికమమైనదిగా కూడ వుండకూడదు. ఉపాధ్యాయుడు విద్యార్థులు ఎలా ఉండాలని ఆశిస్తాడో వానికే తాను ఆచరించి చూపడం. ఏ విద్యార్థితో ఎలా ఉండాలో తాను తెలుసుకోవడం. ఏ విద్యార్థిని ఎలా సరిదిద్దాలో తెలుసుకొని అతనిని అలా సరిచేయడం. ఈ సరిదిద్దే క్రమంలో విద్యార్థిని హింసించడంగాని, అవమానపరచడం, అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం చేయరాదు.

పాఠశాలలో ఆచరింపబడే హింసాత్మకమైన విధానాలపై చర్చ జరగాలి. పాఠశాల విధానాలను, పద్ధతులను, సంస్కృతిని ఎలా మార్చాలి అనే పద్ధతిపై ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పరస్పరం చర్చించాలి. ఏఏ విషయాలు ఇబ్బందికరంగా ఉన్నాయో విద్యార్థుల నుండి కూడా తెలుసుకోవాలి. ఉపాధ్యాయుడు కూడా తమ అభిప్రాయాలు తెలియజేయాలి. వీటినుండి పాఠశాలలో అనుసరించదగిన ఆరోగ్యకరమైన క్రమశిక్షణా పద్ధతులను నిర్ధారించి ఆచరించే ప్రయత్నం చేయాలి.

**పాఠశాల అనుసరించదగు ఈక్రింది క్రమశిక్షణా పద్ధతులపై చర్చించవచ్చు.**

1. పాఠశాలలో విలువల విద్య లక్ష్యాలను పెంపొందించడానికి ఎలాంటి క్రమశిక్షణా విధానాలను అనుసరించాలి?
2. మనం అనుసరించే క్రమశిక్షణా పద్ధతులు, విధానాలు విలువలను పెంపొందించేవిగా ఉన్నాయా?
3. క్రమశిక్షణా విధానాలను పెంపొందించడానికి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఎలా భాగస్వాములను చేయాలి?
4. మన క్రమశిక్షణా పద్దతుల స్వీయ క్రమశిక్షణ, ఆత్మ నిర్భరత, ఆత్మ గౌరవము, ఇతరులను గౌరవించడం పెంపొందించేవిగా ఉన్నాయా?

5. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులను క్రమశిక్షణను ఆచరించే విధంగా సంసిద్ధులను చేశామా? వారిని చూచి విద్యార్థులు నేర్చుకోగలిగే విధంగా పరిస్థితి ఉందా?

**పాఠశాల ఆచరించదగు క్రమశిక్షణా పద్ధతులు :**

1. పాఠశాలలో విద్యార్థులు ఆచరించవలసిన నియమనిబంధనలు స్పష్టంగా లిఖిత పూర్వకంగా ఉన్నాయా?
2. క్రమశిక్షణా రాహిత్యం వల్ల జరిగే పరిణామాలు స్పష్టంగా తెలియజేయబడ్డాయా?
3. విద్యార్థులు, తల్లిదండ్రులు వీని అంగీకరించి సమర్థిస్తున్నారా?
4. క్రమశిక్షణా విధానాలకు అనుసరించేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో తరగతి గదిలో చర్చిస్తున్నారా?
5. తరగతి ప్రవర్తనా పద్ధతులు పాఠశాల విధానాలకు అనుకూలంగా ఉన్నాయా?
6. క్రమశిక్షణా విధానాలు, పద్ధతులు తరగతి గది బయట కూడా ఆచరించబడుతున్నాయా – పాఠశాల వరండాలలో, ఆటస్థలంలో పాఠశాల ఆవరణలో మొ॥
7. పాఠశాల విధానాలు, పద్ధతులను ప్రతి సంవత్సరం సమీక్షిస్తున్నారా?
8. ఈ విధానాలు పాఠశాలకే పరిమితం కాకుండా ఇండ్లు, బజారులలో, మిత్రులతో,సమాజంలో కూడా స్వచ్ఛందంగా ఆచరించబడుతున్నాయా?

ముఖ్యంగా పాఠశాలలో నిర్వహించే సహ పాఠ్యక్రమాలు విద్యార్థులలో విలువలను పెంపొందించడంలో చాలా ఉపయోగపడతాయి. పాఠశాలలోని వివిధ కార్యక్రమాలు నిర్వహించే తీరు, విలువలను పెంపొందిస్తుంది. కార్యక్రమాలను యాంత్రికంగా, ఏదో చేస్తున్నాంలే అన్నట్లు చేస్తే ఉపయోగం లేదు. కార్యక్రమాలు చేసినంత మాత్రాన విలువలు పెంపొందవు. లక్ష్యాలను సాధించలేవు. పరస్పర సహకారంతో, అందరూ కలిసి సుహృద్భావ వాతావరణంలో నిర్వహించినపుడు అవి ఎక్కువ ప్రభావాన్ని కలిగిస్తాయి. తరగతి గది వాతావరణాన్ని, పాఠశాల వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి.

**విలువలను పెంపొందించే పాఠశాల కార్యక్రమం :**

1. పాఠశాల సమావేశం (School Assembly)

2. జాతీయ పండుగలు

3. సాంస్కృతిక పండుగలు

4. వివిధ మత సమావేశాలు

4. ఇతరులకు సేవచేయుట.

5. మరికొన్ని కార్యక్రమాలు

1. కాగితం రీసైక్లింగ్

2. నీటిని పొదుపుచేయడం

3. చెత్తను తొలగించడం

4. చెత్త నిర్వహణ

5. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం

6. రక్తదాన కార్యక్రమాలు

6. గ్రామాలను దత్తత తీసుకోవడం

7. వీడ్కోలు కార్యక్రమం ఎలా జరపాలి

8. మార్పుకు సారధులుగా విద్యార్థులు – సంభాషణా నైపుణ్య ప్రదర్శన, ధ్యాన నైపుణ్యాలు, సాంస్కృతి వైవిద్యంపై చైతన్యం మొదలైనవి.

9. వార్తా లేఖ నడుపుట

10. గ్రంథాలయ నిర్వహణ

**ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల గురించిన నివేదిక నిర్వహించాలి :**

* విద్యార్థుల అంతరావలోకనం
* కథాకథనం, నాటకాలు, కృత్యం, డ్రామా, పాటలు
* ప్రఖ్యాత వ్యక్తులతో ఇంటర్వూలు నిర్వహించుట – దీనివల్ల వారి విజయానికి గల కారణాలు తెలుసుకుంటారు. విజయానికి దగ్గర దారులు లేవు అనే విషయాన్ని తెలుసుకుంటారు కష్టపడి సాధించాల్సిందే అనే విషయం కూడా తెలుసుకోవాలి.

✳ ఈ కార్యక్రమాలన్నీ విద్యార్థి కేంద్రితంగా జరగాలి. లేదా అనుభవం ద్వారా తెలుసుకోవాలి. విలువల గురించి తెలుసుకోవడం కాదు, వాటిని జీవితంలో ఆచరించాలి.

కార్యశాలలు – ఈ క్రింది అంశాలపై హింసను అరికట్టుట, తోటి పిల్లలను కొట్టడం, తోటి వారిని ప్రేమించడం, సంఘర్షణల నివారణ, కోపాన్ని నియంత్రించుకోవడం, ప్రసారమాధ్యమాల గురించి, మిత్రులతో సంబంధాలు. కొన్ని రోజులు ఒకటి లేదా రెండు పీరియడ్లు కేటాయించవచ్చు.

**చర్చల నిర్వహణ :**

సమకాలీన సమస్యలు, రోజువారీ వార్తలు, సాంఘిక సమస్యలపై చర్చ

✳ దీనివల్ల వారు ఆయా అంశాలపై అభిప్రాయాలను ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ళు ఎలా మెలగాలో తెలుసుకుంటారు.

✳ పాఠశాలలో సృజనాత్మక కార్యక్రమాల నిర్వహణ :

✳ పాఠశాల విధుల నిర్వహణలో, భవన నిర్మాణంలో, ప్రాజెక్టుల నిర్మాణంలో, అనేక పాఠ్య కార్యక్రమాల నిర్వహణలో.

✳ బడిమానివేసిన పిల్లలకు, వెనుకబడిన పిల్లలకు బోధన, వీధి బాలలకు కూడ.

✳ పర్వతారోహణ, బాలకార్మికుల నిర్మూలనకు, సామాజిక సమరసత నిర్మాణానికి, మాదకద్రవ్యాల నిర్మూలన.

✳ సామాజిక పర్యావరణ సంబంధ అంశాలు :

✳ పుట్టిన రోజు ఒక మొక్కను కానుకగా ఇవ్వడం.

✳ పాఠశాలలో, ఇంట్లో విత్తు పొదుపు.

✳ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం.

✳ ఇంటి నుండి గుడ్డ సంచిలో వండిన ఆహారాన్ని తెచ్చుకోవడం.

✳ వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలు :

✳ పరిసరాలలోని వివిధ రకాల మొక్కలను పరిశీలించుట

✳ మంచి వ్యక్తిత్వం గల వారికి బహుమతులు

* విశిష్ట వ్యక్తులను పరిచయం చేసుకొనుట
* అనాధ శరణాలయాల సందర్శన
* సమీపంలో అక్షరాస్యతా ఉద్యమంలో పాల్గొనుట – నిరక్షరాస్యులకు చదువు చెప్పుట.

ఇలా వైవిధ్య భరితమైన కార్యక్రమాలు, కృత్యాలు ప్రతి పాఠశాలలో నిర్వహింపబడుతుంటాయి. ప్రతి కార్యక్రమము ఒక మంచి అనుభూతిని, అనుభవాన్ని ఇచ్చేలా నిర్వహించాలి. ఆ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా పొందిన అనుభూతి అతని జీవితంలో ఒక మంచి ముద్ర వేస్తుంది. నిర్వహించబడిన కార్యక్రమం గురించి ఆత్మావలోకనం చేసుకోవడం ద్వారా తమ వైఖరులను వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి.

**పాఠశాల ఒక నమూనాగా – పాఠశాల అంటే కుటుంబం :**

పాఠశాలలోని ఉపాధ్యాయులకు–ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యాయులకు–ఉపాధ్యాయులకు, ఉపాధ్యా యులకు –విద్యార్థులకు, విద్యార్థులకు–విద్యార్థులకు మధ్యగల సంబంధాలు, ఆత్మీయత, సహకారం, ప్రేమ, అనుబంధాలు పాఠశాల వాతావరణాన్ని, ప్రగతిని, అభివృద్ధిని, తీర్చిదిద్దుతాయి. ఈ పరస్పర సత్సంబంధాలే అసలైన విలువలు. ఒకపాఠశాలలో ఎవరు ఏ పనినైనా చేయవచ్చు, కాని వారందూ ఒక కుటుంబంలా ఆత్మీయతతో మెలగాలి. ఆ పాఠశాల శుభ్రంచేసే ఉద్యోగి, గంటకొట్టే ఉద్యోగి, మరుగుదొడ్లు శుభ్రంచేసే ఉద్యోగి, లెక్కలు వ్రాసే గుమస్తా, పాఠాలు బోధించే ఉపాధ్యాయుడు, మొత్తం పాఠశాలకు మార్గదర్శనం చేస్తే ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు అందరూ పాఠశాల అనే ఆ కుటుంబంలో గౌరవ ప్రదమైన సభ్యులే. వాళ్ళు నిర్వహించే ప్రతి పని ముఖ్యమైనదే. ఒక వ్యక్తి ఏపని / బాధ్యత చేస్తున్నాడని కాకుండా ఆ పనిని ఎలా నిర్వహిస్తున్నాడు అనేదే అతని వ్యక్తిత్వాన్ని, గొప్పతనాన్ని సూచిస్తుంది.

పాఠశాలలో విద్యార్థులకు ప్రేమ, ఆత్మీయతతో పాఠాలు బోధించడం ఎంతముఖ్యమో, మరుగుదొడ్లు శ్రద్ధతో శుభ్రం చేయడం కూడా అంతే ముఖ్యం. కాబట్టి అందరూ గౌరవపాత్రులే. అందరిమధ్య ఆత్మీయత అవసరం. నిజం చెప్పాలంటే ఒక ప్రధానోపాధ్యాయుడు తన కంటె పైస్థాయి అధికారులను ఎలా గౌరవిస్తారో, తన క్రింది స్థాయి ఉద్యోగులను కూడా అలాగే గౌరవించడం అతని అసలైన, నిజమైన వ్యక్తిత్వాన్ని సూచిస్తుంది. "నిన్ను ఇతరులు ఎలా గౌరవించాలని కోరుకుంటున్నావో నీవు ఇతరులను కూడా అలాగే గౌరవించు" అనేది పెద్దలమాట.

మహాభారతంలో ని ఈ పద్యాన్ని గమనించండి

ఒరువేయవి యొనరించిన

నరవ అప్రియము తనమనంబనకగు తా

నొరులకు నవి సేయకునికి

పరాయణము పరమధర్మ పథములకెల్లన్

(నీవు ఏది చేసినట్లయితే ఇతరులకు బాధ కలుగుతుందో, అది నీవు ఇతరులు చేయకుండా ఉండుటయే అన్ని ధర్మములలోనికి ఉత్తమమైన ధర్మము)

ప్రఖ్యాత ఇంజనీరు భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు చెప్పిన మాటను ఎప్పుడూ గుర్తుంచు కోవాలి. "నీవు ఒక రైల్వే గేటు వద్ద కాపలాదారువే కావచ్చు. ఆ పనిని ప్రపంచంలో ఎవరూ చేయలేనంత గొప్పగా చేయగలిగితే అదే నీ అసలైన గొప్పతనం".

"ఒక వ్యక్తి గొప్పతనాన్ని అంచనా వేయవలసినది అతడు ఏ పని చేస్తున్నాడని కాదు, ఆ పనిని ఎంత గొప్పగా చేస్తున్నాడని".

"తరగతి గదిలో వ్యర్థ ప్రసంగాలు చేస్తూ సమయాన్ని వృధా చేసే ఉపాధ్యాయుని కంటె శ్రద్ధతో మంచి చెప్పుల జత తయారుచేసే చర్మకారుడు గొప్పవాడు" – వివేకానందుడు.

**అభ్యసనం – తరగతి గది వాతావరణం :**

అభ్యసనం వ్యక్తుల మధ్య ఉండే సత్సంబంధాలపై ఆధారపడి ఉంటుందని పరిశోధనలు తెలుపుతున్నాయి. తరగతిలో అభ్యసన ప్రక్రియ ప్రశాంత వాతావరనంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఆత్మీయతతో కూడిన పరిస్థితులలో నిర్వహింపబడినప్పుడు అభ్యసనం బాగా జరుగుతుంది. అభ్యసనం జరిగేటప్పుడు ఉపాధ్యాయుడు విద్యార్థులు ఒకే మానసిక స్థాయిలో ఉన్నప్పుడు జ్ఞాన ప్రసారం బాగా జరుగుతుంది. అప్పుడే పిల్లలు బాగా నేర్చుకుంటారు. విద్యార్థులు భయము, మానసిక ఆందోళనలతో ఉన్నపుడు అభ్యసన ప్రక్రియ కుంటుపడుతుంది. కాబట్టి ప్రేమ, ఆత్మీయత, విద్యార్థులతో సత్సంబంధాలు మాత్రమే విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యములను పెంచుతాయి. ఉపాధ్యాయునిలోని మంచి గుణగణాలను వారు అలవరచుకుంటారు. విలువలు పెంపొందుతాయి.

విద్యార్థులు అందరూ ఉపాధ్యాయులను అనుకరించరు. ఎవరినైతే వారు ఇష్టపడతారో వారినే అనుకరిస్తారు. కాబట్టి ఉపాధ్యాయులు అనుకరణీయమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి. విద్యార్థుల ప్రవర్తన ఎలా ఉండాలని ఉపాధ్యాయులు ఆశిస్తారో అలాంటి ప్రవర్తనను వారు అలవరచుకోవాలి. ఆచరించాలి.

ఉదాహరణకు విద్యార్థులు 'ఇతరులను గౌరవించాలి' అనే విలువను నేర్చుకోవాలని అనుకుంటే ఉపాధ్యాయుడు మొదటగా తాను ఆచరించాలి. తన తరగతిలోని, పాఠశాలలోని విద్యార్థులతో వాత్సల్యపూర్వకంగా తనతోటి సహచరులతో ప్రధానోపాధ్యాయునితో గౌరవపూర్వకంగా ప్రవర్తించాలి. దీనితో సహజంగానే విద్యార్థి ఈ గుణాన్ని అలవరచుకుంటాడు. అదేవిధంగా విద్యార్థులు 'ఇష్టపడే తత్వాన్ని' అలవరచుకోవాలంటే ఉపాధ్యాయుడు తాను నిరంతరం అధ్యయనం చేయడం, విద్యార్థులకు బోధించడానికి బాగా ప్రయత్నించడం, పాఠశాలలో, తరగతి గదిలో నిరంతరం తన పనిలో నిమగ్నమై, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం చేస్తేంటే సహజంగానే విద్యార్థులు ఆ విలువను అర్థం చేసుకుని ఆచరిస్తారు. విద్యార్థులకు బాగా బోధించడానికి ఉపాధ్యాయుడు తపించాలి.

తాను చెప్పేదానికి, చేసేదానికి పొంతన లేనప్పుడు తన హితబోధలు విద్యార్థులపై పెద్దగా ప్రభావం చూపవు. మన మాటలద్వారా, బోధల ద్వారా కంటె ఆచరణద్వారానే మనం విద్యార్థులను ఎక్కువగా ప్రభావితం చేయగలం.

కార్ల్‌జంగ్ అనే మనోజ్ఞాన శాస్త్రవేత్త ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఉండవలసిన సంబంధాల గురించి ఇలా అన్నారు "మనం గతాన్ని స్మరించుకొంటే మన హృదయాలను స్పందింపజేసిన ఉపాధ్యాయులను ఎప్పటికీ అభిమానిస్తూ ఉంటాము. పాఠ్యప్రణాళిక, బోధనాంశాలు ముఖ్యమే అయినప్పటికీ ఎదుగుతూ ఉన్న మొక్కలాంటి పిల్లవాని హృదయానికి ఉపాధ్యాయుని ఆత్మీయత మరింత అవసరం."

– పై విషయంపై మీ స్పందన ఏమిటి?

– పిల్లల హృదయాన్ని చూరగొనాలంటే ఉపాధ్యాయులు ఏమిచేయాలి.

– మీ హృదయాన్ని స్పందింపజేసిన ఉపాధ్యాయులెవరు? వారిని ఎందుకు అభిమానిస్తారు?

– బోధనాంశాలు ముఖ్యమా ? బోధనా విధానం ముఖ్యమా? ఎందుకు?

విద్యార్థులు విలువలు పెంపొందించుకోవడమనేది ప్రధానంగా ఉపాధ్యాయుని యొక్క దూరదృష్టి, ప్రేరణ, నైపుణ్యాలు, వైఖరులు, విలువలు, ఆచరణపై విద్యార్థులు సరియైన విలువలను పెంపొందించుకుంటారు. అందుకే ఉపాధ్యాయుని తోటమాలితో పోల్చారు. విద్యార్థులలో తాను నాటిన జ్ఞానము, విలువలు అనే విత్తనాలను ఉపాధ్యాయుడు ప్రేమ, ఆత్మీయతల ద్వారా పెంచి పోషిస్తాడు. అందుకే 'ఆచార్యదేవోభవ' అనేది మన సూక్తి. అంటే గురువు దైవంతో సమానం.

ఉపాధ్యాయుని ప్రతి కదలిక, ప్రతిమాట విద్యార్థులను ప్రభావితం చేస్తుంది. అంటే మనం మనలను ఎంతగా సరిదిద్దుకుని వారియందు ఒక అనుకరణీయ, ప్రేరణాదాతగా ఉండాలో

ఉపాధ్యాయులుగా మనకు మనం ఆలోచించుకోవాలి.

గిన్నోట (1972) తన 'ఉపాధ్యాయుడు-పిల్లవాడు' అనే తన ప్రసిద్ధ గ్రంథంలో ఉపాధ్యాయునికి ఉన్న శక్తిని ఇట్లా చెబుతాడు. "తరగతి గదిలో అంతిమ నిర్ణయం నాదే అనే విషయం తలచుకున్నపుడు నాకు ఎంతో భయం కలుగుతుంది. నా వ్యక్తిగత ప్రవర్తనే తరగతి వాతావరణం. రోజువారి భావావేశము, శీతోష్ణస్థితి. ఒక ఉపాధ్యాయునిగా పిల్లవాని జీవితాన్ని దయనీయంగా లేక సంతోషంగా చేయగలిగే అద్భుతమైన శక్తి ఉంది. నేను వాళ్ళను బాధలకు గురిచేయగలను, ప్రేరణ కలిగించగలను. వాళ్ళను అవమానించవచ్చు, సంతోషపరచవచ్చు, వాళ్ళను కంగారుపరచవచ్చు, గాయాలను మాన్పవచ్చు, ఏదైనా ఒక సమస్యను ఇంకా పెద్దది చేయడం లేదా దాని తీవ్రత తగ్గించడం గాని, అతనిని మానవతా మూర్తిగా గాని రాక్షసుడుగా గాని చేయడం అనేది మన ప్రవర్తించే తీరుపై ఆధారపడి ఉంటుంది.

1. ఉపాధ్యాయుని భావావేవానికి తరగతిగది వాతావరణానికి సంబంధమేమిటి? ఉదాహరణల ద్వారా వివరించండి.

2. పిల్లవాని జీవితాన్ని రూపొందిచడంలో ఉపాధ్యాయునికి అద్భుతమైన శక్తి ఉంది? దీనిని మీరు నమ్ముతున్నారా? వివరించండి?

3. పరీక్షల కోసం బోధన, జీవితం కోసం బోధన- ఈ రెండింటికి గల తేడా ఏమిటి? ఉదాహరణల ద్వారా వివరించండి.

4. నీవు ఎలాంటి ఉపాధ్యాయునిగా ఉండాలనుకుంటున్నావు? ఎందుకు?

ఒక విద్యార్థి తన పాఠశాల రోజుల నాటి వృత్తాంతంలో ఇలా రాసుకున్నాడు.

"నా గణిత ఉపాధ్యాయిని నాకు లెక్కలు చెప్పడం మానేశారు. ఒక్క పరీక్షలో కూడ నాకు పాస్ మార్కులు రాలేదు. నేను స్కూల్ మాగజైన్ కోసం పనిచేయగలనని ఆమెకు ఎలాగో తెలిసింది. నన్ను ఒక కథ రాయమన్నారు. ఆ కథ రాయడానికి నేను చాలా కష్ట పడాల్సి వచ్చింది. నేను చాలా సిగ్గుపడ్డాను. జంకాను. అప్పుడు నేను బాగా చదవగలను, నేర్చుకోగలనను అనే నమ్మకాన్ని నా ఉపాధ్యాయిని నాకు కలిగించింది. ఆమె నా సమస్యలను, పరిమితులను అంగీకరించింది. నాకు తెలియని వాటిని తెలియవని నేను ఆమెమెందు సిగ్గుపడకుండా ఒప్పుకున్నాను. నేను నా ఉపాధ్యాయినిని నమ్మడం ప్రారంభించినాను. నాకు భవిష్యత్తే లేదు అనుకుంటున్నప్పుడు, భవిష్యత్తు నాదే అనే నమ్మకాన్ని కలిగించింది".

-నీకు ఇలాంటి సంఘటనలు ఎప్పుడైనా ఎదురైనాయా?

– విద్యార్థులను పరిశీలించి వారికి ఎప్పుడైనా ఇలాంటి సలహాలు ఇవ్వగలిగినావా?

పాఠశాలలో విభిన్న స్వభావాలు గల ఉపాధ్యాయులుంటారు. విభిన్న సామాజిక ఆర్థిక నేపథ్యం నుండి వచ్చే పిల్లలూ ఉంటారు. వివిధ పాఠశాలలో వివిధ రకాల పరిస్థితులు వాతావరణాలు ఉంటాయి. కొందరు ఉపాధ్యాయులు చాలా ఓపికగా, సహనంతో ఉంటారు. కొందరు చాలా కోప స్వభావం కలిగి, చిన్న పొరపాట్లను సహించలేనట్లుగా ఉంటారు. కొంతమంది విద్యార్థుల ఇంటి పరిస్థితులు, వాళ్ళ అభిరుచులు ఆలోచనలు తెలిసుకొంటూ వారితో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకొంటుంటారు. కొందరు వారిని తమ సొంత పిల్లలుగానే భావించి వారి ప్రగతికి తోడ్పడుతుంటారు.

విద్యార్థులలో కూడ రకరకాలు ఉంటారు. కొంతమంది పెద్దగా కేకలేస్తూ అల్లరి చేస్తుంటారు., తోస్తుంటారు, బూతులు తిడుతుంటారు, ఇతరులను ఎగతాళి చేస్తుంటారు, తోటి పిల్లలను కొడుతుంటారు, పాఠశాల నియమాలను లెక్కచేయరు, చాడీలు చెబుతుంటారు.

ఇలాంటి పరిస్థితులలో పాఠశాల సరియైన క్రమశిక్షణ విలువలను పెంపొందించడం ఒక సమస్యే.

తరగతి గదిలో క్రమశిక్షణను పెంపొందించే కొన్ని ప్రశ్నలు :

1. పాఠశాల, తరగతి గది నియమ నిబంధనల గురించిన స్పష్టత ఇవ్వడం. వారి నుండి ఎలాంటి ప్రవర్తన ఆశించబడుతుందో తెలియజేయుట.

2. పాఠశాలలో పోస్టర్లతో వ్రాయవచ్చు. "మేము ఒకరు చేప్పేది ఇంకొకరం వింటాం. మాట్లాడే ముందు అనుమతి తీసుకుంటాము"

3. ఎలాంటి నియమాలు ఉంటే బాగుంటుందో విద్యార్థులతో చర్చించి తయారు చేసుకొనుట.

4. అశాబ్ధిక సంకేతాలను ఉపయోగించకూడదు.

5. తన స్థానం నుండి విద్యార్థుల వద్దకు వెళ్ళడం.

6. తన స్వర స్థాయిని మార్చడం.

7. విద్యార్థుల స్థానాలను మార్చడం, విద్యార్థుల సమూహాలను మార్చడం, వారి నియోజనాలు మార్చడం.

8. అప్పుడపుడు హెచ్చరికలు చేసినప్పటికి, తరచుగా చేయరాదు. అలాచేస్తే దాని ప్రయోజనం

ఉండదు.

9. విద్యార్థులను సున్నితంగా మందలించడం, అదనంగా పని ఇవ్వడం, గదిమూలకు పంపించడం కూడా చేయవచ్చు.

10. వారిపై పగ పెంచుకోవడం, శిక్షలు వేయడం చేయరాదు.

11. విద్యార్థిలోని బలాలను, మంచి అంశాలను గమనించి తగిన సందర్భాలలో వారిని ప్రశంసించాలి.

12. విద్యార్థి యొక్క ఇంటివద్ద ఉండే పరిస్థితులను అర్థం చేసుకొని అతనిని ఆదరించి ప్రోత్సహించడం.

**ఒక చిన్న సంఘటనను గమనిద్దాం :**

ఒక 10 సం॥ బాలిక. చాలా ఆందోళనతో ఉండే తల్లి. కోపిష్టి తండ్రి. ఆ పాప ఇంట్లో ఒంటరిగా వుంటుంది. పాఠశాలలో చాలా మొరటుగా, అన్నింటిని పాడు చేస్తూ ఉంటుంది. ఉ పాధ్యాయునికి ఆమెను ఏమాత్రం ప్రేమతో అర్థం చేసుకునే స్వభావం లేదు. తోటి విద్యార్థులు తనకు సహకరిస్తారేమోనని ఆశగా చూస్తుంది. కాని తోటివారు ఆమెను మొరటు పిల్లని, అందరినీ ఇబ్బంది పెడుతుంది అని భావిస్తారు. దీంతో ఆ పాప ఇంకా రెచ్చిపోయి ప్రవర్తిస్తుంది. ఈ పరిస్థితి ఇలా కొనసాగుతూనే ఉంటుంది.

– ఈ పరిస్థితిలో ఆ పాపను మనం ఎలా సరిదిద్దాలి?

– నీవు ఉపాధ్యాయునిగా ఉంటే ఏమి చేస్తావు?

– తోటి విద్యార్థులు ఆమెతో ఎలా ఉంటే బాగుంటుంది? ఆమెతో ఎలా వ్యవహరించాలి?

ఇలాంటి సందర్భాలలో వాళ్ళ సమస్యలను అర్థం చేసుకొని తగువిధంగా వారికి మార్గదర్శనం చేసి వాళ్ళను ముందుకు నడిపించాలి. కొన్ని వ్యూహాలు :

**భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ :**

తరగతిగది పూర్తిగా ఉపాధ్యాయుని ఆధిపత్య ధోరణిలో ఉండరాదు. ఒక స్వేచ్ఛాయుత వాతావరణం వుండాలి. పిల్లలు మాట్లాడడానికి, మనసులో భావాన్ని వ్యక్తంచేయడానికి అవకాశం ఉండాలి. వారిలో నమ్మకాన్ని, గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేదిగా ఉండాలి. పిల్లలు తమ అనుభవాల నుండి మాట్లాడేలా చూడాలి.

**నిర్మాణాత్మక సలహాలు :**

ఉపాధ్యాయుడు విద్యార్థికి ఎప్పుడూ ప్రోత్సాహకర సలహాలివ్వాలి. "నువ్వు ఎప్పుడూ ఇంతే", "నీకేమీ చేతకాదు", "నీకు తలకాయ లేదు" ఇలా మాట్లాడరాదు. "ఇంకో పద్ధతిలో ప్రయత్నించి చూడు", "ఇంకో పద్ధతిలో చెబుతాను" మొదలగు విధానం మంచిది.

**మంచిని ప్రశంసించుట :**

విద్యార్థులు ఏ మంచిపని చేసినా ఉపాధ్యాయుడు గమనించి వారిని ప్రశంసించాలి. ఆ ప్రశంస మాటల రూపంలో కావచ్చు, బహుమతుల రూపంలో కావచ్చు, సంకేతాల రూపాలలో కావచ్చు (తల ఊపడం, చిరునవ్వు) కొందరు విద్యార్థులు పాఠ్యాంశాలలో చురుకుగా ఉండకపోవచ్చు. వాళ్ళకు వేరే ఇతర నైపుణ్యాలు ఉండవచ్చు. అది గమనించి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించాలి.

**పొరపాట్లు సహజమే :**

ఏ పనినైనా నేర్చుకునేటప్పుడు పొరపాట్లు చేస్తాము. ఒకవ్యక్తి ఏ పొరపాటు చేయలేదు అంటే ఏ పని చేయడానికి ప్రయత్నం చేయలేదని అర్థం. అది సైకిల్ నేర్చుకోవడం కావచ్చు, తెలుగు లేదా లెక్కలు నేర్చుకోవడం కావచ్చు, ఆటలు నేర్చుకోవడం కావచ్చు.

పొరపాట్లు చేయడం అభ్యసనంలో భాగం. వారు పొరపాట్లు చేసినపుడు సహృదయతతో అర్థం చేసుకొని, సహనంతో సరిదిద్ది, ప్రోత్సహించాలి. వారిని తిట్టడం, కొట్టడం, అవమానించడం చేస్తే వాళ్ళు తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తారు.

**తొందరపాటుతో అపార్థం చేసుకోవడం :**

విద్యార్థులను పొరపాటుగా అంచనా వేయరాదు. పొరపాటు చేస్తే మన్నించవచ్చు. ఇంకా బాగా చేయడానికి ప్రయత్నించగలవా? ఇది సరైనదేనని అనుకుంటున్నావా? మొదలైన ప్రశ్నలద్వారా వారిని ఆలోచింప చేయాలి.

**వారి భావాలను ప్రశ్నలను గౌరవించడం :**

ఒక్కోసారి వారు రకరకాల సమాధానాలు చెబుతూ ఉంటారు. ఒక్కోసారి అవి తప్పుకావచ్చు. కాని అది తప్పు అని చెప్పడం కంటె ఆలోచించు. ఇంకేదైనా సరియైన సమాధానం ఉందా? ఇంకోరకంగా ఆలోచించగలరా? మొదలైన పద్ధతులు అనుసరించాలి.

**అంతర్గత ప్రేరణకు అవకాశం ఇవ్వడం :**

అతిగా పోటీపడటం, శాంతి, సామరస్యాలకు భంగం కలిగిస్తుంది. నేనే ఎప్పుడూ

ప్రథమస్థానంలో వుండాలి. నాకంటే గొప్పవారు లేరు. వారిని ఓడించి బహుమతి పొందాలి మొదలైనవి కొంతమేరకు అవసరమే.

దీనికంటే తనతో తాను పోటీ పడటమే అత్యుత్తమ పోటీ అనే భావన కలిగించాలి. తాను నేర్చుకోవడంలో, ఇంకా బాగా నేర్చుకోవడంలో ఉండే ఆనందాన్ని అనుభూతి చెందేలా చేయాలి. పనికోసమే పని. ఆ పని చేయకుండా ఉండలేను అనే స్థితిని విద్యార్థికి కల్పించాలి. అదే అన్నింటికంటే ఉత్తమ ప్రేరణ.

**వ్యాసరూప ప్రశ్నలు.**

1. విలువలను పెంపొందించడంలో పాఠశాల పాత్ర గురించి వ్రాయండి.
2. మంచి నాయకత్వ లక్షణాలను వివరించండి.
3. విలువలు పెంపొందించడానికి తరగతి గది కార్యక్రమాలు ఏమిటి?
4. మంచి తరగతి గది వాతావరణం – మంచి అభ్యసనాన్ని పెంపొందిస్తుంది ఎలా?
5. ఉపాధ్యాయుని ఆదర్శ ప్రవర్తన విద్యార్థిలో మంచి విలువలను పెంపొందిస్తుంది. ఎలా?
6. విలువలను పెంపొందించే వివిధ పాఠశాల కార్యక్రమాల గురించి వివరించండి.
7. పర్యావరణ పరిరక్షణకు పాఠశాలలో చేపట్టదగు కార్యక్రమాలు.
8. విలువలను పెంపొందించే కొన్ని వ్యూహాలను వివరించండి.

**లఘు ప్రశ్నలు**

1. పాఠశాల అసెంబ్లీ ద్వారా ఏయే విలువలు పెంపొందుతాయి?
2. జాతీయ పండుగలు – విలువలను ఎలా పెంచుతాయి?
3. పాఠశాల పరిశుభ్రతలో విద్యార్థులను ఎలా భాగస్వామ్యం చేయవచ్చు?
4. అంతర్గత ప్రేరణ అంటేఏమిటి?
5. విద్యార్థులకు పాఠశాలలో ఇవ్వదగిన నిర్మాణాత్మక సలహాలు ఏవి?

# (PAPER VIII)

యూనిట్–6: విలువల విద్య, జీవన నైపుణ్యాలు

6.1 విషయ ప్రణాళిక – విలువల విద్య మరియు జీవన నైపుణ్యాలు

6.2 వ్యూహాలు, ఉపగమాలు

6.3 సూచనా కార్యక్రమాలు

6.4 పాఠశాల మరియు ఉపాధ్యాయుని పాత్ర

6.5 విలువల విద్య జీవన నైపుణ్యాల మదింపు

లక్ష్యాలు

1. సత్యం, ధర్మం, శాంతి, అహింస, నిజాయితీ, సహకారం లాంటి విశ్వజనీన విలువల జ్ఞానాన్ని పెంపొందించుకొని అవగాహన చేసుకుంటారు.

2. సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, సాంస్కృతిక, ఆధ్యాత్మ విద్య, భారతీయవాద సత్య, ఆధునిక, ప్రాతిపదిక, ఉద్వేగ మానసిక, మానవత్వం వ్యక్తిగత విలువల జ్ఞానాన్ని పెంపొందించి అవగాహనను కలిగించాలి.

3. విలువల విద్యలో పాఠశాల ఉపాధ్యాయుని పాత్రకు అవగాహన చేసుకుంటారు.

4. విలువలను మదింపు చేయడం అవగాహన చేసుకుంటారు.

"నీవు ఒక పుస్తకం చదివినావు, పరీక్ష పాసయినావు, చదువు అయిపోయింది అనుకుంటే కుదరదు. నీవు పుట్టిన దగ్గర నుండి చనిపోయేంతవరకు జీవితమంతా ఒక అభ్యసన ప్రక్రియయే" – జిడ్డు కృష్ణమూర్తి

పరిచయము


విద్యా ప్రక్రియలో విద్యార్థి, ఉపాధ్యాయుడు, ఇతర సిబ్బంది, యాజమాన్యము అందరూ భాగస్వాములే. వీరందరూ విద్యార్థుల మంచి కోసం కృషి చేసినప్పుడే పాఠశాలలో విలువల విద్య సాధ్యం.

విలువల విద్య కోసం పాఠవ్య ప్రణాళిక తయారు చేయాలి. సమర్థవంతంగా అమలు చేయాలి. దీనివల్ల విద్యార్థులకు తరగతి గది లోపల, బయట కూడా విలువలు అలవడతాయి.

ప్రతి పాఠం, ప్రతి కార్యక్రమం, మొత్తం వాతావరణమే విలువల నందిస్తుంది. పాఠశాలలోని విద్యా ప్రక్రియ, పరస్పర సంబంధాలు బలోపేతమవుతాయి.

పాఠ్య ప్రణాళిక రూపొందే క్రమం

బాహ్యకారకాలు – పరిసరాలు, తల్లిదండ్రులు, తదితరులు




బాహ్య కారకాలు – పాఠశాల పరిసరాలు, తల్లిదండ్రుల నేపథ్యం, సమాజంలోని పరిస్థితులు మొ॥నవి.

కనపడని ప్రణాళిక – పాఠశాలలోని వివిధ కార్యక్రమాలు – తోట పెంచడం, పరిసరాలు శుభ్రం చేయడం, మొ॥నవి

విషయ సంబంధమైనవి – వివిధ సబ్జెక్టులకు అనుబంధంగా నిర్వహింపబడే కార్యక్రమాలు. ఉదాహరణకు

భాషలు – కథ, నాటకీకరణ

విజ్ఞానశాస్త్రం – శాస్త్రీయ పరిశోధన వెనుక గల విలువలు

శారీరిక విద్య – ఆటలలో పోటీ – సహకారం – ఆటలలో జట్టు భావన (ఁఘుఎ ంజూఅతీఃఠ)

సాంఘికశాస్త్రం, భూగోళం – ప్రజల జీవన విధానాలు – వారి సంస్కృతులు, విలువలను, ప్రవర్తనా రీతులను ఎలా ప్రభావితం చేస్తాయి.


బోధించబడే పాఠాలు – రోజువారి బోధనచే పాఠాల ద్వారా కూడా అనేక విలువలను పెంపొందించవచ్చు.

విలువలు నిరంతర సమగ్ర కృత్యాల ద్వారానే పెంపొందుతాయి. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాల స్థాయిలలో ఏ విలువలను పెంపొందించడం సముచితమై గుర్తించవచ్చు. పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల ద్వారా పెంపొందించవచ్చు. వాస్తవానికి పాఠశాలలోని ప్రతి కార్యక్రమాలు, కృత్యాల ద్వారా ప్రతి జబ్జెక్టు ద్వారా ఇవి నేర్పబడతాయి. పాఠశాల వాతావరణము, పాఠ్యాంశ బోధన విలువలు పెంపొందించడానికి అనుగుణంగా రూపొందించాలి. ఈ కార్యక్రమాలు విద్యార్థులకు గొప్ప అనుభవాన్ని ఇస్తాయి. పాఠ్యాంశాలు విలువలు బోధించడానికి అనుగుణంగా సమన్వయం చేయాలి. ప్రతి పాఠ్యాంశాన్ని లేక అందులోని విలువలను నేర్పేటప్పుడు ఈ క్రింది సోపానాలు

1. తెలుసుకోవడం – ఒక పాఠ్యాంశం బోధించేటప్పుడు దానిలో ఉన్న విలువ ఏమిటి అనేది గుర్తింపజేయాలి.
2. ఆ విలువ అవసరాన్ని అర్థం చేయించుట – ఆ విలువ ఎందుకు అవసరం, లేకపోతే ఏమిటి మొ॥ అంశాల గురించి ఆలోచింపచేయాలి.
3. నమ్మకాన్ని కలిగించడం – ఆ విలువలను పెంపొందించడానికి సహాయకారిగా ఉండే ఇతర అంశాలను సూచించాలి.
4. ఆచరించడం – ఆయా విలువలను నిత్యజీవితంలో ఆచరించడానికి ప్రోత్సహించాలి.
5. అంతరీకరణ – నిరంతర ఆచరణ ద్వారా ఈ విలువలు వ్యక్తి స్వభావంలో భాగమౌతాయి.

తరగతి గదిలో విలువల బోధన

1. పాఠంలో బోధించదగిన విలువలకు గుర్తించుట
2. ఆ విలువలను బోధించడానికి అవసరమైన ..... పద్ధతులను రూపొందించుట
3. ఆ విలువను విద్యార్థులకు సమర్థవంతంగా బోధించుట
4. ఎంతమేరకు విద్యార్థులకు ఆ విలువను అందించగలిగామో చర్చించుట ఆలోచించుకొనుట




అధ్యాయం – 6

కనీస కార్యాచరణ ప్రణాళిక

ప్రస్తుత పరిస్థితులలో ఏ పనికైనా కనీస కార్యాచరణ ప్రణాళిక అవసరం. విద్యార్థులలో విలువలు పెంపొందించడం అనేది ఒక దీర్ఘకాలిక ప్రణాళిక. ఇది జీవితాంతం కొనసాగే ప్రక్రియ. అయినప్పటికి విద్యారుిథల వయస్సు, వారి స్థాయి, శారీరిక, మానసిక వికాసాలను దృష్టిలో పెట్టుకొని వారిలో పెంపొందించాల్సిన విలువలను నిర్ధారించుకోవాలి. దీనికనుగణమైన ప్రణాళిక, సిలబస్ రూపొందించుకొని అమలు జరపాలి.

కేంద్రీయ మాధ్యమిక విద్యాబోర్డు వారు – 2012లో ప్రతిపాదించిన కనీస కార్యాచరణ ప్రణాళిక ఇందులో ఇవ్వడం జరుగుతుంది. ఇది కేవలం సలహా మాత్రమే. దీనికి మార్పులు చేర్పులు మనం చేసుకోవచ్చు. అయితే మన రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ ప్రణాళిక దీనికి భిన్నంగా ఉన్నవి. మన రాష్ట్ర ప్రభుత్వ సిలబస్, కార్యాచరణ ప్రణాళిక, ఉపాధ్యాయ కరదీపిక వివరాలు యూనిట్–7లో ఇవ్వబడ్డాయి.

ప్రస్తుతం ఇవ్వబడుతున్నది. కేంద్రీయ మధ్య ఒక విద్యాబోర్డు ప్రతిపాదించి కనీస కార్యాచరణ కార్యక్రమం మాత్రమే

కనీస కార్యాచరణ కార్యక్రమం నర్సరీ నుండి 2వ తరగతి వరకు

| | పాఠశాలలో | పాఠశాల బయట |
|---|---|---|
| మంచి నడవడిక పద్ధతులు | 1. వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలను, తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవడం, పాఠశాలలో చెత్త వేయకుండా ఉండడం<br>2. తోటివారితో ఏమైనా తేడాలు, తగాదాలు వస్తే చర్యల ద్వారా, పరస్పరం మాట్లాడుకోవడం ద్వారా సరిచేసుకోవడం<br>3. ప్రతిపాఠానికి సంబంధించిన అవసరాలను గుర్తించడం, విలువలను చర్చించడం<br>4. వివిధ సంఘటనలను కథల ద్వారా నాటకీకరణ, రోల్‌ప్లే ద్వారా వ్యక్తీకరించుట<br>5. ఉపాధ్యాయులు, పెద్దవారికి, తోటివారికి అభివందనం చేయుట (నమస్కారం, ధన్యవాదాలు, బాగున్నారా,...)<br>6. పాఠశాల, మరియు పాఠశాల అసెంబ్లీ యొక్క నియమాలను పాటించుట<br>7. మన మాటతీరులో, ప్రవర్తనలో గౌరవము, మర్యాదను అలవరచుకోవడం, వ్యక్తీకరించడం | 1. మన బంధువులకు, ఇరుగుపొరుగు వారికి పెద్దలకు అభివందనం తెలుపుట<br>2. ధన్యవాదాలు, దయచేసి, పొరపాటైంది మొదలైన వాటిని సందర్భాన్ని బట్టి ఉపయోగించడం<br>3. మన చుట్టూ ఉంటూ సహకారం అందించే తోటమాలి, పోస్ట్‌మాన్, పాలవారు, రిక్షావారు, ఆటోవ్యక్తి, దుకాణదారుడు, మరుగుదొడ్లు శుభ్రపరచువారు, చెప్పులుకుట్టువారు, దర్జీలు మొదలగు వారి సేవలను గుర్తించి అభినందించుట. |
| ఇతరులతో పంచుకోవడం, సహాయం చేయడం | 1. విద్యార్థులకు తమ తరగతిలో కాని, తరగతి బయట తమ వస్తువులను పంచుకొనే, సహాయం చేసే అలవాటు చేయడం. ఉదా: పుస్తకాలు, పెన్ను, పెన్సిలు మొ॥వి<br>2. తన పుస్తకాలను, బొమ్మలను తదితరములు ఇతరులకు దానం చేసే గుణం<br>3. తరగతిగదిలో, పాఠశాలలో ఆటలు ఆడుకునేటప్పుడు తరగతిగది ఉత్తరాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకొనేటప్పుడు జట్టుగా పని చేయడానికి ప్రోత్సహించుట<br>4. ఒకరి పుస్తకాలు ఇంకొకరు ఇచ్చుపుచ్చుకొనేలా ఒక తరగతి గ్రంథాలయమును ఏర్పాటు చేయుట.<br>5. తరగతిలో అందరితో కలసిమెలసి స్నేహంగా ఉండటం, కొత్తవారితో స్నేహంగా ఉండటం | 1. ప్రతి పిల్లవాడు తమ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, తోటివారికి సహాయం చేయడం<br>2. పిల్లలో సహనము, తోటివారిని ఆమోదించే గుణమును అలవరచాలి.<br>3. ఇవ్వడంలో ఆనందాన్ని పొందడం. తమవద్దనున్న పుస్తకాలు, బట్టలు, బొమ్మలు మొ॥ అనాథ శరణాలయమును, బీదలకు ఇవ్వడం |
| ఆత్మనిర్భరత | 1. పిల్లలు తమకు అవసరమయ్యే వస్తువులను తామే తెచ్చుకొనుట. పెన్సిల్, స్కేలు మొ॥నవి<br>2. తరగతి వదలి బయటకు వెళ్ళేటప్పుడు లైట్లు, ఫ్యాన్‌లు స్విచ్ ఆఫ్ చేయుట<br>3. తరగతి వారి బులెటిన్ బోర్డులు తయారుచేయుట, ప్రదర్శించుట<br>4. పాఠశాల, తరగతి గదిలోని వస్తువులు ఏదైనా ఉపయోగించుకొంటే, వాటిని తిరిగి ఆయా స్థలాలలో పెట్టుట | 1. రోజువారీ పనులకు వారిపై వారు ఆధారపడేలా, తమ పనులు తామే చేసుకొనేలా చేయుట.<br>2. తన ఆలోచన, చేతలలో స్వతంత్రంగా ఉండటం (మార్గదర్శనము, పర్యవేక్షణలో) |

**కనీస కార్యాచరణ కార్యక్రమము (3-5 తరగతులు)**

| విలువలు | పాఠశాల లోపల | పాఠశాల బయట |
|---|---|---|
| ఆరోగ్యము, పరిశుభ్రత | 1. తరగతిగదిని క్రమపద్ధతిలోను, పరిశుభ్రంగాను ఉంచుకొనుట | 1. వంతులవారీగా పాఠశాల, తరగతి గదులోను పరిశుభ్రంగా ఉంచుకొనుట |
| | 2. తరగతిగది ప్రదర్శనా బోర్డుపై తరగతి ప్రగతి, పరిశుభ్రత, సమదుస్తులు, మొదలగు వివరాలు | 2. ఇరుగుపొరుగు వారికి రీసైక్లింగ్, కంపోస్ట్ – గుంట గురించిన అవగాహన కలిగించుట |
| | 3. తరగతివారి పరిశుభ్రతా సప్తాహములను నిర్వహించుట | 3. అనువర్తి కొరకు సర్వేక్షణ |
| | 4. పాఠము ఆటస్థలమును అందంగా ఉంచడానికి వంతుల వారీగా బృందాలను నియమించుట | 4. పరిశుభ్రత గురించి పత్రములను (Posters) తయారుచేసి పరిసరాలలో అంటించుట |
| | 5. చెత్తబుట్టలను ఉపయోగించడాన్ని ప్రోత్సహించుట, వ్యర్ధ పదార్ధాలనుండి చెత్తబుట్టలు తయారుచేసి వాడడాన్ని ప్రోత్సహించుట | |
| | 6. వివిధ విలువలకు సంబంధించిన కథలు తెమ్మని ప్రోత్సహించుట | |
| | 7. తరగతిలో సమదుస్తులను, పరిశుభ్రతను పర్యవేక్షించుటకు కొందరు నాయకులను నియమించుట | |
| సమయ పాలన | 1. పాఠశాలకు సమయానికి రావడానికి సరైన సమయంలో లేచుట | 1. ఇంట్లో నియమబద్ధంగా తన పనులు చేసుకొనుట |
| | 2. సకాలంలో తమ పనులు చేసుకొనుట | |
| | 3. పాఠాలలోని విలువల గురించి చర్చించుట | |
| | 4. సమయపాలనపై కథలు | |
| | 5. తమ ఇంటిపని, అసైన్‌మెంట్‌లను సకాలంలో పూర్తి చేయుట | |
| | 6. సమయానికి పాఠశాల అసెంబ్లీకి హాజరగుట | |

**కనీస కార్యాచరణ కార్యక్రమము (5-8 తరగతులు)**

| విలువలు | పాఠశాల లోపల | పాఠశాల బయట |
|---|---|---|
| పర్యావరణ పరిరక్షణ | 1. విద్యార్థులు పర్యావరణ ప్రాముఖ్యతను అర్ధం చేసుకునేలా చేయుట | 1. ధాత్రిదినము, పర్యావరణ దినములలో మొక్కలు నాటే కార్యక్రమము |
| | 2. వివిధ కార్యక్రమాల ద్వారా ంబర్ఖుఅఋఎఅశ్రీఛ్ఎ భావన గురించి వివరించుట | 2. 'ప్లాస్టిక్ వాడరాదు' అనే ఉద్యమాన్ని పరిసరాలలో చేపట్టుట |
| | 3. మూడూౣ ల గురించి పిల్లలకు తెలియచేయుట Recycle, Reduce, Reuse | 3. కాగితం సంచులను తయారుచేసి పంచుట |
| | 4. వనమహోత్సవము, ధాత్రి దినములలో ప్రత్యేక కార్యక్రమములు నిర్వహించుట | |
| | 5. పర్యావరణ సంఘాలు ఏర్పాటు చేయుట | |
| బాధ్యత | 1. తరగతి, సబ్జెక్టు నాయకులను నియమించుట | 1. కుటుంబసభ్యులతో, స్నేహితులతో బాధ్యతను పంచుకొనుట |
| | 2. నాయకత్వ సంఘాలను ఏర్పాటుచేయుట | 2. శ్రమదానము, అక్షరాస్యత దినము మొదలగు ఉద్యమాలలో పాల్గొనుట |
| | 3. మాదిరి పార్లమెంటు నిర్వహించుట | |
| సహాను భూతి | 1. విద్యార్థులు తమను తమ బృందంతో సహానుభూతి చెందేలా సహాయం చేయుట | 1. వృద్ధులతో, అనాధపిల్లలతో, దివ్యాంగులతో సమయాన్ని గడుపుట |

2. తోటి పిల్లల కష్టసుఖాలకు స్పందించేలా చేయుట. ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే సహాయం చేయుట
3. విద్యార్థుల సామర్థ్యాలను, మంచి గుణాలు గమనించి తగు విధంగా వారిని ప్రోత్సహించుట,

2. సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములగుట
3. సామాజిక కార్యక్రమాలకు విరాళాలు ఇచ్చుట సహాయం చేయుట

ఇదే విధంగా 9,10 తరగతులలో వైవిధ్యాన్ని గౌరవించడం, స్త్రీలను గౌరవించుట, ఆర్థిక, మతపరమైన, సాంస్కృతిక వైవిధ్యాలను గౌరవించుట, సార్వజనీన విలువలు (నిజాయితీ, స్వీయ క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, విశ్వాసపాత్రత, సహనము, మర్యాద, సహనము), మొదలగు ..... పెంపొందించుటకు ప్రయత్నం చేయడం జరుగుతుంది.

విలువల విద్య, జీవన నైపుణ్యాల సాధన – వ్యూహాలు

విలువలు బోధిస్తే రావు. విలువలను సందర్భోచితంగా గ్రహించాలని అనుభవజ్ఞులు, విద్యావేత్తలు చెపుతుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం కూడా ఈ అభిప్రాయానికే బలం చేకూరుస్తుంది. పిల్లల్లో విలువలు పెంపొందడానికి వారి కుటుంబం, సమాజం తోడ్పడుతున్నాయి. వీటికి సంబంధించిన వివిద రకాలైన సన్నివేశాల్లో పాల్గొనడం వల్ల, పరిశీలించడం ద్వారా పిల్లలు సందర్భోచితంగా విలువలను పొందుతున్నారు. సామాజిక కట్టుబాట్లు, నియమాలు మొదలగు వాటిని పిల్లలు ప్రతిచర్యల ద్వారా అర్థం చేసుకోవడం జరుగుతుంది. పిల్లలు బడికి రాకముందే పొందిన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని విలువలు పెంపొందించడానికి వ్యూహాలను రూపొందించారు. విలువల విద్య – జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రధానంగా కింది త్రిముఖ వ్యూహాన్ని అమలుపరుస్తున్నారు. అవి:

అ) ఉపగమాలు (Approaches)

1. సమీకృత పద్ధతి: పాఠ్య ప్రణాళికను విలువల నేపథ్యంగా రూపొందించడం అనగా పాఠ్య విషయాల కోసం (subjects) పాఠ్య ప్రణాళికను రూపొందించేటపుడు విలువలను పెంపొందించేలా అన్ని సబ్జెక్టులలో పాఠ్యాంశాలను ఎంపిక చేయడం, ఆయా పాఠ్యాంశాల బోధన సమయంలో విలువలపై దృష్టి పెట్టడం మొదటి వ్యూహం. ఇందుకనుగుణంగా పాఠాల ఎంపికను చేపట్టారు. పాఠాల నేపథ్యం, స్వభావం, సందర్భాన్ని బట్టి విలువలపై దృష్టి పెడతారు.

2. ప్రత్యేకాంశంగా విలువల విద్యను అందించడం: అన్ని సబ్జెకుల వలెనే విలువల విద్యను కూడా ఒక ముఖ్యమైన సబ్జెక్టుగా పరిగణించి, దీనికోసం పాఠ్య ప్రణాళికను కూడా రూపొందించి అమలు పరచడం. ఇందులో భాగంగా పిల్లల్లో పెంపొందించాల్సిన విలువలను నిర్ధారించి ఆయా తరగతుల వారీగా ప్రత్యేక వాచకాలు / కరదీపికలు రూపొందించి అమలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు తరగతి వారీగా పెంపొందించాల్సిన విలువల ప్రకారం పాఠాలను ఎంపిక చేసి కరదీపికలు రూపొందిస్తున్నారు. వీటికి సంబంధించిన బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడానికి ప్రత్యేకమైన పీరియడ్లను కూడా కేటాయించారు. వీటి వివరాలను విద్యా సంవత్సరంలో అందించే అకడమిక్ క్యాలెండర్‌లో కూడా పొందుపరిచారు. మిగతా సబ్జెక్టుల లాగా విలువల విద్య గురించి బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించి అభ్యాసం కల్పిస్తారు. మూల్యాంకనం చేస్తారు.

3. ప్రత్యక్ష భాగస్వామ్యం – పిల్లల్లో విలువలు పెంపొందించడానికి కార్యక్రమాల నిర్వహణ: పిల్లల్లో విలువలు పెంపొందేలా చేయడానికి మూడవ వ్యూహంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం, వీటిలో పిల్లలు భాగస్వాములయ్యేలా చేయడం. ఉదాహరణకు మానవ హక్కుల దినోత్సవం, పర్యావరణ దినోత్సవం వంటివి జరుపుకోవడం, అనాధ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను సందర్శించడం మొదలగునవి. వీటితోపాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా పిల్లలను ప్రేరేపించడం వంటివి కూడా చేపడతారు. వార్తాపత్రికలు, ప్రసార మాధ్యమాలలో వచ్చిన సాంఘిక దురాచారాల గురించి చర్చల్లో పాల్గొనడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, జాతరలు, ఉత్సవాలు వంటివి నిర్వహించినపుడు సేవలందించడం వంటి కార్యక్రమాలలో కూడా పిల్లలు పాల్గొనేలా చేసి విలువలు పెంపొందించడానికి పాఠశాల కేంద్రంగా కృషి చేస్తారు.

పైన తెలిపిన విధంగా పిల్లల్లో విలువలు, జీవన నైపుణ్యాలు పెంపొందడానికి త్రిముఖ వ్యూహాలను అమలుపరుస్తున్నారు.

ఆ) ఉపాధ్యాయ విద్య

విద్యా వ్యవస్థలో అతి ముఖ్యమైన వారు ఉపాధ్యాయులు. విలువల విద్య, జీవన నైపుణ్యాల గురించి ఒకవైపు వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణల ద్వారా అవగాహన కలిగిస్తూనే మరోవైపు ఉపాధ్యాయ విద్యలో మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. మానవ హక్కులు, జీవన నైపుణ్యాలను ఉపాధ్యాయ విద్యలో ఒక ముఖ్యమైన అంశంగా చేరుస్తారు. అట్లే ఉపాధ్యాయులు తమ

విద్యుక్త ధర్మాన్ని విలువలతో నిర్వర్తించి పిల్లలకు ఆదర్శప్రాయంగా ఉండేలా వారిని చైతన్యపరుస్తారు. ఇందుకు అవసరమైన చర్యలను విద్యాశాఖ చేపడుతుంది.

సాంఘికశాస్త్రం : సాంఘికశాస్త్ర బోధన ద్వారా ఎన్నో విలువలను విద్యార్థులలో పెంపొందించవచ్చు. సాంఘికశాస్త్ర విభాగాలైన చరిత్ర, భౌగోళిక శాస్త్రం, అర్థశాస్త్రము, పౌరశాస్త్రముల ద్వారా కూడా వాటి సమన్వయం ద్వారా కూడా ఎన్నో విలువలను వారిలో పెంపొందిచవచ్చు.

. వైవిధ్యంలో ఏకత్వం, వ్యక్తి సమాజానికి మధ్య గల సంబంధాలు

. ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ప్రజలు, సంస్కృతులను అర్థం చేసుకోవడం.

చరిత్ర: చరిత్ర మానవజీవిత అనుభవాలు క్రోడీకరణ, అనేక అంశాలను చరిత్ర ద్వారా బోధించవచ్చు.

. ఒక వ్యక్తి యొక్క చర్యల ద్వారా అనేకమంది ప్రభావితమవుతారు. చరిత్రలోని అనేకమంది పాలకుల ఉదాహరణలద్వారా నిరూపించవచ్చు.

. చరిత్రను ప్రభావితం చేసిన మహోన్నత వ్యక్తులు : గౌతమబుద్ధుడు, వివేకానందుడు మొ॥

. విభిన్న నాగరికతల పాత్ర

. మన సంగీతము, శిల్పకళ, సాహిత్యము, మొ॥

రాజనీతి శాస్త్రము : రాజనీతి శాస్త్రము ద్వారా ప్రజాస్వామ్యము, పౌరసత్వము, మానవ హక్కులు, బాలలహక్కులు, సాంఘిక న్యాయము, దేశభక్తి, వైవిధ్యంలో ఏకత్వము మొదలగువాటిని అవగాహన చేయించవచ్చు.

. మంచి పౌరసత్వ లక్షణాలు

. స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వము

పై అంశాలను ప్రాజెక్టులు, ప్రదర్శనము, సందర్శనలు, సామాజిక సర్వేలు, చర్చలు, ప్రజెంటేషన్ల ద్వారా అవగాహన చేయించవచ్చు. ఇవన్నీ మంచి వ్యక్తిత్వ నిర్మాణంగా భాగమవుతాయి.

భూగోళం: భూగోళం ద్వారా ఏకత్వము, పరస్పరం ఒకరిపై ఒకరు ఆధారపడి ఉన్నారని ఏ దేశము ఏకాకిగా మనలేదని, పర్యావరణ పరిరక్షణ, మొ॥ అంశాలపై అవగాహన

. మన నదులు, వాతావరణము మొ॥ వాటిని గురించిన అభ్యసన ప్రక్రియలో ప్రతీదీ ఇంకోదానిపై ఆధారపడి ఉన్నదని చెప్పవచ్చు. నీరు ఆవిరౌతుంది, అది మేఘాలుగా మారుతుంది, తిరిగి వర్షంగా మారుతుంది.

. పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన అవసరం – మన కర్తవ్యం.

భాషలు:

భాషల ద్వారా విలువలు బోధించడానికి అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది తేలిక కూడా. ముఖ్యంగా మానవతా విలువలను పెంపొందించవచ్చు. మానవతావిలువలే మిగిలిన విలువలన్నింటికి మూలము. చాలామంది భాష భావ ప్రసారానికే అని భావిస్తారు. ఇది భాష యొక్క ప్రాముఖ్యతను తక్కువ చేయడం. భాష అనేది ప్రజల ఉనికి. దీనిలోనే భావాలు, సంస్కృతి, మనుగడ ఇమిడి ఉన్నాయి. భాష అనేది ఆ ప్రజల హృదయ స్పందన. భాషను కోల్పోయిన ప్రజలు హృదయాన్ని కోల్పోయినట్లే.

భాష ద్వారా మౌలిక మానవతా విలువల పట్ల సరైన దృక్పథాన్ని పెంపొందిచవచ్చు. గౌరవము, మర్యాద, దయ, నిజాయితీ, సహనము, సత్యము, సమగ్రత, జాతీయతా భావన, అన్వేషణా భావన మొ॥నవి. మంచి భాషా పాఠ్యపుస్తకం విలువల సమాహారంగా ఉంటుంది. ఎన్నో నైతిక విలువలకు నిలయంగా ఉండుట. తన బోధనలో ఈ క్రింది అంశాలను జోడించవచ్చు.

అ) మనం అలవరచుకోగల మంచి విలువలకు సంబంధించిన ప్రశ్నలు అడగండి

ఆ) వాటిని ఉదాహరణల ద్వారా వివరించుట. వీటిని జీవితంలో ఎలా అన్వయించుకోవచ్చో వివరించండి.

ఇ) తమకు ఇష్టమైన నాయకులు, గొప్పవారి జీవితాలలో వారికి నచ్చిన గుణాల గురించి నియోజనము ఇచ్చుట

ఈ) పాటలు, శ్లోకము, కథలు, వారిలో ఆనందోత్సాహాలు కల్పించే సన్నివేశాల ద్వారా విద్యార్థులు ఆసక్తిని కల్పించి, పెంపొందించుట.

అ) కవిత్వం ద్వారా విలువలు పెంపొందించుట:

మంచి పద్యాలు కంఠస్థం చేయడం ద్వారా విద్యార్థులను ఆనందింప చేయవచ్చు. వారిలో సున్నిత భావాలను సరళ హృదయతలను పెంపొందించవచ్చు. ఈ క్రింది కవితలను, పద్యాలను గమనించండి.

గణితం

గణితం మిగతా సబ్జెక్టులతో సంబంధం లేనిది కాదు. నిత్యజీవితంలోని అనేక ఇతర అంశాలతో దీనిని అనుసంధానం చేయవచ్చు. గణితం ద్వారా అవధానం, ఖచ్చితత్వం, సౌందర్యాత్మకత మొదలైన అంశాలను జోడించవచ్చు. మనం విభిన్న ఆకారాలైన

త్రిభుజము, వృత్తము, చతురస్రము, నక్షత్రము, బహుభుజాలు గీచేటప్పుడు మనకు ఏకాగ్రత, అవధానము, ఖచ్చితత్వము ఐనట్లయితే మన నిర్మాణం సరిగా ఉండదు. కాబట్టి వాటిని అలవరచుకోవాలి అనే విషయాన్ని వారి దృష్టికి తీసుకురావచ్చు.

లాభనష్టాల గురించి చెప్పేటప్పుడు వివిధ జీవిత సన్నివేశాలను అనుసంధానం చేయవచ్చు. బీదల యొక్క ఆదాయానికి, ధనికుల ఆదాయాలకు గల తారతమ్యం వారి జీవిత స్థితిగతులు వివరించవచ్చు.

ఆడమగ అనే తేడా లేకుండా అందరికి ఒకే జీతం అంటే ఒకే పనికి ఒకే జీతం అనే సత్యతాభావాన్ని, బాలకార్మికులను పనిలో పెట్టడం వల్ల జరిగే నష్టాన్ని, వాళ్లు ఎలా బాల్యాన్ని కోల్పోతారో అనే విషయాన్ని వివరించవచ్చు.

మనం రాడార్‌లు, రాకెట్లు మొ॥ వానిలో ఖచ్చితత్వము అవధానము, ఏకాగ్రత ఎంత అవసరమో వివరించుట. మనం చేసే చిన్న పొరపాట్లు చాలా పెద్ద నష్టాలకు కారణమవుతాయి. కాబట్టి జీవితంలో విజయాన్ని సాధించడానికి ఏకాగ్రత, నిజాయితీ, సత్యము, అవధానము ఎంతో అవసరము అని వారి దృష్టికి తీసికొనిరావచ్చు.

లలితకళలు (Finearts performing and Visual)

విలువలను పెంపొందించడంలో కళలకు మించినవి లేవు. మన దు:ఖాలను మరచిపోవడానికి గాని, మనసుకు ప్రశాంతతను చేకూర్చడానికి గాని, జీవితంలో ప్రేరణ కలిగించడానికి గాని, ప్రజా ఉద్యమాలలో వీటి ప్రభావాన్ని వర్ణించలేము. ఒక చిన్న చిత్రలేఖనము వెయ్యిమాటల పెట్టు. వీటికి ఎల్లలు లేవు.

కళలనేవి అద్భుతమైన ఒక ఆశకు కారణమౌతాయి. వ్యక్తి తన మేధాపరమైన, శారీరకమైన, ఆధ్యాత్మికతకు ఒక ప్రతీకగా నిలుస్తాయి. ఇవి మానవజాతి మహోన్నతిని వ్యక్తం చేసే ప్రతీకలు.

వ్యక్తి యొక్క మేధస్సును, వివేచనను పెంపొందించే అనేక ప్రక్రియలు చేపట్టవచ్చు. కాని కళలు హృదయాన్ని కదిలిస్తాయి. మానవతను మేలుకొలుపుతాయి.

కళలు సంస్కృతి తరగతిలోని విసుగును, అలసటను, పోగొట్టి నూతనోత్సాహాన్ని ప్రేరణను, నూతన దృష్టిని ప్రసాదిస్తాయి. ఇవి సామాజిక మార్పుకు కూడా కారకాలవుతాయి.

విజ్ఞానశాస్త్రం

శాస్త్ర విజ్ఞానంలో లోకం మనం వాస్తవాలను పరీక్షించడం, ప్రయోగాలు చేయడం, వివేచనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కారం మొదలైన నైపుణ్యాలు పెంపొందిస్తాయి.

పర్యావరణ సంఘాలు, ప్రకృతి సంఘాలు, ఆరోగ్య సంఘాలు, సాహస సంఘాలు లాంటి సంఘాల ద్వారా విలువలు పెంచవచ్చు.

. ప్రకృతితో సహజీవనం గురించి చెప్పవచ్చు – చెట్లు కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను వదులుతాయి – మనం ఆక్సిజన్‌ను పీలుస్తాము. కాబట్టి చెట్లు కొట్టరాదు.

. మనం పరిశీలనా నైపుణ్యాలు పెంచుకోవాలి. మనం ప్రయోగశాలలో పరిశీలించినట్లుగానే వ్యక్తులకు సమగ్రంగా పరిశీలించి అభిప్రాయాలను ఏర్పరచుకోవాలి. తొందరపాటుగా వ్యక్తులతో ప్రవర్తించరాదు. సత్సంబంధాలు ఏర్పరచుకోవాలి.

. శాస్త్రవేత్తలు కనుగొన్న విషయాలనే కాకుండా వాటి వెనుకనున్న కృషిని, వారి మానవీయ కోణాన్ని అర్థం చేసుకోవాలి.

సృజనాత్మక రచనలు, సహకారాకథారనచలు, పజిల్స్, మాటల నిర్మాణములు, చర్చలు, మొ॥ వాటి ద్వారా ఒక రూపకము అర్థం చేసుకోవడం మొ॥నవి పెంచడం.

పరిసరాల విజ్ఞానం

మనచుట్టూ ఉండే భౌతిక, మానవ పరిసరాలను అర్థం చేసుకోవడం, వీటితో సమన్వయం అవసరం. మన ఇల్లు, మన గ్రామం, మన మండలం, రాష్ట్రం, దేశం, ప్రపంచం, మన చుట్టూ ఉండే జంతువులు, మన ఆహారం, నీరు –ఉపయోగాలు, మన చుట్టూ ఉండే మొక్కలు, ప్రభుత్వ సంస్థలు, అడవులు, వ్యవసాయం, రాజ్యాంగం, వాతావరణం, నదులు. ఈ సందర్భంలో అనేక విలువలు విద్యార్థులలో పెంచవచ్చు.

1. నీటిని పొదుపుగా వాడటం :– ఉదా: ఒక బకెట్ నీటితోనే స్నానం చేయడం

    . పండ్లు తోముకొనేటప్పుడు, ముఖం కడుక్కొనేటప్పుడు అంతసేపు కుళాయి వదిలి ఉంచరాదు.

    . మనం త్రాగగా మిగిలిన గ్లాసులో నీటిని మొక్కలకు పోయడం.

విద్యుత్తును పొదుపుగా వాడటం

    . తరగతిగదిలో నుండి తరగతులు పూర్తయి బయటకి వచ్చునపుడు లైట్లు, పంఖాలు ఆపడం

    . ఇంట్లో కూడ అవసరమైనప్పుడు మాత్రమే పంఖాలు, లైట్లు, ఏ.సి.లు ఉపయోగించడం.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం

- తన తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవడం – వంతులవారీగా ఆ పని చేయడం, చెత్తను చెత్తబుట్టలోనే వేయడం.
- తన పాఠశాల పరిశుభ్రతకు తోడ్పడం – ఎక్కడైనా వరండాలో, బయటి స్థలంలో కాగితాలు, లేదా చెత్త ఉంటే తీసి చెత్తబుట్టలో వేయడం
- చిత్తుకాగితాలను, వాటిని చెత్తబుట్టలోనే వేయడం.

వ్యక్తిగత పరిశుభ్రత

- తన బట్టలు, పుస్తకాలు శుభ్రంగా ఉంచుకోవడం
- ఉతికిన బట్టలను ధరించడం

పర్యావరణ పరిశుభ్రత

- మొక్కలు పెంచడం – వాటికి నీళ్లుపోయడం
- జంతువులను హింసించకుండడం – వాటిని ప్రేమతో చూడడం
- పక్షులకు, జంతువులకు ఆహారం వేయడం

విభిన్న పాత్రల ద్వారా విలువలు పెంపొందించుట

విభిన్న గ్రంథాలయమందలి విభిన్న పాత్రలు, పౌరాణిక, చారిత్రక వ్యక్తిత్వం విద్యార్థులను ఎంతో ప్రభావితం చేస్తాయి. సత్యహరిశ్చంద్ర నాటకంలోని – హరిశ్చంద్రుని పాత్ర మహాత్మాగాంధీని ఎంతో ప్రభావితం చేసింది. ఆయన జీవితాంతం సత్యాన్నే ఆచరించినాడు. హరిశ్చంద్ర నాటకంలో హరిశ్చంద్రుని, చంద్రమతి పాత్రలకు కన్నీరు కార్చనివారుండరంటే నమ్మలేం. మాక్స్‌ముల్లర్ మహాభారతంలో రెండు పాత్రలు తనకు బాగా నచాయి అని చెప్పినాడు. వారు గాంధారి, కుంతి. గాంధారి తన భర్త పుత్రప్రేమతో తప్పుదారి పడుతున్నప్పటికి తన కొడుకులను సమర్థించినాడు. అది సరికాదని వారించింది. తన సొంత కుమారుడు దుర్యోధనుడు మహాభారతయుద్ధంలో విజయం కలగాలి దీవించమని వచ్చినప్పుడు 'ధర్మం జయిస్తుంది' అని దీవించింది తప్ప విజయం కలగాలని దీవించదు. ధర్మరాజు వచ్చినప్పుడు విజయం కలగాలని దీవించింది. ధర్మానికి ప్రతీక గాంధారి అన్నాడు.

కుంతి జీవితాంతం కష్టాలు భరించింది. ఎన్నో ఆపదలలో బిడ్డలను కాపాడుకుంది. మహాభారత యుద్ధంలో పాండవులు గెలిచినారు. తన సొంత కొడుకులతో రాజ్యసుఖాల అనుభవించవచ్చు. కాని ధృతరాష్ట్రుడు, గాంధారి వానప్రస్తంలో అడవికి వెళుతున్నప్పుడు వారిని అనుసరించింది. 'బిడ్డలందరిని కోల్పోయి దు:ఖంలో ఉన్నప్పుడు వారికి స్వాంతన చేకూర్చడమే తన ధర్మము' అని చెప్పి, వారితోపాటు అడవులకు వెళ్ళినది.

ఇలాగే అనేక ధార్మిక గ్రంథాలలో అనేకమైన విషయాలు మనకు ప్రేరణ కలిగిస్తాయి.

విద్యార్థులు నిత్యం తాము చూస్తూ ఉండే ఉపాధ్యాయుని ఆదర్శంగా తీసికొంటారు. కంఠస్థం, కథలు చెప్పడం, పాత్రాభినయం, నాటకీకరణ మొదలగు వాటి ద్వారా విద్యార్థులకు విలువలు నేర్పాలి. చర్చల ద్వారా ప్రశ్నించుట ద్వారా, విశ్లేషణ, బ్రెయిన్ స్టార్మింగ్ (brain storming) ద్వారా విషయాన్ని అవగాహన చేయించవచ్చు. మంచి ఉపాధ్యాయుడు తరగతి గది బయట సమాజంలో అక్షరాస్యత, స్వచ్ఛత మొ॥ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో విలువలు పెంచవచ్చు. వారిలో స్నేహము, సహకారము, సమన్వయము, దయ, శాంతి మొదలైన విలువలు పెంచడానికి కవితలు, పాటలు, నాటకము మొ॥ ప్రక్రియలను ఉపయోగించవచ్చు.

సహపాఠ్య కార్యక్రమాల ద్వారా విలువలు పెంపొందించుట

విలువల విద్యకు ప్రధాన ఆధారం సహపాఠ్య కార్యక్రమాలే. పాఠ్యాంశాలు కాని అన్ని కార్యక్రమాలు సహపాఠ్యకార్యక్రమాలే. ఇవి విద్యార్థుల వికాసానికి బాగా తోడ్పడతాయి. చాలాసార్లు వీటిని స్వచ్ఛంగా నిర్వహించడం జరుగుతుంది. ఇవి చాలా వినోదభరితంగా, సృజనాత్మకంగా ఉంటాయి. ఇవి స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించబడుతున్నందు వల్ల ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య, విద్యార్థుల మధ్య చాలా సాన్నిహిత్యాన్ని, స్నేహాన్ని పెంపొందిస్తాయి. విలువలు పెంపొందే సహజ వాతావరణమేర్పడుతుంది.

యునెస్కోవారి డిలార్ కమిషన్ నివేదికలో కూడా (learning to be) విద్య యొక్క మౌలిక .... వ్యక్తిలో శారీరక, బౌతిక, భావాత్మక, నైతకతతో కూడి సమగ్ర వికాసాన్ని పెంపొందించి అతనిని ఒక సంపూర్ణ మానవునిగా రూపొందించుట. చక్కగా ప్రణాళికతతో చేసి కాని, సమర్థవంతంగా నిర్వహించబడిన సహపాఠ్య కార్యక్రమాలు విద్యా లక్ష్యాలను సాధించేందుకు బాగా తోడ్పడతాయి.

విద్య అనేది వ్యక్తిలో కేవలం సమాచారాన్ని నింపేదిగా కాక శాలీన్ని నిర్మించేదిగా ఉండాలని విలువలను పెంపొందించేదిగా సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించేదిగా ఉండేవి. వారికి తన పరిధిలోని అన్ని వనరులను ఈ దిశలో ఉపయోగించాలి.

సహపాఠ్య కార్యక్రమము కృత్యాధారంగా, పిల్లలో భాగస్వామ్య భావనను పెంపొందించాలి. స్వేచ్ఛా వాతావరణంలో వారు సృజనాత్మక అనుభూతులు పొందుతారు.

సహపాఠ్య కార్యక్రమంలో అవి నిర్వహింపబడే విధానాన్ని బట్టి వీటిని 1. తరగతి గదిలో, 2. పాఠశాలలో, 3. బడిబయట నిర్వహించబడేవిగా వర్గీకరించవచ్చు.

విలువల బోధన – విద్యార్థి కేంద్రిత పద్ధతి

1. విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ప్రేరణ కలిగించే స్నేహపూర్తి తరగతి వాతావరణం

బెదిరింపులు, పోటీలు, అపహసించే మాటలు లేకుండా స్వేచ్ఛగా వారి భావాలను వ్యక్తం చేయుటకు అవకాశం ఇవ్వడం. వారి అభిప్రాయాలకు గౌరవం, ఆదరణ లభిస్తుందన్న నమ్మకం కలిగించడం. ఉపాధ్యాయులు ఆధిపత్య భావనతో కాక, ప్రజాస్వామ్య వైఖరి కలిగి ఉండడం. విద్యార్థులు జట్లుగా ఏర్పడి, పరస్పర సహకారంతో వారికి ఇవ్వబడిన నియోజనము / పనులు చేసేలా ప్రోత్సహించడం. దీనివల్ల విద్యార్థులలో స్వార్ధభావన తగ్గుతుంది.

విద్యార్థుల ప్రేరణ, చౌరవ, తరగతిగది ఆరోగ్యకర వాతావరణానికి ఒక సంకేతం.

ఒకరికొకరు అభివాదనం చేసుకోవడం, వార్తలు పంచుకోవడం, పుట్టినరోజు, పండుగలకు అభినందనలు తెలుపుకోవడం, మొ॥నవి.

2. విద్యార్థులకు వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వడం

వాళ్ళ జీవితంలోని వివిధ అనుభవాలను, ఆలోచనలను, అభిప్రాయాలను, వ్యక్తీకరించే అవకాశాలు కల్పించడం. ఇవి వారిలో తెలియని ఆనందాన్ని, ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుంది. చర్చలు, వక్తృత్వాలు మొ॥ వాటి ద్వారా ఈ అవకాశము వచ్చిందని గొప్ప వ్యక్తుల, సంఘటనల, విధానాలను అధ్యయనం చేసి మాట్లాడే అవకాశం కల్పించాలి.

3. సృజనాత్మకతను ప్రోత్సహించుట

విద్యార్థులలో విభిన్న పద్ధతులలో ఆలోచించటం, వ్యక్తీకరించటం ఉంటాయి. వారి సృజనాత్మక వ్యక్తీకరణకు ఉపాధ్యాయుడు అవకాశం ఇవ్వడం, పాటలు, సెమినార్లు, నృత్యాలు, కవితలు, డ్రాయింగు మొదలగు వాటి ద్వారా

4. నైతిక దృష్టికోణం

విద్యార్థులు తమ ప్రస్తుత భవిష జీవితానికి సంబంధించిన ఆలోచనలు, కలలు ఉంటాయి. వారు ఎలాంటి విలువలతో కూడిన జీవితాన్ని గడపాలనుకొంటున్నారు అనేది చెప్పే అవకాశం ఇవ్వాలి. నిజాయితీ, క్రమశిక్షణ, ఇతరులను గౌరవించడం, సమయపాలన, అంకితభావం మొ॥ గుణాలు.

5. పాఠ్యాంశ సమగ్రత

ఒక పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు దానిని కేవలం పరీక్షల దృష్టితో కాక నిజజీవిత సన్నివేశాల్ని జోడించాలి. ఉదా: భారత స్వతంత్ర ఉద్యమం గురించి చెబుతున్నప్పుడు సత్యాగ్రహము, అహింస మొదలైన విషయాలు జోడించాలి. వారి జీవితాన్ని కూడా ఈ పద్ధతిలో మనసులో దాచుకోవడానికి కృషి చేస్తారు.

విద్యార్థులను భాగస్వాములను చేయుట

3.1 విలువలనేవి పరస్పర సంబంధముండేవి. వివిధ స్థాయిలో, వివిధ సబ్జెక్టులతో రకరకాలుగా అనుసంధానం చేయబడతాయి. ప్రతిపాఠంలోను ఉండే విలువలను గుర్తించి బోధించాలి. అవి వారిలో స్వీయవికాసాన్ని, సృజనాత్మకతను పెంపొందిస్తాయి. వారిలో మానవతను, శాంతికాముకతను పెంపొందిస్తాయి.

3.2 విలువల విద్య – మొత్తం పాఠశాల విధానము (approach)

పూర్తి పాఠశాల అప్రోచ్‌ను మొత్తం పాఠశాల పాల్గొంటుంది.

- పరస్పర ప్రతిభా కార్యక్రమాలు
- పరస్పర సంబంధాలు
- పాఠశాల కార్యక్రమాలు
- పాఠశాల నడుపబడే నియమనిబంధనలు
- వివిధ కార్యక్రమాలు నిర్వహింపబడే విధానము
- మంచి పద్ధతులను, మంచి నడవడికా విధానాలను పరస్పర వినిమయం
- సిబ్బంది వికాసం
- సరియైన ప్రణాళికా రచన
- వ్యక్తిని సమాజంతో అనుసంధానం
- తనను, తనతోను, సమాజంతోను సౌహార్ధత (harmony)

. విద్యార్థులు అన్వేషణ, ఆలోచన, స్వీయచింతన, ఆత్మీకరణల ద్వారా విలువలను పెంపొందిచుకొనే అవకాశాల కల్పన

కథల ద్వారా విలువలు

భాష కథలకు నిలయము. ప్రతి భాషలోను ఎన్నో మంచి, గొప్ప కథలుంటాయి. వాటిలో ఎన్నో విలువలుంటాయి. అవి ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, సందేశాన్ని, ప్రేరణను కలిగిస్తాయి.

పంచతంత్ర కథలు, హితోపదేశం మొ॥నవి ఎన్నో విలువలను బోధిస్తాయి. రామాయణ, మహాభారత, ఉపనిషత్కథలు ఎన్నో విలువల నిలయాలు. సంస్కృత సాహిత్యంలో కూడా మానవజీవితానికి ప్రేరణనిచ్చే ఎన్నో గొప్ప అంశాలున్నాయి. సార్వజనీనతను తెలిపే విద్యాదదాతి వినయం, పరోపకారాయ ఫలంతి వృక్షా: వసుదైక కుటుంబము.

హిందీ సాహిత్యంలో గొప్ప ప్రేరణదాయక కవితలున్నాయి. హల్దీఘాట్, ఝాన్సీ కీ రాణి, రామాయణ్, పంచవటి వంటివి హృదయాన్ని స్పృశించే అంశాలు. వో ఖూన్ కహో కిస్ మత్‌లబ్ కా జిస్‌మే స్వదేశ్ కా షోర్ నహీ (స్వదేశంపై ప్రేమలేని ఆ రక్తం ఎందుకు), ఖూబ్ లడీ మర్దాని వో తో, ఝాన్సీవాలీ రాణీ థీ (అద్భుతంగా పోరాడిన వీరవనిత, ఆమ్ ఝాన్సీరాణి), ముఝే తోడ్‌లేనా వనమాలి ఉస్ పథ్‌పర్ దైనా ఫేంక్ మాతృభూమి పర్‌శీష్ చఢానే జిస్ పథ్ జీతే వీర్ అనేక్ (మాతృభూమి కోసం శిరసునర్పించదానికి వీరులనేకం వెళ్ళే ఆ దారిలో, ఓ తోటమాలీ నన్ను తుంచి అక్కడ పడవేయి)

జయ శంకర ప్రసాద్ యొక్క కామాయని – అనేక ఆటుపోటులను తట్టుకొనే మానవతా పటిమ. జాతీయతా భావాలకు ఆలవాలమైన మైథిలీ శరణ గుప్తా కపోతాలు, నిరాశ, సుమిత్రానందన్ పంత్, సోహన్‌లాల్ ద్వివేది, దినకర్, మొ॥నవి.

భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో శరత్ చంద్రబోస్, బంకించంద్ర చటోపాధ్యాయ, రవీంద్రనాథ్ ఠాగూర్ మొ॥వారి రచనలు ఎంతో ప్రేరణదాయకమైనవి.

కథలు ఎన్నో గొప్ప వ్యక్తిత్వాలను రూపొందించాయి. 'శ్రావణకుమారుని కథ' – మహాత్మా గాంధీకి ఎంతో ప్రేరణనిచ్చి జీవితాంతం ఆయన తల్లిదండ్రులకు సేవచేసేలా చేసింది. రామాయణ మహాభారత కథలు ఛత్రపతి శివాజీకి ప్రేరణ.

ఈ క్రింది కథను చూడాలి.

ఒక బాలుడు ఒక కొత్త విద్యాలయంలో ప్రవేశించాడు. అక్కడ ప్రధానాచార్యులు శ్రీ వేణుమాధవ దాస్ పంచె, లాల్చీ ధరించి సాధారణ వేషంలో ఉన్నారు. ఆయనను చూసి ఆ బాలుని మనసులో ఒక ప్రశ్న తలెత్తింది. విద్యాలయ ప్రధానాచార్యులే ఇలా పంచె లాల్చీ ధరించి బడికి వస్తుంటే నేనెందుకు రాకూడదు? నేను కూడా ఈ బడిలో విద్యార్థినే కదా! అనుకున్నాడు. బాలుడు ఇంటికొచ్చాడు. అక్కడ అతని దృష్టి స్వామి వివేకానంద చిత్రపటంపై పడింది. ఇట్టి దుస్తులు ధరించి వివేకానందుడు ప్రపంచమంతటిలోనూ ఖ్యాతికెక్కాడు. నాకు ఈ కోటు, ప్యాంటు ఎందుకకు? బాలుని మనసులో భారతీయ వేషధారణ విషయంలో పట్టుదల ఏర్పడింది. మర్నాడే ఆ బాలుడు పంచె, లాల్చీ ధరించాడు. అది చూసి అతని తండ్రి కోపగించాడు. కాని ఆ బాలుడు ధృఢంగానే చెప్పాడు 'నాన్నగారూ! ఇది మన జాతీయ వేషం. ఇది నా ఒంటికి బావుండలేదా! మనం భారతీయులం. మనకు తగిన దుస్తులను మనం ధరించాలి తప్ప, ఆంగ్లేయుల కోటు, ప్యాంటు మనకెందుకు? అన్నాడు. ఆ విధంగా ఆ బాలునికి బాల్యంలోనే భారతీయ వేషభాషలపై అభిమానం ఏర్పడింది. అతడే సుభాష్ చంద్రబోస్.

ఇంకో కథ గమనించండి.

ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో విద్యార్థులందరికీ గణితంలో కొన్ని ప్రశ్నలు ఇచ్చి ఇంటిపనిగా చేసుకురమ్మన్నారు. ఒక విద్యార్థి అన్నింటినీ సమర్థవంతంగా పూర్తిచేశాడు. ఒక లెక్క సరిగా చెయ్యలేక తన అన్న ద్వారా తెలుసుకొని పూర్తి చేశాడు. మర్నాడు తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందరి విద్యార్థుల ఇంటిపనిని చూశాడు. కాని అందరిలో ఆ బాలుడొక్కడే అన్ని లెక్కలు చేశాడు. అందుకు అతనిని అభినందించి ఒక కలాన్ని ఆ బాలునికి బహుమతిగా ఇవ్వబోయాడు. కానీ ఆ బాలుడు వెక్కివెక్కి ఏడుస్తూ "మాష్టారూ! నేను అన్ని లెక్కలూ నా స్వతహాగా చెయ్యలేదు. ఒక లెక్క మా అన్న ద్వారా తెలుసుకొని చేశాను. అన్నీ నేనే చేశానని అబద్ధం చెప్పాను. నాకు బహమతి కాదు శిక్ష వెయ్యండి" అంటూ ప్రార్థించసాగాడు. ఆ బాలుని సత్యసంధతకు మెచ్చుకొని ఉపాధ్యాయుడు "ఈ బహుమతి ఇప్పుడు నీ సత్యసంధతను మెచ్చుకొని ఇస్తున్నాను. తీసుకో!" అని ఇచ్చాడు. ఆ బాలుడే మహాత్మాగాంధీ రాజకీయ గురువైన గోపాలకృష్ణ గోఖలే.

గొప్పవారి జీవితాల ద్వారా విలువల బోధన

గొప్పవారి జీవిత చరిత్రలు, స్వీయచరిత్రలు, విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేస్తాయి, ప్రేరణనిస్తాయి. ఆంగ్లేయ ఉపాధ్యాయులతో పాటు సమాన వేతనం ఇవ్వనంతవరకు తాను జీతమే తీసుకోనని చెప్పి, వారితో సమానంగా జీతం ఇచ్చిన తరువాత మాత్రమే జీతం తీసుకున్న జగదీష్ చంద్రబోస్ నేటి యువతకు ప్రేరణా స్రోతస్సుగా నిలుస్తాడు. ఒక విదేశీ జట్టుకు కోచ్‌గా ఉ

ండటానికి నిరాకరించిన మాజీ భారత హాకీ జట్టు కెప్టెన్ మేజర్ ధ్యాన్‌చంద్ దేశభక్తికి గొప్ప ప్రతీక. ఎంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ఆయన ఆ పదవిని అంగీకరించలేదు. "నేను ఒక విదేశీ జట్టుకు కోచ్‌గా ఉండి, ఆ జట్టు భారత జట్టును ఓడిస్తే ఇతరులకు నేను ముఖం చూపిస్తాను" అని ఆయన మాటలు ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి.

సత్యం, అహింసల ఆధారంగా తన జీవితాన్ని రూపొందించుకున్న మహాత్మాగాంధీ తాను చనిపోయిన తరువాత తన చితాభస్మాన్ని భారతదేశపు పొలాల్లో చల్లాలని, తన చిన్ననాటి జీవితాన్ని గడిపిన ప్రయాగ వద్ద గంగానదిలో కలపాలని చెప్పినవాడు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ. "కలలు కనండి, కలలను సాకారం చేసుకోవడానికి కృషి చేయడం" అని చెప్పిన డా. అబ్దుల్ కలామ్ ఎల్లప్పుడు స్మరించదగిన వారే. వారి జీవిలనుండి ఎన్ని విషయాలనైనా గ్రహించవచ్చు.

ఈ క్రింది కొన్ని సంఘటనలను గమనించండి.

1. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, 2. జగదీష్ చంద్రబోస్, 3. అబ్దుల్ కలామ్, 4. మహాత్మాగాంధి మొ॥ వారి జీవితంలోని ప్రేరణదాయక సంఘటనలు

పై కథలపై మీ అభిప్రాయం ఏమిటి?

ఇవి ఏ విలువలను బోధిస్తున్నాయి?

ఇవి విద్యార్థులపై ఏ విధమైన ప్రభావాన్ని కలిగిస్తాయి?

ఇంకో కథను పరిశీలిద్దాం

2వ తరగతి – 38వ పేజీ – విలువల విద్య – సిద్ధార్థుడు, దేవదత్తుడు

పై కథలో నీవు గమనించిన నీతి ఏమిటి?

విలువల విద్య – కొన్ని పద్ధతులు

కేవలం విషయాన్ని వివరించడం మాత్రమే కాక వారికి అనుభవాలు కలగజేసినప్పుడు విలువల అభ్యసనం బాగా జరుగుతుంది. అతని వైఖరులు, విలువలు బాగా పెంపొందుతాయి. ఆచరణాత్మకంగా, అనుభవపూర్వకంగా, భాగస్వామ్య పద్ధతి ద్వారా నేర్పడం ఎంతో ముఖ్యంగా ఇలాంటి కొన్ని కృత్యములను, పద్ధతులను ఈ క్రింద ఇవ్వడం జరుగుతుంది.

అ) నిశ్శబ్దతను పాటించుట (Silent sitting)

నిశ్శబ్దంగా కూర్చుని తనను తాను పరిశీలించుకోవడం ఇందులో ప్రధానం. దీనివల్ల చంచలంగా ఉన్న మనస్సు ప్రశాంతత వైపు మరలుతుంది. ఏకాగ్రత పెంపొందుతుంది. ఆలోచనలో స్పష్టత, జ్ఞాపకశక్తి, ఆరోగ్యము, ఉత్సాహములు పెరుగుతాయి. ఇలా నిశ్శబ్దంగా ఉండడం వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుట, ఇతరులతో సత్సంబంధాలు పెరుగుట, నకారాత్మక భావనలు తగ్గుట, ప్రశాంతతను అనుభూతి చెందుట జరుగుతాయని ప్రయోగాలు, పరిశీలను తెలియజేస్తున్నాయి.

ఈ విధానాన్ని అన్ని తరగతులలో, సబ్జెక్టులలో కూడా అవలంభించవచ్చు. ప్రతి తరగతి ప్రారంభానికి ముందు రెండు నిముషాలు నిశ్శబ్దంగా కూర్చోమని చెప్పవచ్చు. ఇది తరగతికి విద్యార్థులను సంసిద్ధం చేస్తుంది.

ఆ క్రమం ఇలా ఉండాలి

. అందరూ నిటారుగా కూర్చోండి.
. కళ్ళు మూసుకోండి
. వెన్నెముక నిటారుగా పెట్టి, చేతులు తొడలపై పెట్టండి
. మీ శ్వాసను గమనించండి
. కేవలం మా ఉచ్ఛ్వాస నిశ్వాసాలను మాత్రమే గమనించండి
. చాలా నిదానంగా గాలిని లోపలికి పీల్చండి. నిదానంగా బయటకు వదలండి
. మీ మనసును పూర్తిగా మీ శ్వాసపైనే కేంద్రీకరించండి.
. రెండు నిముషాల తర్వాత మీ రెండు అరచేతులను రుద్దుకోండి
. అరచేతులను రెండు కళ్ళపై పెట్టండి
. ఇప్పుడు నెమ్మదిగా కళ్ళు తెరవండి

ఎఋంఋుశ్రీ జుఇజూవతీఅవఅఎవం:

ఉపాధ్యాయులు సంకేతాలు, పోస్టర్‌లు, ఛార్టులు, కార్టూన్‌లు, గ్రాఫ్‌లు, ఫోటోగ్రాఫ్‌లు, చిత్రలేఖనము, బొమ్మలు, శ్రవణ, శారీరక కదలికల అనుభవము ద్వారా బాగా విలువల, వైఖరుల ప్రసారం చేయవచ్చు. ఇవి ముఖ్యంగా పాఠశాల ప్రాథమిక

స్థాయిలలో బాగా ఉపయోగపడతాయి.

కథలు చెప్పుట

కథలు పిల్లలపై అద్భుతమైన ప్రభావాన్ని కలుగజేస్తాయి. అతి ప్రాచీన కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా కథలు చెప్పడం అనే ప్రక్రియ బాగా ఉపయోగించబడుతున్నది. ముఖ్యంగా ఇళ్ళలో పెద్దవాళ్ళు పిల్లలకు కథలు చెబుతుంటారు. అవి పంచతంత్ర కథలు, జాతక కథలు, ఈసోప్ కథలు, అరేబియన్ నైట్స్, భారత రామాయణ కథలు, ఆకాశరామన్న కథలు.

ప్రాథమిక స్థాయిలో పిల్లలపై కథల ప్రభావం అద్భుతం. కథలు చెప్పే ఉపాధ్యాయులను పిల్లలు అమితంగా ఇష్టపడతారు. ఇవి వారిలో ఆసక్తిని, సృజనాత్మకతను పెంచుతాయి. కథల ద్వారా ఎన్నో విలువలు పెంపొందిచవచ్చు. నిజాయితీ, పెద్దలను గౌరవించుట, సత్యమును పలుకుట, అహింస, తల్లిదండ్రులకు సేవ చేయుట, దేశభక్తి మొ॥నవి.

. కథను చెప్పిన తరువాత దానినుండి ఏమి గ్రహించారో అడగవచ్చు – ఏ పాత్ర వారికి నచ్చింది
. విలువను చెప్పి కథ రాయమని చెప్పవచ్చు. ఉదా: నిజాయితీ, సహనము, క్రమశిక్షణ మొ॥నవి
. నిజజీవిత సన్నివేశమును చెప్పమనుట
. ఒక్కొక్కరు ఒక వాక్యం చెబుతూ కథ పూర్తి చేయుట

నటించుట (Enacting)

ఏదైనా ఒక భావాన్ని నటన రూపంలో వ్యక్తం చేయడమే నటించుట. విభిన్నపాత్రలు ప్రేక్షకులపై తమ ప్రభావాన్ని కలుగజేస్తాయి. పాఠాలలోని కథలను, పాఠ్యాంశాలను కథలుగా వ్రాసి విద్యార్థులచే నటింపజేయవచ్చు. role plays కూడా పిల్లలపై మంచి ప్రభావాన్ని కలగజేస్తాయి.

బృందగానం:

బృందగానం విలువలు పెంపొందించుటలో ఒక అద్భుత ప్రక్రియ. స్వరాలు కలిస్తే హృదయాలు కలుస్తాయి. కలిసి ఆడడం, కలిసి పాడటం మంచి ప్రభావాన్ని కలిగిస్తాయి. పాటల ద్వారా పర్యావరణ పరిరక్షణ, దేశభక్తి, సంస్కృతిక భావన మొదలైన ఎన్నో విలువలు పెంపొందించవచ్చు.

ఈ రోజు ప్రచార, ప్రసార మాధ్యమాల వల్ల ఎన్నో అంశాలు మనం తరగతి గదిలోనికి తేవచ్చు.

సామూహిక కార్యక్రమాలు (group activities)

సామూహిక కార్యక్రమం వల్ల కలిసి పనిచేయడం, స్నేహము, ఒకరిని ఒకరు గౌరవించుకోవడం, పెంపొందుతాయి. కలిసి పనిచేయడంలో ఆనందం ఉంది. జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన ముఖ్యమైన గుణం ఇది. ఈనాడు ఏ రంగంలో ముందుకు వెళ్ళాలన్నా బృందాలలో పనిచేయడం, బృందాలను నిర్మాణం చేయడం ముఖ్యమని గుర్తించారు.

. ఆటలు
. సామూహిక చర్చలు
. సామూహిక ప్రాజెక్టులు
. సామూహికంగా నేర్చుకోవడం

పాత్రాభినయం (role plays)

ఏదైనా ఒక సన్నివేశాన్ని తీసికొని ఇద్దరు అంతకంటె ఎక్కువమంది నటించడం. సామాజిక సమస్యలు, వర్తమాన అంశాలు ఏవైనా కావచ్చు.

. పర్యావరణ పరిరక్షణ
. తల్లిదండ్రులు – పిల్లల మధ్య సంబంధాలు
. వృద్ధుల సమస్యలు
. దీనిలో పాఠాలను కథలుగా మార్చవచ్చు. ఉదా: ఆవు – పులి కథ

చర్చ (Discussion)

ఏదైనా ఒక అంశాన్ని ప్రతిపాదించి దానిపై వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేయమనవచ్చు. అవి సామాజిక, రాజకీయ, నైతిక అంశాలు కావచ్చు.

ఉదా: ఈ క్రింది అంశాలు
. సామాజిక న్యాయం
. పర్యావరణ పరిరక్షణ

.        ఉగ్రవాదం
.        స్త్రీలపై అత్యాచారాలు
ఈ సమస్యలను చర్చించడం ద్వాఆ
.        విలువలపై స్పష్టీకరణ ఏర్పడుతుంది. తాను జీవితంలో ఏ దిశలో వెళ్ళాలి అనే అంశం తెలుస్తుంది. ఆలోచనలో స్పష్టత వస్తుంది.
.        ఆత్మచింతన జరుగుతుంది. ఏది ముఖ్యం. ఎక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి. ఎవరి భావాలు ఎలా ఉన్నాయి. నేను నా తప్పులను ఎలా సవరించుకోవాలి. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని, భవిష్యత్ ప్రణాళిక తయారుచేసుకొని ముందుకు వెళ్ళాలి.
.        ప్రతిరోజు కార్యక్రమం దినచర్య వ్రాయుట
.        తన ప్రగతికి ప్రణాళిక నిర్దేశించుకొనుట
.        తన ప్రగతిని ఒక గ్రాఫ్ లేదా చార్ట్ రూపంలో వ్రాయుట

సాహితీ నైపుణ్యాలు (Literary skills)

విద్యార్థులకు వ్యాసాలు, కవితలు, కథలు, చిత్రలేఖనము మొదలగు వానిలో ప్రోత్సహించాలి. వాటిని పాఠశాల వార్తాలేఖలలో (Newsletters), మాగజైన్‌లో ప్రచురించాలి.

బ్రెయిన్ స్టార్మింగ్ (Brain Storming)

విద్యార్థులకు ఒక అంశాన్ని / సమస్యను / భావనను ఇచ్చి వారి అభిప్రాయాలను వ్యక్త చేయమనవచ్చు. వారు చెబుతూపోతుంటారు. వారి అభిప్రాయంలోనిదా కాదా అనేది ఉండదు. వారి అభిప్రాయాలన్నింటిని క్రోడీకరించి తదుపరి చర్యలకు ఉపక్రమించాలి.

డిబేట్ (Debate)


ఏదైనా ఒక అంశాన్ని(శీజూఱఛ) ఇచ్చి దానిపై సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ (టశీతీ ఖఅ ఖస్త్రుఱఅర్) మాట్లాడడానికి ప్రోత్సహించుట. కొందరు అనుకూలంగా, కొందరు వ్యతిరేకంగా మాట్లాడతారు. దీనివల్ల బాగా మాట్లాడటం, లోతుగా విశ్లేషణాత్మకంగా ఆలోచించడం. ఆత్మ..... పెంపొందడం, అవతలివాళ్లు చెప్పేది వినడం, తన భావాలను స్పష్టంగా, బాగా చెప్పడం అలవాటవుతుంది. ఉదాహరణకు కొన్ని అంశాలు: 1. ప్రసార మాధ్యమాల వల్ల మంచి జరుగుతున్నదా? 2. సమాజంలో మహిళల భాగస్వామ్యం, 3. మన విద్యలో విలువలున్నాయా? 4. భారత ప్రజాస్వామ్యం విజయవంతమవుతున్నదా?

వారసత్వ సందర్శనలు (heritage walks)

ప్రసిద్ధ వారసత్వ ప్రదేశాలను సందర్శించడం మన వారసత్వాన్ని తెలుసుకోవడమే. వాటి నుండి ప్రేరణ పొంది ప్రగతిపథంలో పయనించాలి. వాటిని సంరక్షించుకోవాలనే భావన కలగజేయడం.

Personal identity

ఒక వ్యక్తి విభిన్న పాత్రలను నిర్వర్తించాల్సి ఉంటుంది. కుటుంబాలలో, వృత్తిలో, సమాజంలో, తోటివారతో, వీటన్నింటిని సరిగ్గా నిర్వర్తించే ప్రేరణ కలిగించాలి. అప్పుడే అతని సమర్థత పెరుగుతుంది. సరైన వ్యక్తిగా సమాజంలో గుర్తింపు వస్తుంది.



సాంకేతిక పరిజ్ఞానం, ప్రచార మాధ్యమాలు

21వ శతాబ్దం రెండు విషయాలకు ప్రసిద్ధి. 1. సాంకేతిక పరిజ్ఞానం, 2. ప్రచార మాధ్యమాలు. విలువలు పెంపొందించడానికి వీటిని విస్తృతంగా ఉపయోగించాలి. పవర్‌పాయింట్, ఫిల్మ్‌క్లిప్స్, వారసత్వ ప్రదేశాలు చూపడం మొదలగు వాటి ద్వారా.

ఇతరమైన బడిబయటి కార్యక్రమాలు

. విద్యా సంబంధ పర్యటనలు, విజ్ఞానయాత్రలు
. విద్యాసంబంధ శిబిరాలు
. పర్వతారోహణ మొదలగు సాహస కార్యక్రమాలు
. పరిశ్రమలు, ఇతర సంస్థలలో స్వల్పకాలిక ప్రాజెక్టులు, అధ్యయన కార్యక్రమాలు న్విహించుటకు నిర్వహించేందుకు సహకరించుట

పై కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రణాళిక తయారుచేసే దశ నుండి ఫీడ్‌బాక్ దశవరకు అన్ని కార్యక్రమాలు శ్రద్ధతో పాల్గొనడం అవసరం. అప్పుడే కార్యక్రమం విజయవంతమవుతుంది. కార్యక్రమంలో పాల్గొన్నవారికి మంచి అనుభవం, విలువలు పెంపొందుతాయి.

ఇతర కార్యక్రమాలు

ఇతర రకాలైన కార్యక్రమాలు కొన్ని సాధారణమైనవి, కొన్ని ప్రత్యేకమనవి ఈ క్రింది విధంగా వర్గీకరించబడ్డాయి.

అ) ఒక సంస్థగా పాఠశాల (నియమాలు, నిబంధనలు, సంప్రదాయాలు, గుప్త ప్రణాళిక, పద్ధతులు మొ॥నవి)
. హౌస్ విధానము / విద్యార్థుల స్వీయ ప్రభుత్వం – ఎన్నికలు, ప్రమాణ స్వీకారం, పాఠశాల పార్లమెంట్ మొ॥నవి
. హౌస్‌ల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు
. పాఠశాల అసెంబ్లీ
. క్లబ్‌లు / సంఘాలు / సమావేశాలు
. జాతీయ దినాలు, పండుగలు, ఇతర ముఖ్యమైన దినముల నిర్వహణ
. వివిధ ఉత్సవముల నిర్వహణ
. పాఠశాల దినోత్సవం
. ఆటల దినము
. వీడ్కోలు దినము
. పాఠశ్యాల మాగజైన్ / వార్తాప్రదర్శి
. ప్రదర్శనలు

పై కార్యక్రమాలు పాఠశాల స్థాయిలోను, తరగతి స్థాయిలలోను నిర్వహించడం వల్ల దీర్ఘకాలికంగా అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. పాఠశాల స్థాయిని, వాతావరణాన్ని మెరుగుపరుస్తాయి.

1) ఒకటి లేదా అంతకంటె ఎక్కువ కార్యక్రమాలు ప్రతి విద్యార్థి పాల్గొనాలి.
2) కార్యక్రమాలు యాంత్రికంగా, మొక్కుబడిగా జరగరాదు. అవి ప్రేరణదాయకంగా, ఉత్సాహాన్నిచేదిగా ఉండాలి.

ఆ) ఒక సమాజంగా పాఠశాల
. తరగతి గదులను, పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయుట
. శ్రమదానం – ఉదా: పాఠశాల ఆటస్థలమును చదునుచేయుట, కంచె వేయుట మొ॥నవి
. మొక్కలు నాటటం, పాఠశాల తోటను పెంచుట
. పాఠశాల ఉత్సవాలను, పండుగలకు ముఖ్యమైన దినములను తరగతి గదులను, పాఠశాలను అలంకరించుట
. బల్లలు కుర్చీలకు పాలిషింగ్ చేయుట, సున్నాలు కొట్టు
. తలుపులు, కిటికీలకు రంగులు వేయుట
. రెమెడియల్ టీచింగ్: తోటి విద్యార్థులకు చదువులో సహకరించుట
. గ్రంథాలయం, ప్రయోగశాల మొ॥ వానిలో సహాయము అందించుట
. పాఠశాల భోజనం తయారీలో, వడ్డనలో, హాస్టల్ పనులలో సహాయం చేయుట
. పాఠశాల విహారయాత్రలు
. పర్యటనలు, కార్యశాలలో భాగస్వాములగుట, సహాయం అందించుట. ఉదా: అక్షరాస్యత, జాతీయ సమైక్యత, జనాభావిద్య,

సామాజిక చైతన్యం మొ॥నవి.

2) సమాజ అభివృద్ధికి కారకంగా పాఠశాల / పాఠశాల బయట నిర్వహించే కార్యక్రమాలు

సమాజ సేవా కార్యక్రమాలు – అక్షరాస్యత, రెమెడియల్ టీచింగ్ మొ॥నవి

. స్వచ్ఛత, ఆరోగ్యము, మద్యపానం మాన్పించుట, అక్షరాస్యత, జనాభా, పర్యావరణం, జంతువులను ప్రేమించుట, సర్వేల నిర్వహణ, వీధి నాటకాలు మొ॥వాని నిర్వహణలో పాల్గొనుటకు ప్రోత్సహించడం. దీనివల్ల సమాజంలో ఆరోగ్యము, శిశుమరణాలు, స్త్రీ పురుష సమానత్వము, మొదలగువానిపై చైతన్యం పెరుగుతుంది.

. వివిధ సంస్థలు నిర్వహించే చైతన్య కార్యక్రమాలలో పాల్గొనుట.

. సమాజాభివృద్ధి కార్యక్రమాలు, రోడ్లు, భవనాలు, బావులు, చెరువుల నిర్మాణంలో, సామాజిక అడవుల పెంపకంలో పాల్గొనుట.

. వృద్ధులు, అంధులు, రోగులకు సేవలందించాలి.

. ప్రకృతి విపత్తులలో, ప్రమాదాలలో, కొట్లాటల సందర్భంగా సహాయ కార్యక్రమాలలో పాల్గొనాలి.

. రక్తదాన శిబిరాలు, నేత్ర చికిత్సా శిబిరాలు మొదలగు వానిని నిర్వహించుట, పాల్గొనుట

. వినోదాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనుట

ఆరోగ్య శారీరక కార్యక్రమాల ద్వారా విద్య

ఆరోగ్య శారీరక కార్యక్రమాల ద్వారా చాలా విలువలను పెంపొందించవచ్చు. సహకారము, సమగ్రత, సహనము, నమ్మకం, సామూహిక భావన, నియమాలను అనుసరించడం, నిర్వహణాసామర్థ్యము, మానవహక్కులు, శారీరక మానసిక ఆరోగ్యము, నెట్‌వర్కింగ్, ప్రతివ్యక్తి యొక్క భాగస్వామ్యము మొదలైన చాలా విలువలు పెంచవచ్చు.

ఆటలు, ఎన్.సి.సి., స్కౌట్స్, రహదారి భద్రత, రెడ్‌క్రాస్, ఎన్.ఎస్.ఎస్, ద్వారా చాలా విలువలు పెంపొందించవచ్చు.

ఐ.ఓ.సి. కార్యశాలలో

2005లో ఒలింపిక్ విద్యావిలువల కార్యక్రమాలు (olympic Value Education Programme) ద్వారా ఈ క్రింది విలువలను పెంపొందించవచ్చునని భావించింది.

ప్రయత్నంలో ఆనందం – యువకులు వారితో వారు, మరియు తోటివారితో శారిరిక కృత్యాలు, కదలికలు, ఆటలలో పోటీపడడం ద్వారా శారీరక, బౌద్ధిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు.

నిజాయితీ :– ఆటలలో నిజాయితీ, సమాజంలో, జీవితంలో నిజాయితీని పెంపొందిస్తుంది.

ఇతరులను గౌరవించుట:– విభిన్న జాతులు, వైవిధ్యాలతో కూడిన ప్రపంచంలో కలిసి జీవించడం, వ్యక్తిగత శాంతియుత ప్రవర్తన, అంతర్జాతీయ శాంతి పెంపొందించవచ్చు.

అత్యున్నత సామర్థ్యాలు పెంపొందించడం:– యువకులు సకారాత్మకత, ఆరోగ్యభావన, అత్యున్నత ప్రమాణాల సాధన, భావన కలిగించుట శరీరము, సంకల్ప శక్తి, మనస్సుల మధ్య సంతోషం – అభ్యసనమనేది కేవలం మనస్సుకు సంబంధించినది కాదు. పూర్తి శరీరానికి సంబంధించినది.

శారీరక అక్షరాస్యత, కదలికల ద్వారా నేర్చుకోవడం అనేది నైతిక, బౌద్ధిక అభ్యసనానికి తోడ్పడుతుంది.

తరగతి గది

తరగతిగది ఒక చిన్న సంస్థలాంటిది. ఇది పాఠశాల అనే సంస్థలో ఇది ఒక సంస్థ. దీనికి దాని ప్రత్యేకత ఉంది. ఒక గుర్తింపు ఉంది. ఒక సమానత్వము ఉంది. దానిలోని సభ్యులు వికసించడానికి తరగతిగది తోడ్పడగలదు. ఇది ఇంటిబయటి ఇల్లు. అవకాశాల వేదిక. విలువల విద్యకు వాళ్ళ స్థలం – ఉపాధ్యాయునికి విద్యార్థులతో ఉండే సత్సంబంధం విద్యార్థులకు నకారాత్మక ప్రభావాల నుండి కాపాడి ముందుకు నడిపిస్తుంది.

తరగతిగది ఒక నాయకత్వ శిక్షణకు మాధ్యమము. అది సహకార భావనకు వేదిక. తరగతి గదికి నాయకుని నియమిస్తారు. తరగతి గదిని కొన్ని సమూహాలు విభజిస్తారు. వాటికి మళ్ళీ నాయకులుంటారు. వారు ఒకరికొకరు సహకరించుకొంటుంటారు. తరగతి నాయకులకు, సమూహ నాయకులకు అప్పుడప్పుడు మార్చడం ద్వారా ఎక్కువమందికి అవకాశం ఇవ్వవచ్చు.

తరగతి గదిలో వివిధ కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహింపజేయవచ్చు. దీని ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొనే అవకాశాలను ఇవ్వవచ్చు.

. కుడ్యపత్రులు (ఖుశ్రీశ్రీ ఖుస్త్రుఓఅఅవం) ద్వారా విద్యార్థులు సృజనాత్మక వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వవచ్చు.

. తరగతిగది ఇల్లు కాని ఇల్లు. విద్యార్థులు పరస్పరం నేర్చుకొనే అవకాశం ఇవ్వవచ్చు. వారి మధ్య స్నేహబంధాన్ని బలోపేతం

అయ్యేటట్లు శ్రద్ధ వహించాలి.

పాఠశాల క్రమశిక్షణకు మార్గదర్శకములు

పాఠశాలలో విద్యార్థులు ఎలా మెలగాలో లేక ప్రవర్తించాలో విద్యార్థులకు స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం. ఏ సందర్భంలో ఎలా ఉండాలో వారికి ముందుగానే తెలియజేయాలి. ఇవి తయారు చేసేటప్పుడు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేలు, సలహాలు తీసుకోవాలి. గత అనుభవాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఎవరెవరి బాధ్యతలో ఏంటో కూడా తెలియాలి. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, సమాజం యొక్క బాధ్యతలో స్పష్టం చేయాలి.

ఉదాహరణలు:

విద్యార్థులకు సంబంధించిన మార్గదర్శకాలు.

1. ఉదయపు పాఠశాల అసెంబ్లీ:- అసెంబ్లీకి వచ్చేటప్పుడు వరుసలో రావాలి. అసెంబ్లీ జరిగేటప్పుడు కార్యక్రమంలో సరిగా పాల్గొనాలి. నిశ్శబ్దంగా తరగతి గదికి వెళ్ళాలి.
2. పాఠశల ఆస్థిని, సామగ్రిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి. గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, సంగీతం, కళలగది మొదలగు వాటిని తగు పద్ధతిలో ఉపయోగించుకోవాలి.
3. వరండాగదులలో క్రమశిక్షణతో ఉండాలి.
4. ఆటస్థలంలోని కార్యక్రమాల్లో చురుకుగా, శ్రద్ధగా పాల్గొనాలి. గెలవడం, ఓడిపోవడమనేది సహజం. సదుద్దేశ్యంతో పాల్గొనడం ముఖ్యం.
5. మధ్యాహ్న భోజన సమయంలో శ్రద్ధగా అన్నం క్రింద పడవేయకుండా భోజనం చేయాలి. మనం అనేది మన మిత్రులతో పంచుకోవచ్చు.
6. నీవల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగితే, పొరపాటైందని చెప్పు.
7. ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూచుకోవడం.
8. ఏదైనా సభాకార్యక్రమాలు జరిగేటప్పుడు నిశ్శబ్దంగా విను. సభలోనికి వచ్చేటప్పుడు, వెళ్ళేటప్పుడు క్రమశిక్షణ పాటించవలెను. నీకు నచ్చినప్పుడు చప్పట్లతో అభినందించు.

పై సూచనలను పాఠశాల సైన్స్ / బోర్డుపై గోడలపై, తరగతి తడులలో వాన్ పెట్టాలి. అవి నిరంతర విద్యార్థులపై ప్రభావాన్ని చూపిస్తాయి.

ఆత్మవిశ్వాసం గల వ్యక్తిత్వం పెంపొందించాలి

మంచి ఆత్మవిశ్వాసం గల వ్యక్తులను తయారుచేయడానికి పాఠశాలను ఒక నిర్దిష్ట కార్యప్రణాళిక అవసరం. వారి మంచి ప్రవర్తనను గుర్తించడం, ప్రోత్సహించడం చాలా ముఖ్యం. ఇవి విద్యార్థులపై ఎంతో ప్రభావాన్ని పెంపొందిస్తాయి.

1. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక మంచి ఉంటుంది. దానిని గుర్తించి ప్రశంసించాలి. ఆటస్థలంలో లేదా పాఠశాల ఆవరణలో దొరికిన పర్సును తెచ్చి ఇచ్చిన విద్యార్థిని పాఠశాల అసెంబ్లీలో ప్రశంసించాలి.
2. పాఠశాలలో మంచి ప్రవర్తన కనబరచిన విద్యార్థులకు పాఠశాల తరఫున ధృవపత్రము అందించుట.

ఉత్తమ ప్రవర్తన కొరకు కొన్ని కృత్యాలు

ఉపాధ్యాయులు విద్యారుఽథలలో ఉత్తమ వ్యక్తిత్వం కొరకు ఈ క్రింది కృత్యాలు చేయవచ్చు.

. తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యంతో కూడిన అభ్యసన ప్రక్రియ.
. విద్యార్థులలో ఏ విలువలు ఉండాలనుకుంటున్నారు ఆ విలువలు తాను అలవరచుకోవడం.
. సృజనాత్మక ఆలోచన, సరియైన నిర్ణయాలు తీసికొనేలా విద్యార్థులను సమూహాలలో చర్చింపజేయుట. దీనివల్ల వారిలో సహకారభావన, కలిసి పనిచేయడం అలవాటవుతాయి.
. ప్రతి విద్యార్థికి అవకాశం కల్పించుట
. విద్యార్థికి తనతో తనకు తోటి విద్యార్థులతో సత్సంబంధాలు పెంపొందేలా సహకరించుట.
. సమాజ సేవా భావాన్ని పెంపొందించుట. సమీపంలో ఉన్న ముఖ్యంగా కష్టాలలో ఉన్నవారికి ఉపేక్షిత వర్గాలకు సేవ చేసేలా ప్రేరణ కలిగించుట.

3.2.5 ప్రతిరోజు ప్రేరణ

ఇవి ప్రేరణకు, విలువలను దోహదం చేస్తాయి.

1. ప్రశాంత వాతావరణంలో ప్రార్థన
2. ఒక చిన్న ఉపన్యాసం

3. పద్యం
4. కథ
5. ప్రేరణదాయక అనుభవం
6. గొప్పవారి జీవిత ఘటనలు
7. సూక్తులు
8. వార్తలు

3.2.6 పాఠశాల / తరగతి గది ప్రదర్శనా బోర్డులు

ఈ ప్రదర్శనా బోర్డులపై మంచి సూక్తులు, వ్యాసాలు కవితలు, కథలు, అభిప్రాయాలు మొ॥నవి ఉంచాలి.

ఇవి సమగ్రత, నిజాయితీ, శాంతి, ప్రేమ, అహింస, సత్ప్రవర్తన, దయ, గౌరవం మొదలగు విలువలను పెంపొందించే అంశాలనఖు ఒక వారంపాటు ఉంచుతూ ఉండవచ్చు.

3.2.7 విలువలను పెంచే కార్యక్రమాలు

విలువలపై చైతన్యాన్ని పెంచే కార్యక్రమాలు నిర్వహించవచ్చు. ఇవి విద్యార్థులకు, తల్లిదండ్రులకు కూడా నిర్వహించవచ్చు.

1. ఉపన్యాసాలు, చర్చలు
2. డిబేట్లు (debates)
3. ప్రదర్శనలు (exhibitions)
4. కళా, సంగీత కచ్చురీలు, సభలు (music concerts)
5. ప్రదర్శనా బోర్డు పోటీలు
6. ప్రేరణదాయకమైన సినిమాపై చర్చ
7. వారాంతపు పుస్తకాలపై వారాంతంలో చర్చ
8. సమాజంలో నిర్వహించదగు కార్యక్రమాలపై చర్చ

పాఠశాల అసెంబ్లీ

పాఠశాల అసెంబ్లీ నిర్వహణ పాఠశాల నిర్వహణకు అద్దంలాంటిది. అసెంబ్లీ బాగా నిర్వహిస్తే విద్యార్థులలో ఎన్నో విలువలు పెంపొందుతాయి. పాఠశాల అసెంబ్లీ తేదీ జట్టుపనికి, సహకారానికి, క్రమశిక్షణకు ప్రతీక.

పాఠశాల అసెంబ్లీలో నిర్వహించదగు కార్యక్రమాలు

1. ఈనాటి సూక్తి
2. గొప్ప వ్యక్తుల జీవితంలోని సంఘటన
3. బృందగానం
4. లఘునాటికి
5. ధ్యానం

3.2.10 సమాజంలో అనుబంధానికి నిర్వహించదగు విలువల కార్యక్రమాలు

1. ఆరోగ్యము 2. పర్యావరణ 3. స్త్రీపురుష సమానత్వం 4. రోడ్డు, అగ్నిభద్రత, విపత్తు నష్టాన్ని తగ్గించుట
5. సాంస్కృతిక చైతన్యం 6. అక్షరాస్యత

3.3 విలువల facilitator గా ఉపాధ్యాయుగా

విలువల ప్రసారంలో ఉపాధ్యాయుడు facilitator గా ఉండగలడు. విలువలను నేర్పడమంటే విలువల గురించిన పాఠం చెప్పడం. ఉపన్యాసాలివ్వడం కాదు. మనం విద్యార్థులకు విలువలకు సంబంధించిన పాఠ్యాంశాలను చెప్పడం, వారు నేర్చుకొని పరీక్షలలో వ్రాయడం చేయవచ్చు. దీనివల్ల వాళ్ళలో విలువలు బాగా అలవడతాయని చెప్పలేము. మనం నేర్పే విలువలు వారి జీవితంలో ఆచరించాలి. అవి వారి జీవితంలో భాగం కావాలి. అప్పుడే వాటికి సార్థకత. తనకు, సమాజానికి ఉపయోగం.

ఉదాహరణకు విద్యార్థులకు పేదలకు సహాయం చేయడం అనే విలువను నేర్పాలనుకోవడం, పేదలకు సేవ చేసిన

సామర్థ్యాల బోధన

1. విలువలను గుర్తించి, సరియైన అభ్యసన వాతావరణాన్ని ఏర్పరచుట

ప్రతి పాఠంలోను విలువలుంటాయి. పాఠంలోని విలువలను గుర్తించి, అవగాహన చేసికొని, తోటి ఉపాధ్యాయులతో చర్చించి ఆయా పాఠ్యాంశాలలో వాటిని అనుసంధానం చేయాలి (జోడించాలి). మనం భావనలను బోధించడం ఎంత ముఖ్యమో విలువలను బోధించడం కూడా అంతే ముఖ్యమని ఉపాధ్యాయులు గుర్తించాలి. జ్ఞానానికి, విలువలకు మధ్య తేడా లేదు. సరైన వాతావరణం లేనిదే విలువలను బోధించలేము.

2. సరైన బోధనా వ్యూహాలను ఉపయోగించగల సామర్థ్యం

విద్యార్థుల వయస్సు, సామర్థ్యాలకు తగిన బోధనా వ్యూహాలను, ఉపకరణాలను ఉపయోగించాలి. విలువల బోధన రెండురకాలుగా ఉంటుంది. తాను బోధించే భావనలలోని విలువలను గురించిన బోధన. దీనితో సమాజంలో ఎలా మెలగాలి మంచి ప్రవర్తన అంటే ఏమిటి మొదలైన అంశాలు కూడా బోధిస్తాడు. ఇద్దరు పిల్లలు కలిసి పనిచేయుట, సమూహపు పని, సమూహ అభ్యసనాన్ని పెంపొందించడంపై ఉపాధ్యాయులకు శిక్షణనివ్వాలి. వారు చేసిన సామూహిక పనికి, ప్రాజెక్టులకు, పాఠశాల కృత్యాలకు సరియైన

క్రెడిట్‌లు, గ్రేడ్‌లు ఇవ్వాలి.

3. విలువల వైరుధ్యంపై సరైన స్పందన

వైవిధ్యతతో కూడిన మన సమాజంలో విలువల వైరుధ్యం ఏర్పడవచ్చు. కాబట్టి ఉపాధ్యాయుడు వెంటనే ఇది తప్పు, ఇది ఒప్పు అని ఖండించకుండా విశాలమైన మనస్సుతో వీటిపై కార్యశాలలు, బ్రెయిన్‌స్టార్మింగ్ సెషన్స్ మొ॥వాటి ద్వారా వారి అవగాహనను పెంచాలి.

4. Exhibit Intellectual Integrity

ఉపాధ్యాయుడు Intellectual Integrity ని కలిగి ఉండాలి. తనకు తెలిసిన దానిని తెలుసని, లేకపోతే లేదు అని ఒప్పుకోగలిగి ఉండాలి. అవతలి వ్యక్తి తనకంటె బాగా చేసినప్పుడు, అతని వాదన లేక భావన సరియైనదైనప్పుడు అభినందించగలిగి ఉండాలి. తాను వారికి ఒక ఆదర్శంగా ఉండాలి.

గొప్ప మహనీయుల ఉదాహరణలు చెప్పవచ్చు

విద్యార్థులను బృందాలుగా చేసికొన్న వెనుకబడిన బస్తీలకు పంపవచ్చు. వారికి ఏవిధమైన అవసరాలున్నవో సర్వే చేయించవచ్చు. వారికి మనం ఏవిధంగా సహకరించగలమో ఆలోచింపజేసి మన స్థాయిలో చేయగల సహాయం వారిచే చేయించుట. దీనిలో ఉ పాధ్యాయుడు కేవలం సహకారి మాత్రమే.

ఉపాధ్యాయుడు బోధించే విధానాన్ని బట్టి విద్యార్థులు నేర్చుకోవడం ఆధారపడి ఉంటుంది. విద్యార్థులు అనుభవపూర్వకంగా, పరస్పర భాగస్వామ్యంతో నేర్చుకొనే విధానం చాలా మంచి ప్రభావాన్ని కలిగిస్తుంది. అభ్యసనం అత్యున్నతంగా ఉంటుంది. విద్యార్థులు జీవితంలో ఆచరణకు రాని విలువలు కేవలం యాంత్రికంగా, ప్రభావం లేనివిగా మిగిలిపోతాయి. అవి కేవలం పరీక్షలలో వ్రాయడానికి, మార్కులకు, ర్యాంకులకు, ఉద్యోగాలు తెచ్చుకోవడం వరకే పనిచేస్తాయి. వారు కేవలం గంధపు చెక్కలు మోసే గాడిదలాంటివారు. గాడిద కేవలం గంధపు చెక్కలను మోస్తుందే కాని, వాటి విలువ, వాటి సుగంధాన్ని ఆస్వాదించలేదు. వాటి విలువను అనుభూతి చెందలేదు.

ఆచరణలోకి రాని కేవలం విలువల పరిజ్ఞానం గల వ్యక్తి ఈ కోవలోకే వస్తాడు.

5. సానుభూతి, సద్భావన

విభిన్న భావాల యెడల సానుభూతి ఉండాలి. పక్షపాత ధోరణి పనికి రాదు. చర్చలు, ప్రాజెక్టులు, సెమినార్లు, మొదలగు వాటి ద్వారా వారు అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వాలి. ఇది వారి మేధో వికాసానికి తోడ్పడుతుంది.

6. సిగ్గుపడే, స్తబ్ధుగా ఉండే పిల్లలపై శ్రద్ధ

కొందరు పిల్లలు స్తబ్ధుగా, సిగ్గుపడుతూ ఉంటారు. వారిని జట్టుపనిలో భాగస్వాములను చేయాలి. వారికి పాల్గొనటానికి, మాట్లాడడానికి ఎక్కువ అవకాశాలు కలగజేయాలి. వారిలో ఆత్మవిశ్వాసం, సామర్థ్యం పెంపొందించాలి.

7. సరైన పర్యవేక్షణ, మూల్యాంకనం

విద్యార్థుల ప్రగతిని పర్యవేక్షిస్తూ, సరైన మూల్యాంకనం చేయాలి. కేవలం సంవత్సరాంత పరీక్షల ద్వారా సాధ్యం కాదు. నిరంతరం వారిని గమనిస్తూ మూల్యాంకనం చేయాలి. తల్లిదండ్రుల సహకారం కూడా తీసుకోవాలి.

మొత్తం మీద ఉపాధ్యాయుడు విలువలు పెంపొందిచటం రెండు పద్ధతుల ద్వారా జరుగుతుంది.

1. తాను వారికి ఆదర్శంగా ఉండటం ద్వారా
2. విలువలు పెంపొందించడానికి సరైన బోధనా వ్యూహాలు, విధానాలు ఉపయోగించడం ద్వారా

ఉపాధ్యాయులలో ప్రేరణ కలిగించడం ఎలా?

1. ప్రేరణాదాయకమైన ఉపన్యాసాలు:– ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించి వారిచే ఉపన్యాసాలిప్పించవచ్చు. ప్రతి నెలా ఈ పని చేయవచ్చు.
2. కార్యశాలల్లో శిక్షణా కార్యక్రమాలు:– వీటి ద్వారా ఉపాధ్యాయుల వైఖరులు, సామర్థ్యాలలో మార్పు తీసికొని రావచ్చు.

ఒక సలహాదారునిగా ఉపాధ్యాయుడు:

విద్యార్థులలో విలువలు పెంపొందించడమనేది ఉపాధ్యాయులలోని దూరదృష్టి, ప్రేరణ, నైపుణ్యము, వైఖరి, విలువలపై ఆధారపడి ఉంటుంది. అందుకే ఉపాధ్యాయుని తోటమాలితో పోల్చినారు. ప్రేమతో ఆత్మీయతతో వారిలోని మంచిగుణాలను పెంచి పోషించాలి. ఈ క్రిందిరకంగా తన బాధ్యత నిర్వర్తించవచ్చు.

1. విద్యార్థులలో విలువలపై అవగాహన కలిగించాలి.
2. పరస్పరం చర్చింపజేయుట

3. విషయాలను చూచే దృష్టికోణం, పరిస్థితులను, సన్నివేశాలను అర్థం చేసుకోవడం
4. బాగా ఆలోచించి, బాధ్యతాయుతంగా నిర్ణయం తీసుకోవడం

3.3 విద్యార్థులు ఏమి ఆశిస్తారు?

1. వారిని అర్థం చేసికొని ప్రోత్సహించాలి
    అ) వారి ప్రతి మంచి ప్రయత్నాన్ని ప్రోత్సహించండి.
    ఆ) వారి మనస్సులోని విషయాలను ఓపికగా, సానుభూతితో వినాలి
2. సరైన అవగాహనకు తోడ్పడుట
    అ) అతని బలాలను, బలహీనతలను గుర్తించడానికి సహాయం చేయడం
    ఆ) వారి లోపాలను, బలహీనతలను తరగతి గదిలో ఎత్తిచూపరాదు.
3. వారికి నమ్మకం, గౌరవం పెంపొందించుట
    అ) ప్రతి విద్యార్థి గురించి తెలిసి ఉండాలి.
    ఆ) అందరిని సమదృష్టితో చూడాలి. పక్షపాతం పనికిరాదు.

వ్యాసరూప ప్రశ్నలు

1. కేంద్రీయ మాధ్యమిక విద్యాబోర్డువారు రూపొందించిన కనీస కార్యాచరణ ప్రణాళిక (విలువల విద్య) వివరించండి.
2. సహపాఠ్య కార్యక్రమాల ద్వారా విలువలను ఎలా పెంపొందించవచ్చు ?
3. విలువల బోధనలో విద్యార్థి కేంద్రిత పద్ధతి ఎలా ఉపయోగపడుతుంది?
4. పరిసరాల విజ్ఞానం ద్వారా ఏయే విలువలను పెంపొందించవచ్చు. ఎలా ?
5. పాఠశాలలో క్రమశిక్షణను పెంపొందించడానికి కొన్ని మార్గదర్శకాలను వ్రాయండి.
6. విలువలను పెంచడానికి పాఠశాలలో కొన్ని కార్యక్రమాలు.
7. విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శకుడుగా ఉండాలి. ఎలా?
8. విలువల విద్య కొరకు కొన్ని పద్ధతులను వివరించండి.

లఘు ప్రశ్నలు

1. ఆరోగ్య శారీరిక కార్యక్రమాల ద్వారా విలువలను ఎలా పెంపొందించాలి?
2. కథల ద్వారా విలువలు ఎలా పెంపొందుతాయి?
3. చరిత్ర ద్వారా విలువలు ఎలా పెంపొందుతాయి?
4. గణితం ద్వారా విలువలను ఎలా పెంపొందించవచ్చు?
5. విజ్ఞానశాస్త్రం ద్వారా విలువలను ఎలా పెంపొందించవచ్చు ?
6. గొప్పవారి జీవితాల ద్వారా విలువల బోధన.

# యూనిట్–7

## 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు జీవన నైపుణ్యాలు మరియు విలువల విద్య – విషయ ప్రణాళిక

## 1.విద్యా ప్రమాణాలు – విషయ ప్రణాళిక – బోధనాలక్ష్యాలు

**1.విద్యా ప్రమాణాలు:**

1. మంచి చెడు విచక్షణా జ్ఞానాన్ని గ్రహించడం, సత్ప్రవర్తన కలిగి ఉండడం
2. రాజ్యాంగ విలువలు పాటించడం.
3. వ్యక్తిగత విలువలు కలిగి ఉండడం.
4. జీవన నైపుణ్యాలు కలిగి ఉండడం.
5. ఉపాధ్యాయులు పెద్దలు,సమాజం, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు పెంపొందించాలి.
6. ఆచరణ ప్రవర్తన, పరిశీలన ద్వారా మదింపు చేయడం.

**2. విషయ ప్రణాళిక : 1–5 తరగతులు**

1. స్వేచ్ఛ సంతృప్తి గా జీవించడం, శీల నిర్మాణం , జీవననైపుణ్యాలు , బాధ్యత వహించడం, పొదుపు చేయడం, ఆరోగ్య విలువలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటం, శాస్త్రీయదృక్పథం, న్యాయం, శాంతి కలిసి మెలిసి జీవించడం మొదలైన విలువలను పెంపొందించాలి.
2. పై విలువలను పద్యాలు, కథలు, గేయాలు, ఆటపాటలు మొదలగు ప్రక్రియల ద్వారా పెంపొందిచాలి.
3. జట్టు పని నిర్వహణ, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా  విరాళాల సేకరణ, తోటపని మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం.

**6–8 తరగతుల వరకు**

4. స్వేచ్ఛ, సంతృప్తిగా జీవించడం, శీల నిర్మాణం, జీవన నైపుణ్యాలు, బాధ్యత వహించడం, పొదుపు చేయడం, ఆరోగ్య విలువలు సంస్కృతి సంప్రదాయాల పట్ల గౌరం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటం, శాస్త్రీయ దృక్పథం, న్యాయం, శాంతి, కలసిమెలసి జీవించడం, శ్రమయుత, స్వేచ్ఛాభావం, సమానత్వం, సోదరభావం, స్త్రీల పట్ల గౌరవం, జాతీయ భావం, దేశభక్తి, లౌకిక తత్వం 1 మత సామరస్యం, ప్రజాస్వామ్యం విలువల పట్ల గౌరం కలిగించాలి.
5. సంగ్రహణాత్మక మూల్యాంకనం ఆధారంగా మదింపు చేయుట.

## యూనిట్–7 – విలువల విద్య – జీవన నైపుణ్యాలు – సిలబస్ – 1 నుండి 8 తరగతుల వరకు

జాతీయ ప్రణాళికా చట్రం – 2005లో భాగంగా 1–10 తరగతుల వరకు విలువల విద్య – జీవన నైపుణ్యాలను ప్రవేశపెట్టింది. దీనిద్వారా విద్యార్థులలో అవసరమైన విలువలను, జీవన నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందిచడం ప్రధాన ఉద్దేశ్యము.

దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిలబస్‌ను రూపొందించింది. సిలబస్‌ను అనుసరించి ఉపాధ్యాయ కరదీపికలను రూపొందించి, ఈ కరదీపికలు ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు రూపొందించబడి విడుదల చేయబడ్డాయి. ఇవి కేవలం ఉపాధ్యాయ కరదీపికలుగానే కాక విద్యార్థులకు స్వీయ అధ్యయనం నిమిత్తం కూడా ఉపయోగపడతాయి. వీటిని ఉపయోగించుకొని విద్యార్థులను చక్కగా తీర్చి దిద్దవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందిచన ఈ సిలబస్, విద్యా ప్రమాణాలు, మదింపు ఉపకరణాలు క్రింద ఇవ్వబడ్డాయి.

విలువల విద్య విద్యా ప్రమాణాలు

1. మంచి – చెడు విచక్షణాజ్ఞానం, సత్ప్రర్తన
2. రాజ్యాంగవిలువలు, మానవ హక్కులు బాలల హక్కులు పాటించడం
3. సహనం, దయ, తదానుభూతి మొదలగు వ్యక్తిగత విలువలు
4. జీవన నైపుణ్యాలు (భావ ప్రసారం, సామాజిక, ఉద్వేగ నైపుణ్యాలు)
5. ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, పాఠశాల, సమాజం, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండాలి.

1 నుండి 8వ తరగతి వరకు సాధించవలసిన విద్యాప్రమాణాలు 3 దశలుగా రూపొందించారు. దశ–1లో 1, 2 తరగతులు, దశ–2లో 3,4,5 తరగతులు, దశ–3లో 6,7,8 తరగుతులు ఇవ్వబడ్డాయి. ప్రతి విద్యా ప్రమాణంలో వివిధ దశలలో వాటిని ఎలా సాధించాలో కూడా ఇవ్వబడింది. విద్యాప్రమాణాలన్నింటికి కూడా ఇదే విధంగా వివిధ దశలలో ఎలా సాధించాలో ఇవ్వబడింది.

# నైతిక విద్య (జీవన నైపుణ్యాలు - మానవతా విలువలు)

| ప్రధాన రంగం | దశ-1<br>గ్రేడ్ 1 & 2 | దశ-2<br>గ్రేడ్ 3 &5 | దశ-3<br>గ్రేడ్ 6-8 |
|---|---|---|---|
| 1. విచక్షణా పరిజ్ఞానం | కథ, పాటలు, టి.వి. కార్యక్రమాలు నిత్యజీవిత సంఘటనలలో నీకు ఇష్టమైనవి, ఇష్టంలేనివి తెలియజేయటం | కథ, పాటలు, టి.వి. కార్యక్రమాలు నిత్య జీవిత సంఘటనలలో నీకు ఇష్టమైనవి, ఇష్టంలేనివి అభిప్రాయాలు చెప్పడం. కారణాలతో సహా వివరించడం, వాస్తవాలను ధైర్యంగా తెలియజేయటం. | కథ, పాటలు, టి.వి. కార్యక్రమాలు నిత్య జీవిత సంఘటనలలో నీకు ఇష్టమైనవి, ఇష్టంలేనివి లేదా మంచి, చెడులపై కారణ సహితంగా వివరించగలగటం బహుకోణాలలో విశ్లేషించటం, ప్రశ్నించడం, ప్రత్యామ్నాయాలను సూచించటం. |
| 2. సమభావన, సోదరభావం | తరగతి గదిలో పాఠశాలల్లో పిల్లలందరూ కలిసి మెలిసి ఆడటం, చదవటం, పాడటం, భోజనం చేయడం. ఇతరుల సాంప్రదాయాలు | తరగతి గదిలోను పాఠశాలలోను పిల్లలు అందరూ ఒకరినొకరు పేర్లతో పిలుచుకోవటం ఇతరుల ఆచార సాంప్రదాయాలను తెలుసుకోవడానికి ఆసక్తి చూపడం. ఇష్టం చూపడం. అందరూ కలిసి భోజనం చేయడం, ఆహార పదార్థాలు పంచుకోవడం. | అన్ని మతాల పండుగలు, ఉత్సవాలలో పిల్లలంతా పాల్గొనడం. పై కార్యక్రమాలలో సహకారం అందించడం. ఇతరుల భాషలను నేర్చుకోవడానికి సాంప్రదాయాలను గొప్పదనాన్ని గుర్తించడం మరియు ప్రశ్నించడం. |
| 3.సహనం, దయ తదానుభూతి | ఇతరులు చెప్పేది సహనంతో వినటం, ఆటలు, పాటలు ఇతర కార్యక్రమాలలో తమవంతు వచ్చేవరకు సహనంతో వేచి ఉండడం. క్యూలో నిలబడడం. | ఇతరులు చెప్పేది సహనంతో వినటం, ఆట, పాటల్లో ఇతర కార్యక్రమాలలో తమవంతు వచ్చేవరకు వేచి ఉండే సహనాన్ని ప్రదర్శించటం. తోటివారికి భోజనం లేకపోయినప్పుడు వారి సమస్యలను తనవిగా భావించి వారికి సహకరించడం ఇతరులను నిందించడం, చాడీలు చెప్పడం వంటివి చేయకపోవడం. కష్టంలో ఉన్నవారికి సహాయం చేయడానికి ఇష్టపడడం. కుక్కలు, తూనీగలు, తొండలు మొక్కలు, జంతువులను ఉద్దేశపూర్వకంగా హింసించకుండా ఉండడం. ఇంటిలో వుండే వృద్ధులను, వికలాంగులకు సహాయం చేయడం. (ఉదా: మంచినీళ్ళు, ఇవ్వడం) తన బాధ్యతగా భావించడం. | ఇతరుల అభిప్రాయాలు సహనంతో శ్రద్ధగా వినడం. తమ వంతు వచ్చేవరకు సహనం ప్రదర్శించడం. ఇతర మతాల పట్ల, అభిప్రాయాల పట్ల సహనం ప్రదర్శించడం వివిధ సందర్భాలలో సంఘర్షణలు తలెత్తినపుడు సహనంతో స్పందిచండం, సమస్యను వివిధ కోణాల్లో విశ్లేషించటం. చుట్టూ వున్న జీవుల పట్ల, పర్యావరణం పట్ల ప్రేమ, దయ కలిగి ఉండి, వాటికి విఘాతం కలిగినపుడు స్పందించటం, సమస్యను వివిధ కోణాల్లో విశ్లేషించటం. ఆపదలో వున్నవారిని ఆదుకోవటానికి ముందుకు రావటం. సహనాన్ని ప్రదర్శించిన సందర్భాలను వ్యక్తులను గుర్తించడం, వారిని అభినందించడం. |

| | | | |
|---|---|---|---|
| 4. వ్యక్తి విలువలు | . దైనందిన కార్యకలాపాల్లో సందర్భంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.<br>. ఎవరి వస్తువులు వారే వినియోగించుట, ఇతరులవి పాడు చేయకుండా ఉండటం.<br>. అనుమతి లేకుండా ఇతరుల వస్తువులు తీసుకోకపోవడం.<br>. తనకు కేటాయించిన స్థలంలో కూర్చోవడం.<br>. సమయపాలన పాటించడం.<br>. పెద్దలను గౌరవించడం.<br>. తన వస్తువులను సక్రమంగా ఉంచుకోవడం. | . తన పనివలన ఇతరుల వస్తువులకు భంగం కలగకుండా చూడడం.<br>. క్రమశిక్షణ లేకపోతే ప్రవర్తన సరిగా లేకపోతే ప్రవర్తన సరిగా లేకపోతే వచ్చే సమస్యలు, వాటికి స్పందించడం.<br>. గౌరవంగా సంబోధించడం. | . ఇతర విద్యార్థులతో కలిసి ఆడిపాడే-టపుడు కలిసి చదివేటపుడు భోజన సమయంలో ప్రవర్తన క్రమశిక్షణ సరిగా లేకపోతే ఎదురయ్యే సమస్యలకు కారణం వివిధ కోణాల్లో విశ్లేషించడం, ప్రత్యామ్నాయాలు సూచించుట, మంచి చెడులపై స్పందించుట.<br>. ఇతరులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం. |

(2) సబ్‌సెక్షన్ (1) ప్రకారం పాఠ్యప్రణాళికను, మూల్యాంకన విధానాన్ని నిర్ధారించేటప్పుడు, అధీకృత అకడెమిక్ సంస్థ ఈ కింది అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

హెచ్) జ్ఞానాన్ని బాలలు అర్థంచేసుకున్న విధానం దానిని అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాంకనం జరగాలి.

30. (1) ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు బాలలు ఎటువంటి బోర్డు పరీక్షలకు హాజరు కానవసరం లేదు. ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలో మార్పు చేసింది - దీని ప్రకారం 5వ తరగతి నుండి విద్యార్థుల స్థాయిని మూల్యాంకనం చేయించవచ్చు.

(2) ప్రాథమిక విద్య పూర్తిచేసిన తరువాత ధృవీకరణపత్రం జారీచేయాలి.-ఆర్. టి. ఇ విద్యాహక్కు చట్టం-2009

జాతీయ ప్రణాళిక చట్టం-2005 శాంతి విద్యను, జీవన నైపుణ్యం విద్యను, విలువల విద్యను విషయ బోధన లో అంతర్భాగం చేయాలని సూచించింది. దానిని అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా పరిధి పత్రం (ఎపి. ఎస్. సి. ఎఫ్) 2011 ను సిద్ధం చేసింది. దీని ఆధారంగా ప్రతి విషయానికి ఒక ఆధార పత్రాన్ని రూపొందించారు. ఇదే విధంగా విలువల విద్య, జీవన నైపుణ్యాలను గురించి కూడ ఆధార పత్రాన్ని రూపొందించారు.

ఈ ఆధార పత్రం మానవతా విలువలు, రాజ్యాంగ విలువలు, సామాజిక విలువలు, ఆధ్యాత్మిక విలువలు, సాంస్కృతిక విలువలు, జాతీయ విలువలు, నైతిక విలువలు మొదలగు విలువలతో పాటు జీవన నైపుణ్యాలను కూడ జోడించి పాఠశాల విద్యార్థుల కోసం విలువల విద్య గురించి మార్గ దర్శనం చేసింది. తదనుగుణంగా ఒకటి నుండి పది తరగతుల కోసం రాష్ట్ర విద్యా, పరిశోధన, శిక్షణ సంస్థ ' విలువల విద్య జీవన నైపుణ్యాల ' గురించి పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందు కోసం పాఠశాలస్థాయి పూర్తయ్యేసరికి పిల్లలు పొందాల్సిన ప్రధానమైన విలువలను గుర్తించారు. ఒక్కో ప్రధాన విలువకు సంబంధించిన ఇతర వివరాలను గురించి కూడా ఎంపిక చేశారు. వీటిని తరగతులవారీగా పిల్లలలో పెంపొందించడానికి పాఠాలు కూడా రూపొందించారు.

ఇవి తరగతి వారీగా ప్రతి తరగతికి రూపొందించబడ్డాయి. వీటిని పిల్లలనుద్దేశించి తయారుచేశారు. అనగా వీటిని ఉపాధ్యాయుల బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకు, పిల్లల స్వయం అభ్యసనానికి ఉపయోగించవచ్చు.

. ప్రాథమిక స్థాయిలో వారానికి 1 పీరియడ్ (1-5 తరగతులు) ఉన్నత స్థాయిలో (6-10 తరగతులకు) వారానికి 2 పీరియడ్లు ఇవ్వబడ్డాయి. ఇందుకనుగుణంగానే పాఠాలు పొందుపరచినారు.
. ప్రాథమిక స్థాయిలో 12 ప్రధాన విలువల ఆధారంగా ఒక్కొక్కదానికి ఒకటి చొప్పున 12 పాఠాలు ఉన్నాయి. అట్లే ఉన్నతస్థాయిలో 18 ప్రధాన విలువల ఆధారంగా ఒక్కొక్కదానికి ఒక పాఠం చొప్పున 18 పాఠాలు ఉన్నాయి.
. వీటితోపాటు విలువలు పెంపొందించడానికి తోడ్పడేలా పద్యాలు, కథలు, గేయాలు, పాటలు అదనంగా చేర్చారు. 3వ వరగతి నుండి స్ఫూర్తిప్రదాతలు కూడా చేర్చారు.
. విలువల విద్య - జీవన నైపుణ్యాలను పాఠాలలో సగటున ఒక పాఠానికి 3 పీరియడ్‌లు అవసరమౌతాయి.

- **మూల్యాంకనం:**

మొత్తం మీద ప్రతి సబ్జెక్టులో అంటే 'విలువల విద్య జీవన నైపుణ్యాల'కు 4 నిర్మాణాత్మక మూల్యాంకనం గ్రేడ్‌లు, 3 సంగ్రహణాత్మక మూల్యాంకనలలో గ్రేడ్‌లు ఉంటాయి. వార్షిక ఫలితం నాల్గవ నిర్మాణాత్మక మూల్యాంకనంలోని గ్రేడు, మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని గ్రేడును బట్టి ఇవ్వబడుతుంది.

- ఒక పాఠంలోని విషయం అమరిక కింది విధంగా ఉంటుంది.

. పాఠం పేరు, . ప్రధాన విలువ, . ఉపవిలువ, . ఆశించే ఫలితాలు / లక్ష్యాలు, . ఉపోద్ఘాతం, . విషయం – సన్నివేశాలు / సంఘటనలు / కథనాలు, . అభ్యాసాలు – 'ఆలోచించడం – ప్రతిస్పందిచడం', 'తరగతి కృత్యం – జట్టుపని', 'ఆచరించడం – అనుభవాలు చెప్పడం', . సూక్తి.

- విలువల విద్య, జీవన నైపుణ్యాలలోని అంశాలు ప్రధానంగా చర్చింపజేయడానికి ఉద్దేశించినవి. ఆచరించి అనుభవాలు చెప్పించడానికి ప్రాధాన్యతనిచ్చారు. కాబట్టి వీలైనంతమేరకు వీటిని రాయించకూడదు.
- ఆలోచించడం – ప్రతిస్పందించడంలోని ప్రశ్నల ద్వారా తరగతిలో చర్చ నిర్వహించాలి. ఆ తర్వాత 'తరగతి కృత్యం – జట్టుపని' నిర్వహించాలి. అట్లే 'ఆచరించండి – అనుభవాలు చెప్పండి' లోని అంశాలను ఆచరింపజేసేలా చేసి పిల్లలతో వారి అనుభవాలు, అనుభూతులను చెప్పించాలి.
- మిగతా సబ్జక్టులవలెనే విలువల విద్య – జీవన నైపుణ్యాలను కూడా మూల్యాంకనం చేయాలి. వీటిని సంగ్రహాత్మక మూల్యాంకనం సందర్భంగా చేయాలి. అనగా ఒక విద్యా సంవత్సరంలో మూడుసార్లు మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం పరీక్షలు నిర్వహించకూడదు. పిల్లల్ని పరిశీలించడం, వారి అనుభవాలు, ఆచరణ, ప్రవర్తన, విలువలు మొదలగు వాటి ఆధారంగా మూల్యాంకనం చేయాలి.
- దీని మూల్యాంకనాన్ని 50 మార్కులను నిర్వహించాలి. విలువల విద్య – జీవన నైపుణ్యాలు ఆధారంగా పిల్లల్లో విద్యాప్రమాణాలు సాధించాలి. అవి 1) మంచి, చెడు విచక్షణ జ్ఞానాన్ని ప్రదర్శించడం, సత్ప్రవర్తనకల్గి ఉండడం, 2) రాజ్యాంగ విలువలు పాటించడం, 3) వ్యక్తిగత విలువలు అనగా సహనం, దయ, సానుభూతి, తదానుభూతి మొదలగునవి కల్గి ఉండడం, 4) జీవన నైపుణ్యాలు కల్గి ఉండడం, 5) ఉపాధ్యాయులు, పెద్దలు, సమాజం, ప్రభుత్వ ఆస్తులపట్ల సరైన వైఖరులు కల్గి ఉండడం.
- పైన తెల్పిన విద్యాప్రమాణాలను ఆయా పాఠాల ఆధారంగా పరిశీలించాలి. వీటిని సాధించడానికి అనుగుణంగానే ప్రధాన విలువకు సంబంధించిన పాఠాలు తరగతుల వారీగా ఉన్నాయి. ఒక్కొక్క సామర్థ్యానికి 10 మార్కుల చొప్పున 50 మార్కులకు నిర్వహించాలి. అనగా పరిశీలించి మార్కులు కేటాయించాలి.
- పిల్లల ప్రగతిని పరిశీలించి గ్రేడింగ్ నమోదు చేయాలి.

| | | |
|---|---|---|
| A1 | - | 91% |
| A2 | - | 71% - 90% |
| B1 | - | 51% - 70% |
| B2 | - | 41% - 50% |
| C | - | 0 - 40% |

- పిల్లలు ప్రగతిని గురించి గ్రేడింగ్ నమోదు చేసినప్పుడు వాటికి సంబంధించిన గుణాత్మక రిమార్కులు కూడా నమోదు చేయాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ విధానం – ప్రాథమిక స్థాయి

మొదటి పీరియడ్ :
- ఉపోద్ఘాతం గురించి తెలియజేయాలి.
- పాఠానికి సంబంధించిన విషయంలోని సన్నివేశాలు / సంఘటనలు / కథనాలను ఒకరితో చదివించాలి. లేదా చెప్పాలి.
- 'ఆలోచించండి – ప్రతిస్పందించండి' లోని ప్రశ్నల ఆధారంగా తరగతిలో చర్చ నిర్వహించాలి.

రెండవ పీరియడ్ :
- 'తెలుసుకోండి' లోని విషయాన్ని గురించి పిల్లలకు చెప్పాలి లేదా ఒకరితో చదివించాలి. చర్చ ద్వారా అవగాహన కల్పించాలి.
- 'తరగతి కృత్యం – జట్టుపని'ని తరగతిలో పిల్లలను జట్లుగా విభజించి నిర్వహించాలి.
- ఒక్కొక్క జట్టువారు చేసిన పనులను ప్రదర్శించాలి.
- 'ఆచరించండి – అనుభవాలు చెప్పండి' లోని అంశాలను ఇంటివద్ద ఆచరించమని చెప్పాలి.

మూడవ పీరియడ్ :
- పుస్తకం చివర ఉన్న 'అనుబంధం'లో చేర్చిన కథ / పాట / పద్యం / శ్లోకం / స్ఫూర్తిదాతల గురించి తరగతిలో పిల్లలతో చదివించాలి. చర్చ ద్వారా అవగాహన కల్పించాలి.
- ఆ తరవాత 'ఆచరించండి – అనుభవాలు చెప్పండి' గురించి ఒక్కొక్కరితో మాట్లాడించాలి.

- పాఠశాలలో 'విలువల విద్య – జీవన నైపుణ్యాలు' పుస్తకాలను పిల్లలకు కూడా ఇవ్వవచ్చు. గ్రంథాలయ పీరియడ్ సమయంలో లేదా భోజన విరామ సమయంలో కూడా పిల్లలకిచ్చి చదువుకోమని చెప్పాలి.
- 'విలువల విద్య – జీవన నైపుణ్యాలు' లోని సన్నివేశాలు, సంఘటనలు, సూక్తులు, పద్యాలు, శ్లోకాలు, కథలు, స్ఫూర్తిదాతల వంటి ఇతర అంశాలు కూడా సేకరించి తెలియజేయవచ్చు. వాటి ఆధారంగా కూడా చర్చ నిర్వహించడం, జట్టుపనుల చేయించడం, 'ఆచరించండి – అనుభవాలు చెప్పండి' వంటివి నిర్వహించవచ్చు.
- పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలు, మ్యాగజైన్లు, వార్తాపత్రికలు వంటి వాటిని వినియోగించాలి.
- విద్యార్థులకు సూచనలు కూడా ఉన్నాయి. వీటిని మొదటి పీరియడ్‌లోనే చదివి వినిపించాలి. వీటి గురించి అర్థం చేయించాలి. ఆ ప్రకారం పిల్లలు నడుచుకొనేలా చూడాలి.

విద్యార్థులకు సూచనలు

- పిల్లలూ! 'విలువల విద్య – జీవన నైపుణ్యాలు' పుస్తకం మీకోసమే రూపొందించి పాఠశాలలకు పంపారు.
- వీటిలోని పాఠాలు, పద్యాలు, కథలు, శ్లోకాలు, పాటలు, స్ఫూర్తిదాతల గురించి మీకు మీ ఉపాధ్యాయులు బోధిస్తారు. లేదా మీరే చదవండి. ఇతరులకు చెప్పండి, వాటి గురించి చర్చించండి.
- వీటి గురించి మీకు వారానికి ఒకరోజు బోధిస్తారు.
- ఒక పాఠంలోని సన్నివేశాలు, సంఘటనల గురించి మీలో ఒకరుచదివిన తర్వాత మీ ఉపాధ్యాయుడు, కొన్ని ప్రశ్నలు అడుగుతారు. వీరందరూ ఆ ప్రశ్నలకు ఆలోచించి జవాబులు చెప్పండి. చర్చలో పాల్గొనండి.
- తరగతిలో జట్టుకృత్యాలు నిర్వహిస్తారు. మీరు మీ మిత్రులతోకల్సి జట్టుపనుల్లో పాల్గొనండి. మీరు జట్లలో చర్చించిన విషయాల గురించి తరగతిలో చెప్పండి.
- 'ఆచరించండి – అనుభవాలు చెప్పండి' అని కొన్ని పనులను మీకు పురమాయిస్తారు. ఆ ప్రకారం మీరు ఆచరించండి. ఆ తరువాత వచ్చే పీరియడ్‌లో ఏం చేశారు? మీకెలా అనిపించింది? దీన్నుండి మీరేమి నేర్చుకొన్నారు? మొదలగు విషయాలను, మీ అనుభవాలను తెలియజేయండి.
- వీటిలోని అంశాలు ఎక్కువగా చర్చించడానికి, ఆచరించి అనుభవాలు చెప్పడానికి ఉద్దేశించినవి కాబట్టి రాయాలని భావించకండి. తప్పనిసరిగా చేయండి.
- మీరు తెల్సుకొన్న, చర్చించిన అంశాల ఆధారంగా వార్తాపత్రికలలో చూడండి. వాటి నుండి సేకరించిన విషయాలు, వార్తలు, వ్యాసాలు, సూక్తులు మొదలగువాటిని తరగతిలో చదివి వినిపించండి. ఆ తరువాత వాటిని తరగతిలోని గోడపత్రికలో ప్రదర్శించండి.
- వీటికి కూడా మూల్యాంకనం ఉంటుంది. ఐతే, వీటికి పరీక్షలు ఉండవు. మీరెలా పాల్గొంటున్నారు? మీ ప్రవర్తన ఎలా ఉంది? మీలో ఏం మార్పు వచ్చింది? మొదలగు విషయాలను మీ ఉపాధ్యాయులు పరిశీలించి మార్కులు కేటాయిస్తారు. వాటి ఆధారంగా మీరు గ్రేడింగ్ ఇస్తారు.
- ఇలా ఒక విద్యా సంవత్సరంలో మూడుసార్లు మీ గురించి నమోదు చేస్తారు. మొదటి సంగ్రహణాత్మక, రెండవ సంగ్రహణాత్మక, మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనాలతోపాటు మిమ్మల్ని పరిశీలించి మీ ప్రగతిని గ్రేడుల రూపంలో నమోదుచేస్తారు.
- 10వ తరగతి మెమో / సర్టిఫికెటులో కూడా ఈ వివరాలు ఉంటాయి.
- వంట ఎంత మంచిగా వండినా, దాంట్లో చిటికెడు ఉప్పు లేకుంటే రుచి ఉండదని భాస్కరశతకంలోని పద్యం ఉంది. అట్లే మనం ఎంత చదువుకున్నా, ఎంత మంచి గ్రేడు వచ్చినా, మనలో 'వినయం, సహనం, శీలం, విచక్షణ' లేకుంటే మనకు విలువ ఉండదు. కాబట్టి విలువల విద్య – జీవన నైపుణ్యాలు పాఠాల ద్వారా మీరు గొప్పవారుగా ఎదగాలి.

ఈ విద్యా ప్రమాణాల సాధనకై కొన్ని ప్రధాన విలువలను నిర్దేశించారు. ఈ ప్రధాన విలువలను బోధించడానికి సమీకృత పద్ధతి, ప్రత్యక్ష పద్ధతి,

**సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation) – ప్రగతి నమోదు**

| వ.సం. | విషయం | విద్యా ప్రమాణాలు | SA1 | SA2 | SA3 |
|---|---|---|---|---|---|
| 1 | విలువల విద్య జీవన నైపుణ్యాలు | మంచి చెడు విచక్షణా జ్ఞానం, సత్ప్రవర్తన<br>రాజ్యాంగ విలువలు పాటించడం<br>జీవన నైపుణ్యాలు – భావ ప్రసార, సామాజిక, ఉద్వేగ నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు<br>ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, సమాజం, పాఠశాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం<br>గ్రేడు / వివరణాత్మక సూచికలు | | | |

## వార్షిక ఫలితం

| క్ర.సం. | విషయం | నాల్గవ నిర్మాణాత్మక మూల్యాంకనంలోని గ్రేడు | మూడవ సంగ్రహణాత్మక | వార్షిక ఫలితం |
|---|---|---|---|---|
| 1. | T | | | |
| 2. | M | | | |
| 3. | EVS | | | |
| 4. | E | | | |
| 5. | HE | | | |
| 6. | AE | | | |
| 7. | WE | | | |
| 8. | VE | | | |
| 9. | సంవత్సరాంత గ్రేడు | | | |

## వివరణాత్మక సూచికలు

| మూల్యాంకనం | వివరణాత్మక సూచికలు |
|---|---|
| సంగ్రహణాత్మక 1 | |
| సంగ్రహణాత్మక 2 | |
| సంగ్రహణాత్మక 3 | |

భాగస్వామ్య పద్ధతులను అనుసరించాలని ఆలోచించడమైనది.

**పెంపొందించాల్సిన ప్రధాన విలువలు:**

1. స్వేచ్ఛ
2. సంతృప్తిగా జీవించడం
3. శీల నిర్మాణం
4. జీవన నైపుణ్యాలు
5. బాధ్యత వహించడం - విధి నిర్వహణ
6. పొదుపు చేయడం
7. ఆరోగ్య విలువలు
8. సంస్కృతీ సంప్రదాయాలపట్ల గౌరవం
9. పర్యావరణ పరిరక్షణ
10. శాస్త్రీయ దృక్పథం
11. న్యాయం, సత్యం
12. శాంతి/కలిసిమెలిసి జీవించడం, అహింస
13. శ్రమ విలువ
14. సేవా భావం
15. సమానత్వం, సోదరభావం, స్త్రీల పట్ల గౌరవం
16. జాతీయ భావన, దేశభక్తి
17. లౌకికత్వం - మతసామరస్యం
18. ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం - ఆచరణ

## స్వేచ్ఛ - స్వతంత్రాలు

ఎక్కడ మనసు నిర్భయంగా వుంటుందో
ఎక్కడ మనుషులు తలెత్తి తిరుగుతారో
ఎక్కడ జ్ఞానం విరివిగా వెలుస్తుందో
సంసారపు గోడల మధ్య ఎక్కడ భాగాలకింద ప్రపంచం విడిపోలేదో
ఎక్కడ సత్యాంతరాళంలోంచి పలుకులు బైలు వెడలతాయో,
ఎక్కడ అలసట నెరగని శ్రమ తన బాహువుల్ని పరిపూర్ణతవైపు జాస్తుందో ఎక్కడ నిర్జీవమైన ఆచారపుటెడారిలో
స్వచ్ఛమైన బుద్ధి ప్రవాహం ఇంకిపోకుండా వుంటుందో,
ఎక్కడ మనసు నిరంతరం వికసించే భావిలలోకీ, కార్యలలోకీ నీచే నడవబడుతుందో,
ఆ స్వేచ్ఛా స్వర్గానికి, తండ్రీ, నా దేశాన్ని మేల్కొలుపు.

– గీతాంజలి–35, రవీంద్రనాథ్ ఠాగూర్ కవితకు చలం అనువాదం

## 2.ప్రధాన విలువలు - కీలక భావనలు

## ప్రాథమిక తరగతులు – విలువలు

### 1. ప్రధాన విలువ : స్వేచ్ఛ

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | స్వేచ్ఛగా మాట్లాడడం |
| 2వ | మన చుట్టూ ఉన్న జీవులు స్వేచ్ఛ కలిగి ఉన్నాయని గుర్తించడం |
| 3వ | ఒకరి స్వేచ్ఛ ఇతరులకు ఆటంకం కలిగించకుండా ఉండడం |
| 4వ | ఇంట్లో, పాఠశాలలో స్వేచ్ఛ మరియు బాధ్యత |
| 5వ | స్వేచ్ఛ వలన ఆనందం |
| 6వ | స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవడం పై అవగాహన కలిగి ఉండడం |
| 7వ | రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛ పట్ల అవగాహన పొందడం |
| 8వ | స్వాతంత్ర్యం యొక్క విలువను, ఆవశ్యకతను గుర్తించడం |
| 9వ | స్వేచ్ఛ – అవరోధాలు, భయం |
| 10వ | స్వేచ్ఛను పెంపొందించడం మన బాధ్యత |

### 2. ప్రధాన విలువ : సంతృప్తిగా జీవించడం

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | ఆటపాటల్లో ఆనందం పొందడం |
| 2వ | అత్యాశ లేకుండా సంతోషంగా జీవించడం |
| 3వ | స్వేచ్ఛ వల్ల సంతోషం కలుగుతుందని చెప్పడం |
| 4వ | ఉన్నదాంతో తృప్తి చెందడం |
| 5వ | మంచి నడవడిక వల్ల సంతృప్తి పొందడం, అపరిమిత వాంఛలు |
| 6వ | ఇవ్వడంలో తృప్తి ఉందని తెలుసుకోవడం |
| 7వ | లక్ష్యాన్ని సాధించినపుడు తృప్తిని పొందగలమని తెలుసుకోవడం |
| 8వ | అత్యాశ, దురాశ, లోభత్వం వినాశనానికి హేతువని గ్రహించడం |
| 9వ | కోరికలే దుఃఖానికి మూలం అని తెలుసుకోవడం |
| 10వ | ఇతరుల నుండి ఆశించడం, అశాంతిని, అసంతృప్తిని కలిగిస్తుందని తెలుసుకోవడం |

### 3. ప్రధాన విలువ : శీల నిర్మాణం

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | సత్యమునే పలకడం |
| 2వ | స్నేహం విలువ గుర్తించడం |
| 3వ | కృతజ్ఞతా భావం కలిగి ఉండడం |
| 4వ | నిజాయితీ కలిగి ఉండడం |
| 5వ | త్యాగం భావనను కలిగి ఉండడం |
| 6వ | నిరాడంబరతా గొప్పదనాన్ని గుర్తించడం, సత్యం పలకడం |
| 7వ | సహన గుణాన్ని అలవర్చుకోవడం, కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉండడం |
| 8వ | క్షమాగుణాన్ని కలిగి ఉండడం, నిజాయతీని కలిగి ఉండడం |
| 9వ | ధైర్య సాహసాలను ప్రదర్శించడం, స్నేహభావం కలిగి ఉండడం |
| 10వ | ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండడం, మానవత్వాన్ని ప్రదర్శించడం |

### 4. ప్రధాన విలువ : జీవన నైపుణ్యాలు

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | కలిసి ఉండడం వల్ల ఆనందం కలుగుతుందని గ్రహించడం |
| 2వ | పంచుకోవడంలో ఆనందాన్ని గుర్తించడం |
| 3వ | చిరునవ్వుతో పలుకరించడం |
| 4వ | ఇతరుల గొప్పదనాన్ని అభినందించడం |
| 5వ | మాట్లాడటం ఒక కళ, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించడం, లక్ష్యాన్ని కలిగి ఉండడం |
| 6వ | మానవ సంబంధాలు – జీవించడం ఒక కళ |
| 7వ | మానవ సంబంధ మూలాలు – మంచి అనుకూల వైఖరులు కలిగి ఉండడం |
| 8వ | ఆలోచనా నైపుణ్యాలను పెంచుకోవడం |
| 9వ | స్వీయ అవగాహన, మన శక్తి సామర్థ్యాలను గుర్తించడం, లక్ష్యం కలిగి ఉండడం |
| 10వ | భావోద్వేగ నైపుణ్యాలు – ఒత్తిడిని అధిగమించడం, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించడం |

### 5. ప్రధాన విలువ : విధి నిర్వహణ

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | తమ పనిని తామే చేసుకోవడం |
| 2వ | ఇంటి పరిశుభ్రత |
| 3వ | ఇంటి పనుల్లో సహాయపడడం, మన పనులు మనమే చేసుకోవడం |
| 4వ | పరిసరాల పరిశుభ్రతలో బాధ్యతను తెలుసుకోవడం |
| 5వ | పెద్దలపట్ల గౌరవ భావం కలిగి ఉండడం, సేవ చేయడం |
| 6వ | ప్రకృతి వనరులు పరిరక్షణ మన బాధ్యత |
| 7వ | సామాజిక అభివృద్ధిలో పౌరులుగా బాధ్యతలను తెలుసుకోవడం – పాటించడం |
| 8వ | ప్రకృతి వైపరీత్యాలు వాటిల్లినపుడు ప్రతిస్పందించడం – లక్ష్యం కలిగి విజయాలకు, అపజయాలకు బాధ్యత వహించడం |
| 9వ | సామాజిక ఆస్తుల పరిపక్షణలో బాధ్యత వహించడం |
| 10వ | దేశ వారసత్వ సంపదను కాపాడుకోవడం |

### 6. ప్రధాన విలువ : పొదుపు చేయడం

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | పొదుపు ఎందుకో తెలుసుకోవడం |
| 2వ | వస్తువులను పొదుపుగా వాడుకోవడం |
| 3వ | నీటిని పొదుపుగా వాడడం |
| 4వ | ఆహార పదార్థాలను వృథా చేయకుండా ఉండడం |
| 5వ | విద్యుత్ పొదుపు పై అవగాహన కలిగి ఉండడం |
| 6వ | సమయం విలువైనదని గుర్తించడం, సమయపాలన చేయడం |
| 7వ | రేపటి కోసం పొదుపు చేయడం పై అవగాహన పొందడం, నిరాడంబరత |
| 8వ | ఇంధనవనరులు పొదుపు పై అవగాహన పొందడం |
| 9వ | పొదుపుగా మాట్లాడడం, వ్యర్థమైన మాటలు మాట్లాడకుండా ఉండడం |
| 10వ | ఆడంబరాలకు, వాస్తు వ్యామోహానికి దూరంగా ఉండడం |

**7. ప్రధాన విలువ : ఆరోగ్య విలువలు**

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | మంచి ఆరోగ్యపు అలవాట్లను కలిగి ఉండడం |
| 2వ | దంతాల పరిశుభ్రత గురించి తెలుసుకోవడం |
| 3వ | కలిసిమెలిసి ఆటలు ఆడడం, పాటలు పాడడం, స్నేహంగా ఉండడం |
| 4వ | వ్యక్తిగత పరిశుభ్రత (గోళ్లు కత్తిరించుకోవడం, సబ్బుతో చేతులు కడగడం, పరిశుభ్రతపై అవగాహన) |
| 5వ | అపరిశుభ్ర పరిసరాలు – పర్యవసానాల గురించి అవగాహన పొందడం |
| 6వ | ఆరోగ్యంగా ఉండడానికి అవసరమైన నైపుణ్యాలు తెలుసుకోవడం |
| 7వ | మంచి ఆరోగ్యానికి వ్యాయామం, ఆటలు దోహదపడతాయని తెలుసుకోవడం |
| 8వ | పోషకాహార విలువలు కలిగిన ఆహారం, పరిశుభ్రమైన నీరు తీసుకోవడం ఆరోగ్యానికి అవసరమని గుర్తించడం |
| 9వ | ఆహార పదార్థాలలో పోషక విలువలను కాపాడుకోవడం |
| 10వ | ప్రాథమిక వైద్యంపై అవగాహన కలిగి ఉండడం |

**8. ప్రధాన విలువ : సంస్కృతీ సంప్రదాయాలపట్ల గౌరవం**

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | వివిధ సంస్కృతులు, వారు జరుపుకొనే పండుగల గురించి తెలుసుకోవడం |
| 2వ | వివిధ వేషధారణల గురించి తెలుసుకోవడం |
| 3వ | పెద్దలను గౌరవించడం, సేవ చేయడం |
| 4వ | మాతృదేవోభవ, పితృదేవోభవ |
| 5వ | ఆచార్యదేవోభవ |
| 6వ | అతిథిదేవోభవ |
| 7వ | ప్రకృతి పట్ల ఆరాధనాభావం పెంచుకోవడం – భారతీయ ప్రాచీన శాస్త్ర విజ్ఞానం |
| 8వ | ఆచారాలు, వాటి శాస్త్రీయతను అవగాహన చేసుకోవడం |
| 9వ | భారతీయ కుటుంబ విలువలను గౌరవించడం |
| 10వ | వసుధైక కుటుంబ భావనలు కలిగి ఉండడం |

**9. ప్రధాన విలువ : పర్యావరణ పరిరక్షణ**

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | మొక్కల పరిరక్షణ అవసరాన్ని గుర్తించడం |
| 2వ | చెట్ల ఉపయోగాలను తెలుసుకోవడం, తగినవిధంగా ప్రవర్తించడం |
| 3వ | చెత్తబుట్ట ప్రాధాన్యతను తెలుసుకోవడం – వినియోగించడం |
| 4వ | పెరటితోట, బడితోట పెంపకంపై ఆసక్తి కలిగి ఉండడం – పెంచడం, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటడం, పెంచడంపై బాధ్యత వహించడం |
| 5వ | ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కలిగి ఉండడం, ఉపయోగించకపోవడం |
| 6వ | నీటిని పొదుపుగా వాడడం, బడితోట బాధ్యత వహించడం |
| 7వ | కాలుష్య నివారణను గురించి అవగాహన పొందడం |
| 8వ | వృక్ష, జంతుజాల పరిరక్షణకై బాధ్యత వహించాలి. |
| 9వ | సాంకేతిక విప్లవం వల్ల పర్యావరణానికి కలుగుతున్న హానిని గుర్తించడం |
| 10వ | జీవవైవిధ్య సమతుల్యతను కాపాడడం |

**10. ప్రధాన విలువ : శాస్త్రీయ దృక్పథం**

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | ప్రయత్నించడం ద్వారా ప్రగతి సాధించగలమని తెలుసుకోవడం |
| 2వ | క్రమపద్ధతిలో ఆలోచించడం యొక్క ఆవశ్యకతను తెలుసుకోవడం |
| 3వ | నిజాయితీగా అంగీకరించడం |
| 4వ | మాటకు, చేతకు సంబంధం కలిగి ఉండాలని తెలుసుకోవడం |
| 5వ | సమస్యా పరిష్కార సామర్థ్యం కలిగి ఉండడం, సాంఘిక దురాచారాలపై చర్చ – అవగాహన |
| 6వ | దేనిని గుడ్డిగా నమ్మరాదని తెలుసుకోవడం, మూఢనమ్మకాలపై విశ్లేషణ, చర్చ |
| 7వ | మార్పును అంగీకరించడం – శాస్త్రీయ పద్ధతి |
| 8వ | కార్యకారణ సంబంధాలను తెలుసుకోవడం |
| 9వ | జీవ వైవిధ్యంపట్ల స్పృహ కలిగి ఉండడం |
| 10వ | విజ్ఞాన శాస్త్రానికి సామాజిక బాధ్యత ఉంటుందని గుర్తించడం |

**11. ప్రధాన విలువ : న్యాయం, సత్యం**

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | తోటివారిని సమానంగా చూడడం |
| 2వ | అందరికీ ఒకే న్యాయం అని గుర్తించడం |
| 3వ | అన్యాయాన్ని గుర్తించడం, ప్రశ్నించడం |
| 4వ | సామర్థ్యాలకు అనుగుణంగా సమాన అవకాశాలు పొందడం |
| 5వ | న్యాయబద్ధంగా ప్రవర్తించడంపై అవగాహన కలిగి ఉండడం |
| 6వ | హక్కులను, బాధ్యతలను తెలుసుకోవడం, కాపాడుకోవడం |
| 7వ | సమాన న్యాయం పొందడం, చట్ట ప్రకారం ప్రశ్నించడం |
| 8వ | తాము జీవిస్తూ ఇతరులు జీవించేలా చూడడం, సత్యం |
| 9వ | న్యాయం, సత్యం, అహింస |
| 10వ | చట్టాల గురించి కనీస పరిజ్ఞానం కలిగి ఉండడం |

**12. ప్రధాన విలువ : శాంతి / కలిసిమెలసి జీవించడం, అహింస**

| తరగతి | నేర్పవలసిన విలువ |
|---|---|
| 1వ | ఇతరులకు బాధ కలిగించకుండా ఉండడం, ప్రేమ కలిగి ఉండడం |
| 2వ | భూతదయ కలిగి ఉండడం – పక్షులు, జంతువులు, వృక్షాలను సంరక్షించడం |
| 3వ | ప్రకృతిలోని జీవజాలానికి బాధ కలిగించకుండా ఉండడం |
| 4వ | ఇతరుల పట్ల దయ, కరుణ కలిగి ఉండడం, కలసిమెలసి ఉండడం |
| 5వ | ఇతరులకు మేలు చేసే పనులు శాంతిని కలిగిస్తాయని అవగాహన చేసుకోవడం |
| 6వ | అహింస పరమ ధర్మమని తెలుసుకోవడం |
| 7వ | ఇరుగుపొరుగు వారితో ప్రేమగా వ్యవహరించడం |
| 8వ | ప్రకృతిని ఆస్వాదించడం, అభినందించడం, నాశనం చేయకుండా చూడడం |
| 9వ | హింసాత్మక ప్రవృత్తి నష్టాన్ని కలిగిస్తుందని తెలుసుకోవడం |
| 10వ | శాంతి, దయ, కరుణ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోవడం |

## 4. విలువల విద్య, జీవన నైపుణ్యాలు – తరగతి వారీగా పాఠ్య ప్రణాళిక

### 1వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | స్వేచ్ఛగా మాట్లాడడం | గేయం / కథ | చిన్నారి పొన్నారి బాలలం గేయం, పిల్లలను మాట్లాడించడంపై ఉన్న కథలు / సంఘటనలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | ఆటపాటల్లో ఆనందం పొందడం | గేయం / కృత్యము | పరిచిత అభినయ గేయాలు, పరిచిత ఆటలు |
| 3. | శీల నిర్మాణం | సత్యమునే పలకడం | కథ | నాన్నా! పులివచ్చే! లాంటి ప్రాచుర్యం పొందిన కథలు |
| 4. | జీవన నైపుణ్యాలు | కలసి ఉండడం వల్ల ఆనందం కలుగుతుందని గ్రహించడం | సంఘటన | నిజజీవిత సంఘటనలు |
| 5. | బాధ్యత వహించడం– విధి నిర్వహణ | తమ పనిని తామే చేసుకోవడం | కథనం | నిజజీవిత సన్నివేశాలు |
| 6. | పొదుపు చేయడం | పొదుపు ఎందుకో తెలుసుకోవడం | కథ / సంఘటన | చీమ–మిడత కథ, పొదుపుకు సంబంధించిన కథలు |
| 7. | ఆరోగ్య విలువలు | మంచి ఆరోగ్యపు అలవాట్లను కలిగి ఉండడం | గేయం / సన్నివేశాలు / కథలు | అభినయ గేయం, అలవాట్లకు సంబంధించిన కథలు. |
| 8. | సంస్కృతీ – సంప్రాదాయాలపట్ల గౌరవం | వివిధ సంస్కృతులు, వారు జరుపుకునే పండుగల గురించి తెలుసుకోవడం | గేయం / కథ | వివిధ సంస్కృతులు, వారు జరుపుకొనే పండుగల గురించిన సంఘటనలు, కథలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | మొక్కల పరిరక్షణ అవసరాన్ని గుర్తించడం | కథ / సంఘటన | నిజజీవిత సంఘటనలు |
| 10. | శాస్త్రీయ దృక్పథం | ప్రయత్నించడం ద్వారా ప్రగతి సాధించగలమని తెలుసుకోవడం | కథ / కథనం | శాస్త్రీయ దృక్పథాన్ని కలుగజేసే కథలు, కథనాలు, సంఘటనలు |
| 11. | న్యాయం, సత్యం | తోటివారిని సమానంగా చూడడం | కథ / కథనం | సమానత్వ భావన పెంచే కథలు, కథనాలు |
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం, అహింస | ఇతరులకు బాధ కలిగించకుండా ఉండడం, ప్రేమ కలిగి ఉండడం | కథ / కథనం | ఇతరుల పట్ల ప్రేమతో మెలిగే కథలు, సంఘటనలు, సన్నివేశాలు |

## 2వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | మన చుట్టూ వున్న జీవులు స్వేచ్ఛ | కథ / గేయం | జీవుల స్వేచ్ఛను తెలిపే కథలు, గేయాలు, పాటలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | అత్యాశ లేకుండా సంతోషంగా జీవించడం | కథ | బాతు–బంగారు గుడ్డు వంటి ప్రాచుర్యం పొందిన కథలు |
| 3. | శీల నిర్మాణం | స్నేహం విలువ గుర్తించడం | కథ / కథనం | స్నేహాన్ని ప్రతిబింబించే జంతువులు, మానవుల కథలు |
| 4. | జీవన నైపుణ్యాలు | పంచుకోవడంలో ఆనందాన్ని గుర్తించడం | కథనం / సన్నివేశం | నిజజీవిత సంఘటనలు / సన్నివేశాలు |
| 5. | బాధ్యత వహించడం–విధి నర్వహణ | తమ వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవడం | కథ / కథనం / సంఘటనలు | వస్తువుల పట్ల జాగ్రత్తను తెలియజేసే కథలు, సంఘటనలు |
| 6. | పొదుపు చేయడం | వస్తువులను పొదుపుగా వాడుకోవడం | సంఘటన/ సన్నివేశం | నిజజీవిత సంఘటనలు / సన్నివేశాలు |
| 7. | ఆరోగ్య విలువలు | దంతాల పరిశుభ్రత గురించి తెలుసుకోవడం | కథ / కథనం / గేయం | వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన కథలు, సన్నివేశాలు / గేయాలు |
| 8. | సంస్కృతీ – సంప్రదాయాలపట్ల గౌరవం | వివిధ వేషధారణల గురించి తెలుసుకోవడం | సంఘటన / కథ | వివిధ సంస్కృతులకు తగిన వేషధారణలకు సంబంధించిన సంఘటనలు, సన్నివేశాలు, కథలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | చెట్ల ఉపయోగాలను తెలుసుకోవడం తగిన విధంగా ప్రవర్తించడం | సంఘటన/ కథ / కథనం | చెట్ల ఉపయోగాల గురించి తెలిపే సంఘటనలు, సన్నివేశాలు, కథలు |
| 10. | శాస్త్రీయ దృక్పథం | క్రమపద్ధతిలో ఆలోచించడం యొక్క ఆవశ్యకతను తెలుసుకోవడం | కథ / కథనం | క్రమ పద్ధతిలో పనిచేయడాన్ని వివరించే సన్నివేశాలు, కథలు, సంఘటనలు |
| 11. | న్యాయం, సత్యం | అందరికీ ఒకే న్యాయం అని గుర్తించడం | సన్నివేశం / సంఘటన | నిజజీవిత సంఘటనలు / సన్నివేశాలు |
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం, అహింస | భూతదయ కలిగి ఉండడం | గేయకథ | ఇతర ప్రాణుల పట్ల దయ కలిగి ఉండడం అనే భావన తెలిపే కథలు, గేయాలు గేయకథలు |

## 3వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | ఒకరి స్వేచ్ఛ ఇతరులకు ఆటంకం కలిగించకుండా ఉండడం | సన్నివేశం / సంఘటన | స్వేచ్ఛ ఇతరులకు ఆటంకం కలిగించరాదని తెలిపే నిజజీవిత సంఘటనలు / సన్నివేశాలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | స్వేచ్ఛ వలన సంతోషం కలుగుతుందని చెప్పడం | కథ / గేయం | స్వేచ్ఛ వలన సంతోషం కలుగుతుందని తెలిపే కథలు / గేయాలు / గేయ కథలు |
| 3. | శీల నిర్మాణం | కృతజ్ఞతాభావం కలిగి ఉండడం | కథ / కథనం | చేసిన మేలు మరవకపోవడాన్ని గురించి తెలిపే కథలు |
| 4. | జీవన నైపుణ్యాలు | చిరునవ్వుతో పలుకరించడం | సన్నివేశం / సంఘటన | చిరునవ్వుతో పలుకరించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపే జీవిత సంఘటనలు, సన్నివేశాలు |
| 5. | బాధ్యత వహించడం– విధి నర్వహణ | ఇంటిపనిలో సహాయపడడం | సన్నివేశం / సంఘటనలు | నిజజీవిత సంఘటనలు సన్నివేశాలు |
| 6. | పొదుపు చేయడం | నీటిని పొదుపుగా వాడడం | జీవిత గాథ / సన్నివేశం | మహనీయుల జీవిత గాథలోని అంశములు / నిజజీవిత సన్నివేశాలు, సంఘటనలు |
| 7. | ఆరోగ్య విలువలు | వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండడం | కథ / కథనం | వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన కథలు, సంఘటనలు |
| 8. | సంస్కృతీ – సంప్రదాయాలపట్ల గౌరవం | పెద్దలను గౌరవించడం | దినచర్య | పెద్దలను గౌరవించడం గురించి తెలిపే కథలు, సంఘటనలు, సన్నివేశాలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | చెత్తబుట్ట ప్రాధాన్యతను తెలుసుకోవడం – వినియోగించటం | కథనం / గేయం | చెత్తబుట్ట ప్రాధాన్యతను, వినియోగాన్ని తెలిపే సన్నివేశాలు, సంఘటనలు |
| 10. | శాస్త్రీయ దృక్పథం | నిజాయితీగా అంగీకరించడం | కథ / కథనం | చేసిన పనిపట్ల, వచ్చిన ఫలితాల పట్ల బాధ్యత వహించాలి వంటి అంశాన్ని తెలిపే సంఘటనలు, సన్నివేశాలు |
| 11. | న్యాయం, సత్యం | అన్యాయాన్ని గుర్తించడం, ప్రశ్నించడం | సంఘటన / సన్నివేశం | నిజజీవిత సంఘటనలు / సన్నివేశాలు |
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం, అహింస | ప్రకృతిలోని జీవజాలానికి బాధ కలిగించకుండా ఉండడం | కథనం / సంఘటన | నిజజీవిత సంఘటనలు, సన్నివేశాలు |

## 4వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | ఇంట్లో, పాఠశాలలో స్వేచ్ఛగా ప్రశ్నించడం | కథ | మహనీయుల జీవితాలలోని సంఘటనలు, గాథలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | ఉన్నదానితో తృప్తి చెందడం | కథ / గేయం | ఉన్నదానితో తృప్తి చెందినపుడు కలిగే ప్రయోజనాలను తెలిపే కథలు, సన్నివేశాలు, సంఘటనలు |
| 3. | శీల నిర్మాణం | నిజాయితీ కలిగి ఉండడం | కథ | నిజాయితీ గురించిన ప్రాచుర్యం పొందిన కథలు |
| 4. | జీవన నైపుణ్యాలు | ఇతరుల గొప్పదనాన్ని అభినందించడం | కథ | నిజజీవిత సన్నివేశాలు, సంఘటనలు |
| 5. | బాధ్యత వహించడం– విధి నిర్వహణ | పరిసరాల పరిశుభ్రతలో బాధ్యతను గుర్తించడం | లేఖ | పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత తెలిపే సన్నివేశాలు, సంఘటనలు, లేఖ |
| 6. | పొదుపు చేయడం | ఆహార పదార్థాలను వృథా చేయకుండా ఉండడం | సంభాషణ | ఆహారపదార్థాలను వృథా అరికట్టాలని తేలపే సంఘటనలు సంభాషలు |
| 7. | ఆరోగ్య విలువలు | వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండడం | కథ / కథనం | వ్యక్తిగత పరిశుభ్రతతో భాగంగా చేతులు, గోళ్ళ పరిశుభ్రత గురించి తెలిపే సంభాషణలు, కథనాలు |
| 8. | సంస్కృతీ – సంప్రాదాయాలపట్ల గౌరవం | మాతృదేవోభవ, పితృదేవోభవ | వ్యాసం / కథనం | తల్లిదండ్రులను గౌరవించడం గురించి తెలిపే కథలు, సన్నివేశాలు, సంఘటనలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | పెరటితోట పెంపకంపై ఆసక్తి కలిగించడం. అందరూ మొక్కలు నాటడం | కథ / సంఘటన | నిజజీవిత సంఘటనలు / కథలు |
| 10. | శాస్త్రీయ దృక్పథం | మాటకు, చేతకు సంబంధం కలిగి ఉండాలని తెలుసుకోవడం | కథనం | మాటలకు, చేతలకు సంబంధం ఉండాలని తెలిపే కథనాలు, సంఘటనలు |
| 11. | న్యాయం, సత్యం | సామర్థ్యాలకనుగుణంగా అవకాశాలు పొందడం | కథనం / సంఘటన | నిజజీవిత సంఘటనలు / సన్నివేశాలు |
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం, అహింస | ఇతరులపట్ల దయ, కరుణ కలిగి ఉండడం | కథ | దయ, కరుణ అంశాలను తెలిపే కథలు |

## 5వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | ఇంట్లో, బడిలో ఇచ్చిన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవడం వల్ల కలిగే లాభాలు తెలుసుకోవడం | జీవిత చరిత్ర / సంఘటన | ప్రసిద్ధ వ్యక్తుల జీవిత సంఘటనలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | మంచి నడవడిక వల్ల సంతృప్తి పొందడం | కథ | మంచి నడవడిక వల్ల కలిగే సంతృప్తిని తెలియజేసే కథలు |
| 3. | శీల నిర్మాణం | త్యాగ భావనను కలిగి ఉండడం | జీవిత చరిత్ర | త్యాగ భావనను పెంపొందించే ప్రాచుర్యం పొందిన కథలు |
| 4. | జీవన నైపుణ్యాలు | మాట్లాడడం ఒక కళ | సంఘటన | నిజజీవిత సన్నివేశాలు, సంఘటనలు |
| 5. | బాధ్యత వహించడం విధి నిర్వహణ | పెద్దల పట్ల గౌరవభావం కలిగి ఉండడం, వారు చెప్పినట్లు నడుచుకోవడం | జీవిత చరిత్ర / సంఘటన | ప్రసిద్ధ వ్యక్తుల జీవితచరిత్రల సంఘటనలు |
| 6. | పొదుపు చేయడం | విద్యుత్ పొదుపుపై అవగాహన కలిగి ఉండడం | చర్చ | విద్యుత్ పొదుపు చేయడంపై చర్చ / సంభాషనలు |
| 7. | ఆరోగ్య విలువలు | అపరిశుభ్ర పరిసరాలు–పర్యవసానాల గురించి అవగాహన కలిగి ఉండడం | వార్త కథనం | పత్రికలలో వచ్చిన వార్తలు / ఒక వార్తా కథనం సంభాషణలు, కథనాలు |
| 8. | సంస్కృతి సంప్రదాయాల పట్ల గౌరవం | ఆచార్య దేవోభవ | వ్యాసం / కథనం | గురువు గొప్పదనాన్ని గౌరవించడం గురించిన కథలు, సంఘటనలు, వ్యాసాలు, కథనాలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కలిగి ఉండడం | వ్యాసం / కథనం | ప్లాస్టిక్ వినియోగం నష్టాలపై అవగాహన కలిగించే వ్యాసాలు, పోస్టర్లు |
| 10. | శాస్త్రీయ దృక్పదం | సమస్యా పరిష్కార సామర్థ్యం కలిగి ఉండడం | కథ | సమస్యా పరిష్కార సామర్థ్యం గురించి తెలిపే కథలు |
| 11. | న్యాయం,సత్యం | న్యాయబద్ధంగా ప్రవర్తించడంపై అవగాహన కలిగి ఉండడం | కథ | ప్రాచుర్యం పొందిన కథలు |
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం,అహింస | ఇతరులకు మేలు చేసే పనులు శాంతిని కల్గిస్తాయని అవగాహన చేసుకోవడం | కథనం | నిజజీవిత సన్నివేశాలు, సంఘటనలు |

# 6వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోవడంపై అవగాహన పొందడం | కథ / కథనం / సంఘటన | స్వేచ్ఛకు సంబంధించిన కథలు, సంఘటనలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | ఇవ్వడంలో తృప్తి ఉందని తెలుసుకోవడం | గేయకథ / గేయం | ఇవ్వడం వల్ల కలిగే సంతృప్తిని తెలియజేసే గేయాలు, కథలు, సంఘటనలు |
| 3. | శీల నిర్మాణం | నిరాడంబరత గొప్పదనాన్ని గుర్తించడం | కథ | నిరాడంబరత గొప్పదనాన్ని తెలిపే కథలు, సంఘటనలు |
| 4. | జీవన నైపుణ్యాలు | మానవ సంబంధాలు – జీవించడం ఒక కళ | కథనం / సంఘటన | నిత్యజీవిత సన్నివేశాలు, కథనాలు |
| 5. | బాధ్యత వహించడం– విధి నిర్వహణ | ప్రకృతి వనరుల పరిరక్షణ మన బాధ్యత | వ్యాసం | ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన వ్యాసాలు, కథనాలు, సంఘటనలు |
| 6. | పొదుపు చేయడం | సమయం విలువైనదని గుర్తించడం సమయపాలన పాటించడం | కథ / కథనం / వ్యాసం | స్ఫూర్తినిచ్చే కథలు, సంఘటనలు, వ్యాసాలు |
| 7. | ఆరోగ్య విలువలు | ఆరోగ్యంగా ఉండడానికి అవసరమైన నైపుణ్యాలు తెలుసుకోవడం | కథ / సంఘటన | నిత్యజీవిత సంఘటనలు, కథలు |
| 8. | సంస్కృతీ – సంప్రదాయాలపట్ల గౌరవం | అతిథి దేవోభవ | వ్యాసం / కథనం | అతిథులను గౌరవించడానికి సంబంధించిన కథనాలు, సంఘటనలు, సన్నివేశాలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | నీటిని పొదుపుగా వాడుకోవడం | కథ | అతిథులను గౌరవించడానికి సంబంధించిన కథనాలు, సంఘటనలు, సన్నివేశాలు |
| 10. | శాస్త్రీయ దృక్పథం | దేనిని గుడ్డిగా నమ్మరాదని తెలుసుకోవడం | వార్తాంశం / వ్యాసం | శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వార్తాకథనాలు, వ్యాసాలు |
| 11. | న్యాయం, సత్యం | హక్కులను, బాధ్యతలను తెలుసుకోవడం, కాపాడుకోవడం | కథనం / కథ | హక్కుల గురించి తెలిపే కథనాలు, కథలు |
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం, అహింస | అహింస పరమ ధర్మమని తెలుసుకోవడం | సంభాషణ / కథనం | అహింసకు సంబంధించిన కథనాలు, సంభాషణలు |

| | | | | |
|---|---|---|---|---|
| 13. | శ్రమ విలువ | తల్లిదండ్రుల శ్రమను గుర్తించడం | కథ / కథనం / సంఘటన | తల్లిదండ్రుల శ్రమను గుర్తింపజేసే సంఘటనలు, సన్నివేశాలు |
| 14. | సేవా భావం | వికలాంగులకు సహాయపడడం | కథ / కథనం / సంఘటన | ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేసే సహాయానికి సంబంధించిన కథలు, సన్నివేశాలు, సంఘటనలు |
| 15. | సమానత్వం, సోదరభావం | అందరిపట్ల సోదర భావం, | కథ / కథనం | సమానత్వ భావన పెంపొందించే కథలు, కథనాలు |
| | స్త్రీలపట్ల గౌరవం | సమానత్వ భావన కలిగి ఉండడం | | |
| 16. | జాతీయ భావన–దేశభక్తి | దేశభక్తి, జాతీయ భావనలను కలిగి ఉండడం | వ్యాసాలు / కథనం / సంఘటన | దేశభక్తి, జాతీయ భావనలకు సంబంధించిన విషయాలు, వ్యాసాలు, సంఘటనలు, సన్నివేశాలు |
| 17. | లౌకికతత్వం – మత సామరస్యం | వివిధ మతాల గురించి అవగాహన కలిగి ఉండడం | వ్యాసం / కథనం / సంఘటన | మతాలన్నీ ఒక్కటే బోధిస్తాయి అని తెలిపే వ్యాసాలు, కథనాలు, సంఘటనలు |
| 18. | ప్రజాస్వామ్య విలువలపట్ల గౌరవం – ఆచరణ | కుటుంబంలో ప్రజాస్వామ్య విలువలు ప్రజాస్వామ్య నిర్ణయాలపై అవగాహన. | సంఘటనలు | నిత్యజీవిత సన్నివేశాలు, సంఘటనలు |



తియ్యని నీటితో నిండిన నూతుల కంటె ఒక దిగుడుబావి మేలు. ఆ దిగుడు బావులు నూరింటికంటె ఒక యజ్ఞం శ్రేష్ఠమైనది. అటువంటి నూరు యజ్ఞాల కంటె ఒక కొడుకు గొప్ప. అటువంటి నూరుగురు కుమారుల కంటె ఒక్క సత్య వాక్యం మిన్న. వేయి అశ్వమేధ యాగాల ఫలితం ఒక ప్రక్కనూ ఒక్క సత్యాన్ని ఒక ప్రక్కనూ పెట్టి తూచితే గౌరవాన్ని బట్టి సత్యం వైపే మొగ్గు చూపుతుంది. సర్వతీర్థాలు సేవించినా, వేదాలన్నీ వల్లించినా సత్యంతో సమానం కావు. అన్ని ధర్మాలకూ సత్యమే గొప్పది.

**– మహా భారతం, నన్నయ**

## 7వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛ పట్ల అవగాహన కలిగి ఉండడం | వార్తాంశము | రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛ గురించిన వార్తాంశాలు, కథనాలు, వ్యాసాలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | లక్ష్యాన్ని సాధించినపుడు తృప్తిని పొందగలమని తెలుసుకోవడం | కథ | లక్ష్యాన్ని సాధించినపుడు కలిగే తృప్తిని తెలియజేయు ప్రాచీన కథలు, కథనాలు |
| 3. | శీల నిర్మాణం | సహన గుణాన్ని అలవర్చుకోవడం, కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉండడం | కథ / కథనం / సంఘటన | సహన గుణాన్ని పెంపొందించే కథలు, కథనాలు, సంఘటనలు, కృతజ్ఞతా భావానికి సంబంధించిన కథలు |
| 4. | జీవన నైపుణ్యాలు | మానవ సంబంధ మూలాలు – మంచి అనుకూల వైఖరులు కలిగి ఉండడం | కథ / కథనం / సన్నివేశాలు | నిత్యజీవిత సంఘటనలు, సన్నివేశాలు |
| 5. | బాధ్యత వహించడం– విధి నర్వహణ | పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులుగా బాధ్యతలను తెలుసుకోవడం – రోడ్డు నియమాలను పాటించడం | సంభాషణ / కథనం | నిజజీవిత సంఘటనలు, సన్నివేశాలు |
| 6. | పొదుపు చేయడం | రేపటికోసం పొదుపు చేయడంపై అవగాహన పొందడం | సంఘటన | నిజజీవిత సంఘటనలు, సన్నివేశాలు |
| 7. | ఆరోగ్య విలువలు | మంచి ఆరోగ్యానికి వ్యాయామం, ఆటలు దోహదపడతాయని తెలుసుకోవటం | సంఘటన | నిజజీవిత సన్నివేశాలు, సంఘటనలు |
| 8. | సంస్కృతీ – సంప్రదాయాలపట్ల గౌరవం | ప్రకృతి పట్ల ఆరాధనా భావం పెంచుకోవడం – భారతీయ ప్రాచీన శాస్త్ర విజ్ఞానం | కథలు / వ్యాసాలు | భారతీయ ప్రాచీన విజ్ఞానానికి సంబంధించిన కథలు, సంఘటనలు, వ్యాసాలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | కాలుష్య నివారణ గురించి అవగాహన పొందడం | వ్యాసం / సంఘటన / వార్తాంశం | కాలుష్య నివారణ అవసరాన్ని తెలిపే వార్తాంశాలు, వ్యాసాలు |
| 10. | శాస్త్రీయ దృక్పథం | మార్పును అంగీకరించడం, దృఢంగా నమ్మడం | వార్తాంశం / కథనం | శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వార్తాకథనాలు, వ్యాసాలు |
| 11. | న్యాయం, సత్యం | సమానన్యాయం పొందడం, చట్ట ప్రకారం ప్రశ్నించడం | కథ | న్యాయభావనను పెంపొందించే కథలు |

| | | | | |
|---|---|---|---|---|
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం, అహింస | ఇరుగుపొరుగు వారితో ప్రేమగా వ్యవహరించడం | కథ | ప్రాచుర్యం పొందిన కథలు |
| 13. | శ్రమ విలువ | రైతుల శ్రమను గుర్తించడం | కథ / కథనం / సంఘటన | రైతుల శ్రమను గుర్తింపజేసే సంఘటనలు, సన్నివేశాలు |
| 14. | సేవా భావం | వృద్ధులకు సహాయపడడం | కథ / కథనం / సంఘటన | వృద్ధులకు చేసే సహాయానికి సంబంధించిన కథలు, సన్నివేశాలు, సంఘటనలు |
| 15. | సమానత్వం, సోదరభావం స్త్రీలపట్ల గౌరవం | సహానుభూతితో వ్యవహరించడం, అసమానతలు తొలగించడం | కథ | సమానత్వ భావన పెంచే కథలు |
| 16. | జాతీయ భావన-దేశభక్తి | దేశభక్తుల జీవిత గాధల నుండి స్ఫూర్తిని పొందడం | సంఘటన / వార్తాంశం | దేశభక్తుల నిజజీవిత సంఘటనలు, సన్నివేశాలు |
| 17. | లౌకికతత్వం - మత సామరస్యం | వ్యక్తి సన్మార్గానికి తోడ్పడేదే మతం అని గ్రహించడం | ప్రసంగం | ప్రముఖ వ్యక్తుల జీవిత సంఘటనలు, ప్రసంగాలు, వ్యాసాలు |
| 18. | ప్రజాస్వామ్య విలువలపట్ల గౌరవం - ఆచరణ | గ్రామ పరిపాలనలో ప్రజాస్వామ్యం పాత్ర తెలుసుకోవటం అవగాహన. | ఇంటర్వ్యూ / సంభాషణ / సంఘటన | ప్రజాస్వామయ్య అవసరం తెలిపే సంఘటనలు, సంభాషణలు |



ధర్మమే మనిషికి అత్యవసరమైనది. ఇతర ప్రాణులకు లేని విశేషం అది. అది ఉన్నప్పుడే తనను, సమాజాన్ని, ఇతర ప్రాణుల్ని, ప్రకృతిని, విశ్వాన్ని, సమస్తాన్ని రక్షించగల్గుతాడు. ధర్మం అనేది లేకపోతే పై వేటికి రక్షణ లేదు. కాబట్టి ప్రతి వారు ఆ ధర్మం అంటే ఏమిటో తెలుసుకోవాలి. భారతదేశం, భారతీయ సంస్కృతి అంతటా ధర్మం పునాదిగా అన్ని క్రియాకలాపాలు, వ్యవస్థలు ఏర్పడ్డాయి.

**- వేదాలు**

## 8వ తరగతి

| క్ర.సంఖ్య | ప్రధాన విలువ | నేర్పవలసిన విలువ | ప్రక్రియ | సూచిత విషయం |
|---|---|---|---|---|
| 1. | స్వేచ్ఛ | స్వాతంత్ర్యము యొక్క విలువను, ఆవశ్యకతను గుర్తించడం | కథ | స్వాతంత్ర్యం విలువను చెప్పే ప్రాచీన గాథలు, చారిత్రక కథలు |
| 2. | సంతృప్తిగా జీవించడం | అత్యాశ, దురాశ వినాశననానికి హేతువని గ్రహించడం | కథ / సంఘటన | అత్యాశ, దురాశ వినాశనానికి హేతువని తెలిపే కథలు, సంఘటనలు |
| 3. | శీల నిర్మాణం | క్షమా గుణాన్ని కలిగి ఉండడం, నిజాయితీని కలిగి ఉండడం | కథ / సంఘటన | చారిత్రక, ఇతిహాస కథలు, నిజజీవిత సంఘటనలు |
| 4. | జీవన నైపుణ్యాలు | ఆలోచనా నైపుణ్యాలు పెంచుకోవడం | కథ / సంఘటన / సన్నివేశాలు | సహేతుకంగా ఆలోచించడం (సమస్యా పరిష్కారం) |
| 5. | బాధ్యత వహించడం– విధి నర్వహణ | ప్రకృతి వైపరీత్యాలు వాటిల్లినప్పుడు ప్రతిస్పందించడం | వ్యాసం | ప్రకృతి వైపరీత్యాల గురించి వ్యాసాలు, వార్తాంశాలు, సృజనాత్మక ఆలోచనలు, తార్కిక ఆలోచనలకు చెందిన సంఘటనలు, కథలు, సన్నివేశాలు, వ్యాసాలు |
| 6. | పొదుపు చేయడం | ఇంధన వనరుల పొదుపుపై అవగాహన పొందడం | ఆత్మకథ / వ్యాసం | ఇంధన వనరుల పొదుపు గురించిన వ్యాసాలు, ఆత్మకథలు |
| 7. | ఆరోగ్య విలువలు | పోషకాహార విలువలు కలిగిన ఆహారం, నీరు తీసుకోవడం ఆరోగ్యానికి అవసరమని గుర్తించడం | కథనం | ఆహారం, నీరు అవసరం తెలిపే కథనాలు, వ్యాసాలు |
| 8. | సంస్కృతీ – సంప్రదాయాలపట్ల గౌరవం | ఆచారాలు, వాటి శాస్త్రీయతను అవగాహన చేసుకోవడం | కథనం / కథ | ఆచారాలు వాటి శాస్త్రీయత తెలిపే కథనాలు, వ్యాసాలు |
| 9. | పర్యావరణ పరిరక్షణ | వ్యర్థాల పునర్వినియోగంపై అవగాహన కలిగి ఉండడం | వ్యాసం / కథనం / సంఘటన | వ్యర్థాలను పునర్వినియోగించడంపై వ్యాసాలు, కథనాలు, సంఘటనలు |
| 10. | శాస్త్రీయ దృక్పథం | కార్యాకారణ సంబంధాలను తెలుసుకోవడం | కథ | శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే కథలు |
| 11. | న్యాయం, సత్యం | తాము జీవిస్తూ ఇతరులు జీవించేలా చూడడం | వార్తాంశం / సంఘటన | నిత్యజీవిత సంఘటనలు, ఏకపాత్రాభినయాలు |

| | | | | |
|---|---|---|---|---|
| 12. | శాంతి, కలసిమెలసి జీవించడం, అహింస | ప్రకృతిని ఆస్వాదించడం, అభినందించడం, నాశనం చేయకుండా చూడడం | ఆత్మకథ / ఏకపాత్రాభినయం | ప్రకృతి గురించి ఆత్మకథలు, ఏకపాత్రాభినయాలు |
| 13. | శ్రమ విలువ | వివిధ వృత్తుల వారి శ్రమను గుర్తించడం | కథ / కథనం / సంఘటన | వివిధ వృత్తుల వారి శ్రమను గుర్తింపజేసే సంఘటనలు, సన్నివేశాలు |
| 14. | సేవా భావం | సమాజానికి సేవ చేయడం | కథ / కథనం / సంఘటన | సమాజసేవకు సంబంధించిన కథలు, సన్నివేశాలు సంఘటనలు |
| 15. | సమానత్వం, సోదరభావం స్త్రీలపట్ల గౌరవం | వివక్షత ఉండకూడదని గ్రహించడం | కథ / వ్యాసం | ప్రాచుర్యం పొందిన కథలు, వ్యాసాలు, నిజజీవిత సంఘటనలు |
| 16. | జాతీయ భావన-దేశభక్తి | దేశ సంస్కృతి గొప్పదనాన్ని గుర్తించడం | వ్యాసం / కథనాలు | చారిత్రక సంఘటనలు, కథలు, వ్యాసాలు |
| 17. | లౌకికతత్వం - మత సామరస్యం | అన్ని మతాలను గౌరవించడం | సంఘటన | నిజజీవిత సంఘటనలు, సన్నివేశాలు |
| 18. | ప్రజాస్వామ్య విలువలపట్ల గౌరవం - ఆచరణ | హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవటం | వార్తాంశం | హక్కులు, బాధ్యతల గురించిన వార్తాంశాలు, కథనాలు |

ఏ ఒక్క సద్గుణాన్ని అలవరచుకొంటే ఇతర సద్గుణములు యావత్తు తమంతట తాముగా వచ్చి మనల్ని వరిస్తాయో ఆ సద్గుణమే 'ఆత్మీయత' ఏకాత్మ భావన. ఈ లోకంలో అందరూ ఆత్మ స్వరూపులే. పరమేశ్వర స్వరూపులే అనే భావంతో వ్యవహరించటమే ఏకాత్మ భావన.

**- ఉపనిషత్తులు**

| వ.స. | సామర్థ్యాలు | సాధనాలు | ఆధారాలు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1. | విచక్షణాల పరిజ్ఞానం | పరిశీలన | ఉపాధ్యాయుని డైరి | |
| 2. | సమభావన / సోదరభావన కలిగి ఉండటం | అనక్‌డోట్స్ | అనక్‌డోట్స్ | |
| 3. | సహనం, దయ, సహానుభూతి, ప్రతిస్పందన | సెమినార్ | నివేదిక, రిపోర్టు | |
| 4. | వ్యక్తిగత విలువలు / ప్రవర్తన | చెక్‌లిస్టులు | సి.సి.ఇ. రిజిష్టరు | |